సంపుటము - V
నెం. 2

18, మార్చి, 1997,
మంగళవారము ,
(శక సం. 1918,
ఫాల్గుణం - 27)

ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

అధికార నివేదిక

విషయ సూచిక

పేజి నెం.

1. సభా కార్యక్రమం : 173

   హైదరాబాద్‌లో 17వ తేదీన రైతులపై పోలీసులు చేసిన లాఠీ ఛార్జిపై ఇచ్చిన వాయిదా తీర్మానం అనుమతి గురించి

2. ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు 179

3. సభాపతి రూలింగ్ : 183

   అజెండాలో వచ్చిన ప్రశ్నను విత్‌డ్రాచేయుట గురించి.

4. ప్రశ్నలు - వాగ్రూప సమాదానములు 184

5. స్వల్ప వ్యవధి ప్రశ్న - వాగ్రూప సమాధానములు 199

6. సంతాప ప్రతిపాదన : 206

   "హైదరాబాద్ రాష్ట్ర శాసనసభ మాజీ సభ్యులు, కర్నాటక రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్రపాటిల్ మృతిపట్ల"

7. నివేదిక సమర్పణ : 207

   ప్రభుత్వ లెక్కల సమితి నివేదిక సమర్పణ

(తరువాయి మూడవ కవరులో)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ ముద్రణాలయము
హైద్రాబాదునందు ముద్రించబడినది.

1997

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధాన అధికారులు

సభాపతి	:	శ్రీ యనమల రామకృష్ణుడు
ఉప సభాపతి	:	శ్రీ ఎన్. మహమ్మద్ ఫరూక్
అధ్యక్షుల పేర్ల పట్టిక	:	శ్రీమతి వై. సీతాదేవి
		శ్రీ జి. ఉప్పల సూర్య నారాయణ
		శ్రీమతి కె. ప్రతిభా భారతి
		శ్రీ కర్రా సుబ్బారెడ్డి
		శ్రీ డి. ఎస్. రెడ్యానాయక్
		శ్రీ డి. రాజగోపాల్
ప్రత్యేక కార్యదర్శి	:	శ్రీ పి. వెంకటేశన్
సంయుక్త కార్యదర్శులు	:	శ్రీ బి. సుబ్బారావు
		శ్రీ ఎస్.డి. కమలాకర్
ఉపకార్యదర్శులు	:	శ్రీ బి.వి. శర్మ
		శ్రీ ఎమ్.హెచ్. కేశవరావు
		శ్రీ కె. తుల్జానందసింగ్
		శ్రీ అహమద్ అతావుల్లా
		శ్రీమతి టి. అంజనిబాయి
సహాయకార్యదర్శులు		శ్రీ టి.వి. సత్యనారాయణ
		శ్రీ కె.వి. డేవిడ్ జ్ఞానకవ్
		శ్రీ ఖాజా మొయినుద్దీన్
		శ్రీ ఆర్. భాస్కరన్
		శ్రీ ఖాజామొయినుద్దీన్
		శ్రీ ఆర్. భాస్కరన్
		శ్రీ లైకూర్ రెహమాన్ అన్సారీ
		శ్రీ ఆర్. అంజయ్య
		శ్రీ సయ్యద్ అహమద్
		శ్రీ ఎన్.వి. రామిరెడ్డి
		శ్రీమతి వి. జయకుమారి
		శ్రీమతి ఇందిరాగాంధి
		శ్రీ పి. కాశీరాజు
చీఫ్ రిపోర్టర్		శ్రీ వి. లక్ష్మీనారాయణ

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

(పదవ శాసనసభ)

(పదవ సమావేశము ఇరవై ఐదవ రోజు)

మంగళవారము 18 మార్చి 1997

(సభ ఉదయం 9-00 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు.)

సభా కార్యక్రమం

హైదరాబాద్‌లో 17వ తేదీన రైతులపై పోలీసులు చేసిన లాఠీ చార్జీపై వాయిదా తీర్మానం గురించి.

శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి :- (నర్సాపూర్) అధ్యక్షా, రైతుల మీద నిన్న లాఠీ చార్జ్ చేశారు...

శ్రీ డి. నాగేంవర్ :- (ఆసిఫ్ నగర్)లో ఓల్టేజ్ వల్ల రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకొని రావడంకోసం రాష్ట్రవ్యాప్తంగా రైతులు ఇక్కడకు వస్తే మీరు లాఠీ ఛార్జ్ చేయించారు. జంతవులుకన్నా హీనంగా కొట్టారు.

Mr. Speaker :-Yes - I have received. Let me read our please. "Adjournement Motion, from Sri ch. Vittal Reddy, Sri Ch. Rajeswara Rao, Sri P. Nageswara Rao, Sri Vanka Satyanarayana, Sri K. Subba Raju, Sri M. Anjaneyulu. Dr. D.L. Ravindra Reddy, Sri Y.S. Vivekanad Reddy, Sri D. Nagender, Sri N. Venkata Rama Raju, Sri M. Sasidhara Reddy, Sri Kanna Lakshminarayana and R. Venkat Reddy-

with regard to lathi charge by the police in the state capital on 17-3-1997 against the thousands of famers who are demanding for proper supply of electricity and also demanding for reasonable price for chillies - has been disallowed. If you want to say anything you say after the question hour please.

శ్రీ డి. నాగేంవర్ :- ఇది సిగ్గుచేటు సార్. Shame- shame Sir.

మిస్టర్ స్పీకర్ :- క్వశ్చన్ నంబర్ 3602, మినిస్టర్ ఫర్ పంచాయితీరాజ్.

డాక్టర్. కొడెల శివప్రసాదరావు :- అధ్యక్షా, ఎ ప్రశ్నకు సమాధానం అవునండి. బి. ప్రశ్నకు... (ఈ దశలో శ్రీ డి. నాగేందర్, డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి మరియు శ్రీ ఆర్. వెంకటరెడ్డిలు ఒకచేతిలో న్యూస్‌పేపర్స్ పట్టుకొని, మరో చేతిలో ఎండిపోయిన వరి కంకులను పట్టుకున్నారు.)

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి :- (మైదుకూరు) సార్, వీటిని ఒకసారి చూడండి. ఎట్లా ఎండిపోయాయో!

శ్రీ డి. వాగేంవర్ :- మాకు ఒకసారి అవకాశం ఇవ్వండి.

Mr. Speaker :- After question hour, I will permit you. Please take your seat. You are not suppose to bring all those things, without my permission.

డాక్టర్ డి. ఎల్. రవీంద్రారెడ్డి :- సార్, ఇది ముఖ్యమైన సమస్య. రైతులందరూ బాధ పడుతున్నారు.

శ్రీ డి. వాగేంవర్ :- ప్రభుత్వ దృష్టికి తీసుకొని రావడం కోసం రైతులు ఇక్కడకు వస్తే వారిని లారీఛార్జీ చేశారు. వీటిని (వరి కంకులు) చూడండి సార్.

Mr. Speaker :- Please take your seat. You are not spposed to bring all those things without my permission. Please take them out. I don't give permission. Take them out. After question hour- not now.

డాక్టర్ డి. ఎల్. రవీంద్రారెడ్డి :- ఈ రోజు రాష్ట్రంలో ఒక ప్రత్యేకమైన పరిస్థితి ఉంది. అజెండా ప్రక్కన పెట్టి దీని విషయమై చర్చించాలి.

Mr. Speaker :- I don't allow them- please give it to them. I am sorry. I don not allow any thing. I will take up only after question hour. After questiion hour I will permit you and you can raise please.

శ్రీ డి. వాగేంవర్ :- రైతులను జంతువులను కొట్టినట్లు కొట్టారు.

Dr. D.L. Ravindra Reddy :- Sir, there are precedents where such things are taken. Please don't go for prestige sale and allow us to mention Sir. దయచేసి మీరు ప్రెస్టేజ్‌కి పోవద్దు

Mr. Speaker :- No please . As per the procedure and as per the system - I don not allow anything before the question hour. please hear me. If you want to really raise it, you raise after the question hour please. I will permit you. Please take your seats.

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

I will permit you after the question hour please. It is not a question of prestinge but I am going according to the rules and procedure. I say, I don not go against the procedure.

శ్రీ డి. వాగేందర్ :- రైతులు జంతువులా సార్? అట్లా కొడతారా సార్.

మిస్టర్ స్పీకర్ :- జి. దేముడు....

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి :- గతంలో చాల ప్రెసిడెంట్స్ ఉన్నాయి. ఇటువంటి ప్రజా సమస్యల గురించి వచ్చినపుడు అజెండా ప్రక్కన పెట్టిన ప్రెసిడెంట్స్ ఉన్నాయి.

శ్రీ డి. నాగేందర్ :- ముఖ్యమంత్రి, మాధవరెడ్డి అపాలజీ చెప్పాలి. ఈ సభను తప్పుదోవ పట్టిస్తున్నారు.

Please don't try to stall the house plese. Let the business of the house take place. Nothing will happen wihthin one hour. I will allow yo after question hour please. Soon after question hour, you can take that issues.

(శ్రీ ఎం. శశిధర రెడ్డి నల్ల బ్యాడ్జీలు పెట్టుకోగా)

Please Mr. Sashidhra Reddy, remove those badges please. That is against the procedure please. please don't try to stall the business of the house. I will permit after question hour. You are not suppose to hold the badges.

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి :- రాష్ట్రంలో రైతులు ఆత్మహత్యలు చేసుకొంటున్నారు. ఇది చాలా ప్రజా ప్రాముఖ్యత గల ఇష్యూ.

Mr. Speaker :- I will not permit any body. Please take your seats. After question hour, just, I will permit you i.e. at 10 O' clock. Nothing will happen within one hour.

శ్రీ డి. నాగేంధర్ :- మేము ఏమి చెపుతామో వినండి సార్.

Mr. Speaker :-I will go accoding to the rules. I will not permit any body. You raise after the question hour, not now. During question hour I will not listen to anyone. It is already tenminutes over. Please take your seat. I don not give even if you raise. I do not hear you. If you don't listen I have to take action please. Nothing will happen within hour hour. Please take your seats. Please have patience for 40 minutes.

9.10 a.m. (all the Congress- I members were standing- shouting)

(Interruptions)

Don't distrub the business of the house, At this juncture I don't permit anyone. After question hour I will permit you. Don't take the House for granted. You cannot stall the proceedings. I am sorry. I will stick to the procedure. I don't allow now.

(Interruptions continued)

శ్రీ డి. నాగేందర్ :- అర్థం చేసుకొండి. హోం మినిస్టర్ మాధవరెడ్డి గారు దీనికి బాధ్యత వహించాలి. జంతువులను కొట్టినట్లు రైతులను కొట్టారు.

Mr. Speaker :- Finally I say, I will permit you after Question hour, At any cost I will not allow you at this juncture. Please take your seats.

(Congress- I members continued to stand and interrupt the proccedings)

Finally I am tellings you that after Question Hour, I will allow. You can raise it. Have patience for fifteen minutes please. At this juncture I don't allow. Ch. Vittal Reddy garu, what do you want to tell?

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి :- అమాయకులైన రైతులపై లాఠీచార్జి చేయడం జరిగింది. కొంతమంది అందులో ప్రవేశించి, పోలీసులపైన రాళ్లు రువ్వడం. రైతులకు దెబ్బలు తగలడం, జరిగింది. వీటిని చర్చించవలసిందే. క్వశ్చన్ అవర్ తర్వాత చర్చించవలసిందే దీనికి కారకులు ఎవరు?

(Interruptions)

Mr. Speaker :- This is not good. Let me say. He is a floor leader. Let him say. I am not allowing anybody at this juncture. After Questiion Hour I will permit you, but not now.

శ్రీ వి. వెంకటేశ్వరరావు (మదిర) :- తమరు చెప్పినట్లు విషయం చాలా తీవ్రమైనది. క్వశ్చన్ అవర్ అయినాక మాట్లాడవచ్చు. మీరు యిచ్చిన అవకాశాన్ని (కాంగ్రెసు పక్షం వైపు చూపుతూ) వీరు వినియోగించుకోవాలి. వీరు రోజూ యిదొక కార్యక్రమంగా పెట్టుకున్నట్లు కనబడుతోంది.

Mr. Speaker :- That is what I am saying plese. I will permit after Question Hour but not now. what is your suggestion now. Nagender garu.Please don't deviate from the House procedure. You give your suggestion into run the House.

డా. డి.ఎల్. రవీంద్రారెడ్డి :- మేము వియోజకవర్గాలకు పోలేమని, ఏప్రిల్ వరకూ సమావేశాలు పొడిగించమని మీ తెలుగుదేశం ఎమ్మెల్లేలే ఆడిగేడు. ఇంతకంటే యింపార్టెన్సు ఏముంటుంది?

Mr. Speaker :- I don't allow now. After Question Hour, I will permit you. only after Question Hour I will permit you.

(Interruptions)

Yes, I have seent it but I will permit you only after Question Hour.

డా.వి. ఎల్. రవీంద్రారెడ్డి :- గతంలో కూడా పార్లమెంటులోనూ, మన శాసనసభలోనూ ప్రెసిడెంట్సు వున్నాయి. ఇది ప్రధానమైన సమస్య. ఈ సమస్యను చర్చించడానికి ఎజెండాను పక్కన పెట్టాలి. రైతుల పైర్లు ఎండిపోతున్నాయి. శాంతియుంతంగా ధర్నా చేస్తున్న వారి మీద లాఠీఛార్జి చేశారు. ఫొటోలున్నాయి. (వార్తాపత్రిక ఎత్తిచూపుతూ) వాళ్లు కాళ్లు మొక్కుతున్నా కొట్టారు. ఇది ఒక ప్రధానమైన సమస్య. ప్రెస్టేజీకి పోకుండా గతంలో ప్రెసిడెంట్సున్నాయి. కనుక అనుమతించండి.

Mr. Speaker :- Let us discuss it during the discussion on demands. Please hear me. I will take it up after the Question Hour. Please have patience for fifteen minutes. You can raise at that time. After Question Hour, I will take. Nothing will happen wihthin that 40 minutes,

డా. వి. ఎల్. రవీంద్రారెడ్డి :- పరిస్థితిని కూలంకషంగా చర్చించడానికి ప్రభుత్వం ముందుకు రావాలి. దయచేసి ఎంజెండాను పక్కను బెట్టండి. అందరూ స్పందించాలి. ప్రశ్నలు జవాబులు కన్న చాలా యింపార్టెంట్ విషయం ఇది.

Mr. Speaker :- That was yesterday's issue. Nothing will happen within 40 minutes.

(Interruptions)

(All the members of Congress (I) and Sri. Devineni Rajasekhar continued the interruptions standing at the podium)

I appeal to you once again. After Question Hour I will permit you. Nothing will happen within these 40 minutes..Please listen to me.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్ :- (చాంద్రాయణగుట్ట) సార్, సమయం చాలా యింపార్టెంటు. క్వశ్చన్ అవర్ తీసుకుంటే మంచిది. (కాంగ్రెసు సభ్యుల వైపు చూపిస్తూ) వీరి సస్పెన్షన్‌ను రివోక్ చేస్తే మంచిగా వుంటుంది. సార్ అందరమూ చర్చిస్తే మంచి చర్చ అవుతుంది.

Sri P. Ashok Gajapathi Raju :- What is this anger sir from them?

Mr. Speaker :- I request all the members not to interfere with each other. Please.

శ్రీ పి. అశోక గజపతిరాజు :- అధ్యక్షా, ఆవేదన, యాంగ్జయిటీ అందరికీ వుంది. మనం

అర్థం చేసుకోవాలి. ఈ ఆగ్రహం ఏమిటి? యూనిఫైయిడ్ ఏమిటి? తమరు క్వశ్చన్ అవర్ తర్వాత ఈ విషయానికి సమయం కేటాయిస్తామని అన్నారు. If they continue to....

శ్రీ డి. నాగేందర్ :- మాధవరెడ్డి గారు అపాలజీ చెప్పాలి.

(Interruptions)

Mr. Speaker :-You are not confining to your issue please.

Sri P. Ashok Gajapathi Raju :- Sir, if they continue like this, there is no other course except taking disciplinary action as per the Rules of the House.

(Continued interruptions from Congress-I members)

Mr. Speaker :- Your are not confining to the issue. Finally I am appealing to you to take you seats.

(Congress -I members and Sri Devineni Rajasekhar continued to stay at the podium)

Sri P. Ashok Gajapathi Raju :- Mr. Speaker sir, I beg to submit that under Rule 300 (2) it is said that the Speaker , if he deems necessary name a member who disregards the authority of the Chair or abuses the rules of the House- by persistently and wilfully obstructing the business thereof. Under that Rule, I beg to move.

"That under Rule 300 (2) the follwing members may be suspended from the service of the House for two days".

1. Sri D. Nagender.
2. Sri N. Venkata Rama Raju.
3. Dr. D.L. Ravindra Reddy.
4. Sri K. Yanadi Reddy
5. Sri M. Sasidhar Reddy.
6. Sri R. Venkat Reddy.
7. Sri Devineni Rajasekhar.

Mr. Speaker :- The Question is :

"That under Rule 300 (2) the following Members may be suspended from the service of the House for two days."

1. Sri D. Nagender.
2. Sri N. Venkata Rama Raju.
3. Dr. D.L. Ravindra Reddy.
4. Sri K. Yanadi Reddy
5. Sri M. Sashidhar Reddy.
6. Sri R. Venkat Reddy.
7. Sri Deveneni Rajasekhar.

Motion was adopted and the seven Members were suspended from the service of the House for two days.

(స్పీకర్ పోడియం వద్ద గుమికూడిన గౌరవసభ్యులను సభనుండి బయటకు పంపడానికి మార్షల్ సభలో ప్రవేశించారు)

శ్రీ డి. నాగేందర్ :- ప్రజా వ్యతిరేక విధానాలు నశించాలి.

(మిగిలిన శాసనసభ్యులు కూడా ఈక్రింది విధంగా నినాదాలు చేయసాగారు)

" తెలుగుదేశం ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు నశించాలి. రైతు వ్యతిరేక విధానం నశించాలి. తెలుగుదేశం ప్రభుత్వం నశించాలి"

(గౌరవసభ్యులను మార్షల్స్ బలవంతంగా సభనుండి బయటకు పంపడానికి ప్రయత్నించసాగారు)

సార్, ఏమిటి సార్ ఈ అన్యాయం. ఇదేం పద్ధతి సార్..... మీరు మమ్ములను బలవంతంగా బయటకు పంపడం ఏమిటి? ఏమిటి సార్, ఇది అన్యాయం.

(మార్షల్స్ బలవంతంగా గౌరవసభ్యులను బయటకు పంపడానికి ప్రయత్నించినపుడు గౌరవసభ్యులు మార్షల్స్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం వారు " తెలుగుదేశం ప్రభుత్వం నశించాలి, రైతు వ్యతిరేక విధానాలు నశించాలి. ప్రజా వ్యతిరేక విధానాలు నశించాలి, రైతు వ్యతిరేక విధానాలు నశించలి". అని నినాదాలుచేస్తూ సభ నుండి నిష్క్రమించారు)

ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు

తాండవ కాలువపై వంతెన నిర్మాణం

*3602 (ది) సర్వశ్రీ జి. దేముడు, (చింతపల్లి) కె. సుబ్బరాజు, (విజయవాడ) ఎం. ఆంజనేయులు(పెంచుర్తి):-పంచాయితీ రాజ్ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) తాండవ నది దిగువ భాగాన గల తాండవ కాలువపై, చెమ్మచింత వద్ద వంతెన నిర్మాణానికి 1994-95లో శంకుస్థాపన చేసిన విషయం వాస్తవమేనా?

(ఆ) అయినచో, ఆ వంతెనను ఇప్పటి వరకు నిర్మించక పోవుటకుగల కారణములెవ్వి?

(ఇ) దానిని ఎప్పటిలోగా నిర్మించెదరు?

పంచాయితీ రాజ్ శాఖ మంత్రి డా. కోడెల శివప్రసాద రావు :- (అ) అవునండి

(ఆ) వంతెన నిర్మాణం నిమిత్తం పరిపాలక మంజూరు ఇచ్చిన తర్వాత, రూ. 40 లక్షలకు అంచాను తయారు చేయడమయింది. పరిశీలన జరిపేటపుడు కొన్ని లోపాలను గమనించడమైనది. తదనుగుణంగా సవివరమైన సర్వే, ట్రయిల్ బోర్ల వివరాలు, మట్టి నమూనాలు మున్నగునటువంటి వాటిని చేపట్టవలసిందిగా విశాఖపట్టణంలోని సూపరిండెంటు ఇంజనీరును కోరడమైనది. వంతెన నిర్మాణం స్థలంలో సవివరమైన సర్వే, ట్రయిల్ బోర్ల వివరాలు, మట్టి నమూనాలు వంటి వాటిని చేపట్టిన తర్వాత, 6 మీటర్ల లోతు వరకు ఇసుక నేల ఉన్నట్లు కనుగొనడమైనది. అందువల్ల 'షకెల్‌సింకింగ్ ఫౌండేషను' ప్రతిపాదించడమైనది. మొదటి అంచనా, దానికిచ్చిన పరిపాలక మంజూరు ఈ పనిని చేపట్టడానికి సరిపోదు. కాబట్టి, సవివరమైన వివరించిన అంచాను కోరడమయింది.

(ఇ) నిధులు లభించినపుడు, అన్ని మంజూరులు వచ్చిన తర్వాత, 18 నెలలు నిర్ణీతమైన సమయంలో దానిని నిర్మించవచ్చును.

శ్రీ.జి . దేముడు :- అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమయింది. దీనిమీద 20 ట్రైబల్ గ్రామాలు ఆధారపడి వున్నాయి. వర్షాకాలం వస్తే తాండవ నదినీరు ఈ కెనాల్‌కు రిలీజ్ చేసినప్పుడు రెండు మూడు నెలలు జనం ఇబ్బంది పడుతున్నారు. ఈ వంతెన నిర్మాణం కోసం 40 లక్షలు అంచనా వేయడం జరిగిందని ఉన్నారు. ఈ అంచనాలు ఎప్పుడు తయారు చేశారు? అంచనావేసి డబ్బులు కేటాయించిన తరువాత సర్వేచేసి ఇక్కడ 6 మీటర్ల లోతున ఇసుక ఉందని చెప్పడం జరిగింది. ఈ సర్వే ఎప్పుడు చేశారు? ఆ విధంగా ఇసుక ఉన్నప్పుడు ఈ వంతెన నిర్మాణానికి ప్రత్యామ్నాయంగా ఎటువంటి చర్య తీసుకొన్నారు? 1994-95లో దీనికి శంకుస్థాపన చేశారు. అప్పటినుండి ఇప్పటివరకు దీనికి ఎంత కేటాయించారు? ఎప్పటిలోగా పూర్తి చేస్తారు. తెలియజేయాలని మంత్రిగారికి కోరుతున్నాను.

డా. కోడెల శివప్రసాదరావు :-అధ్యక్షా, అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ 1994 ఆగస్టులో జరిగింది. దీనికి అప్పుడు 40 లక్షలు కేటాయించడం జరిగింది. అక్టోబర్ 95లో ఫౌండేషన్ వేయడం జరిగింది. పని మొదలు పెట్టడానికి ప్రయత్నించినపుడు అక్కడ 6 మీటర్ల లోతున ఇసుక ఉందని సర్వేలో తేలినందున ఫౌండేషన్ మార్చవలసిన అవసరం ఉందని అనుకొన్న తరువాత, ఆల్టర్నేటివ్ ప్రపోజల్ చేయడానికి ఆలోచన చేశాము. మంజూరు చేసిన 40 లక్షలలో 10 లక్షలు ఎం.ఎల్.ఏ గ్రాంటు, 10 లక్షలు ఆర్.ఆర్.ఎం.గ్రాంటు, 10లక్షలు ఎం.ఎన్.పి గ్రాంటు, 10 లక్షలు ఎం.పి. గ్రాంటుగా మంజూరు చేశాము. అయితే అక్కడ ఇసుక ఉన్నదృష్ట్యా పిల్లర్ల

లోతు ఎక్కువ పెంచాలి కాబట్టి 40 లక్షలు చాలదు. రివైజ్డ్ ఎస్టిమేట్ వేసినపుడు 1 కోటి 20 లక్షలు అవసరం అవుతుంది కాబట్టి అవి సమీకరించి పని ప్రారంభిస్తామని మీద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ కె. సుబ్బారావు :- అధ్యక్షా, తాండవ నదిమీద ఉన్న ఈ వంతెనకు 94లో శంకుస్థాపన చేశారు. అప్పటినుండి ఇప్పటివరకు దీనిపై చర్యలు చేపట్టకపోవడం సరైనది కాదు. ఈ బడ్జెట్‌లో దీనికి ఎంత చూపించారు? నిధులు లభ్యం అయితే 18 మాసాలలో పూర్తిచేస్తామని అన్నారు. నిధులకు బడ్జెట్‌లో ప్రొవిజన్ ఇస్తున్నారా? ఏ రకంగా ఈ వంతెన నిర్మాణం పూర్తి చేస్తారో చెప్పాలని మీ ద్వారా కోరుతున్నాను.

డా. కోడెల శివ ప్రసాదరావు:- ఇందుకు సంబంధించి రెండు మూడు నెలల క్రితం రెవ్యూచేసి ఈ వంతెనను కాజ్‌వేగా కూడా మార్చాలని డిజైన్ చేశారు. అంటే అధిక వర్షాలు వచ్చినప్పుడు కొంత నీరు పైనుండి కూడా వెళుతుంది. అక్కడ అధిక వర్షాలు వచ్చినప్పుడు ట్రాఫిక్ ఆగిపోయే ప్రమాదం ఉంది కాబట్టి డిజైన్ మార్చాలని అనుకొన్నాము. దానికి 1 కోటి 20 లక్షలు ఖర్చుపెట్టాల్సి ఉంది కాబట్టి ఈ విధంగా మార్చడం వలన 60 లక్షలతో చేయడానికి అవకాశం ఉంటుంది. ప్రజలకు అనుకూలంగా ఉంటుంది కాబట్టి ఈ పని త్వరలోనే ప్రారంభిస్తామని తెలియజేస్తున్నాను.

శ్రీ ఎం. ఆంజనేయులు :- అధ్యక్షా, ఇట్లా ప్రజలయొక్క సహనాన్ని ఏవిధంగా పరీక్షిస్తుందో దీనివలన తెలుస్తుంది. 94 ఆగస్టులో ఎడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇచ్చాము. ఇచ్చేనాటికి సర్వే చేయలేదు. వెంటనే కడితే 20 గ్రామాలకు చెందిన గిరిజనులకు మామూలు ప్రపంచంతో సంబంధం ఏర్పడి ఉండేది. ఇది ఎం.పి, ఎం.ఎల్.ఏల ఫండ్‌నుండి ప్రొవైడ్‌చేస్తామని అంటూన్నారు. అంచనా 1 కోటి 20 లక్షలు అంటున్నారు. దీనిని ఏవిధంగా సమకూర్చాలి. అని ప్రయత్నం చేసినపుడు ఈ మధ్య డిస్ట్రిక్ట్ డెవలప్‌మెంట్ రెవ్యూ కమిటీలో మాట్లాడాము. ఎ.పిలు సిద్ధంగా వున్నారు. చుట్టుప్రక్కల ఉన్న ఎం.ఎల్.ఏలు ఏ.సి.డి.పి. ఫండ్ నుండి ఇవ్వడానికి సిద్ధంగా వున్నారు. ఐటిడిఏ 30 లక్షలు ఇవ్వడానిక సిద్ధంగా వున్నారు. రివైజ్డ్ ఎస్టిమేట్ అయి మూడు సంవత్సరాలు అయింది. అక్కడి ప్రజలు సహనాన్ని పరీక్ష చేస్తూ, ముందు సర్వేచేయకుండా తరువాత స్యాండ్ వుందని చెప్పి ఇంతకాలం గడిపారు. ఎలక్షన్ల ముందు శంకుస్థాపన చేసి - ఏ ప్రభుత్వం అయినా ఇట్లాగే వుంది. ఈ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాల రెండు మాసాలు అయినా ఇట్లాగే చేస్తున్నారు. ఇంకా నిధుల గురించి జిల్లా ఫండ్ నుండిగానీ, పంచాయతీ ఫండ్ నుండి కానీ ఇవ్వడానికి కూడా వారు సిద్ధంగా వున్నందున సాధ్యమయినంత త్వరగా 18 నెలల్లో ఈ పని పూర్తిచేయడానికి తగు చర్యలు తీసుకొంటారా అని మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

(మ॥ 9.30)

9.30 మ॥ శ్రీ జి. ముచ్చయ్య చౌదరి (రాజమండ్రి):- అధ్యక్షా, తమ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరేది, ఎక్కడైనా సరే, ఫైనల్ డిజైన్స్ అప్రూవల్ పూర్తికాకుండా పరిపాలనా పరమైన ఆమోదం లేకుండా, అదేవిధంగా నిధులు కేటాయింపు చేయకుండా వున్న పరిస్థితులలో శంకుస్థాపన కార్యక్రమాలు చేయకుండా చూస్తారా? ఎందుకంటే ఒక్కొక్క శంకుస్థాపనకు లక్షల కోట్ల రూపాయలను ఖర్చుచేస్తున్నారు. ఎన్నో ప్రాజెక్టులకు రాజకీయ ప్రయోజనాల కోసం

శంకుస్థాపన చేస్తున్నారు. ప్రాజెక్టులు పూర్తి కావడం లేదు. డిజైన్‌లో లోపాలున్నప్పుడు ఫైనల్‌గా ప్రభాళిక రూపు దిద్దుకొకుండా ముందుగానే, ఇకముందు శంకుస్థాపనపనులు ప్రారంభించకుండా చూస్తారా?

డాక్టర్ కోడెల శివప్రసాదరావు :- అధ్యక్షా, ఈ కన్‌స్ట్రక్షన్ విషయంలో ప్రిలిమినరీ ఎస్టిమేటు తరువాత అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇవ్వడం జరిగింది. రూ.40.00 లక్షలకు అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇచ్చిన తరువాత డిటెయిల్డ్ ఎస్టిమేట్ వేశారు. డిటెయిల్డ్ ఎస్టిమేట్ వేసిన తరువాత రు.40.00 లక్షలకు నిధులను సమకూర్చుకోవడం జరిగింది. 1995 అక్టోబర్‌లో దీనిని ఫౌండేషన్ వేయడం జరిగింది. అంటే ఇప్పటికి 1 సంవత్సరం 5 నెలల టైమ్ అయింది. టెండర్లు కూడా పిలవడం జరిగింది. అయితే పని మొదలు పెట్టడానికి ముందు ట్రయల్ డిగ్స్ వేస్తారు. అక్కడ ఇసుకనేలకాబట్టి ఫౌండేషన్ ఎంతవరకూ వెళుతుందని ట్రయల్ డిగ్స్ వేసినప్పుడు 6 మీటర్లు లోపలకు వెళ్లింది. దానికి డిజైన్స్ మార్చవలసిన అవసరం వచ్చింది. రివైజ్డ్ ఎస్టిమేట్స్ వేస్తే దానికి రూ॥ 1.20 కోట్లు అయింది. గౌరవ సభ్యులకు మనవి చేసేది. అక్కడ 50.60 సంవత్సరాలకు ఒకసారి ఎక్కువ వరదనీరు వచ్చే అవకాశం వుంది. అందుచేత కాజ్‌వే కాకుండా హైలెవెల్ బ్రిడ్జిని ప్రపోజ్ చేయడం జరిగింది. దాని కాస్ట్ రు.1.20 కోట్లు. దీనికి సంబంధించి 20 గ్రామాలలోని ప్రజలకు ప్రతినిధులు ఎవరైతే వున్నారో వారిని తప్పకుండా పిలిచి మాట్లాడాలి. ఎందుకంటే, ఈ విషయంలో నేను తీవ్రమైన ఆలోచన చేయడం జరిగింది. అధికారులతో మాట్లాడటం జరిగింది.

60 సంవత్సరాలకు ఒకసారి అధిక వరదలు వచ్చినట్లయితే ఈ కాజ్‌వేమీద ట్రాఫిక్ ఆగిపోతుంది. కాని కాజ్‌వేకు ప్రమాదం లేదు కాబట్టి హై లెవెల్ బ్రిడ్జికన్నా ఒరిజనల్ కాజ్‌వే ప్రారంభించినట్లయితే త్వరగా పని జరుగుతుంది. ఖర్చుకూడా తక్కువ అవుతుందని నేను భావిస్తున్నాను. అయినప్పటికి ప్రజాప్రతినిధుల యొక్క అభిప్రాయం తీసుకుని ఈ పని చేపట్టడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. నాగేశ్వరరావు (ఖమ్మం) :- సర్, నేను ఉపన్యాసం ఇవ్వడంలేదు. 'సి'కు ఇచ్చిన ఆన్సర్ సర్కాస్టిక్‌గా వుంది. This is not the answer Sir. నేను ఈ అసెంబ్లీలో ఇటువంటి ఆన్సర్ ఎప్పుడూ చూడలేదు. దయచేసి మీరు పరికించి చేయండి. అమెండ్‌మెంట్ చేసి తెచ్చినా ఫరవాలేదు. కాని ఈవిధంగా మాత్రము ఆన్సర్ ఇవ్వడం సరిగాదు. "నిధులు లభించినపుడు" అని వ్యగ్యంగా అంటారా? చేయకూడదని అనుకున్నట్లుగా వుంది. 18నెలల తరువాత నిర్ణీత సమయం లోపల దానిని నిర్మించవచ్చును' అన్నారు. నిర్మిస్తామని కాదు. అంటే, They are not anwering Sir. they are questioning us. Sir, this is not the way. Let them give specific answer. When they are going to start and when they are going to give funds for it ? గవర్నమెంట్ పూలప్ చెయ్యాలి. Sir, let them give a specific answer.

డాక్టర్ కోడెల శివప్రసాదరావు :- సమాధానం నేను చెప్పినప్పటికీ కూడా గౌరవ సభ్యులు అడిగిన సప్లిమెంటరీకి.....

.మిస్టర్ స్పీకర్ :- ఆ రిపోర్ట్ ఆన్సర్‌లో చేయవచ్చు. పోవచ్చు అనేది that is not good at all. చేస్తే చేస్తాను. లేకపోతే లేదని చెప్పండి.

డాక్టర్ కోడెల శివ ప్రసాదరావు :- నేను స్పష్టంగా చెప్పాను... Sir, I agree with you Sir.

Mr. Speaker :- The written answer should not be like that. That is the feeling of the Members. You rectify please.

Dr. Kodela Sivaprasad Rao :- Sir, I will agree with you. We will look after it Sir.

సభాపతి రూలింగ్

"అజెండాలో వచ్చిన ప్రశ్నను విత్‌డ్రాచేయుట గురించి"

Mr. Speaker :- When the Chair announced the withdrawal of Q.No.3833 tabled by Sri N. Anjaneyulu and others listed for answer on 27th, Sri Vanka Stayanarayana while reading out Rule 47 raised an objection contending that once a question is Printed in the List and circulated to the House, it is not open to the questioner to withdraw his question as it becomes the property of the Hosuse and therefore pleaded to allow the question to be answered in view of its public importance involving financial irregularities. Whereupon I reserved my Ruling thereon.

According to Rule 47 a question which has already appeared in the list of questions for a day can be withdrawn by the questioner with the consent of the Speaker by Notice given at any time before the sitting for which the question has been placed in the list. According to Rule 48 (2) a question can also be withdrawn if the member makes a statement to that effect in House when his question is called by the speaker. The Rules, therefore, provide for withdrawal apart from by giving Notice but also instantaneously when it is called for answer. Withdrawal can be done at any time from the time of tabling the Notice till it is actually called in the House for answer. An issue becomes the property of the Hosue only when leave of the House is required for its withdrawal. However, in case of questions the only requirement contemplated by the Rules is obtaining the consent of the Speaker.

The Members who tabled the questions notified their intention to withdraw their question well advance and obtained my consent therefore.

I rule that the contention of Sri Vanka Satyanarayana that a question printed in the list become property of the House is not correct and declare that the withdrawal is in order. Howerver the member who raised the objection or any other Member my give notice of Question on the same subject and it

will be admitted and posted. Vanka Satyanarayana (Objecter) and others gave note and admitted and posted for today as S.N.Q.

ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు

భూగరిష్ట పరిమితి చట్టం క్రింద మిగులు భూములు పంపకం

32-

*2229- సర్వశ్రీ పి. రామయ్య,(నిడుమోలు) కె. రాములు (ఇబ్రహింపట్నం) సి.హెచ్. రాజిరెడ్డి (జనగాము) జె. వెంకయ్య (అల్లూరు) జి. వెంచయ్య (సంతనూతలపాడు) :- రెవిన్యూ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) భూగరిష్ట పరిమితి చట్టం క్రింద మిగులు భూములను, బంజరు భూములను త్వరితగతిన పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం వాస్తవమేనా;

(ఆ) రాష్ట్రంలో 1995-96 సంవత్సరంలో 3 (మూడు) లక్షల ఇళ్ళ స్థలాలను కేటాయించాలని ప్రభుత్వం యోచించిన విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) అయినచో, పై నిర్ణయాన్ని అమలు పరచుటకు తీసుకున్న చర్యఏమి?

రెవిన్యూశాఖామంత్రి (శ్రీ టి. దేవేందర్ గౌడ్) :- (అ) అవునండి

(ఆ) అవునండి

(ఇ) వ్యవసాయ అవసరాల నిమిత్తం 1995-96లను 88.627.42 ఎకరాల విస్తీర్ణంగ ప్రభుత్వం భూమిని, 9864.39 ఎకరాల గరిష్ట పరిమితి మిగులు భూమిని పంపిణీ చేయడం జరిగింది. 1995-96 సంవత్సరంలో 3.00 లక్షల ఇండ్ల స్థలాలను కేటాయించాలని తీసుకున్న నిర్ణయాన్ని అమలు పరచాల్సివుండిగా, రాష్ట్రంలోని కలెక్టలందరికి 19-9-1995 తేదీ, సాధిక సంక్షేమ (సి) శాఖ ఎం.ఎస్.నె. 89 జి.ఓ.లలో ప్రభుత్వం, ఉత్తరువ్యులు జారీచేసింది. ప్రయివేటు బూములను సేకరించిన తరువాత 31-3-1996 వరకు 2,27,764 ఇండ్ల స్థలాలను కేటాయించడం జరిగింది. మిగిలిన 72,236 ఇండ్ల స్థలాలను పంపిణీ చేసే లక్ష్యాన్ని సాధించడానికి చర్యలు తీసుకోవడం జరుగుతున్నది.

అదే విధంగా, ఇదేకాకుండా ప్రభుత్వ భూములు - ప్రభుత్వాపరంగా 2,63,024 మందికి, సీలింగ్ సర్‌ప్లస్ 3,732 మందికి, మొత్తం 2,66,756 మందికి పట్టాలు ఇవ్వడం జరిగిందని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ పి. రామయ్య :- సర్, ఈ భూసంస్కరణలు మనదేశం మన రాష్ట్రం ముందుకు పోవడానికి చాలా కీలకమైనవి. అందరమూ ఒప్పుకుంటాము. కాని మంత్రిగారు గత సంవత్సరం జరిగిన విషయాలు చెప్పారు. వారు అనుకున్న ప్రకారం లెక్క వచ్చింది. భూములు పేదల చేతులలోకి వెళ్లాయా లేదా, వారికి స్వాధీనం చేశామా లేదా అనేది చెప్పాలి. తరువాత కోర్టు వివాదాలలో ఎన్ని కేసులలో ఎంతభూమి వుంది? సీలింగ్ యాక్ట్ ప్రకారం ఈ కోరు

పేచీలలో ఎన్ని కేసులలో ఎంత భూమి వుంది? ఈ కేసులను పరిష్కారం చేసే విషయంలో అప్పిలేట్ ట్రిబ్యునల్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా తీర్పు ఇస్తే, అంతటితో సరిపెట్టుకునే పద్ధతిని అధికారులు అవలంభిస్తున్నారు. అలా కాకుండా హైకోర్టుకు, సుప్రీంకోర్టుకూ అప్పీలు చేసుకునే అవకాశం ప్రభుత్వానికి ఉంది. కాని అలా అప్పీలు చేసుకోకుండా, చురుగ్గా అన్ని డాక్యుమెంట్లూ పెట్టి ప్రభుత్వానికి అనుకూలంగా భూమి రావాలనే సంకల్పంతో అధికారులు పనిచేయడంలేదు. కలెక్టర్లకు అధికారాలను ఆధరైజ్‌చేసినా, వాటిని ఫైల్‌చేసే గవర్నమెంట్ ప్లీడర్స్ చురుగ్గా వ్యవహరించకుండా చాలా కేసులలో ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారు.

అందుచేత ఈ కేసులనే సత్వరం పరిష్కారం చేయడానికి హైకోర్టులో ప్రత్యేకంగా ఒక బెంచ్ ఏర్పాటు చేస్తారా? తరువాత 20 ఏళ్ల క్రిందట ఈ మిగులు భూములను లబ్ధిదారులకు ఇచ్చినా, 20 ఏళ్ల తరువాత హైకోర్టు ప్రభుత్వానికి వ్యతిరేకంగా తీర్పులు ఇస్తుంటే, 20 ఏళ్ల క్రితం ఎస్.సి., ఎస్.టి.లు అంతో, ఇంతో ఖర్చు పెట్టుకుని వారు శ్రమపడి సాగుచేసుకుంటే వారిని వెళ్లగొట్టే పరిస్థితి వచ్చింది. అటువంటి పరిస్థితులలో రెవ్యూ పిటిషన్‌ను వేసి లబ్ధిదారులకు
9.40 అవకాశం కల్పించే విధంగా ప్రభుత్వం వ్యవహరించడం లేదు. హైకోర్ట్ ల్యాండ్
ఉ॥. పర్చేజ్ క్రింద చెప్పి ఉంది.హైకోర్ట్ డైరెక్షన్ ద్వారా డబ్బు తీసుకొని భూమి ఇవ్వాలనే నిబంధన పెట్టి ఆ పేద లబ్ధిదారులకు సహాయపడే విషయం ప్రభుత్వం ఆలోచిస్తుందా? రెండవది సుప్రీంకోర్ట్ కొన్ని డైరెక్షన్స్ ఇచ్చింది. ల్యాండ్ సీలింగ్ చట్టాన్ని సవరించాలని అన్నారు. సుప్రీంకోర్టు డైరెక్షన్‌తో ల్యాండ్ సీలింగ్ చట్టానికి సవరణ తెస్తారా లేదా? క్లాసిఫికేషన్ ఆఫ్ ల్యాండ్‌కి వచ్చినట్లయితే, ఇంతకుముందు చట్టం తెచ్చిననాడు రకొన్ని చోట్ల భూములన్నీ మెట్టప్రాంతాల్లో ఉన్నాయి. ఇప్పుడు ప్రాజెక్టున్నీ వచ్చిన తరువాత అభివృద్ధి చెంది మాగాని భూములయ్యాయి. వాటిని మాగాణి భూములుగా చేసి సీలింగ్ చట్టం పరిధిలో తెచ్చి పంపిణీ చేస్తారా? ఇక హౌజ్‌సైట్స్‌కి సంబంధించి చేసినట్లయితే, ప్రభుత్వం చెప్పిన లెక్కలన్నీ కాగితాల మీదనే ఉన్నాయి. అవార్డ్ పాసయిన తరువాత బెనిఫిషరీస్‌కి అవి అప్పగించి స్వాధీనం చేసిన సైట్స్ ఎన్ని? ఈ ల్యాండ్ అక్విజిషన్ చట్టం కొంత లోపభూయిష్టంగా ఉంది. కాగితం పెట్టిన తరువాత నుండి ఆ స్థలం ఆ పేదవారికి దక్కేదాకా ఆ భూమి యజమాని ఏ సందర్భంలో అయినా, ఏ దశలో అయినా కోర్టుకి వెళ్లి స్టే తెచ్చి దాదాపు 15 సంవత్సరాలు ఆపేసే పరిస్థితి ఉంది. అందువల్ల ల్యాండ్ ఆక్విజిషన్ యాక్ట్‌కి సవరణ తీసుకురావలసిన అవసరం ఉంది. ప్రభుత్వం గుర్తించిందా? సవరణ చేసే ఏర్పాటు చేస్తారా?

శ్రీ బి. దేవేందర్ గౌడ్ :- మిగతావారు కూడా అడిగితే ఒక్కసారే చెప్పడానికి వీలుంటుంది. రాములుగారు అడిగిన ఉపప్రశ్న ఎంటైర్ ల్యాండ్ సీలింగ్ యాక్ట్ ఒకసారి థరోగా చెబితేతప్ప క్లారిటీ రాదు. మిగతా వారు అదే అడుగుతారు. అందుకే తరువాత చెబుతాను.

శ్రీ జక్కా వెంకయ్య :- అధ్యక్ష్యా, ఇంతకుముందు అవధికార తీర్మాన సందర్భంలో పార్టీ ఫ్లోర్ లీడర్స్‌ని అత్యవధిని పిలిచి సమావేశం ఏర్పాటు చేసి అందరితో మాట్లాడిన తరువాతే సవరణలు తెస్తామని 6 నెలల క్రితం బడ్జట్ సమావేశంలో రెవెన్యూశాఖామాత్యులు చెప్పారు. ఇంతవరకూ ఫ్లోర్ లీడర్స్‌ని పిలవలేదు. ఇప్పుడయినా అంటే ఎప్పుడు పిలిచి దీనిని సరిచేస్తారో చెప్పవలసినదిగా తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. నెల్లూరు జిల్లాలో విడవలూరు మండలంలో, ముదివర్తి గ్రామంలో 161 ఎకరాలు 20 సంవత్సరాల క్రితం పంపకానికి వచ్చి

ఇంతవరకూ పంపకం జరగలెదు రెవెన్యూ మంత్రిగారికి రెండుసార్లు ఈ మేరకు పిటిషన్ అందచేసాను ఇప్పుడక్కడ ప్రజలు వెళితే క్రిమినల్ కేసులు పెడుతున్నారు. పోలీసు అధికారులు తమకు పైనుండి ఫోన్లు వచ్చాయని చెప్పి పేదవారిని అరెస్ట్ చేసి జైళ్లలో పెడుతున్నారు నిన్న ఒక కంప్లయింట్‌తో ఒక హరిజనుడి మీద కేసు పెట్టారు. రేబాల సుందరరామిరెడ్డి గారు భూ సంస్కరణలకు వదిలిపెట్టిన భూములను తన ఆధీనంలో పెట్టుకొని రొయ్యల గుంటలు పెట్టి అక్కడ స్థానిక ప్రజలకు చెందకుండా చేస్తున్నారు. 3 ఎకరాల డిస్‌ప్యూట్ ఉంటే 160 ఎకరాలు అనుభవిస్తున్నారు. పోలీసులు భూసంస్కరణలకు వచ్చే భూములకు పేదలకు ఇచ్చేటప్పుడు పోలీసులు పేదలవైపు నిలబడతారా, భూస్వాములవైపు నిలబడతారా దీనికి సంబంధించి పోలీస్ డిపార్ట్‌మెంటే ఒక ప్రకటన చేయాలని కోరుతున్నాను. మామూలుగా పోలీసులు భూసంస్కరణల విషయంలో పేద హరిజనులమీద. పేదవారి మీద కేసులు పెడుతున్నారు. దీనిని ఉపసంహరించుకోవలసిందిగా కోరుతున్నాను. నెల్లూరులో ఇందుకూరుపేట మండలంలో 8 ఎకరాలలో బెంకాయ చెట్లు 8 సంవత్సరాల నుండి ప్రభుత్వ స్వాధీనమయినాకాని పేదవారు పంచాలని కోరినాకాని పంపకం చేయకుండా గునపాటి రామచంద్రారెడ్డి అనే వ్యక్తి పలుకుబడి కలిగిన వ్యక్తి పంచకుండా వీటిని వారు కాపాడుతున్నారు. దీనిమీద చర్య తీసుకోవాలి ఎన్ని విజ్ఞప్తులు ఇచ్చినా ఉపయోగం లేకుండా ఉంది. మడవర్తిగ్రామం, ఇందుకూరుపేట నారాయణరెడ్డికి సంబంధించింది తక్షణమే పేదలకు పంచుతారా?

శ్రీ కె. రాములు :- రెవెన్యూ శాఖామాత్యులు అంకెలు మాత్రమే చెప్పారు. వాస్తవంగా రాష్ట్రంలో ప్రభుత్వ స్వాధీనంలో ఉన్న భూమి ఎంత? బంజరు భూమి ఎంత? ఈ విషయం జిల్లాలవారీగా చెప్పగలరా? అదేవిధంగా కొంత బినామీపేర్లమీద భూములు స్వాధీనం చేసుకొని భూస్వాములు అనుభవిస్తున్నారు. ఆ సందర్భంగా ఇది ఫలానా భూమి అని వ్యవసాయ కార్మికులు రుజువు చేసే సందర్భంలో వారి మీద తప్పుడు కేసులు పెట్టారు. వాటిని విత్‌డ్రా చేస్తారా? దయచేసి జిల్లాలవారీగా ఏభూమి ఎంతవరకు పంచారనేది చెబుతారా? ట్రిబ్యునల్, అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్. హైకోర్ట్‌లో ఎన్ని కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. వాటికిగాను ఎంతకాలంలో పరిష్కారం కనుగొంటారు ఈ విషయాలకు వెంటనే సమాధానం చెప్పగలరని తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను

శ్రీ సి.హెచ్. రాజారెడ్డి :- అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమయినది. మంత్రిగారు ఇదివరకు లేదంటున్నారు. ఇప్పుడు వస్తున్న ప్రశ్నకు ప్రభుత్వం పంచడానికి సిద్ధంగా ఉందని అంటున్నారు. ప్రభుత్వం భూమి పంచినదానిలో ఒక భాగమయితే, బినామి పేర్లతో భూస్వాముల దగ్గర ఉన్న భూమి ఒకటి. పంచిన భూమికి పట్టాలు ఇచ్చారుకాని భూమిని పేదలకు చూపని మాట వాస్తవమా? హైకోర్ట్‌లో మనకు వ్యతిరేకంగా ఎన్నో కేసులు వచ్చాయి. అందులో ఎంతభూమి ఉంది. మనం పెట్టిన గవర్నమెంట్ ప్లీడర్లు భూస్వాములతో కుమ్ముకయిన మాట వాస్తవమా? దీనికిగాను ప్రభుత్వం తీసుకొన్న చర్యలు ఏమిటి? వరంగల్ జిల్లాలో రెవ్యూచేసిన 10 ఎకరాల భూమి తేలిన మాట నిజం. దానిని 8 మాసాల క్రితం పంచమని చెప్పారు. ఇంతవరకూ పంచలేదు. ఈ పేదలకు పంచవలసిన భూమి పేదలకు

ఆక్రమించుకుంటే యం ఆర్.వోలు భూస్వాములలో కుమ్మక్కయి దొంగ పట్టాలు ఇచ్చారని వారి ముందే రుజువయ్యింది. కాబట్టి రెవెన్యూ అధికారుల మీద చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు. వారిమీద చర్యలు తీసుకుంటారా? జిల్లాల వారిగా మిగులు భూములు ప్రభుత్వం ఎవరెవరికి పంచింది. ఎంత మందికి పట్టాలు చూపించింది. ఏ వసతులు కల్పించిందీ ఇవన్నీ క్లియర్‌గా చెప్పాలని కోరుతున్నాను. మొత్తం రౌండప్‌గా ఇంత పంచామని కాదు. ఇంప్లిమెంటేషన్‌లో ఎంతవరకూ వచ్చింది. హైకోర్టులో కేసులు మొత్తం 80 శాతం వ్యతిరేకంగా వస్తే సుప్రీంకోర్టుకి పైల్ చేసి భూమిని స్వాధీనం చేసుకుంటామని అన్నారు. సెపరేట్‌గా ఒక సెల్ ఈ కోర్టు కేసులు పెట్టడానికి పెడతామన్నారు. ఇంతవరకూ రాష్ట్ర వ్యాప్తంగా ఒక ప్రత్యేకమయిన విభాగాన్ని ఈ భూములను స్వాధీనం చేసుకోడానికిగాను ఏర్పాటు చేశారా? గవర్నమెంట్ ప్లీడర్స్ పెయిల్ అయ్యారు. ఇది వాస్తవం. గత సమావేశంలో ఈ భూములకు సంబంధించి హైకోర్టులో వ్యతిరేకంగా వచ్చినప్పుడు ఒక సెల్ ఏర్పాటు చేస్తామన్నారు. అది ఎప్పుడు ఏర్పాటు చేస్తారు?

శ్రీ జి. చెంచయ్య :- మంత్రిగారు ఈ భూసంబంధిత విషయమై కొంత లోతయిన స్టడీ చేస్తున్నారు. దానికి కాదనడం లేదు. అయితే ప్రధానంగా దృష్టికి రావలసిందేమిటంటే, చట్టం లోపభూయిష్టంగా ఉంది. రాములుగారు అన్నారు. మా జిల్లాలో ఉరపాకులో దేవరపల్లి కోటమ్మ 15 సంవత్సరాల క్రితం 1,550 ఎకరాల భూమి ఉంది, తీసుకోమని ప్రభుత్వానికి వ్రాసి ఇచ్చింది. కాని ఇంతవరకూ ఆ భూమి సంగతి ప్రభుత్వం పట్టించుకోలేదు వాడు ఓడిపోయారు. తరువాత 11 గ్రామాలకు సంబంధించిన విషయం పేదలు ఎక్కువ మంది దాని మీద కేంద్రీకరించి ఉన్నారు. చాలాసార్లు చెప్పారు. కాబట్టి ఆ భూమిని పంచిపెట్టాలని కోరుతున్నాను. కుంకల మర్రిలో దాదాపు 150 ఎకరాలు 18 సంవత్సరాలకు ఇప్పుడు పట్టాలు ఇచ్చారు. తరువాత, తిరిగి ఆ భూమిని మిగులు భూమి క్రింద ఇచ్చారు. అనంతరం ఆభూమిని వీరు 9.50 చదరం చేసుకొని పంటలు చేసుకొన్న తదుపరి తిరిగి భూస్వాములు తీసుకోడానికి ఉ॥. పెద్ద ప్రయత్నం చేస్తున్నారు. 4.5 ఎకరాల భూములు తీసుకొడానికి వారు సిద్ధమైనారు. ఇప్పుడు అందులో ఘర్షణలు జరుగుతున్నాయి. ఈ విషయం మంత్రిగారు ఆలోచించాలి.

అధ్యక్షా, ప్రకాశం జిల్లాలో ఇళ్ల స్థలాల సమస్య ఎక్కువగా ఉంది. మీరు డబ్బు లేదంటున్నారు. గతంలో కేటాయించిన డబ్బు ఏమైందో తెలియడం లేదు. ఈ విషయం కూడా మంత్రిగారు చెప్పాలి. ఈరోజు మొత్తం సెటిల్‌మెంట్ భూములు, పోరంబోకు భూములు చాలా పెద్ద ఎత్తున ఉన్నాయి. వీటి విషయమై మంత్రిగారు చర్యలు తీసుకోవాలి. పేదలు హైకోర్టులకు రాలేకపోతున్నారు. పెద్ద ఎత్తున కేసులు పెడుతున్నారు. వాటిని సవాలు చేసి కోర్టులో నిలబడి రెవిన్యూ శాఖ సహకారం ఆదరించకపోతే పేదలకు భూములు దక్కవు. ఈ విషయమై కూడా మంత్రిగారు సరైన సమాధానం ఇవ్వాలి.

Sri Asaduddin Owaisi (Charminar): - Mr. Speaker Sir, there are two supplementanes. Sir, is it a fact that in city itselt there are hundreds of acres of land which come under Urban Land Ceiling and house pattas are

not given. Secondly in old city a place called Farooq Nagar, the house site pattas were given on 15th August 1995 to the poor people living over there and the Shamsheergunj Police Station Insector and the constables are stopping these people from constructing their houses on those patta lands which were given to them. The M.R.O., Charminar has written a letter that this is U.L.C. land and pattas have been given. But despite that the Shamsheergunj Inspector is not taking the orders of the M.R.O. That whereas a Collector, Hyderabd's letter says that only Survey No: 266 - Which is a place wnere the Revenue Department has given land to the Police people to establish their colony. Apart from that they cannot claim that another land belonging to others. Through you Sir, It is an important issue - you please order for an enquiry into it.

శ్రీ ఎ.కె.ఎ.వి. మహేశ్వరరావు (అల్లవరం) :- అధ్యక్షా, ముందుగా రెవిన్యూశాఖ మంత్రి గార్కి జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. ఈస్ట్ గోదావరి, వెస్ట్, గోదావరి, కోనసీమ భూములు ఎంత భరీదైనవో అందరికీ తెలుసు. ల్యాండ్ సీలింగ్ యాక్ట్ క్రింద తీసుకొన్న భూములను అటు పేదలకు ఇవ్వకుండా ప్రభుత్వం ఏమిచేయకుండా వేస్ట్‌ల్యాండ్స్‌గా ఉంచింది. ఇవి ఎప్పటిలోపు పేదలకు పంచిపెడతారు? ప్రభుత్వం మూడు లక్షల మందికి ఇండ్ల పట్టాలు ఇవ్వాలని కొన్ని పట్టాలు ఇవ్వడం జరిగింది. కానీ, నిన్న మొన్న హైకోర్టు ఒక తీర్పులో దేవస్థానం భూములు ఇళ్ల స్థలాలుగా ఇవ్వకూడదని చెప్పారు. ఈ తీర్పుదృష్ట్యా ఇంతకుముందు ఇచ్చిన భూములను వెనుకకు తీసుకొనే పరిస్థితి ఉందా? పేదవర్గాలకు భూములు ఇస్తామన్న మాట ఎలా-నెరవేరుతుంది?

శ్రీ వి. వేణుగోపాల్ రెడ్డి :- అధ్యక్షా, చాలామంది గౌరవ సభ్యులు చాలా అంశాలు లేవనెత్తారు. ఈ ప్రశ్నలకు న్యాం చేయాలంటే కనీసం అరగంటకు పైన వివరణ ఇవ్వాల్సిఉంటుంది.

(అంతరాయం)

రెవిన్యూశాఖకి సంబంధించిన డిమాండ్స్ పైన గౌరవ సభ్యులు మాట్లాడారు. అప్పుడే చాలా స్పష్టముగా అన్ని విషయాలు చెప్పడం జరిగింది. ఇప్పుడు బ్రీఫ్‌గా చెపుతాను. గౌరవ సభ్యులు శ్రీ రామయ్యగారు మాట్లాడుతూ హైకోర్టు మరియు ఇతర కోర్టులలో పెండింగ్ కేసులు ఎన్ని ఉన్నాయనీ. వీటి విషయమై ఏమిచర్యలు తీసుకొంటున్నారని ప్రశ్నించడం జరిగింది. దీనికి ఒక లక్ష 49 వేల 327 ఎకరాల భూమి విషయం కోర్టులో పెండింగ్‌లో ఉంది. దీనిని పరిష్కరించడానికి ఒక స్పెషల్ బెంచి ఏర్పాటు చేయమని హైకోర్టు వారికి ముఖ్యమంత్రిగారు లేఖ వ్రాయడం జరిగింది. డిల్లీలో జరిగిన రెవిన్యూ మంత్రుల సమావేశములో కేంద్రప్రభుత్వాన్ని కూడా రిక్వెస్ట్ చేశాము. వారు అన్ని రాష్ట్రాల నుంచి సమాచారం తెప్పించుకొంటామని అన్నారు. మేము కూడా పంపించడం జరిగింది. సుప్రీంకోర్టులో ఉన్న కేసులను కూడా డిస్పోజ్ చేయడానికి అక్కడ కూడా సపరేట్ బెంచి ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుని రిక్వెస్ట్ చేస్తుందని చెప్పారు. వీటిని అతి తొందరగా డిస్పోజ్ చేయడానికి చర్యలు తీసుకొంటున్నాము.

టోటల్ ఎక్స్‌టెంట్ ల్యాండ్ ఎంత? ల్యాండ్ పర్చేజింగ్ స్కీమ్‌లో ఈనాడు ఒకవేళ పొరపాటున కోర్టులలో మనం ఇచ్చిన పట్టాలు. భూముల విషయంలో ఓడిపోతే ఆ సందర్భంలో పేదలకు. ముఖ్యంగా దళితులకు ఆ ల్యాండ్ పర్చేజింగ్ స్కీమ్ ఇవ్వాలని అన్నారు. ఆ విధంగానే చేస్తామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. గౌరవ సభ్యులు శ్రీ జక్కా వెంకయ్య మాట్లాడుతూ వారి నియోజకవర్గంలోని విషయాలు చెప్పారు. వారు నాతో మాట్లాడడం జరిగింది. కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లతాను. చాలా ఫరమ్‌గా ఉండమని వారికి చెప్పడం జరిగింది. రాములుగారు మాట్లాడుతూ డిస్ట్రిక్ట్ వైజ్ పర్టిక్యులర్ కావాలని అన్నారు. ఏ ఏ జిల్లాలలో ఎంత ఇచ్చామో వారికి స్పష్టముగా ఇస్తాను. 1969వ సంవత్సరంనుంచి నా దగ్గర ఫిగర్స్ ఉన్నాయి. 28 లక్షల 83 వేల 327 మందికి 47 లక్షల 70వేల 68 ఎకరాల భూమి పేద ప్రజానీకానికి 1969 నుంచి ఇప్పటివరకు పంచడం జరిగింది. ఈప్రభుత్వం వచ్చిన తరువాత అత్యంత శ్రద్ధ తీసుకొని హౌజ్ సైట్స్, సర్‌ప్లస్ ల్యాండ్, గవర్నమెంట్ ల్యాండ్స్ 88 వేల ఎకరాలే కాకుండా ఈ మధ్య కాలంలో లక్షకు పైగా పైన ఎకరాలకు ఇచ్చాము. ఈవెన్ హౌస్‌సైట్స్ ఎప్పుడూ ఇవ్వని విధంగా ముఖ్యమంత్రి గారు వచ్చిన తరువాత ఆయన ఆదేశానుసారం రెండు లక్షల 63 వేలకు పైన ప్రభుత్వ భూములనే హౌస్ పట్టాలు ఇచ్చాము. హౌస్ పర్చేజింగ్ స్కీమ్ కాకుండా వాటి నిమిత్తం 5 లక్షల మందికి ఇవ్వడం జరిగింది. చెంచయ్యగారు మాట్లాడుతూ 11 గ్రామాలలో ప్రాబ్లం ఉందని అన్నారు. ఆ పర్టిక్యులర్ మాకు ఇవ్వండి. 150 ఎకరాల గురించి చెప్పారు. దానిని పర్స్యూ చేస్తాను. శ్రీ ఓవైసీగారు అర్బన్ ఏరియాల గురించి మాట్లాడుతూ సర్‌ప్లస్ ల్యాండ్ ఉందన్నారు. 508 జి.ఓ. ప్రకారం చాలామందికి రెగ్యులరైజ్ చేశాము. స్పెసిఫిక్‌గా షారూఖ్ నగర్ గురించి చెప్పారు. ఈ స్పెసిఫిక్ కేసు విషయమై హైదరాబాద్ కలెక్టర్‌కి చెప్పి తగిన విధంగా న్యాయం చేస్తాను.

(అంతరాయం)

శ్రీ పి. నాగేశ్వరరావు :- అధ్యక్షా, హౌస్ సైట్స్ ఇవ్వాలని ఒక లక్ష్యం పెట్టుకొన్నారు. 1995-96వ సంవత్సరానికి గాను మూడు లక్షల ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి లక్ష్యంగా పెట్టుకున్నారు. 1995-96, 1996-97 కూడా అయిపోయింది. రేపు రాబోయే 31 మార్చికి అయిపోతుంది. 1997-98వ సంవత్సరం బిగిన్ అయినప్పటికీ ఇంకా 72 వేల 336 స్థలాలు ఇవ్వాలి. గత సంవత్సర ఒక్క సైట్‌కూడా ఇవ్వలేదు. నా నియోజకవర్గంలోని పందిళ్లపల్లి గ్రామంలో 46 లక్షలు డి.డి.ఆర్.సి. ఇచ్చిఆపేశారు. అంటే డబ్బు ఉందా? లేదా? హౌస్ సైట్స్‌కి డబ్బు ఉందా? లేదా? ఈ సంవత్సరమైన పూర్తిచేయడానికి ప్రయత్నం చేస్తారా? అసైన్‌మెంట్ కమిటీలు ఉన్నాయి. ఈ హౌస్‌సైట్స్ ఇవ్వడానికి ఆ కమిటీలను ఫంక్షన్ చేయిస్తారా? లేదా? తెలియజేయాలి.

10.00 శ్రీ డి. చినమల్లయ్య (ఇందుర్తి) :- అధ్యక్షా, 1982లో సుప్రీంకోర్టు ఒక సలహా ఉ॥ యిచ్చింది. ఆ తీర్పు మేరకు భూగర్భ పరిమితిని సవరించే చట్టం తెచ్చే ఆలోచన ఈ ప్రభుత్వానికి వుందా లేదా? 1992 లో ఆనాటి ప్రధానమంత్రి శ్రీ పి.వి.నరసింహారావుగారు మొత్తం రెవిన్యూ మంత్రులను సమావేశపరిచారు. 1973లో చట్టంచేయబడిన తరువాత భూములలో చాలా వర్గీకరణలు చేయబడ్డాయి, - అనేక కుంటలు, చెరువులు, కాల్వలు, ప్రాజెక్టులు వచ్చాయి. కనుక తిరిగి ఆ చట్టాన్ని సవరించవలసి వుందని అందరూ ఏకగ్రీవంగా

అంగీకరించారని వారు కోరారు. అందుకు రెవిన్యూ మంత్రులందరూ ఒప్పుకున్నారు. కనుక ప్రస్తుత పరిస్థితులలో ప్రభుత్వానికి ఆ చట్టం గురించిన ఆలోచన ఏమైనా వుందాని ప్రశ్నిస్తున్నాను. నేడు ప్రజాస్వామ్యంలో అంతా మీరు పేద ప్రజలకు ఏదో మేలు చేస్తారని చాలా ఎదురు చూస్తున్నారు. కనుక ఆ విషయం గూర్చి మీరు చెప్పాలి. అలాగే మీరు ఈ భూముల గూర్చి కోర్టులో ఒక లక్షా 49 వేల 320 ఎకరాల భూమి పెండింగులో వుందని చెప్పారు. మరి దాని పరిష్కారం కొరకు మీరు ఏమి చర్యలు తీసుకోవాలని ఆలోచిస్తున్నారు?,తెలియజేయవలసిందిగా కోరుతున్నాను. ఇకపోతే ఇండ్ల స్థలాల గూర్చి చూస్తే 20 సంవత్సరాల నుంచి ఎదురు చూస్తున్నా కొందరికి ఇండ్ల స్థలాలు దొరకలేదు. మరి మళ్లీ మీరు 3 లక్షల ఇళ్లు యిస్తున్నట్లు ప్రకటించారు. చాలా సంతోషం. కృతజ్ఞతలు. కానీ ఎప్పటినుంచో వుంటున్న వాళ్లకు, వీళ్లకు కలిపి ప్రభుత్వం ఇళ్ల స్థలాలు యిచ్చే ఏర్పాటు ప్రభుత్వం చేస్తోందాని తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎం ఏ. గఫూర్ (కర్నూలు):- మన గౌరవ మంత్రిగారు తమ సమాధానంలో 3 లక్షల ఇళ్ల స్థలాలకుగాను 2 లక్షల 27 స్థలాలు పంచామని అన్నారు. మరి 2 సంవత్సరాలు పూర్తి అవుతున్నా ఇంతవరకూ దానిపై ఎటువంటి చర్య తీసుకోలేదు. నాకు తెలిసినంతవరకూ రెవిన్యూ డిపార్టుమెంటువారికి, ఎండోమెంట్స్ డిపార్ట్‌మెంట్‌వారికి మధ్య సమన్వయం లేదని తెలుస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా ఎండోమెంట్స్ ల్యాండ్స్‌ను కూడా హౌస్‌సైట్స్‌గా ఎక్వైర్ చేయడం జరుగుతోంది. అయితే ఎండోమెంట్స్ డిపార్టుమెంట్‌వారు ప్రతిచోటా ఆటంకాలు కల్పిస్తూ ఒక్క సెంటు భూమిని కూడా రెవిన్యూ డిపార్టు మెంటుకు హ్యాండోవర్ చేయడంలేదు. అందువల్ల అర్బన్ ఏరియాలలో ప్రత్యేకంగా ఇండ్ల స్థలాల పంపకం ఆగిపోయింది. దీనివల్ల పేదలకు ఇళ్ల స్థలాలు యివ్వడం అనే కార్యక్రమం నిలచిపోతున్నది. కనుక రెవిన్యూ, ఎండోమెంట్ డిపార్ట్‌మెంట్స్ మధ్య సమన్వయం కల్పించేందుకు మంత్రిగారు ఏమైనా చర్య తీసుకుంటారాని తమద్వారా కోరుతున్నారు.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి (కార్వాన్):- అధ్యక్షా, హైదరాబాద్ సిటీలో ఇండ్ల స్థలాలకొరకు పేదలకు పట్టాలు యివ్వడం జరుగుతున్నది. అయితే 1985-86లో పాట్టి శ్రీరాములు నగర్ గుడిమల్కాపూర్ వద్ద, ఝాన్‌సింగ్ టెంపుల్ వద్ద వెనుక వుంది. అది రెండు ఎకరాల భూమి ఆ భూమిలో పట్టాలు యిచ్చినా కూడా యింతవరకు పొసెషన్ యివ్వలేదు. ఇంతవరకు, రౌడీయిజం, గుండాయిజం జరుగుతున్నది. కోర్టులో కేసుపెట్టారు. స్టేను వారు యింతవరకు వెకేట్ చేయలేదు. తరువాత 335/1 సర్వే నంబరులో గుడి మల్కాపూర్‌లో మూడున్నర ఎకరాల భూమి సర్‌ప్లస్ ల్యాండుగా డిక్లేర్ అయింది. అయితే సర్‌ప్లస్ ల్యాండ్‌గా యిక్కడ ఒకటిన్నర ఎకరాల భూమి డిక్లేర్ అయినప్పటికీ వారు మళ్లీ ఆ భూమి తమకే చెందాలని ప్రయత్నిస్తున్నారు. ఆ భూమిని కాపాడుకునేందుకు అక్కడ వుంటున్న ప్రజలు కోర్టుకు కూడా వెళ్లారు. చీఫ్ జస్టివ్ వాళ్ళమ కాపాడవలసిందిగా ఉత్తర్వులు కూడా యిచ్చారు. అయినప్పటికీ యింతవరకూ ఎటువంటిచర్యలు తీసుకోబడలేదు. గతంలో ఉన్న ప్రభుత్వాలు కూడా 20 సంవత్సరాల క్రితం నుంచి ఆయా భూములలో వున్న వారికి కూడా 300 గజాల వరకు పట్టాలు యివ్వడం జరుగుతున్నది. ఇబ్రహీం పట్నంలో వున్నటువంటి వారు 150,200,100 గజాలు భూముల చొప్పున వున్న భూములలో దాదాపు 100 సంవత్సరాల నుంచి వుంటున్నారు. అయితే వారిపందరివీ ఈరోజు వున్న రేటు ప్రకారం ఆ భూములకు రేటు చెల్లించవలసిందిగా

కలెక్టర్‌గారు ఒక నోటీస్ యిచ్చారు. మరి ఇది ఎంతవరకు సమంజసం. సీలింగ్ భూములకు, 100 సంవత్సరాలనుంచి అక్కడ వుంటున్న వారు యిప్పుడు ఈరోజు రేటు చెల్లించమనడం ఎంతవరకు సమంజసం? మరి ప్రభుత్వం ఇందుకు సమాధానం చెప్పాలని కోరుతున్నాను. స్పీకరు ఆదేశాల మేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ అర్బన్ ల్యాండు సీలింగును తొలగించాలని వుంది. అయినప్పటికీ ఈ భూములను ఆక్రమణదారులు కబ్జాచేస్తున్నారు. మరి ప్రభుత్వం పేద ప్రజలకు లాభించడానికి. సీలింగును తొలగించడానికి, సొసైటిలకు పర్మిషను యివ్వడానికి ముందుకు వస్తుందాని తమ ద్వారా అడుగుతున్నాను.

శ్రీ ఎం.శేషగిరి రావు (బాపట్ల) :- అధ్యక్షా, ఈ భూములను ఇండ్ల స్థలాలకు పంపిణీ చేయడంలో ఏవైనా ఆటంకాలు వున్నాయా? రెవిన్యూ డిపార్ట్‌మెంట్ ఈ భూములను పేదలకు పంచేందుకు సిద్ధంగా వుందా? లేక ఏమైనా అభ్యంతరాలు వున్నాయా? లేక ఈ పరిస్థితులలో ప్రభుత్వ భూములను పంచడంలో ఏమైనా నిబంధనలు వున్నాయా? అలా వున్నట్లయితే వాటిని స్పష్టంగా తెలియజేయవలసిందిగా తమద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. ఈ భూములను ముందు పేద ప్రజలకు యిస్తాము అని చెప్పారు. ఇప్పుడు యివ్వడం లేదు. కనుక ఆ విషయం గూర్చి తెలుపవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ జి. ముప్పయ్య చౌదరి :- అధ్యక్షా, లక్షలాది ఎకరాల భూమి ఇళ్లస్థలాలుగా పంపిణీ చేయడం అన్నది. ఈ విధానం సుబ్బి పెళ్లి వెంక చావుకు వచ్చినట్లు అవుతున్నది. ప్రభుత్వం 3లక్షల ఇళ్ల స్థలాలు పంపిణీ చేస్తున్నారు. ఇది గత మూడు సంవత్సరాలుగా కలిపా? లేక ఎలా అన్నది వివరాలు చెప్పవలసిందిగా కోరుతున్నాను. ఈ సమస్య విషయంలో, పట్టణాలలోని భూముల గురించి ఇందాక గపూర్‌గారు, ఒవైసీగారు మాట్లాడారు. నిజానికి పట్టణ ప్రాంతాలలో భూములు లేవు. అక్కడ అనేక ఎన్ క్రోచర్స్ వున్నారు. పేద ఛాళ్లను ప్రక్కకు తప్పించాలన్నా సెంటు భూమి కూడా ఆప్రాంతంలో లేదు. పట్టణ ప్రాంతాలలో భూములు లేవు గనుక ఉప పట్టణాలను తీర్చిదిద్దేందుకు సాటిలైట్ టౌన్స్ ఏర్పాటు చేయాలను కుంటున్నారు. రాజమండ్రి పట్టణంలో ఒకసాటిలైట్ టౌన్ నిమిత్తం 190 ఎకరాల మిగులు భూమిని తీసుకోవడం జరిగింది. మిగులు భూమిని నివేశన స్థలాలుగా పేదలకు యివ్వాలని అనుకున్నప్పుడు అందలోని 90 ఎకరాల భూమిని తీసుకు వెళ్లి ఫారెస్టు డిపార్టుమెంటుకు యిచ్చారు. మరి ఇది ఎంత వరకు న్యాయం? పట్టణాలలో ఒక్క సెంటు భూమి కూడా లేక యిబ్బందులు పడుతున్న తరుణంలో తోటల పెంపకం కోసం 90 ఎకరాల భూమిని తీసుకోవడం ఎంతవరకు సమంజసం? దయచేసి పరిస్థితులను అర్థం చేసుకోండి. మిగులు భూములను ఉప పట్టణాలను తీర్చిదిద్దేంకుగాను కేటాయిస్తారని అడుగుతున్నాను. దేవేంద్రగౌడు గారు మా జిల్లా ఇన్‌చార్జ్. వారు ఈ సాటిలైట్ టౌన్‌ను ఒకసారి చూస్తే మిగతా పట్టణాల సమస్య అవగతం అవుతుంది. ముఖ్యమంత్రిగారు యిప్పుడు సభలో వున్నారు. 3 లక్షల ఇళ్లస్థలాలు యిస్తామని అన్నారు. ప్రాసెస్ చేసిన తరువాత ముఖ్యమంత్రిగారు ఈ మిగులు భూములను పంపిణీ చేయండం జరగదని, ఇది ప్రభుత్వ అవసరాలకు నిర్దేశించడం జరుగుతుందని ఆదేశాలు యిచ్చారు. అందువల్ల ఈ కార్యక్రమాలు ఆగిపోయాయి. కనుక ఈ వియషయమై ఒక స్పష్టమైన విధానం చెప్పవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ :- చాలా మంది సభ్యులు అడిగారు. రాజిరెడ్డిగారు వరంగల్ జిల్లాలో మేము రెవిన్యూ రివ్యూ మీట్ పెట్టినప్పుడు 10 వేల ఎకరాల గురించి చెప్పారు. ఆ విషయంలో నేను కలెక్టరుగారికి చాల స్పష్టంగా చెప్పాను మిగులు భూములను పేద ప్రజలకు పంచాలని కూడా చెప్పాను. అక్కడ ఏవో అవకతవకలు జరిగాయనీ, వాటిని తెలుసుకుని, బాధ్యులైన వారిపైన చర్యలు తీసుకోవలసిందిగా కలెక్టరుగారికి చెప్పడం జరిగిందని కూడా తమ ద్వారా తెలుపుతున్నాను. నాగేశ్వరరావుగారు మాట్లాడుతూ మొత్తం హౌసైట్స్ కేటయింపులు ఎంత మేరకు వున్నాయిని కూడా అడిగారు. 1995-96లో ఎంత వున్నాయని అడిగారు. ముఖ్యమంత్రిగారు స్పష్టంగా చెప్పారు. అధిక సంఖ్యాకులైన పేద ప్రజలకు ఇండ్ల స్థలాలు యిచ్చేందుకు ఒక ల్యాండు పర్చేజ్ స్కీం యివ్వాలని, ఒక డ్రైవ్ యివ్వడం జరిగింది. అదే విధంగా ప్రభుత్వ భూమిని గూర్చి అడిగారు. ఫిగర్స్ నేను ఇచ్చాను. 1996-97లో 41.379 10.10 మందికి జనవరి వరకు ఇవ్వడం జరిగింది. మిగతా ఫిగర్సు కూడా ఉన్నాయి, వాటిని ఉ॥ కంటిన్యూ చేస్తామని మీ ద్వారా తెలియచేసుకుంటున్నాను. సుప్రీంకోర్టు జడ్జిమెంటు వచ్చిన తరువాత ఫ్లోర్ లీడర్సు మీటింగ్ ఏర్పాటు చేస్తామని చెప్పాను. అది వాస్తవం. కలక్టర్సు నుంచిపూర్తి సమాచారం తెప్పిస్తున్నాము. దాని కోసమే ఆగాను. ఫ్లోరు లీడర్సుతో మీటింగు విషయం గుర్తువుంది. 10 జిల్లాల నుంచి సమాచారం వచ్చింది. సుప్రీంకోర్టు జడ్జిమెంటు అమలు చేయడం మొదలు పెడితే ఎన్ని ఎకరాలు మనకు మిగులుతుంది, ఆ ల్యాండు క్లాసిఫికేషన్ ఏవిధంగా చేయాలి అని చెప్పి వివరంగా సమాచారం తెప్పిస్తున్నాను. జిల్లాలనుంచి సమాచారం రాగానే తప్పనిసరిగా మీటింగు ఏర్పాటు చేస్తాము. బద్దం బాల్‌రెడ్డిగారు ఇండివిడ్యువల్ విషయం చెప్పారు. ఆ విషయం నా దృష్టికి తీసుకురండి. నేను తప్పని సరిగా ఈ విషయాన్ని హైద్రాబాదు కలక్టరుకు చెప్పి కనుక్కొంటానని మీ ద్వారా తెలియజేస్తున్నాను. బుచ్చయ్యచౌదరిగారు రాజమండ్రి టౌన్‌పై ప్రత్యేకమైనటువంటి విషయం చెప్పారు. అది కూడా తప్పనిసరిగా పరిశీలిస్తామని గౌరవ సభ్యులకు తెలియజేసుకుంటున్నాను. ఈనాడు అర్బన్ ల్యాండ్ సీలింగ్‌లో రకరకాల జడ్జిమెంట్లు మూలంగా గందరగోళ పరిస్థితి ఏర్పడింది. కొన్ని కేసులు రీఓపెన్ అయినాయని కూడా మీ ద్వారా గౌరవసభ్యులకు తెలియ చేస్తున్నాను. ఫ్లోర్ లీడర్సు మీటింగ్ ఏర్పాటు చేయమని చెప్పి ముఖ్యమంత్రిగారు చెప్పారు, నేను మీటింగ్ ఏర్పాటు చేస్తాను. జడ్జిమెంటు యొక్క ఫలితాలు అర్బన్ ల్యాండు సీలింగ్ పరిణామాలు అన్నీ మీ అందరితోటి చర్చించిన తరువాత మన రాష్ట్రంలో, ఎలాంటి విధానాన్ని అవలంబిస్తే బాగుంటుందో మీ సూచనలు కూడా ప్రభుత్వం తప్పనిసరిగా తీసుకొంటుందని చెప్పి మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. ఎసైన్‌మెంటు కమిటీల విషయంలో ఇప్పటివరకు కోర్టులో ఉంది. ఇప్పుడు మొదటిసారిగా ఎం.ఎల్.ఏలు ఎసైన్‌మెంటు కమిటీలకు అధ్యక్షులుగా ఉన్నారు. ఆర్.డి.ఓ లకు కూడా మేము స్పష్టంగా చెప్పాము. మన వాళ్లు కొంత టైము ఇవ్వాలని చెప్పారు. ఎసైన్‌మెంట్ కమిటీలు ఏర్పాటుచేయమని నేను మళ్లీ చెబుతాను.

(మిస్టర్ డెప్యూటి స్పీకర్ అధ్యక్ష స్థానములో ఉన్నారు).

33-

*2269 - శ్రీ ఆర్. చంద్రశేఖర రెడ్డి (వనపర్తి) :- వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా?

(ఆ) గుర్తింపు పొందని కొన్ని మందుల తయారీ కంపెనీలు కడప జిల్లాలో ప్రత్యేక బృందాలద్వారా మందులను మార్కెటింగ్ చేస్తూ అమ్మకపుపన్ను మొదలగునవి ప్రభుత్వమునకు దక్కకుండా చేస్తున్న విషయం వాస్తవమేనా?

(ఆ) జిల్లాలోని ఔషధ నియంత్రణ అధికారులు అట్టి బృందాలతో కుమ్మక్కై 10 రూపాయలు విలువ చేసే సెలైన్ సీసాలు చీకట్ బజారులో 25 రూపాయల నుండి 30 రూపాయల రేటు వరకు అమ్మకం జరగటానికి కారకులగుచున్నారా?

(ఇ) అయినచో, ఇందుపై ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమి?

వైద్య ఆరోగ్య శాఖ మంత్రి (డా. ఎన్. జనార్ధన రెడ్డి) :- (అ) లేదండి.

(ఆ) లేదండి.

(ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ ఆర్. చంద్రశేఖర్ :- అధ్యక్షా, కడప జిల్లాలో ప్రత్యేకంగా ట్యాక్స్ ఎవేజన్ ఎక్కువగా ఉందని చెప్పి పత్రికలే కాకుండా ప్రజానీకం ఆలోచనలో కూడా ఉంది. జిల్లాలో వీటిని కంట్రోల్ చేయడానికి మీకుఏమైనా వ్యవస్థ ఉన్నదా? అతిసార వ్యాధి వచ్చినప్పుడు రూరల్ ఏరియాల్లో సెలైన్ బ్యాటిల్స్ ను షార్టేజ్ వస్తే విపరీతంగా రేట్లు పెంచివేసి ప్రజలను ఇబ్బంది పెడుతున్నారు. ఈ సంఘటనలు చాలా ఉన్నాయి. ఉదహరణ మీకు చెబుతున్నాను. కడప జిల్లాలో మాల్పాడు అనే గ్రామంలో అతిసార వ్యాధి వస్తే సెలైన్ బ్యాటిల్సుకు విపరీతంగా రేట్లు పెంచివేసి ప్రజలను ఇబ్బంది పెట్టిన విషయం మీ దృష్టికి వచ్చిందా? ట్యాక్స్ ఎవేజన్ కేసులు కడప జిల్లాలో ఏమైనా రిజిష్టరు అయినాయా? దాని మీద ఫలితాలు ఏమి వచ్చినాయి?

డా. ఎన్. జనార్ధనరెడ్డి :- అధ్యక్షా, బాటిల్ మీద లేబుల్ ఉంటుంది. 26/- రూపాయల నుండి 31/- రూపాయల వరకు ఉంటుంది. దాని ప్రకారమే వాళ్లకి ఇవ్వవలసి ఉంటుంది. సెలైన్ బాటిల్సు డ్రగ్ ప్రయిస్ కంట్రోల్ ఆర్డర్ 1995 క్రింద లేవు. ముద్రితమైన ధర కంటే వాళ్లు ఎక్కువగా అమ్ముకుంటే వాళ్ల మీద యాక్షన్ తీసుకోవడం జరుగుతుంది. అక్రమంగా వసూలు చేస్తే వాళ్ల మీద యాక్షన్ తీసుకొంటాము.

(ప్రతిపక్ష సభ్యులు ఉపప్రశ్నలు అడగడానికి ఒకేసారి లేచారు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- ఈ క్వశ్చన్ పోస్టుపోన్ చేస్తున్నాను కూర్చోండి.

వరదల వల్ల బుగ్గవంక ప్రాజెక్టు క్రింద నష్టం

34-

*3508 - సర్వశ్రీ జి. ద్వారకానాథరెడ్డి (లక్ష్మిరెడ్డి పల్లి), జి. వీరశివారెడ్డి (కమలాపురం):- పెద్దతరహా, మధ్య తరహా నీటిపారుదల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలపెదరా :

(అ) కడప జిల్లాలోని బుగ్గవంక ప్రాజెక్టు క్రింద నున్న నాగిరెడ్డిపల్లి, బుగ్గలపల్లి,

హరిజన వాడ మున్నగు గ్రామాలు వరదలవల్ల తీవ్రంగా దెబ్బతిని పెద్దఎత్తున నష్టాలను గురైన విషయం వాస్తవమేనా:

(ఆ) సంబంధింత ఇంజనీరు అవినీతి వల్ల సదరు ప్రమాదం జరిగిందని. విచారణ జరిపి ఆయనపై చర్య తీసుకుంటామని పశుసంవర్ధక శాఖ మంత్రి ప్రకటించిన విషయం కూడా వాస్తవమేనా:

(ఇ) అయినచో, ఆ ఇంజనీరుపై తీసుకున్న చర్య ఏమి?

భారీ, మధ్యతరహా సాగునీటి శాఖమంత్రి (శ్రీ తుమ్మల నాగేశ్వరరావు):- (అ) అవునండి.

(ఆ) అటువంటి ఫిర్యాదులు ఏవీ అందలేదు.

(ఇ) ఈప్రశ్నకు తావు లేదు.

శ్రీ జి. వీర శివారెడ్డి :- అధ్యక్ష్యా, బుగ్గవంక ప్రాజెక్టు క్రింద మున్న నాగిరెడ్డిపల్లి, బుగ్గలపల్లె మొదలైన గ్రామాలు వరదల తాకిడికి దెబ్బతిన్నాయి. ఇంజనీరింగ్ శాఖ అధికారులు అవకతవకలవల్ల. ఈ ప్రమాదం జరిగింది. పశుసంవర్ధక శాఖామాత్యులు శ్రీ వీరారెడ్డిగారు కడపలో ప్రెస్ మీటింగ్ లో దీని మీద విచారణ జరిపి తగిన చర్యలు తీసుకొంటామని చెప్పారు.విచారణ జరపమని మీకు ఏమైనా ఆదేశాలు ఇచ్చారా? విచారణ జరిపితే అధికారుల మీద ఏమి చర్యలు తీసుకున్నారు?

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు :- అధ్యక్షా, ఆ జిల్లా మంత్రిగారి దగ్గర నుంచి ఎటువంటి ఫిర్యాదు అందలేదు. ఈ విషయం పేపరల్లో వచ్చిన తరువాతనే ఎంక్వైరీ చేయించాను. అక్కడ పనులు అన్నీ సక్రమంగా జరుగుతున్నాయి. ఈ ప్రాజెక్టు 1985లో మొదలు అయినది. నాబార్డు నుంచి 17 కోట్లు రూపాయల సహాయం తీసుకొని జూన్, జులైకి పూర్తి చేయాలనే ఆలోచనతో ఉన్నాము. అక్కడికి సి.టి.ఇ.సి అదేవిధంగా సి.ఇ. మీడియం ఇరిగేషన్‌ను పంపించాము. పనులు అన్నీ సక్రమంగా జరగడానికి ప్రభుత్వం అన్నీ చర్యలు తీసుకుంటుంది.

మార్కెట్ సెస్ పెంపుదల

35-

*3618 - సర్వశ్రీ కె. బాపిరాజు (అత్తిలి), డి. నాగేందర్, ఎం.కోదండరడ్డి(ముషీరాబాద్), జె.సి. దివాకర్ రెడ్డి (తాడిపత్రి), కె.ఆర్. సురేష్ రెడ్డి(బాలకొండ), సి.కె. జయచంద్రారెడ్డి (చిత్తూరు), ఇ. ప్రతప రెడ్డి, ఎం. శివామణి (కోడుమూరు):- మార్కెటింగ్ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) ప్రస్తుతం 1 శాతంగా ఉన్న మార్కెటింగ్ సెస్‌ను 2 శాతానికి పెంచుతూ మార్కెటింగ్ శాఖమంత్రి ఇటీవల ప్రకటించిన విషయం వాస్తవమేనా:

(ఆ) మౌలిక సదుపాయాలు లేకుండానే పెక్కు మార్కెట్ యార్డులు కొనసాగుతున్న విషయం కూడా వాస్తమేనా:

(ఇ) భారీ విద్యుత్ కోతవల్ల, విద్యుత్ ఛార్జీల పెరుగుద వల్ల ఇప్పటికే ఇక్కట్ల పాలవుతున్న రైతాంగంపై మార్కెట్ సెస్ పెరుగుదల ప్రతికూల ప్రభావాన్ని కలుగచేయదా?

మార్కెటింగ్ శాఖమంత్రి (శ్రీ వై. ఎల్లారెడ్డి) :- (అ) లేదండి.

(ఆ) స్థలాలను సేకరించిన చోట మార్కెటు యార్డులలో ప్రాదమిక సౌకార్యాలు కల్పించడం జరుగుతున్నది. ఇంతవరకు 461 మార్కెటు యార్డులకు స్థలాలను సేకరించడం జరిగింది. వీటిలో 344 మార్కుటు యార్డులను అవసరమయిన మౌలిక సదుపాయాలతో పూర్తిగా అభివృద్ధి చేయడం జరిగింది.

(ఇ) ఈ ప్రశ్నకు తావు లేదు.

శ్రీ కె. దడూకర రెడ్డి :- అధ్యక్షా నా నియోజకవర్గంలో రోజుకు 16నుంచి 18లక్షలు వ్యాపారం జరుగుతున్నది. మార్కెటుయార్డులో మంచి నీటి వసతికాని, కాంపౌండు వాలు కాని లేదు. పసుకు తీసుకొచ్చినప్పుడు పెట్టుకోవడానికి అవకాశం లేదు. రేటు వచ్చినప్పుడు అమ్ముకొవడానికి ఏమాత్రం అవకాశం లేదు. వీటి విషయంలో ముఖ్యమైన సదుపాయాలు కల్పిస్తారా? ఎప్పటలోపల కల్పిస్తారు?

శ్రీ వై ఎల్లారెడ్డి :- అధ్యక్షా, అభివృద్ధి చేసే దానికి చర్యలు తీసుకుంటాము. తొందరగా పరిశీలించి వీటికి సౌకర్యాలను కల్పిస్తాము.

కేశోరాం సిమెంట్ కర్మాగారం వల్ల కాలుష్యము

36-

*3758 - శ్రీ ఎం. మల్లేషం (మైడారం):- అడవులు పర్యావరణ శాఖమంత్రి దయ చేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) గోదావరిఖని వద్దగల కేశోరాం సిమెంట్ కర్మాగారం విడుదల చేయుచున్న వ్యర్థపదార్థాల వల్ల ప్రక్కనున్న గ్రామస్థులు కాలుష్యం వలన బాధపడుచున్న విషయం వాస్తవమేనా:

(ఆ) ఈ కాలుష్యం వలన కార్మగారానికి చుట్టూగాల పాలాలు దెబ్బతింటున్నవా!

(ఇ) దెబ్బతింటున్న పాలాల రైతులకు నష్టపరిహారమేదైనా చెల్లిస్తారా?

అటవీ, పర్యావరణ శాఖమంత్రి (శ్రీఎన్. రామకిషన్‌రావు) :- (అ) లేదండి.

(ఆ) లేదండి.

(ఇ) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ సిహెచ్ రామిరెడ్డి (మంధని) :- అధ్యక్ష్యా, ఈ కేశోరాం సిమెంట్ ఫ్యాక్టరీకి నేను స్వయంగా వెళ్లి చూశాను కాలుష్యం ఉంది. అక్కడ ప్రజలు బాధపడుతున్నారు. పంట పొలాలు ఎండిపోతున్నాయి. ఇప్పటికైనా మీరు దయేసి కరీంనగర్ జిల్లా కలక్టరు ద్వారా కాని ఎవరి ద్వారా

అయినా కాని ఎంక్వైరీ చేయించండి. ప్రజలను కాలుష్యం బారి పడకుండా కాపాడవలసిని బాధ్యత ప్రభుత్వం పైన ఉన్నది. కనుక తప్పకుండా చర్యలు గైకొనాలి. అక్కడ చుట్టు ప్రక్కల 5 గ్రామాలు ఉన్నాయి. ఈ కాలుష్యం వలన 10మందికి చేతులు సన్నబడి బాధపడుతున్నారు. తప్పకుండా వారికి న్యాయం చేయాలని కోరుతున్నాను.

10.20 శ్రీ ఎన్. రామకిషన్ రావు :- ఇటువంటి ప్రాడక్షన్ విషయం కలెక్టర్‌గారి దృష్టికి కూడా ఉ॥ రాలేదు. కలెక్టర్‌గారిని కూడా అడిగాము. అటువంటివి ఏమైనా ఉంటే ప్రభుత్వం దృష్టికితీసుకువస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటాము.

గిరిజన గ్రామాలలో సోలార్ 'ప్యానల్' పని తీరు

37-

*3597 - (డి) శ్రీ ఎల్.వి. దుక్కు(శృంగవరపు కోట) :- ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) గిరిజన గ్రామాలకు విద్యుచ్ఛక్తిని సరఫరా చేయుటకై నెలకొల్పినట్టి 'సోలార్ ప్యానల్స్' సక్రమంగా పనిచేయని విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, అందుకు కారణాలేవి;

(ఇ) 'సోలార్ ప్యానల్స్' సక్రమంగా పనిచేయని గిరిజన గ్రామాలను విద్యుదీకరించుటకు ప్రభుత్వం తీసుకున్న చర్యలేమి, లేనిచో అందుకు కారణములేమి?

ముఖ్య మంత్రి తరపున భారీ, మధ్యతరహా నీటిపారుదల శాఖామంత్రి (శ్రీ తుమ్మల నాగేశ్వరరావు) :- (అ) (ఆ)అవునండి. 1985-1991 సంవత్సరాల మధ్య ఆంధ్రప్రదేశ్‌లోని 15 జిల్లాలలో విస్తరించివున్న 3031 గిరిజన గ్రామాలలో 3234 ఎస్.పి.పి. ప్యానల్స్‌ను అమర్చడం జరిగింది. అయినప్పటికీ, నిర్వహణ లేకపోడంవల్ల విడిభాగాలు లభ్యంగా లేనందున ఈ విధానాలు పనిచేయడం లేదు.

(ఇ) పైన పేర్కొన్న అన్ని గ్రామాలకు సాంప్రదాయకంగానే లైనులను వేయడం ద్వారా, నిధుల లభ్యతను బట్టి, దశలవారిగా విద్యుచ్ఛక్తి సరఫరాను విస్తరింపజేయాలనీ నిర్ణయించడం జరిగింది. తదనుసారంగా, 1996, మార్చి వరకు సాంప్రదాయక పద్ధతిద్వారా 755 గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరాను విస్తరింపజేయడం జరిగింది.

శ్రీ ఎల్.వి. దుక్కు :- అధ్యక్షా, గిరిజన గ్రామాలలో సోలార్ ప్యానల్స్ వేసి చాలా కాలం అయినది. అయితే అవి వెలగడం లేదు. దీనివల్ల గిరిజన గ్రామాలన్ని కూడా అంధకారంలో ఉండిపోయి రాత్రిపూట ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈ సోలార్ ల్యాంప్స్‌ను సక్రమంగా పనిచేయించటానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏమి?

శ్రీ తుమ్మలనాగేశ్వరరావు :- గిరిజన ప్రాంతాలలో, ముఖ్యంగా కొండప్రాంతాలలోమెయింటెన్స్ సరిగా చేయలేకపోవటం వలన ఈ విధంగా జరుగుతున్నది. సాంప్రదాయంగా లైన్స్ వేయటం తప్ప వేరే అవకాశం లేదు.

విజయనగరం జిల్లాలో శాశత గృహ నిర్మాణ పథకం

38-

*2780 - సర్వశ్రీ జి. వీరశివారెడ్డి, ఆర్. చంద్రశేఖర్ రెడ్డి, డి. అప్పల సూర్యనారాయణ (శ్రీకాకుళం):- గృహ నిర్మాణ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) విజయనగరం జిల్లాలో వివిధ కాలనీలలో శాశ్వత గృహ నిర్మాణ పథకం క్రింద చేపట్టినట్టి దాదాపు 2000 గృహాలు అసంపూర్తిగా వదలివేయబడిన విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చినదా:

(ఆ) డెంకాడ మండలం, గుణుపూర పేటలో 1988-89 సంవత్సరంలో చేపట్టిన 55 గృహలలో 28 గృహాలు మాత్రమే పూర్తి చేయబడినవా;

(ఇ) ఏడు సంవత్సరాలుగా అసంపూర్తిగా వదలివేయబడిన గృహాలను ఎప్పుడు పూర్తి చేస్తారు?

గృహనిర్మాణ శాఖామంత్రి (శ్రీ ఎమ్. రాజయ్య) :- (అ) లేదండి 31-1-1997 తేదీ నాటికి 1436 గృహాల నిర్మాణం మాత్రమే పూర్తికాలేదు. 1436 గృహాలలో నుంచి, 511 గృహాల నిర్మాణాన్ని విరమించుకోవడమయింది. మిగిలిన 925 గృహాల నిర్మాణం వివిధ దశలలో వుంది.

(ఆ) లేదండి. డెంకాడ మండలం. గునుపు రవేటలోని లబ్ధిదార్లకు 1988-89లో గ్రామీణ శాశ్వత గృహాల కార్యక్రమం క్రింద 54 గృహాలను మంజూరు చేయడమయింది. 38 గృహాలు పూర్తి అయ్యాయి. 16 గృహాల నిర్మాణం కొనసాగుతున్నది.

(ఇ) మిగిలిన గృహాల నిర్మాణం త్వరలోనే పూర్తి చేయడమవుతుంది. .

శ్రీ జి. వీరశివారెడ్డి :- విజయనగరం జిల్లాలో కాకుండా 1988-89 సంవత్సరం నుండి ఎక్కువ గృహాలను వివిధ జిల్లాలో మంజూరు చేయటం, అవి అసంపూర్తిగా నిలిచిపోవటం జరుగుతుంది. 1989 నుండి నిలిచిపోయిన గృహాలను పూర్తిచేసేందుకు ప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకుంటుందా?

శ్రీ ఎమ్. రాజయ్య :- గృహాలు పూర్తిచేయడం అనేది లబ్ధిదారుల మీద ఆధారపడి ఉంటుంది. ఎవరైతే బెనిఫిషియెర్సో వారే ఇండ్లు కట్టుకోవాలి. సాధ్యమైనంతవరకు పూర్తిచేయటానికి మేము ప్రయత్నం చేస్తున్నాము.

ప్రైవేట్ లాడ్జిలపై బి.బి.డి. నియంత్రణ

40-

*3598 (యు)- సర్వశ్రీ ఎ. మోహన్, (తిరుపతి) సి.హెచ్. రామచంద్రారెడ్డి, (వాయలపాడు), జి.ఎన్.ఎస్. శివాజీ(సోంపేట):- దేవాదాయ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా;

(అ) తిరుమలలో నున్న లీలారాం అను ప్రైవేటు లాడ్జి రోజుకు రూ. 2,000/- లు వసూలు చేయుచున్న విషయం వాస్తవమేనా

(ఆ) ప్రైవేటు లాడ్జీలలోని 30% గదులపై తిరుమల -తిరుపతి దేవస్థానానికి గల నియంత్రణహక్కు వినియోగించబడుతున్నదా?

దేవాదాయశాఖమంత్రి (శ్రీ సింహాద్రి సత్యనారాయణరావు):- (ఆ) లేదండి. గదుల రకాన్ని, యాత్రికుల రద్దీని బట్టి లాడ్జిలో సాధారణంగా రోజుకు రూ. 330/- లనుండి రూ. 600/-ల వరకు అద్దెలను వసూలు చేయడమవుతున్నది.

(ఆ) లేదండి

శ్రీ ఎ. మోహన్ :- అధ్యక్షా, అనుమతి మంజూరు చేసినది సత్రం కట్టడానికా? లాడ్జి కట్టడానికా? అనుమతి లేకుండా చౌల్ట్రీ నిర్మించటం జరిగింది. ఇది వాస్తవమేనా? దీనిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందా?

శ్రీ సింహాద్రి సత్యనారాయణ రావు :-అధ్యక్షా, మేము చౌల్ట్రీ కమ్ క్యాంటీన్‌కి మాత్రమే పర్మిషన్ ఇవ్వడం జరిగింది. దానిని హోటల్‌గా కన్‌వర్ట్ చేయటం జరిగిందని కోర్టులో దానిని స్వాధీనం చేసుకోవడానికి నోటీసులు ఇస్తే హైకోర్ట్‌లో, సబ్ కోర్టులలో వాదాలు వేయటం జరిగింది. ఇది పెండింగ్‌లో ఉంది. డిసాల్వ్ అయిన తరువాత చర్యలు తీసుకుంటాము.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- రైట్, అట్లాగే పోస్ట్‌పోన్ చేస్తాము.

ఫోస్‌పోన్డ్ ఎల్.ఎ.క్యూ. నెం. 3597 - సి 13.3.97న ఆన్సర్ చేయబడినది.

శ్రీ ఎల్. వి. చుక్కు :- అధ్యక్షా, గిరిజన ప్రాంతంలో వైద్య విధాన పరిషత్ ఆస్పత్రులు నడుస్తాయి. ఈ ఆస్పత్రులలో కరెంట్ లేక రోగులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఆస్పత్రులలో ఎప్పుడూ విద్యుత్ దీపం ఉండేట్లుగా చేయటానికి ప్రభుత్వం ఏమీ చర్యలు తీసుకోబోతోంది?

డాక్టర్ ఎన్. జనార్ధన్ రెడ్డి :-ఎ.పి. వైద్య విధాన పరిషత్ క్రింద గిరిజన ప్రాంతాలలో 11 హాస్పిటల్స్ ఉన్నాయి. అన్నింటిలో ఎలక్ట్రిసిటీ వైరింగ్ కంప్లీట్ చేయడం జరిగింది. ఉట్నూరు, రంపచోడవరం, భద్రాచలంలో ఎలక్ట్రిసిటీ కోసం కరెంట్ పోతే ఇబ్బందిపడకుండా ఒక జనరేటర్‌ను కూడా ఇవ్వటం జరిగింది. మిగిలిన 8 హాస్పటల్స్‌లో కన్‌స్ట్రక్షన్ పనులు జరుగుతున్నాయి. వాటిలో కూడా జనరేటర్ సౌకర్యం కల్పించడం జరుగుతుంది.

శ్రీ ఎస్. జయరాజ్ (నాగూర్) :- వైద్యవిధాన పరిషత్‌లనే కాకుండా, పబ్లిక్ హెల్త్ సెంటర్లలో కూడా చాలా మటుకు విద్యుత్ సదుపాయం సక్రమంగా లేదు. హాస్టిటల్స్‌లో విద్యుత్ సదుపాయం లేకపోతే ఆపరేషన్స్ చేయటానికి కాని, ఫ్రిజ్‌లలో మంచి మెడిసిన్స్ ఉంచుకోవటానికి కాని అవకాశం ఉండదు. విద్యుత్ సదుపాయం నిరంతరంగా కొనసాగుతూ ఉండాలి. చాలా హాస్పిటల్స్‌లో విద్యుత్ సదుపాయం సక్రమంగా జరగటంలేదు. హాస్పిటల్స్‌కు విద్యుత్ సదుపాయం గురించి కరెక్టుగా ఎంత డబ్బు మంజూరు చేస్తున్నారు? పాడైపోయినటువంటి ఫ్యాన్లు, ఫ్రిజ్‌లు, ఇతర వస్తువులను మరమ్మత్తు చేయించటానికి ప్రతి ఏటా ఎంతడబ్బు ఖర్చుపెడుతున్నారు.

10.30 డాక్టర్ ఎన్. జనార్ధన్ రెడ్డి :- అధ్యక్షా, ప్రతి జిల్లాకుదాదాపు 50 లక్షల రూపాయల ఉ॥ ఎలెక్ట్రికల్ రిపేర్ల కోసం ఇస్తూ, కలెక్టర్లకు ఆదేశాలివ్వడం జరిగింది, 1996-97వ సంవత్సరంలో

ఆంధ్రప్రదేశ్ వైద్యవిధాన పరిషత్ ఆధ్వర్యంలో 419 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు 419 జనరేటర్లను 1.5 కె.పి. కెపాసిటీ గలవి సరఫరా చేయడం జరిగింది. పి.హెచ్. సి.లలో వాక్సీన్లు ఫ్రీజ్ చేయడం కోసం అదనంగా 83 జనరేటర్లను సరఫరా చేయానికి ప్రయత్నిస్తున్నాము.

శ్రీ జి. దేముడు :- అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెబతూ మొదటి దానికి లేదండీ అన్నారు. రెండవ దానికి కూడా లేదండీ అన్నారు. ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్ ప్రభుత్వ ఆసుపత్రులలో తరచుగా విద్యుచ్ఛక్తి సరఫరాకు అంతరాయ కలుగుతున్నందున రోగులు అనేక ఇబ్బందులు పడుతున్నారా అంటే లేదన్నారు. ఆసుపత్రులలో ఎలెక్ట్రిక్ వైరింగ్ సదుపాయాలు ఉన్నాయా అంటే దానికి కూడా లేదన్నారు. ఈ సమాధానాలను తయారు చేయడంలో సంబంధిత అధికారులు మంత్రిగారిని తప్పుదోవ పట్టించారు. అధికారులు ఏజన్సీ ప్రాంతాలకు అసలు వెళ్లి చూసివుండరు. ఏదో రికార్డులను చూసి మంత్రిగారికి సమాధానం తయారు చేసివుంటారు. ఏజన్సీ ప్రాంతాలలోని ఆసుపత్రులలోని పరిస్థితి ఎలా ఉందంటే గత సంపత్సరం శ్రీకాకుళం నుండి ఆదిలాబాదు వరకు గల ఆసుపత్రులను తీసుకుంటే ఎంతమంది చనిపోయారో గత ఆరోగ్య శాఖా మాత్యులకు తెలుసు. మంత్రిగారికి తప్పుడు సమాధానమిచ్చి సభను తప్పుదోవ పట్టించారు అధికారులు. మన రాష్ట్రంలో ఉన్న గిరిజన ప్రాంతాల్లో ఎన్ని ఆసుపత్రులున్నాయి? వీటిలో ఎలెక్ట్రిసిటీ సదుపాయం సక్రమంగా ఉండి, విద్యుచ్ఛక్తి, సరఫరా సక్రమంగా ఉన్న ఆసుపత్రులు ఎన్ని ఉన్నాయో తెలపాలని మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

డాక్టర్ ఎన్ . జనార్థన్‌రెడ్డి :- అధ్యక్షా, 'ఎ' ప్రశ్నకు సమాధానంగా ఆంధ్రప్రదేశ్ వైద్యవిధాన పరిషత్ క్రింద ఉన్న గిరిజన ప్రాంతాల్లోని ఆసుపత్రులను గురించి మాట్లాడడం జరిగింది. మొత్తం 11 ఆసుపత్రులలో కూడా ఎలెక్ట్రికల్స్ వైరింగ్ కనెక్షన్స్ ఇవ్వడం జరిగింది. మూడు చోట్ల జనరరేటర్లను సరఫరా చేయడం జరిగింది. మిగిలిన 8చోట్ల జనరేటర్లను సరఫరా చేయడానికి చర్యలు తీసకుంటున్నాము. ఇందులో తప్పుడు సమాచారం లేదు. పాడయిపోయిన వాటి విషయం నాదృష్టికి రాలేదు. అందుకే లేదని చెప్పడం జరిగింది. ఏవైనా ఇబ్బందులుంటే వాటిని స్పెసిఫిక్‌గా నాదృష్టికి తీసుకువస్తే తగిన చర్య తీసుకుంటాము.

స్వల్పవ్యవధి ప్రశ్న - వాగ్రూప సమాధానము

స్వల్పవ్యవధి ప్రశ్న నెం. 4724 జె. సర్వశ్రీ వంకా సత్యనారాయణ, సి.హెచ్. విరల్ రెడ్డి , పి. నాగేశ్వర రావు, కె. సుబ్బరాజు, పి. సారయ్య రోడ్లుభవనాల శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

(అ) 1996 ఆగస్టు, సెప్టెంబరు సచివాలయ భవనాలకు రంగువేయడం, పెయింట్ వేయడం, స్వల్ప మరమ్మత్తులను చేపట్టడం పనుల క్రింద ఖర్చు చేసినట్లుగా పేర్కొన్న రూ. 1.43 కోట్ల మేరకు బిల్లులను మంజూరు చేయడంలో అవినీతి నేరాలకు పాల్పడినందుకుగాను 1996 ఆగస్టు, సెప్టెంబరు కాలంలో సచివాలయభవనాల ఇ.ఇ, ఇన్‌చార్జి అవినీతి నిరోధక సంస్థ వలపన్ని పట్టుకొన్న విషయం ప్రభుత్వానికి తెలుసా?

(ఆ) ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆవరణలోని ప్రతిపాదన, ఏడంతస్తుల భవన నిర్మాణం పనులు బేస్‌మెంటు స్థాయికి మించి జరుగకపోయినప్పటికీ తలుపులు, కిటికీలు టవర్ బోల్టులు, డోర్ క్లోజర్ల కొనుగొలుకుగాను రోడ్లు, భవనాలశాఖలోని సౌత్ బిల్డింగ్ డివిజన్ వారు పైకాన్ని మంజూరు చేశారా?

(ఇ) అయితే, ఈ విషయంలో తీసుకొన్న చర్య ఏమిటి?

రోడ్లు భవనాల శాఖ మంత్రి శ్రీ ఎస్.వి. సుబ్బారెడ్డి :- (అ) లేదండి. ప్రశ్నలో ప్రస్తావించిన విధంగా ఎ.సి.బి. ఏ అధికారిని ట్రాప్ చేయలేదు.

(ఆ) అవునండి. భవన నిర్మాణమునకు అవసరమైన ఫిక్చర్లే మాత్రమే కొనుట జరిగింది.

(ఇ) ఫిక్చర్లు భవన నిర్మాణమునకు ఎప్పటికైనా అవసరమే కావున చర్యకు తావు లేదు.

అధ్యక్షా, ఇది 40 కోట్ల రూపాయలకు సంబంధించిది కాదు. సెక్రటేరియట్‌లో కేవలం 260 పనులను రూ. 168.12 లక్షల ఖర్చుతో చేపట్టడం జరిగింది. ఈ పనులన్నింటికి సాధారణ పరిపాలనా శాఖ అడ్మినిస్ట్రేషన్ శాంక్షన్ చేయడం జరిగింది. ఈ విషయంపై హైకోర్టులోను, ఎ.సి.బి. విజిలెన్స్ కమీషన్ మరియు లోకాయుక్తలో విచారణలు జరుగుతున్నాయి.

శ్రీ పి. నాగేశ్వర రావు :- అధ్యక్షా, మంత్రిగారు అసలు సమాధానంలో చెప్పకుండా ఇప్పటి సమాధానంలో కొంత బయటపెట్టారు. లోకాయుక్తలోను, విజిలెన్స్ కమీషన్‌లోను ఉన్నదని చెప్పారు. 'ఎ' ప్రశ్నకు సమాధానంగా ఏ అధికారినీ ఎ.సి.బి. ట్రాప్ చేయలేదన్నారు. అంటే ఇంకొవిధంగా ట్రాప్ చేశారన్నమాట. ఏ విధంగా ట్రాప్ చేశారో చెప్పండి దయచేసి. He has answered something else.

హైకోర్టు భవన నిర్మాణానికి ఫిక్చర్లు కొన్నామని అన్నారు. 'సి'ప్రశ్నకు సమాధానంగా ఫిక్చర్లు ఎప్పటికయినా అవసరం కాబట్టి కొన్నామన్నారు. బిల్డింగ్ కట్టకుండా ఫిక్చర్లు అవసరమవుతాయా? మనకు 'బి' బ్లాక్ కట్టవలసిన అవసరముంది. ఎప్పటికో అవసరమని ఇప్పడే కొంటారా మీరు ? ఈ సమాధానం కొద్దిగా పెడసరంగా వుంది. ఈ ప్రశ్న వేయగా విత్‌డ్రా అయింది. స్పీకర్ గారు ప్రత్యేకంగా రూలింగ్ ఇచ్చారు. మళ్లీ ఎవరైనా ప్రశ్న వేస్తే ఎలా చేస్తామన్నారు. That itself shows taht something is fishy. It pertains to secre tariat and High Court buildings. మన రాష్ట్రపరిపాలన జరిగే సెక్రటేరియట్‌కు అత్యున్నత న్యాయస్థానమైన హైకోర్టుకు సంబంధించిన బిల్డింగుల విషయంలోనే ఇంత ఓపెన్‌గా బిల్లులు లేకుండా డబ్బు డ్రాచేసే పరిస్థితి విజిలెన్స్ కమీషన్, లోకాయుక్తలకు వెళ్లే పరిస్థితి ఉంటే ఎందుకు వెనుకాడుతున్నారు? డబ్బు లేదంటున్నాము. డబ్బు లేందంటూనే అడ్వాన్స్‌గా ఫిక్చర్స్ ఎందుకు కొన్నారు? ఎన్ని అవసరమని చెప్పారు. What amount is being spent on the fixutres? కొద్దిగా ఫిష్‌గా ఉంది. కొన్ని లక్షలు చేతులు మారాయి, కుంభకోణం జరిగింది. అవసరమయితే ఈ ప్రశ్న ఇక్కడ వేసిన తరువాత విత్‌డ్రా చేయడం కోసం డబ్బు ఖర్చు పెట్టారని నేను ప్రూవ్ చేయడానికి సిద్ధంగా ఉన్నాను. Let them appoint a House Committee.

శ్రీ బి. వెంకటేశ్వర రావు :- అధ్యక్షా , గౌరవసభ్యులు చాల తీవ్రమైన ఆరోపణ చేశారు. డబ్బు లేవప్పుడు ఎందుకు కొనవలసి వచ్చిందో మాకు తెలియదు. దయచేసి మంత్రిగారు ఒక సభా కమిటీని వేస్తే రుజువు చేయడానికి సిద్ధంగా ఉన్నామని ప్రశ్నవేసిన సభ్యులు చెప్పారు. ఇలాంటి విషయాలలో అధికారులను కాపాడుతున్నారనే అపప్రద రాకుండా ఉండాలంటే సభా కమిటీనీ వేయాలని కోరుతున్నాను. దీనిని అంగీకరిస్తారా?

శ్రీ సి. కృష్ణయాదవ్ (హిమాయత్ నగర్) :- అధ్యక్షా, సెక్రటేరియట్ బిల్డింగ్స్ మెయింటెనెన్స్ గాని, అదేవిధంగా హైకోర్టు బిల్డింగ్స్ నిర్మాణం విషయంలో గాని ఆరు మాసాలలో సుమారు 60 నుంచి 70 లక్షలు ఖర్చు పెట్టారు. ఈ ఖర్చు పెట్టినట్లు అక్కడ ఏమీ కనిపించదు. ఇందులో వాస్తవంగా అవకతవకలు జరిగాయి. మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. ఇందులో అవినీతికి పాల్పడిని అధికారిని గాని, కాంట్రాక్టర్లను గాని క్షమించరాదు. ముఖ్యమంత్రిగారు, మంత్రులు, ఐ.ఎ.ఎస్. అధికారులుండే సెక్రటేరియట్‌కు మనం వెళ్లితే మన కళ్లముందే కనిపిస్తుంది అవినీతి. కాబట్టి, నేను మంత్రిగారిని మీ ద్వారా కోరుతున్నాను. న్యాయ విచారణ జరిపించి అధికారులు గాని, కాంట్రాక్టర్లు గాని ఎవరు బాధ్యులో వారి మీద చర్య తీసుకోవాలి. సెక్రటేరియట్‌లోని 'సి' బ్లాకుకు 70 లక్షలు ఖర్చు పెట్టారు. కాని అక్కడికి వెళ్లి చూస్తే, ఏమీ కనిపించదు. కాబట్టి దీని మీద న్యాయ విచారణ జరిపించి, సంబంధిత అధికార్లు , కాంట్రాక్టర్ల మీద చర్య తీసుకోవాల్సిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

10.40 శ్రీ కె. సుబ్బరాజు :- అధ్యక్షా, యిపుడు యిది చాలా తీవ్రమయిన విషయం. ఆర్ & ఆర్ అండ్ బిలో బిల్డింగ్ నిర్మాణాలకు సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా చాలా కుంభకోణాలు వున్నాయి. మన కళ్ల ఎదుట, సెక్రటెరియట్‌లో, యితర ప్రాంతాలలో బహిరంగంగా అన్యాయాలు, అక్రమాలు జరుగుతున్నాయి. ప్రకటించిన దాంట్లో దాదాపు రెండుకోట్ల రూపాయల విలువ చేసే పనులలో, 60 లక్షల విలువ గల పనులు అసలు చేపట్టకుండా, పాత పనులనే చూపించినటువంటి స్పష్టమయిన ఆరోపణలున్నాయి. యిందులో ఎం బుక్స్ తెప్పిస్తే, మెజర్‌మెంట్స్ ఏ రకంగా వున్నాయి. ఎంత చేశారన్నది స్పష్టంగా అర్థం అవుతుంది. వాటిని తణికీ చేయవలసిన అవసరం వుంది. అలాగే ఎసిబి అధికార్ల రిపోర్టు ప్రకారం యితర అధికార్ల మీద యాక్షన్ తీసుకుంటే, అటువంటి అధికార్లను కూడా మళ్లీ ఉన్నత స్థాయిలో నియమించినటువంటి దుస్థితి ఈనాడు ఉంది. యిందులో సి.ఎం. పేషీ కి సంబంధించిన విషయంలో కూడా అవినీతి ఉంటోంది. రాష్ట్రంలో ఎన్నో బాధ్యతలు గల వ్యక్తులు వున్నటువంటి ప్రాంతంలో కూడ యిటువంటి అవినీతి జరిగితే అది ఎంత ప్రమాదకరమో ఒకసారి ఆలోచించవలసిన అవసరం వుంది. సిఎం గారి పేషీలో మేము ఏమి చెబితే అది అవుతుందని బెదిరించి పనులను చేసుకుంటున్న దుస్థితి ఈనాడు వుంది. శాసనసభ్యుల క్వార్టర్స్‌లో కనీసం తలుపులు పోతేనో, మరొకటి పోతేనో, నెల రోజులకు కూడా అవి బాగుచేసే దిక్కులేదు. ఆర్ అండ్ బికి సంబంధించిన డియిలు వాళ్లకు కొన్ని లక్షలు రూపాయలు విలువ కలిగినటువంటి క్వార్టర్స్ యిచ్చి, వాటి మెయింటెనెన్స్ కోసం, 5,6 లక్షలు ఖర్చు పెడుతున్నటువంటి దుస్థితి ఈనాడు రాష్ట్రంలో వుంది. దానిమీద ఏమయిన చెకప్ వున్నదా? లేదా? అని అడుగుతున్నాను. అవినీతిని అరికట్టే పరిస్థితి లేదా? ఈ అవినీతిని అరికట్టడానికి ఒక హౌస్ కమిటీని నియమించి తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్ రావు :- అధ్యక్షా, యిందులో ఎసిబి వారు ట్రాప్ చేయపోయినా విషయం మీద విచారణ జరుగుతోంది. యిందులో ఖచ్చితంగా అవకతవకలు జరిగాయన్నది స్పష్టమయిన విషయం. నాగేశ్వరరావుగారు చాలెంజ్ చేయడం కూడా జరిగింది. మంత్రిగారి సమాధానంలో , ఫిక్చర్లు ఎపుడైనా కొనవలసిందే కదా, అందుకని మేము వాటిని

కొన్నాం అని సరిపెట్టుకున్నాము. అవసరమయిన వాటిని మాత్రమే కొనవలసిన అవసరం వుంది. ఇందులో వాళ్లకు కమీషన్ వుంటుంది కాబట్టి యిష్టం వచ్చినపుడు కొనడం సమంజసం కాదు. సెక్రటేరియట్‌కుగాని, ముఖ్యమంత్రి ఛాంబర్ గాని యిన్ని లక్షల రూపాయలు రిపేర్లకు ఖర్చు పెడుతున్నారనే ఆరోపణలున్నాయి. అవినీతిపై స్పష్టమయిన ఆరోపణలు కూడా వున్నాయి. అధ్యక్షా, ఎంఎల్ ఎ క్వార్టర్స్‌లో వున్న 'ఎ' బ్లాక్‌లో రాష్ట్రంలో వున్న అన్ని ఎలుకలు యిక్కడే వున్నాయా అనే విధంగా భయం వేస్తోంది. ఈ విషయం గురించి ప్రతి సమావేశంలో సభ-దృష్టికి తీసుకురావడం జరిగింది. అక్కడ ఎటువంటి చర్యలు తీసుకోలేదు. సచివాలయం, సీఎం గారి చేంబర్స్‌కు సంబంధించి యిన్ని లక్షలు రూపాలలో అవకతకలు జరిగినపుడు మీరు ఖచ్చితంగా సభా సంఘాన్ని నియమించాలి. అన్నింటికీ జ్యుడీషియల్ ఎంక్వైరీ అవసరం లేదు. మనకు వున్న న్యాయమూర్తులు సరిపోరు. ఎందుకంటే, వారు యింతకు ముందున్న కేసులను కూడా డిస్పోజ్ చేయలేకపోతున్నారు. వారు డీల్ చేయవలసిన కేసులు చాలా ఉన్నాయి. ప్రతిసారి జుడీషియల్ ఎంక్వైరీ అవసరం లేదు. సభా సంఘాన్ని నియమించండి. ఖచ్చితంగా యిందులో వున్నటువంటి లొసుగులు బయటికి తీసుకురావడానికి అవకాశం వుంటుంది.

శ్రీ ఎన్. వి. సుబ్బారెడ్డి :- అధ్యక్షా, పువ్వాడ నాగేశ్వరరావుగారు చెప్పినట్లు యిక్కడ పెండింగ్‌లో జవాబు చెప్పడం లేదు. ఎందుకంటే ఎసిబి వారు పర్టిక్యులర్ మంత్‌లో ఎక్జిక్యూటివ్ యింజీనీర్‌ను ట్రాప్ చేశారని వారు చెప్పారు. అవిధంగా ఎసిబి వారు చేయలేదు. కాని 3.10.96నాడు టెక్నికల్ పేపర్లో ఈ కుంభకోణం గురించి వచ్చింది. పేపర్లో వచ్చిన వెంటనే ఈవిషయంపై క్వాలిటీ కంట్రోల్ డిపార్టమెంట్‌ను ఆదేశించడం అయినది. 8.10.96న వారు యిన్‌చెరిమ్ రిపోర్టును యిచ్చారు. ఆ రిపోర్టు యిచ్చిన తరువాత అది సరిగా లేనందువల్ల క్షుణ్ణంగా పరిశీలించి, ప్రతి వర్క్‌ను, ఎం బుక్స్‌ను వెరిపై చేసి దాంట్లో ఏమయినా అవకతవకలు వున్నాయో లేవో చూసి రిజైక్ట్ రిపోర్టును యివ్వవలసిందిగా మళ్లీ క్వాలిటీ కంట్రోల్ వాళ్లను ఆదేశించడం జరిగింది.

ఇకపోతే హైకోర్టు విషయంలో అధ్యక్షా, యిది సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీము. 380 లక్షలకు అది శాంక్షన్ అయింది. దాంట్లో కేంద్రప్రభుత్వం 50 శాతం నిధులను యిస్తుంది. మిగత 50 శాతం రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు పెట్టుకోవాలి. ఏదో కొంత ఎక్సపెండిచర్ చూపించాలి కాబట్టి, ఆ ఫిక్సర్చునుకొనడం జరిగింది. ఈ ఫిక్చర్లు అల్యూమినియంతో తయారుచేయబడినవి కాబట్టి అవి చెడిపోయేవి కావు. ఆ ఉద్దేశ్యంతో వాటిని కొనడం జరిగింది తప్ప యిందులో ఎటువంటి కుంభకోణం లేదు అధ్యక్షా, ఆ పనుల వివరాలు కూడా మెంబర్స్‌కు యిస్తున్నాను. వాళ్లు చెప్పినట్లుగా , 95-96, 96-97 సంవత్సరాలలో ఖర్చు పెట్టిన మొత్తాలు ఈ విధంగా ఉన్నాయి.

42 బ్యూటిఫికేషన్ పనులకు మొత్తం ఎస్టిమేషన్ రు. 47.48 లక్షలు. 95-96లో రూ. 7.04,052లు ఖర్చుపెట్టడం జరిగింది. అలాగే 96-97లో రూ. 24,02,991లు ఖర్చు పెట్టడం జరిగింది. బ్యూటిఫికేషన్ విషయానికి వస్తే, సెక్రటేరియట్‌లో చెట్లను పెంచడం, గార్డెన్‌ను డెవెలప్ చేయడం దీనికి సంబంధించి తిరుపతి నుంచి ఒక ఎక్స్‌పర్ట్‌ను పిలిపించి ఆయన ఆదేశాల మేరకు ఈ పనిని చేపట్టడం జరిగింది. అలాగే కలరింగ్ విషయంలో, సెక్రటేరియట్‌కు, మినిష్టర్స్ బిల్డింగ్‌లకు గాని ఆఫీసర్ల బిల్డింగ్‌లకు గాని మొత్తం 68 పనులకు గాను ఎస్టిమేషన్

శాంక్షన్ అయిన మొత్తం రూ. 33.97 లక్షలు. 95-96లో రూ. 13.89,366 96-97లో రూ. 17,18,793లు ఖర్చు పెట్టడం జరిగింది. 150 మైనర్ పనులకు గాను రూ. 86.67 లక్షలు ఎస్టిమేషన్ శాంక్షన్ అయింది. దీంతో 95-96లో రూ.25,98,707 96-97లో రూ. 34,63,701లు ఖర్చు పెట్టడం జరిగింది. మొత్తం 261 పనులకు గాను రూ. 1,68,12.000లు శాంక్షన్ అయింది. దీంట్లో ఖర్చు పెట్టిన మొత్తం కేవలం రూ. 1.22 కోట్లు మాత్రమే. చాలా మంది మంత్రుల చేంబర్సు గురించి అడిగారు. మంత్రుల చేంబర్స్‌కు గాను రూ. 17.83.340లు ఖర్చు పెట్టడం జరిగింది. యితరుల చేంబర్స్‌కు, ఉద్యోగస్తుల బిల్డింగ్‌కు గాను రు. 73.87,287 రూపాయలు, అలాగే బ్యూటిఫికేషన్‌కు రూ.31,07,043లు ఖర్చుపెట్టడం జరిగింది. 'సి' బ్లాక్‌లో కేవలం రూ. 38 లక్షలు మాత్రమే ఖర్చు పెట్టడం జరిగింది. దీంట్లో అందరూ గౌరవ శాసనసభ్యులు చెప్పినట్లు 60,70 లక్షలు ఖర్చుపెట్టలేదు. కేవలం రూ. 38 లక్షలు మాత్రమే ఖర్చు పెట్టడం జరిగింది. ఈ విషయాలపై చాలా మంది గౌరవశాసనసభ్యులు సభా సంఘం కావాలని అడుగుతున్నారు. యిది ఆల్‌రెడీ హైకోర్టులో పెండింగ్ వుంది. రాజారాం అనే అడ్వకేట్ ఈ విషయంపై హైకోర్టులో రిట్‌ను ఫైల్ చేశాడు. కాని అది పెండింగ్‌లో వుంది.

(అంతరాయం)

లోకాయుక్తలో కూడా యిది ఆడ్‌మిట్ అయింది. ఎంక్వైరీ చేస్తున్నారు. విజిలెన్స్ వాళ్లు, ఎసిబి వాళ్లు కూడా దీని మీద ఎంక్వైరీ చేస్తున్నారు. వీళ్ల దగ్గర నుంచి రిపోర్టు వచ్చిన వెంటనే సంబంధింత వ్యక్తుల మీద చర్యలు తీసుకుంటాం. దీంట్లో ఎవరినీ కూడా షీల్డ్ చేయవలసిన అవసరం ప్రభుత్వానికి లేదు.

శ్రీ వంటా సత్యనారాయణ (పెనుగొండ):- మంత్రిగారు సమాధానం ఎంత వాళ్ల డిపార్టుమెంటును బలపరుస్తూ చెప్పినా, ఒక వాస్తవం మాత్రం ఒప్పుకున్నారు. హైకోర్టు బిల్డింగ్ కోసం, ఏదో అకౌంట్ నిమిత్తం, సెంట్రల్ వాళ్లు యిచ్చిన దానికి మన రాష్ట్రప్రభుత్వం కూడా తన వంతు నిదులను యిచ్చిందని చెప్పడానికి భవిష్యత్తులో కొనవలసిని వస్తువలన్నీ కూడా యిపుడే కొన్నారు. దాని వ్యాల్యూ, మీ డిపార్ట్‌మెంట్ చూపించినటువంటి దానికి 50 శాతం తక్కువ. తక్కువ డబ్బులు ఖర్చుపెట్టి ఎక్కువ ఖర్చుపెట్టినట్లు మీకు రాసి చూపిస్తున్నారు. మీరు చెప్పినటువంటి అన్ని పనులకు ఎం బుక్సు ఎదురుగుండా పెట్టండి. ఆ ఎం బుక్స్‌కు దీనికి ఎంత తేడా వుండో మనకు అర్థం అవుతుంది. శాంక్షన్ అయింది ఒకటి ఖర్చు పెట్టింది ఒకటి. ఈ విధంగా జరుగుతున్న సందర్భంలో, గతంలో ఒక సూపరిన్‌టెండెంగ్ ఇంజనీర్‌ను కరప్షన్ విషయంలో చర్య తీసుకుని, అతన్ని ట్రాన్స్‌ఫర్ చేస్తే మళ్లీ ఆయనను తీసుకువచ్చి యిక్కడ పెట్టి వర్క్స్ చేయించడంలో ఉన్న ఔచిత్యమేమిటి? అట్లాగే కేవలం సెక్రటేరియట్ బిల్డింగ్స్ కే 10.50 కాకుండా హైదరాబాదులో వున్నటువంటి ప్రభుత్వ బిల్డింగ్స్ విషయంలో సుమారు ఉ. 24 కోట్ల రూపాయల వరకు ఖర్చయితే అందులో కూడా పెద్ద ఫ్రాడ్ జరిగింది, ఇచ్చిన సాంక్షన్‌కూ, జరిగిన పనులకూ మధ్య చాలా తేడా వుంది. రాష్ట్ర హెడ్‌క్వార్టర్స్‌లోనే జరిగిన ఈ కుంభకోణాన్ని ప్రభ్వం ఒక ఛాలెంజ్‌గా తీసుకొని, అలాంటిదేమో జరగలేదు, మేము సక్రమంగా వున్నామని చెప్పదలచుకొంటే హౌస్ కమిటీని వేయండి. ఫ్రాడ్ జరిగిందని మేము ప్రూవ్ చేస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నక్రెకల్) :- అధ్యక్షా, మంత్రిగారు దీని గురించి గుర్తించినట్టు లేదు. గజం మిథ్య, పలాయనం మిథ్య అంటున్నారు. దీనిలో కుంభకోణం జరిగిందని అందరూ చెబుతుంటే అలాంటిదేమీ లేదు. ఇదివరలో రెండు,మూడు ఎంక్వయిరీస్ వేశాం. యాక్షన్ తీసకొంటామన్నారు. ఏమీ లేకుంటే ఎంక్వయిరీ ఎందుకు? లోకాయుక్తవరకూ ఎందుకు పోయినట్టు? హైకోర్టులో రిట్ ఎందుకు వేశారు? ఇవన్నీ ఎందుకు జరుగుతున్నాయని కనీసం మీ అధకారుల ద్వారానైనా విచారణ జరిపి వుండాలి కదా? లోకాయుక్త వరకూ, హైకోర్టు వరకు పోయిందంటే ఇందులో ఏం వుందనేది పరిశలించకుండా ఏదో మామూలుగా జరిగిపోయిందంటే ఎట్లా? ఇప్పటికైనా సభా సంఘాన్ని వేస్తే తెలుస్తుంది. ఎ.సి.బి. రిపోర్టునైనా సభముందు పెడతామనైనా అంగీకరించండి.

శ్రీ సిహెచ్ రాజేశ్వర రావు (సిరిసిల్ల) :- అధ్యక్షా,మంత్రిగారి సమాధానం, ఉపప్రశ్నల పరంపరల తరువత వచ్చిన సమాధానం, ఇక్కడ జరిగిన చర్చ ఇందులో ప్రైమాఫెసి కేసు వుందని రుజువు చేస్తున్నది. మాకు ఇతరత్రా తెలిసిన సమాచారంతో మాట్లాడుతున్నాం. ఇతరత్రా తెలిసిన సమాచారం ప్రకారం మంత్రిగారికి వచ్చిన సమాధానం కంటే వంద రెట్లు బలమైన సాక్ష్యాధారాలతో ఉన్నత స్థాయి సహాయంతో కుంభకోణం జరిగినట్లు కూడా తెలుస్తున్నది. అవినీతికి సంబంధించి ఇంత స్పష్టంగా ప్రతిపక్షాలన్ని ఏకోన్ముఖంగా చెప్పినప్పుడు ఏ ప్రభుత్వం కూడా వారిని రక్షించే ప్రయత్నం చేయకుండా స్పష్టంగా చెప్పాలి. అందులోనూ ప్రభుత్వం ట్రాన్స్‌పరెంట్‌గా వుందని మీరు అంటునప్పుడు ఏ కమిటీని వేయడానికైనా సిద్ధంగా వున్నామని చెప్పే విధంగా వుండాలి తప్ప అది అక్కరలేదు, ఇది అక్కర లేదు అనే వాదన ప్రభుత్వానికి అంత హుందాగా పుండదు. అందువల్ల దయచేసి తప్పకుండా హౌస్ కమిటీని వేయండి లేక జుడిషయల్ ఎంక్వయిరీని వేయండి, లేక క్రైం బ్రాంచ్‌కు అప్పగించి ఒక కాల పరిమితిలోగా రిపోర్టు తెప్పించుకొని ఇందులో ఎంత ఉన్నత స్థాయి అధకారులు వున్నా వారి బండారం బయటపెట్టి కఠిన చర్యలు తీసుకొని అవినీతికి వ్యతిరేకంగా మనమంతా గట్టిగా నిలబడాలని మనవిచేస్తున్నాను. ఆవిధంగా చేస్తారా?

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు (పుత్తూరు) :- అధ్యక్షా, ఈరోజున సెక్రటేరియట్ మెయిన్‌టెనెన్స్. అసెంబ్లీ మెయింటెనెన్స్, హైకోర్టు మెయింటెనెన్స్‌కు లక్షలాది రూపాయలు ఖర్చుపెట్టారు. అలాంటప్పుడు టెండర్స్ పిలిచారా? ఏ రకంగా ఖర్చుపెట్టారు? వీటన్నిటి మీద గౌరవ సభ్యులు అనుమానాలు వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి, మంత్రులు వుండే సెక్రటేరియట్, శాసన సభ సభ్యుల బిల్డింగ్ మెయింటెనెన్స్‌లోనే, హైదరాబాదులో వుండే వీటి మెయింటెనెన్స్ పనులలోనే ఇన్ని అవకతవకలు జరిగితే ఇక జిల్లాలలో, గ్రామాలలో జరిగే పనుల మీద ఏ విధంగా ప్రజలకు నమ్మకం ఉంటుంది? ప్రభుత్వం మీద ఏ విధంగా నమ్మకం ఉంటుంది? కాబట్టి హౌస్ కమిటీని వేస్తే సభ్యులు విచారణ జరుపుతారు. అందులో అవకతవకలు జరిగితే బాధ్యులైన ఉద్యోగుల మీద చర్య తీసుకొమ్మని రెకమండ్ చేస్తారు. సక్రమంగానే ఉందంటే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంది. అందులో ఎ.సి.బి. ఎంక్వయిరీ ఉంది. విజిలెన్స్ ఎంక్వయిరీ ఉంది. హైకోర్టులో కేసు వుంది. ఇన్ని ఉన్నా అడ్మినిస్ట్రేషనుకు సంబంధించిన ఈ వ్యవహారంలో శసన సభ్యులకు గౌరవం ఇవ్వాలని కాబట్టి హౌస్ కమిటీని నియమించడానికి ఒప్పుకోవలని కోరుతున్నాను. ఈ ఫ్రాడ్ గురించి ప్రజలు తెలుసుకోవలసిన అవసరం ఉంది.

శ్రీ పి. నాగేశ్వర రావు :- అధ్యక్షా, మంత్రిగారు సెంట్రల్ స్పాన్సర్డ్ స్కీమ్ కాబట్టి. 50 పర్సెంట్ మనం భరిస్తాం కాబట్టి అడ్వాన్స్‌గా కొనిస్తున్నామన్నారు. ఈ హౌస్‌లో అనేక విషయాల గురించి మనం చర్చించాం. హెల్త్ గైడ్స్ సంపూర్ణంగా 100 పర్సెంట్ సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీము. యు హావ్ విత్‌డ్రాన్ ఇట్ మేము పదేపదే అడుగుతున్నాం. హెల్త్ గౌడ్స్ గురించి మాట్లాడారు. కాని ఇందులో మీకు కొంత డబ్బు ముట్టచెప్పడానికి అవకాశం వుంది. మిమ్మల్ని నేను పర్సనల్‌గా అనడం లేదు. అధికారులకు దీనిలో లాభాపేక్ష ఉంది. ఇక డెమొక్రసీలో మూడు పిల్లర్స్ ఉన్నాయి. అందులో ఒకటి ఎగ్జిక్యూటివ్ అయితే అది సెక్రటేరియట్‌లో ఉంది. ఇక సెకండ్ పిల్లర్ హైకోర్టు. హైకోర్టు ప్రెమిసెస్‌లో అవసరంలేనివి కొని పెట్టారు. ఇక ఈ చట్ట సభలో క్వశ్చన్ వేయబడి విత్ డ్రా అయింది. మెయింటెనెన్స్ వ్యవహారంలో కరప్షన్ ఉందని ప్రూవ్ చేయడానికి సిద్ధంగా వున్నామని మేము చెప్పాం. ఇది చాలా తీవ్రమైన విషయం. కానిస్టిట్యూషనల్‌గా డెమొక్రసీకి ఏ పిల్లర్ అవసరమో - అలాంటి చోట్లనే ఇంత పెద్ద స్కాండల్ జరిగితే అందులో ఏమీ జరగలేదు. ఈ ఎంక్వయిరీ ఉంది, ఆ ఎంక్వయిరీ వుంది అంటున్నారు. హౌస్ కమిటీని వేయండి. We are ready to prove it. Please appoint a House Committee if you are sincere. లేకుంటే అవసరమైన అపార్థాలకు దారితీసే పరిస్థితి ఉంది. దయచేసి ప్రభుత్వం ప్రిస్టేజ్‌కు పోకుండా హౌస్ కమిటీని నియమించాలని కోరుతున్నాను.

డాక్టర్ అబ్దుల్ రహమాన్ (విశాఖపట్నం) :- అధ్యక్షా, హైదరాబాదులోనే ఇలా జరిగిందని ప్రజలకు వేరే అభిప్రాయం కలగకుండా వుండే విధంగా ఈ అంశంపై హౌస్ కమిటీ ద్వారా విచారణ జరిపిస్తే బాగుంటుందని మీ ద్వారా కోరుతున్నాను. మనం ట్రాన్స్‌పరెంట్‌గా చేస్తున్నప్పుడు ఈ అభాండాలు ఎందుకు భరించాలి? కాబట్టి సభా సంఘాన్ని వేయడానికి అంగీకరించాలని మీ ద్వారా మంత్రిగారిని అభ్యర్థిస్తున్నాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి :- అధ్యక్షా, రాజధానిలోనే ఎం.ఎల్.ఏ. క్వార్టర్స్‌లో గాని, అసెంబ్లీలోగాని, హైకోర్టులోగాని, సెక్రెటేరియట్‌లో గాని పనులు చేయకుండానే బిల్లులిచ్చి లేపుతుంటే చూస్తూ ఊరుకోడం మంచిదికాదు. ఇలా కాంట్రాక్టర్లు బిల్స్ తీసుకొనేందుకు ఎం. బుక్స్‌లో రికార్డు చేయకుండా ఏ అధికారులు సహకరిస్తున్నారో తెలాలంటే హౌస్ కమిటీ అవసరం. రెండవది ఏమిటంటే ఇప్పుడు అసెంబ్లీ నడుస్తున్నది. ఆఫీసు కొరకు ఇచ్చిన రూమ్స్‌లో టాప్స్ లీకేజ్ అవుతున్నాయి. ప్లష్ పనిచేయడం లేదు. మెయింటెన్స్ సరిగాలేదు. అసెంబ్లీ నడుస్తుంటే మన దగ్గర కూడా మెయింటెనెన్స్ లేకుంటే డబ్బు ఎక్కడ ఖర్చు పెడుతున్నారని అడుగుతున్నాను. హాస్టల్‌గాని, న్యూ ఎం.ఎల్.ఏ. క్వార్టర్స్‌గాని, ఓల్డ్ ఎం.ఎల్.ఏ. క్వార్టర్స్ గాని ఎంత అధ్వాన్నంగా ఉన్నాయంటే ఈ 10 సంవత్సరాలలో గత రెండు సంవత్సరాలనుంచి ఏమి అడిగినా డబ్బు లేదు అంటున్నారు. మెయింటెనెన్స్ చేయడంలేదు. కాని బిల్లులు ఎత్తుతున్నారంటే అందోళనగా ఉంది. కాబట్టి హౌస్ కమిటీని వేయమని మీ ద్వారా కోరుతున్నాను. ఎం.ఎల్.ఏ. క్వార్టర్స్, హాస్టల్స్, సెక్రెటేరియట్, అసెంబ్లీలోగాని మెయింటెనెన్స్ పనులను త్వరగా చేపట్టాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎస్.వి.సుబ్బారెడ్డి :- అధ్యక్షా, తప్పుచేసిన వారిని షీల్డ్ చేయాలని ప్రభుత్వ ఉద్దేశం కాదు. ఎప్పుడైతే మా నోటీసుకు వచ్చిందో అప్పుడే క్వాలిటీ కంట్రోల్ వారిని ఆదేశించాం. మీరు

ఎంక్వయిరీ చేయండని చెప్పాం. 10,15 రోజులలో క్వాలిటీ కంట్రోల్‌వారి రిపోర్టు వస్తుంది. ఇప్పుడు ఎ.సి.బి. ఎంక్వయిరీ కూడా జరుగుతున్నది. అందువల్ల క్వాలిటీ కంట్రోల్‌నుంచి ఎ.సి.బి. నుంచి రిపోర్ట్స్ వచ్చాక ప్రైమాఫెసి వుంటే తప్పనిసరిగా హౌస్ కమిటీని వేస్తాము.

ఉ॥ 11.00

(ఉభయ కమ్యూనిస్టు పార్టీ గౌరవసభ్యుల హౌసు కమిటీ వేయాలని డిమాండు చేసారు)

శ్రీ సి. కృష్ణమాదవ్ :- అధ్యక్షా, గౌరవ పెద్దలు చాలా విషయాలు చెప్పారు. అంటె, వాస్తవంగా కొన్ని అవకతవకలు జరిగాయి. గౌరవ శాసనసభ్యులు చెప్పుతున్నారు. దీనిపై తప్పకుండా హౌసు కమిటిని వేయాలని మంత్రిగారిని కోరుతున్నాను. విషయాలు అన్ని బయటకు వస్తాయి. మంత్రిగారు కూడా చెప్పారు. హైకోర్టుకు సంబంధించి, కేంద్రప్రభుత్వం నుంచి నగం నిధులు రాష్ట్రప్రభుత్వంనుంచి నగం నిధులు వస్తాయి. ఏదో ఒకటి కొనాలి. అవి కూడా తెలియాలి. హౌసు కమిటి వేయాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎస్.వి. సుబ్బారెడ్డి :- ఏమీ అనుమానాలకు తావులేదు. టెండర్లను పిలిచాము. లోయేస్టు కొటేషన్ ఎక్సెప్ట చేసి కొనడం జరిగింది. ప్రభుత్వం చిత్తశుద్ధితో వున్నది. ఎవరు తప్పు చేసినా, ప్రొటెక్ట చేయాలని, షీల్డు చేయాలనే ఉద్దేశ్యం లేదు సభ్యుల కోరిక మేరకు హౌసు కమిటి వేస్తున్నాము.

(ఇంటరప్షన్స్)

శ్రీ జి. ముచ్చయ్య చౌదరి :- అధ్యక్షా...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- హౌసు కమిటి వేశారు - కూర్చోండి.

సంతాప ప్రతిపాదన

"హైదరాబాదు రాష్ట్ర శాసన సభ మాజీ సభ్యులు, కర్ణాటక రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్ర పాటిల్ మృతి పట్ల"

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- " స్వాతంత్ర్య పోరాట యోధుడు, మునపటి హైదరాబాద్ రాష్ట్రశాసనసభ మాజీ సభ్యులు, కర్ణాటక రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, పాలనా దక్షుడు శ్రీ వీరేంద్ర పాటిల్ మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తున్నది.

మచ్చలేని ముఖ్యమంత్రిగా, నాలుగున్నర దశాబ్దాల అకళంకిత రాజకీయ జీవితాన్ని కలిగిన శ్రీ వీరేంద్రపాటిల్ 1924, ఫిబ్రవరిలో గుల్బర్గా జిల్లాలోని చించోలి గ్రామంలో జన్మించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి బి.ఎ..ఎల్.ఎల్.బి. డిగ్రీలను పొందారు. 'క్విట్ ఇండియా' ఉద్యమంలో వీరోచితంగా పాల్గొన్న శ్రీ వీరేంద్ర పాటిల్ అచిరకాలంలోనే హైదరాబాద్ రాష్ట్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా ఎదిగారు. 1952లో హైదరాబాద్ రాష్ట్ర శాసన సభ్యునిగా ఎన్నికయ్యారు. భాషా ప్రయుక్త రాష్ట్రాల ఆవిర్భావం తరువాత కర్ణాటక రాష్ట్ర శాసన సభ్యునిగా, మంత్రిగా ముఖ్యమంత్రిగా, లోక్‌సభ, రాజ్యసభ సభ్యునిగా, కేంద్రమంత్రిగా శ్రీవీరేంద్రపాటిల్ ప్రజలకు చిరస్మరణీయమైన సేవలని అందించారు. నిజాయితీకి, నిబద్ధతకు మారుపేరుగా నిలిచి, దీక్షా దక్షతలతో భావితరాల వారికి ఆదర్శనీయమైన నాయకునిగా రాజకీయాలలో ప్రశంసనీయమైన పాత్ర నిర్వహించిన శ్రీ వీరేంద్ర పాటిల్‌కు ఈ సభ నివాళులర్పిస్తుంది".

వీరి ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిముషముల పాటు మౌనం పాటిద్దాము.

(రెండు నిమిషాల సభ మౌనం పాటించింది)

నివేదిక సమర్పణ

ప్రభుత్వ లెక్కల సమితి నివేదిక సమర్పణ

Mr. Deputy Speaker :- The report of the Committee on Public Accounts is deemd to have been presented.

"Tenth Report of the Committee on Public Accounts on regularisation of excess expenditure over voted grants and charged approprialtions for the years 1985-86 and 1986-87."

ప్రభుత్వ తీర్మానము

ఒ.ఎన్.జి.సి. ప్రాంతీయ కార్యాలయాన్ని రాజమండ్రిలో ఏర్పాటు చేయుట గురించి

Sri S. V.Subba Reddy :- Sir, I beg to move :

"That this House takes note of the vast Natural Gas Reserves in Krishna Godavari Basin and the need to fully develop and utilise the same towards achieving overall economic development of the state. In view of the development potential, increased level of ONGC operations in the region and the persistant demand of the people of the area, this House resolves to request ONGC to upgrade their present office at Rajahmundry into a regional office with immediate effect."

Mr. Deputy Speaker :- Motion moved. The question is

"That this House takes note of the vast Natural Gas Reserves in Krishna Godavari Basin and the need to fully develop and untilise the same towards achieving overall economic development of the State. I in view of the development potential, increased level of ONGC operations in the region and the persistant demand of the people of the area, this House resolves to request ONGC to upgrade their present office at Rajahmundry into a Regional Office with immediate effect."

(Pause)

Resolution was adopted.

శ్రీ జి. ముచ్చయ్య చౌదరి :- సార్, ఒ.ఎన్.జి.సి ప్రాంతీయ కార్యాలయానికి సంబంధించి తీర్మానం గతంలో కూడా పంపాము. మేము కూడా ఇప్పుడు కోరుకుంటున్నాము యిదే సభ గతంలో యీ ఒఎన్‌జిసి వారు ప్రాంతీయ కార్యాలయాన్ని పెట్టాలని ఏకగ్రీవంగా

తీర్మానం చేసి పంపించాము. అది ఏమైంది? అలాగే, ఆల్మట్టి విషయంలో కూడా మొన్న కూడా తీర్మానం చేసి పంపించాము. చట్ట సభలో ఏకగ్రీవంగా తీర్మానాలు చేసి కేంద్రానికి పంపిస్తున్నాము. బుట్టదాఖలు అవుతున్నాయి. దాని పర్యవసానం ఏమిటి? వాటని పంపించి చేతులు దులుపుకుంటున్నాము. అంటె, ఏమీ అయ్యేది కాదు. ముఖ్యమంత్రిగారు కేంద్రమంత్రిని కలిసారు. ఏమిటి పర్యవసానం? ఒకవైపు కేంద్రానికి తీర్మానాలు ఎన్నోసార్లు పంపిస్తున్నాము. వాటిని ఎక్సెప్ట చేయడం లేదు. 8వ ప్రణాళికలో కేటాయింపులు చేయాలి అన్నాము. కేవలం మద్రాసు ప్రాంతీయ కార్యాలయం కావేరీ బేసిన్ ట్రైబ్యునల్‌ను కాపాడుకుంటున్నారు. కెజి బేసిన్‌ను పట్టించుకోవడం లేదు.ఆందోళన చేస్తున్నారు. ఆన్ని రాజకీయ పక్షలు తీర్మానం చేస్తుందని పత్రికల్లో వచ్చింది. కాబట్టి ఫలితాలు ఏమిటి? పెండింగు ప్రాజెక్టులు , రహదారులు, ఆల్మట్టి డామ్ గురించి, ఇదే ప్రాంతీయ కార్యాలయం గురించి తీర్మానాలు చేసి పంపించాము. అయితే ఫలితం కూడా వస్తుందా ఏమిటి చెప్పండి? గతంలో యిచ్చిన వాటికి కేంద్రం ఏ విధంగా రియాక్ట అయింది? ఏమైవా సానుకూలంగా వున్నారా? లేదా? కేజి ప్రాజెక్టును మూసేయ బోతున్నారు. ఎక్కడో ఉన్నదానికి కేంద్రం 16 లక్షలు ఇస్తున్నది. లక్షల రూపాయలు యిచ్చినా సరిగా ఎక్స్‌ప్లాయిట్ చేయడం లేదు. చర్చ చేసి చూడండి? మాకు నమ్మకం కుదరడం లేదు. కేంద్రప్రభుత్వంతో, ఒఎన్‌జిసి వారితో ముఖ్యమంత్రి గారు ఏమి మాట్లాడారో తెలియడం లేదు. దాని గురించి భూములు ఇచ్చాము 1988-1989లో చర్చించారు. ఇక్కడ వెంటనే పెట్టకుండా, ఎక్కడో గోల్డు మైన్సుకు పెట్టుకున్నారు. దీనిని దయచేసి సీరియస్‌గా తీసుకోవాలని కోరుతున్నాను. శ్రీ అశోక గజపతిరాజుగారిని కోరుతున్నాను. తీర్మానం ఏ విధంగా ఫలితం వస్తుందో ఆలోచించండి? మేము కూడా సపోర్టు చేస్తున్నాము. రాజమండ్రిలో ప్రాంతీయ కార్యాలయం కావాలని కోరుతున్నాము.

ప్రభుత్వ బిల్లులు

(1) 1997 ఆంధ్రప్రదేశ్ రెవిన్యూ వసూలు (సవరణ) బిల్లు

Sri P. Ashok Gajapathi Raju :- (Deputising the Minister for Revenue) : Sir, with your permission, I beg to move :

"That level be granted to introduce the Andhra Pradesh Revenue Recovery (Amendment)Bill, 1997"

Mr. Deputy Speaker :- Motion moved. Now, the question is :

"That leave be granted to introduce the Andhra Pradesh Revenue Recovery (Amendment) Bill, 1997"

(Pause)

The motion was adopted and the Bill was introduced.

(2) 1997 ఆంధ్రప్రదేశ్ పంచాయితీ రాజ్ (సవరణ) బిల్లు

Dr. Kodela Siva Prasada Rao :- Sir, I beg to move :

"That leave be granted to introduce the Andhra Pradesh Panchayat Raj (Amedment) Bill, 1997".

Mr. Deputy Speaker :- Motion moved. Now, the question is :

"That leave be granted to introduce the Andhra Pradesh Revenue Recovery (Amendment) Bill, 1997."

(Pause)

The motion was adopted and the bill was introduced.

(3) 1997, ఆంధ్రప్రదేశ్ ర్యాగింగ్ నిరోధం బిల్లు

Sri P. Ashok Gajapathi Raju :- Sir, I beg to move : (Deputising the Minister for Technical Education) : Sir, with your permission, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Prohibition of Ragging Bill, 1997".

Mr. Deputy Speaker :- Motion moved, now the Question is :

"That leave be granted to introduce the Andhra Pradesh Prohibition of Ragging Bill, 1997".

(Pause)

The motion was adopted and the Bill was introduced.

(ప్రతిపాదించబడినది)

సభాకార్యక్రమం

11.00 మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- జీరో అవర్.

ఉ॥

శ్రీమతి ఎన్.లక్ష్మీపార్వతి(పాతపట్నం):- సార్, ప్లీజ్, మేము ప్రివిలేజ్ మోషన్ ఇచ్చాము.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- జీరో అవర్. కూర్చోండి.

శ్రీ జి. ముద్దు కృష్ణమ నాయుడు :- మేము ప్రివిలేజ్ మోషన్ ఇచ్చాము. ఏమయింది?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- జీరో అవర్‌లో అవకాశం ఇస్తాను. కూర్చోండి.

శ్రీమతి ఎన్.లక్ష్మీపార్వతి :- ఒక్క నిమిషం ఇవ్వండి ప్రివిలేజ్ మోషన్ ఇచ్చాము. ముందు మేము ఇచ్చాము. వారు కాదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- ఇప్పుడు ఇస్తాను. మాట్లాడండి.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి :- మేము ముందు ఇచ్చాము.

శ్రీ జి. ముద్దు కృష్ణమ నాయుడు :- మేము ఇచ్చింది ఏమయ్యింది? చెప్పండి.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి :- చెప్పాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- ప్లీజ్. కూర్చోండి. జీరో అవర్‌లో ఇస్తాను.

శ్రీ జి. ముద్దు కృష్ణమ నాయుడు :- ఎలవ్ చేశారా లేదా? చదవండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- ముందు నేను చెప్పేది వినండి. మీరు మూవ్ చేశారని నిన్ననే నేను హవుస్‌లో చెప్పాను. స్పీకర్‌గారికి పంపాను. వారు ఎగ్జామిన్ చేసి చెబుతాను. ఎగ్జామిన్ చెయ్యాలి కదా?

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి :- స్పీకర్‌గారు లేకుండానే నిన్న వారు మాట్లాడారు కదా? కాంగ్రెస్‌వారికి ఎట్లా ఇచ్చారు? మాకూ ఇవ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- ప్లీజ్ కూర్చోండి. స్పీకర్‌గారిని ఎగ్జామిన్ చెయ్యనివ్వండి. ప్రాసీజర్ లేకుండా ఎట్లా?

శ్రీ జి. ముద్దు కృష్ణమ నాయుడు :- నిన్న ఒక పద్ధతి. ఈరోజు ఒక పద్ధతా? నిన్న కోదండరెడ్డిగారికి ఎందుకు ఇచ్చారు?

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి :- మాకు పర్మిషన్ ఇవ్వండి.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు :- జీరో అవర్ తరువాత ఇస్తారా? ఏదయినా చెప్పాండి. ఎప్పుడు తీసుకుంటారు? ఏమి చేస్తారో చెప్పకపోతే ఎట్లా? చెబితే పోతుంది.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి :- నేను ప్రివిలేజ్ మోషన్ ఇచ్చాను. నిన్న రైతుల మీద లాఠీఛార్జీ జరిగింది.

(గౌసభ్యులు శ్రీ జి. ముద్దు కృష్ణమ నాయుడు, శ్రీ గాదె లింగప్ప, శ్రీ టి.ఎన్.ఎల్. నాయకర్, శ్రీ పి. ఇంద్రారెడ్డి, శ్రీ హెచ్. అప్పయ్యదొర పోడియం వద్దకు వెళ్లి, గౌ. ఉపసభాపతిని ప్రివిలేజ్ మోషన్‌కు సంబంధించి అడుగసాగారు.)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- మీరు వెళ్లి కూర్చోండి.

శ్రీ జి. ముద్దు కృష్ణమ నాయుడు :- కోదండరెడ్డిగారికి ఎందుకు ఇచ్చారు? మాకు ఎందుకు ఇవ్వరు?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- కూర్చోండి. ఫైర్‌పర్మిషన్ తీసుకోవాలి. మీకు ప్రాసీజర్ తెలుసు కదా? మీరు అడిగారా? వ్రాసి ఇవ్వండి. పద్ధతి ఉంది. మీరు అడగాలి. ఒవైసీగారు స్పెషల్ మెన్షన్ అడిగారు.

(గౌరవ సభ్యులందరూ తమ స్థానాలకు వెళ్లారు)

శ్రీ జి. ముద్దు కృష్ణమ నాయుడు :- మీకు చెప్పవలసిన అవసరం ఉంది. బిఫోర్ జీరో అవర్ చెప్పాలి. రూల్స్‌లో చూడండి. 148, 149 చూడండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- మీరు వెళ్లి కూర్చోండి. జీరో అవర్ కానివ్వండి. ముద్దు కృష్ణమనాయుడుగారూ మీకు ప్రాసీజర్ తెలుసు. వెళ్లి కూర్చోండి. నేను స్పీకర్‌గారికి పంపాను. వారు ఎగ్జామిన్ చేస్తున్నారు. తెప్పిస్తాము. ప్రివిలేజ్ మోషన్ మీద ఇమీడియెట్‌గా డెసిషన్ తీసుకుంటారా? రూల్స్ లేలిసి కూడా మాట్లాడతారు. ప్రివిలేజ్ మోషన్ ఇచ్చారు. ప్రివిలేజ్ ఉందా? లేదా? అనేది చూడాలి కదా? కూర్చోండి.

శ్రీమతి ఎన్.లక్ష్మీపార్వతి :- ఎట్లా కూర్చుంటాము? నేను ఇచ్చాను. చెప్పండి. కాంగ్రెస్ వారికి నిన్న ఇచ్చారు. మాకు ఇప్పుడు కాదంటున్నారు. ఇదెక్కడి దారుణం?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- అయాం సారీ. ముద్దు కృష్ణమ నాయుడుగారు కూర్చోండి.

శ్రీ జి. ముద్దు కృష్ణమ నాయుడు :- రైతులను కొట్టారు. ఆ సమస్యలను మీ దృష్టికి తేవాలని ఆంటే, మీరు చెప్పనివ్వకపోతే ఎట్లా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- కూర్చోండి. జీరో అవర్ కానివ్వండి. అవకాశం ఇవ్వను అని అనలేదు. మీరు అడిగారా? జీరో అవర్‌లో అవకాశం ఇస్తాను అంటున్నాను కూర్చోండి.

శ్రీ జి. ముద్దు కృష్ణమ నాయుడు:- చదివి వినిపించే బాధ్యత మీకు ఉంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- స్పీకర్‌గారు ఎలవ్ చేశారా, రిజెక్ట్ చేశారా అనేది ఎగ్జామిన్ చేసి చెప్పాలి. మీరు కూర్చుంటే కదా? నిన్న మీరు మాట్లాడలేదా? రెండు సార్లు మీకు అవకాశం ఇచ్చాను. సిగ్నిటరీ కాకపోయినా ఇచ్చాను. ఇందాక అడిగారు. ఇచ్చాను. మీరు కూర్చుంటే కదా?

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి :- నిన్న వారికి ఎందుకు ఇచ్చారు? ఒక పార్టీకి ఒక రూలు. మరొక పార్టీకి వేరే రూలా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- జీరో అవర్ కానివ్వండి. ముద్దు కృష్ణమనాయుడుగారూ మీరంతా వెళ్ళి కూర్చోండి.

శ్రీ జి. ముద్దు కృష్ణమ నాయుడు :- వెడతాము. ముందు మీరు మైక్ ఇవ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- జీరో అవర్ కానివ్వండి.

శ్రీ జి. ముద్దు కృష్ణమ నాయుడు :- మళ్ళీ ఇదేమిటి?

శ్రీ పి. రామస్వామి (మహారాజ్‌గంజ్):- జీరో అవర్ తరువాత ఎలవ్ చెస్తారా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- కూర్చోండి. ప్రివిలేజ్ మోషన్ మూవ్ చేశారు. స్పీకర్‌గారు ఎగ్జామిన్ చేస్తున్నారు. డెసిషన్ తీసుకున్న తరువాత చెబుతాను.

శ్రీమతి ఎన్. లక్ష్మీ పార్వతి :- జీరో అవర్ తరువాత ఇస్తున్నారా?

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు (మెట్‌పల్లి):- ఇస్తామంటే కూర్చుంటారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- అడగాలి కదా? పోడియం వద్దకు వస్తే ఎట్లా?

శ్రీ బద్దం బాల్‌రెడ్డి :- రిజెక్ట్ చెయ్యలేదుగా.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- జీరో అవర్ తరువాత ఇస్తాను. కూర్చోండి. మెన్షన్ చెయ్యండి. వద్దనను. అడిగేదానికి పద్ధతి ఉండాలి కదా? వారు అడగలేదు. కూర్చోండి. జీరో అవర్ కానివ్వండి.

18 మార్చి, 1997

జీరో అవర్

శ్రీ బండి పుల్లయ్య (మహబూబాబాద్):- అధ్యక్షా, వరంగల్ జిల్లా సమగ్రాభివృద్ధి కోసం 10 వేల మంది సి.పి.ఐ నాయకత్వం క్రింద అసెంబ్లి ముందు ఈరోజు ధర్నా చెయ్యడానికి ఇక్కడకు వచ్చారు. అయితే వరంగల్ జిల్లా విషయానికి సంబంధించి, సాగునీటికి సంబంధించి కాకతీయుల కాలంనుంచీ అభివృద్ధికి నోచుకోలేదు. సాగునీటి కోసం రామప్ప, పాకాల, లక్నవరం ఈ మూడు చెరువుల తూములను కూడా స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఇంతవరకూ బాగుచెయ్యలేదు. పారిశ్రామికంగా చూస్తే ఉన్న అజంజాహి మిల్స్ మూతపడింది. డోర్నకల్-భాజీపేట లోకోషెడ్స్ మూత పడ్డాయి. కార్మికులు ఎక్కువగా నివసించే ప్రాంతం. భాజీపేట జంక్షన్ కనుక కోచ్ ఫ్యాక్టరీకి గతంలో వాగ్దానం చేశారు. ఇప్పటికీ కోచ్ ఫ్యాక్టరీ తెచ్చే అవకాశం ఉంది. ఇది బీహార్, కేరళకు తరలించుకుని పోయే పరిస్థితి ఉంది. యునైటెడ్ ఫ్రంట్ గవర్నరమెంట్ స్టీరింగ్ కమిటీకి చంద్రబాబునాయుడుగారు కన్వీనర్ కనుక మా భాజీపేట వద్ద కోచ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చెయ్యాలని మనవి చేస్తున్నాను. శ్రీరాంసాగర్ ఫస్ట్ ఫేజ్ పూర్తికాలేదు. రెండవదశ గురించి పదేపదే చెబుతున్నారు. ఫండ్స్ ఎలాట్ చేస్తామన్నారు. వాస్తవానికి రూ. 30 కోట్లు, రూ. 50 కోట్లు ఎలాట్ చేస్తే అది జీతభత్యాలకే పోతుంది.

(బెల్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- ఇష్యూ రెయిజ్ చెయ్యండి. ఇన్ని విషయాలు చెబితే ఎట్లా?

శ్రీ పి. అశోక్ గజపతి రాజు :- అధ్యక్షా, వారు చాలా డిపార్ట్‌మెంట్స్‌కు సంబంధించి చెప్పారు. ఆ విషయాలు ఆయా డిపార్ట్‌మెంట్స్ దృష్టికి తీసుకురావడం జరుగుతుంది.

శ్రీ పి. నాగేశ్వరరావు :- అధ్యక్షా. అసలు విషయం రాలేదు. ప్రజానీకం వచ్చారు. వరంగల్ నుంచి వచ్చారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- జీరో అవర్‌లో ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఎట్లా?

శ్రీ బండి పుల్లయ్య :- 10 వేల మంది వచ్చారు. వారి గోడు ఎవరికి చెప్పుకుంటారు?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- ప్లీజ్. కూర్చోండి.

శ్రీ పి. నాగేశ్వరరావు :- లాస్ట్ సెంటెన్స్. పూర్తి చెయ్యనివ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- చాలా విషయాలు చెబితే ఎట్లా? ఏదో ఒకటి మెన్షన్ చెయ్యాలి. నేను కూడా బ్యాక్ వర్డ్ ప్రాంతం నుంచే వచ్చాను. మీకంటే ఎక్కువే. ఏదో ఒక సబ్జెక్ట్ చెప్పాలి. ఏ మినిస్టర్ చెబుతారు?

శ్రీ బండి పుల్లయ్య :- 'బి' గ్రేడ్‌కు సంబంధించిన బొగ్గు కూడా లభిస్తుంది. సూపర్ ధర్మల్ స్టేషన్ నిర్మించాలి. జిల్లా సమగ్రాభివృద్ధి కోసం కృషి చెయ్యాలి. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పూర్తి చెయ్యాలి. కోచ్ ఫ్యాక్టరీ నెలకొల్పాలి. ఈ ఆశతోనే ప్రజానీకం వచ్చారు. తప్పకుండా వారి వద్దకు వెళ్లి వాగ్దానం చెయ్యాలి. మా జిల్లా దుర్భిక్ష ప్రాంతంగా లేకుండా, పారిశ్రామిక కేంద్రంగా అభివృద్ధి చేస్తారని ఆశిస్తున్నాను. వారి వద్దకు వెళ్లి ఖచ్చితంగా వాగ్దానం చెయ్యాలి.

శ్రీ పి. అశోక్ గజపతి రాజు .- అధ్యక్షా, చాలా డిపార్టమెంట్స్‌కు సంబంధించిన విషయాలు చెప్పారు. ఒక విషయంలో రెండో అభిప్రాయం లేదు. వరంగల్ జిల్లా అభివృద్ధి చెందాలి. అన్ని రకాలుగా అభివృద్ధి చెందాలనే అందరూ ఆకాంక్షిస్తున్నారు. దానికి వ్యతిరేకంగా ఎవరూ లేదని మనవి చేస్తున్నాను. ఆయన రెయిజ్ చేసిన విషయాలు చాలా డిపార్టమెంట్స్‌కు చెందినవి. కేంద్ర ప్రభుత్వానికి కూడా సంబంధించి ఉంది కనుక ఆయా డిపార్టమెంట్స్ దృష్టికి, కేంద్రం దృష్టికి, తేవడానికి ప్రయత్నం చేస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీమతి పి. భారతి (నత్తెనపల్లి):- అధ్యక్షా, గుంటూరు జిల్లా నత్తెనపల్లిలోని గుడిపూడి గ్రామంలో 12వ తేదీన ఏ రకమైన ఘర్షణ, తగాదా లేకుండానే ఉదయం గం.9-00లకు బాంబులతో, బరిసెలతో దాడిచేసి ఒక హరిజన యువకుడయిన బలిజపల్లి కోటేశ్వరరావు అనే అతడిని చంపారు. మరొక యువకుడిని అతను రహస్య స్థలంలో దాక్కుంటే, బయటకు లాగి బాకుతో పొడిస్తే కంట్లోనుంచి పోయింది. అతను ఉస్మానియా హాస్పటల్లో చావు బ్రతుకులలో ఉన్నాడు. దళిత యువకులు, కుటుంబం అంతా వారి మీద ఆధారపడి ఉంది. కోటేశ్వరరావుకు ఆరుగురు బిడ్డలు. వృద్ధురాలైన తల్లి, రోగిష్టి బార్య ఉన్నారు. హాస్పటల్‌లో గల వ్యక్తికి వృద్ధులయిన తల్లిదండ్రులు ఉన్నారు. గత 1995లో స్థానిక నాయకులు బాంబులతో దాడి చేస్తే ఇదే కాంగ్రెస్ వర్గాల వారు అక్కడ గల తెలుగుదేశం వారిమీద దాడిచేస్తే, శాకమర్తి సూరిబాబు అనే అతడిని చంపారు. అప్పటినుంచి ఇప్పటి వరకూ ముద్దాయిలు ఫలానా వారని సి.బి.సి.డి వారి ఎంక్వయిరీలో తేలినా, డి.జి.పి. దృష్టికి తెచ్చినా, ఎవరనేది స్పష్టంగా తేలినా కూడా వారిని అరెస్టు చెయ్యలేదు ఏరకమైన చర్యా తీసుకోలేదు. అదే ముద్దాయిలు తిరిగి ఇప్పుడు దాడిచేసి ఈ ఇద్దరు యువకులను ఈ విధంగా చేశారు. పేద కుటుంబాల వారు. వారు పోషించే దిక్కు లేకుండా ఉన్నారు. దిక్కులేని స్థితిలో వారి పిల్లలు ఉండేందుకు కారణభూతమయినారు. ఆ పాత నేరస్థులను ఇప్పటికీ అరెస్టు చెయ్యలేదు. ముద్దాయిలు ఎవరో తెలుసు. పట్టపగలు అందరూ చూస్తుండగా ఈ దారుణం చేశారు తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉండి కూడా తెలుగుదేశం కార్యకర్తలను, పొట్టనపెట్టుకున్నా కూడా ఉపేక్షించడం చాలా అన్యాయం. వారి కుటుంబాల వారు దిక్కులేకుండా ఏడుస్తున్నారు. చర్యతీసుకోవాలి. గతంలో ఉన్న కేసు 111/95 నేరం నెంబరు కేసు నమోదయి ఉంది. అది ఏమయింది? ఉందా, లేదా? నిందితులను ఎందుకు అరెస్టు చెయ్యలేదు? వారు బహిరంగంగా తిరుగుతున్నారు. వెంటనే అరెస్టు చెయ్యాలి. పోలీసులను అలెర్ట్‌గా ఉంచాలి. ఇట్టి గ్రూపులకు చెందినవారు తెలుగుదేశం వారిని 50 మందిని పోలీస్‌స్టేషన్‌లో పెట్టి, వారి మీద కేసులు పెట్టి చావగొట్టారు. కొట్టి భయపెట్టారు. పోలీస్‌స్టేషన్‌కు వెళ్లే ధైర్యం లేకుండా చేశారు. ఇప్పుడు పునరావృతం అయింది. హోంమంత్రిగారు గ్రామాలలో శాంతి భద్రతలను కాపాడాలి.

శ్రీ ఎ. మాధవ రెడ్డి :- అధ్యక్షా, గతంలో జరిగినవి, ఇప్పుడు జరిగిన సంఘటనలు వారు వివరంగా చెప్పారు వెంటనే రిపోర్టు తెప్పించి, కావాలంటే స్టేట్‌మెంట్ ఈ హవుస్‌కు ఇస్తాను.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు :- అధ్యక్షా, ప్రభుత్వానికి సంబంధించిన వివిధ భాగాలలో ఆర్థిక క్రమశిక్షణ ఏవిధంగా లోపించిందో చెప్పడానికి చెబుతున్నాను. హోం డిపార్టమెంట్‌కు సంబంధించినది సెక్యూరిటీ కానిస్టేబుల్స్‌కు జంట నగరాలలో ట్రావెలింగ్ అలవెన్సులు

ఇవ్వడం లేదు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ నియోజక వర్గాలలో ఇస్తున్నారు. జంటనగరాలలో పనిచేసే వారికి టి.ఎ.లేదు. వీరి సెక్యూరిటీ కోసం రూ.50 జీతంలో కట్ చేస్తున్నారు. ప్రభుత్వం తరపున ప్రభుత్వమే ప్రొవైడ్ చెయ్యాలని ఉంది. టి.ఎ.ఇవ్వాలి. 9వ అసెంబ్లీనుంచి డిమాండ్ చేస్తున్నారు. ఆ డిమాండ్‌ను హోం డిపార్ట్‌మెంట్ తీర్చకపోగా రాష్ట్రప్రభుత్వంలో శాంతి భద్రతల పరిరక్షణకోసం, నక్సలైట్స్ అనే దానికి మంత్రిగారు ఇజ్రాయిల్ వెళ్లి వచ్చారు. రైతులు విద్యుత్ కొరత వల్ల జంటనగరాలను ముట్టడి చేస్తున్నారని, వారిని తరిమికొట్టడానికి ఏడు గుర్రాలను కొనుగోలు చెయ్యాలని హోం డిపార్ట్‌మెంట్ భావించి, ఢిల్లీ నుంచి వాటిని హైదరాబాదుకు తేవడానికి 8మంది డి.ఐ.జిలను ఢిల్లీకి పంపారు. అ 8మంది 20రోజులు ఢిల్లీలో విలాసవంతంగా గడిపి ఏడు గుర్రాలను కొన్నారు. లక్షలాది రూపాయలను ఖర్చు చేశారు. వారు తిరిగి హైదరాబాదుకు రావాలంటే ఫ్లయిట్‌లోనో, ట్రెయిన్‌లోనో వస్తారనుకుంటే, అట్లాకాక గుర్రాల మీద సవారీ చేస్తూ రావాలని వారికి బుద్ధి పుట్టింది. ఆ ఏడు గుర్రాలలో ఒకటి చనిపోయింది. ఒక గుర్రం మీద ఇద్దరు డి.ఐ.జి.లు ఎక్కారు. ఒక గుర్రం త్రోవలోనో, ఎక్కడో చనిపోయింది. ఇద్దరు డి.ఐ.జిలు ఎక్కడంవల్లనో ఏమో మరి త్రోవలో చనిపోయింది. ఎనిమిది మంది డిఐజిలు 11.30 యిన్ని లక్షల రూపాయలు ఖర్చుచేసినా, వారితో ఒక్క వెటర్నరీ డాక్టర్ కూడా లేడు. ఈ॥ ఇటువంటి సంఘటన జరగడం సమంజసంకాదు. విచారణ జరిపించాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎ. మాధవ రెడ్డి :- అధ్యక్షా, గౌరవసభ్యులు విద్యాసాగరరావుగారు గుర్రాల విషయం చెప్పారు. గుర్రాలను రైతుల ఆందోళనను అణచడం కోసం కొన్నారని వారన్నారు. అదేమీ కాదు. ఎక్కడైనా గొడవగా వున్నప్పుడు శాంతిభద్రతలను కాపాడటానికి గుర్రాల మీద తిరిగే విషయం తమకు కూడా తెలుసు. ఈ రోజు వచ్చిన అలవాటు కాదు. ఎనిమిది మంది డిజిఐలు వెళ్లడం అనేది అవాస్తవం. డిజిఐ, లా అండ్ ఆర్డర్, డిసిపి, హెడ్ క్వార్టర్స్, ముగ్గురు వెళ్లి పర్చేజ్ చేయడం జరిగింది. దానిమీద లక్షలాది రూపాయలు ఖర్చుచేసిన మాట అవాస్తవం. లక్షలాది రూపాయలు ఖర్చుచేసింది లేదు. వారు ముగ్గురు కమిటీగా వెళ్లి పర్చేజ్ చేసుకొని వచ్చారు. ఎవరినో అణచడానికి కొనలేదని మనవిచేస్తున్నాను. సిటీ పోలీస్ సిబ్బందికి సంబంధించిన టి.ఎ. విషయంలో జిల్లాలో వుండేవారు టూర్స్‌కు వెడతారు. వారికి టిఎ, డిఎ వుంటాయి. సిటీలో వారు సిటీలోనే వుంటారు. అందువల్ల వారికి టిఎ లేదు. అసోసియేషన్ వారు కూడా నా దృష్టికి తెచ్చారు. విద్యాసాగరరావు గారు కూడా నా దృష్టికి తెచ్చారు. ఈ విషయాన్ని ముఖ్యంగా ప్రభుత్వం పరిశీలించడం జరుగుతుంది.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :- అధ్యక్షా, ఒక గుర్రం చనిపోయింది.

శ్రీ ఎ. మాధవరెడ్డి :- అవును చనిపోయింది. టీమ్ ఎందుకు వెళ్లింది అని అడిగారు. విద్యాసాగరరావుగారు శాసన సభ్యుడు, నేను మంత్రిని, ఇంట్లో ఏవన్నా అవసరాలు వుంటే తేవడానికి బయటకు వెడతాము. మంత్రిగారు కూరగాయలకు ఎందుకు వెళ్లారంటే ఎలా? కమిటీ వేస్తే వారు కమిటీగా వెళ్లారు. చనిపోయిందని (గుర్రం) నేనూ ఒప్పుకున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :- ఎందుకు చనిపోయిందనే విషయంలో కమిటీ వేయండి.

శ్రీ ఎ. మాధవ రెడ్డి :- ట్రాన్స్‌పోర్ట్‌లో తొక్కిసలాటలో చనిపోయిందేమో.

శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు :- అధ్యక్షా, ఒక్క నిముషం.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- జీరో అవర్ ఇది. కూర్చోండి.

శ్రీ ఎ. మాధవరెడ్డి :- గుర్రం చనిపోవడానికి కారణం వెహికల్‌కి సడన్ బ్రేక్ వేయడం.

శ్రీమతి యస్. లక్ష్మీపార్వతి :- అధ్యక్షా, ఒక్కనిముషం, క్లారిఫికేషన్‌కు అవకాశం యివ్వండి.

శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు :-గుర్రం చనిపోవడం సిగ్గుచేటు.

శ్రీ ఎ. మాధవరెడ్డి :- ఒక కమిటీ వేశాము. మనం సిగ్గుచేటు అనడానికి ఏిలులేదు.. చిన్న చిన్న యిస్యూల కోసమే పదిమంది ఎమ్ఎల్ఏలతో కమిటీలు వేస్తూ వుంటాము. గుర్రం చనిపోయిన దానికి కమిటీ వేస్తారా అని విద్యాసాగరరావు గారు అడిగారు. కమిటీ పర్చేజ్ చేయడంలో తప్పు ఏమి వుంది? గుర్రం సడన్‌బ్రేక్‌వల్ల చనిపోయింది. కమిటీ సెలక్షన్ చేయాలి కదా.

శ్రీమతి కె. ప్రతిభా భారతి :- మనుషులే మాట్లాడుతూ, మాట్లాడుతూనే చనిపోతూ వుంటారు.

శ్రీ మహమ్మద్ అమానుల్లా ఖాన్ :- అధ్యక్షా, ఈ అంశం మునిసిపల్ శాఖా మంత్రిగారికి సంబంధించింది. హైదరాబాద్ సిటీలో, ఆంధ్రప్రదేశ్‌లో, యిర్రెగ్యులర్ కన్‌స్ట్రక్షన్స్‌ను రెగ్యులరైజ్ చేయాలని ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుంది. ఇప్పటివరకు మూడు జీవోలు వచ్చాయి. రెగ్యులరైజేషన్ కొరకు మార్చి 31 లాస్ట్ డేట్ వుంది. సిటీ ఎంఎల్ఏలతో మీటింగ్ పెడతామని యింతవరకు పెట్టలేదు. 31 మార్చి నుండి యింకా ఎక్స్‌టెండ్ చేశారా లేదా? ప్రజలు చాలా రెస్ట్‌లెస్‌గా వున్నారు. కనీసం 6 నెలలు టైమ్ ఎక్స్‌టెండ్ చేయవలసిందిగా కోరుతున్నాను. అంతేకాకుండా సిటీ ఎంఎల్ఏలతో మీటింగ్ పెట్టవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ బి. సత్యనారాయణ మూర్తి :- అధ్యక్షా, మూడు నెలలు ఎక్స్‌టెండ్ చేస్తూ జీవో యిచ్చాము. జీవో కాపీ పంపుతాను. 25వ తేదీనాడు ఎంఎల్ఏలతో మీటింగ్ వుంది.

Sri Asaduddin Owaisi :- Sir, in 1980, a Government Order, No: 351 was issued which was signed by Sri Gopala Krishna, then the Principal Secretary - and the G.O. stated that the state Government has decided to nationalise Urdu Text Books Class I to X and issued orders entrusting the compilation - preparation and translation and caligraphy and editing of Urdu books - it was entrusted to Urdu Academy. Mr. Speaker Sir, within three years this work was completed and Andhra Pradesh is the first state in which Urdu Academy was entrusted with this work but - whereas it is also ended the exploitation of the private publishers.

The books compiled and prepared from Urdu Academy were also utilised in Maharastra Sir. This Academy also prepared books for the State of Kerala and which are still being used there Sir. Every year, before any deletion or addition or if there is any change in the syllabus pertaining to Urdu - the Urdu Academy, as its responsibility, they were consulted. All of a sudden without the knowledge of Urdu Academy, the Education Department who have all not-knowing Urdu people, they have gone ahead with the printing of text-books of classes six and seven Sir. and according to the reliable information, Sir, class 9 and 10 text books are also going to be printed NOT BY the Academy but by other people Sir.

Firstly Urdu Academy was entrusted with the job of publication of Urdu Text books. Last year also, even the Grant of Rs.6.00 lakhs was given towards the publishing of these text-books. But all of a sudden, the Education Department has decided that these Urdu text-books should be printed without obtaining the No Objection Certificate from the private party. Sir, it was not even given to the Government Printing Press. No tenders were called for and the Government has made Urdu as a Second language in every district. How were they encourage Urdu then Sir? And when the Urdu Academy is there - whereas the Telugu Academy prints books pertaining to Intermediate and graduation - then why cannot Urdu Academy print Sir? This is an important issue Sir - and when grants are being given to Urdu Academy for publishing Urdu books, I request that the Urdu Academy should be given back this authority of printing Urdu Text Books Sir.

శ్రీ కె.ఇ. ప్రభాకర్ :- అధ్యక్షా, గౌరవ సభ్యులు ఓవైసీ గారు చెప్పినట్లు ఉర్దూ పుస్తకాల ప్రింటింగ్ విషయంలో ....

Sri Asaduddin Owaisi :- Mr. Speaker Sir, Rs.6.00 lakhs of grant for printing is given to Urdu Academy. When Urdu Academy has been entrusted with the job - why the Education Department should give it to others? Sir, why not this should be given to Urdu Academy only? Who is responsible for this Sir?

శ్రీ కె.ఇ. ప్రభాకర్ :- వారు మాట్లాడుతూ బెండర్స్ కూడా పిలవడం లేదు అని చెప్పారు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- 9, 10 వ తరగతి పాఠ్యపుస్తకాలు ఉర్దూ అకాడమీ ద్వారా ప్రింట్ చేయవలసి వుండగా చేయడంలేదు. ఉర్దూ తెలియని వారికి ప్రింటింగ్ కొరకు యిస్తున్నారని వారన్నారు.

శ్రీ కె.ఇ. ప్రభాకర్ :- అధ్యక్షా, వారు ఆవేశపడవలసిన అవసరం లేదు సర్. రాష్ట్ర ప్రభుత్వం ఎనిమిది జిల్లాలలో ఉర్దూను రెండవ భాషగా ఈ మధ్యనే ప్రకటించింది. ఉర్దూ పుస్తకాల విషయంలో సిబ్బంది కొరత వల్ల ప్రైవేట్ ప్రింటింగ్ ప్రెస్సుల వారికి కూడా ఎలాట్ చేయడం జరిగింది. మే నెలాకరుకల్లా పుస్తకాలు తయారవుతాయి నగం పూర్తి అయినాయి. వచ్చే సంవత్సరం ఉర్దూ అకాడమీ ద్వారా ప్రింట్ చేయించడానికి ప్రయత్నిస్తాము.

శ్రీమతి యస్. లక్ష్మీపార్వతి :- అధ్యక్షా, చిన్న డౌట్. మిమ్ములనే అడుగుతున్నాను. ఫ్లోర్ లీడర్స్ మాట్లాడడానికి పర్మిషన్ అడిగితే స్పీకర్‌గారు మైక్ యివ్వాలి. నేను ఎప్పుడు అడిగినా నాకు ఒక్కసారి కూడా మైక్ యివ్వడం లేదు. ఏదయినా ఒక డిస్కషన్ వచ్చినప్పుడు, నేను అడిగితే మైకు యివ్వడం లేదు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- ఎందుకు యివ్వలేదమ్మా, యిచ్చాము. సిగ్నటరీ అవుతే తప్పకుండా యిస్తాను లేనట్లయితే నో ఛాయిస్.

శ్రీమతి యస్. లక్ష్మీపార్వతి - ఇటీవల కొద్ది మాసాలుగా ఇటు అసెంబ్లీని, ఆంధ్రరాష్ట్రాన్ని కుదిపివేస్తున్న సమస్య వెంకటాయపాలేనికి సంబంధించినదుచంచిది. ఇది దళితులకు శిరోముండనం చేయించిన సంఘటనకు సంబంధించింది. న్యాయ విచారణ కొరకు దళితులు డిమాండ్ చేయడం జరుగుతోంది. ఆ సంఘటనకు సంబంధించి యింకా మంటలు చల్లారలేదు. ఇంకా అగ్ని రగులుతూనే వుంది. ఈ పరిస్థితుల్లో మొన్న ఆదివారం జరిగిన సంఘటన. అగ్నికి ఆజ్యం తోడయినట్లుగా తయారయింది. దళిత పోరాట సమితికి చెందిన ఆరుగురు వ్యక్తులు జిల్లెళ్ల రంగారెడ్డి, పువ్వుల మసేను. కాంద్రగడ్డ సుందర్రావు, కాకర గంగరాజు. పేలు సుధాకర్, దడాల చంద్రరావు అవే వ్యక్తులు కాకినాడలో ఆదివారం జరిగే, దళిత పోరాట సమితి నిర్వహిస్తున్న సభకు వెళ్లడానికి బయలుదెరి వెంకటాయపాలెం నుండి ద్రాక్షారామానికి వెళ్లడంకోసం బస్సు ఎక్కడానికి నిలబడ్డప్పుడు బస్టాండులో నిలబడిన ఆరుగురు వ్యక్తుల మీదికి వ్యాను వేగంగా దూసుకు పోవడం జరిగింది వ్యాను ఆగలేదు. ఆ వ్యాను నం. ఎఇపి 9591. అది మెటాడోర్ వ్యాను. అందులో ఐదుగురో, ఆరుగురో వ్యక్తులు వున్నారు. వ్యాను ఆ విధంగా వారిపైనుండి దూసుకువెళ్లిన తరువాత కేసును రిజిష్టర్ చేయడం జరిగింది. వ్యాను పట్టుకున్నప్పుడు నలుగురు వ్యక్తులు లేరు. డ్రైవరు, మరొక వ్యక్తి కూడా పారిపోయారో, లేక పారిపోయే విధంగా పోలీసులు చెశారో కానీ వ్యాను మాత్రమే దొరికింది. ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. అందులో ఒక వ్యక్తి పరిస్థితి ప్రమాదకరంగా వుంది. వారిని కాకినాడ ప్రభుత్వం ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం ఉంచారు వీరినుండి మెజిస్ట్రేట్ ముందు వాగ్మూలం తీసుకున్నప్పుడు ఎంఎల్ఏ త్రిమూర్తులు అనుచరులు తోట పెదతాత, కర్రెద్ల వెంకన్న బాబు, కత్తుల తాతారావు ఆ వ్యానులో వున్నారని వాగ్మూలం యివ్వడం జరిగింది. దానిమీద విచారణ జరిగినట్లు యింతవరకు దాఖలాలు కనబడడం లేదు. అది ఒక కమ్యూనిటీ ఫీలింగ్‌గా జిల్లా వ్యాపితంగా వ్యాపిస్తూ వున్న ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం మంచిది కాదు. ఇటు దళితులకు, అటు అగ్రవర్ణాల వారికి మధ్య ఆరని చిచ్చు రగులుతే ఎన్నికుటుంబాలు నాశనం అవుతాయో, ఆ అగ్నికి ఎందరు ఆహుతి అవుతారో చెప్పలేని పరిస్థితి వుంది. ప్రస్తుతం కేసు నడుస్తున్న కోర్టుల మీద దళితులకు నమ్మకం లేదు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుంటే, ప్రజల ముందు ప్రత్యేక

కోర్టును ఏర్పాటు చేసి సరియగు విచారణచేయాలని దళితులు డిమాండ్ చేస్తున్నారు. పరిస్థితి ఉద్రిక్తంగా వుంది. అక్కడ 144 సెక్షన్ విధించబడింది. ప్రభుత్వం ఎందుకు ఉదాసీన వైఖరితో వ్యవహరిస్తుందో, సరియగు చర్యలు ఎందుకు తీసుకోలేకపోతోందో, దోషులను ఎందుకు శిక్షించలేకపోతోందో తెలీదం లేదు. ప్రభుత్వం యొక్క అసమర్థ విదానాల వల్ల జిల్లా మొత్తం రగిలిపోయే తీవ్ర ప్రమాదం వస్తుంది. ప్రభుత్వం ఏమి చర్య తీసుకుంటుంది?

శ్రీ పి. మాధవ రెడ్డి :- అధ్యక్షా, గౌరవ సభ్యురాలు చెప్పిన విషయంలో కేసు రిజిష్టర్ చేయడం జరిగింది మేము నిందితుల మీద యాక్షన్ తీసుకోవడంలేదని ఆమె చెప్పారు. కానీ అటువంటిది ఏమీవుండదు. ఈ విషయంలో కేసు రిజిస్టర్ చేశాము. అవసరమైతే స్టేట్‌మెంట్ కూడా యిస్తాను. యాక్షన్ తీసుకుంటాము.

శ్రీమతి యస్. లక్ష్మీపార్వతి :- ఎవరెవరిని అరెస్టు చేశారో చెప్పమనండి.

శ్రీ ఎ. మాధవ రెడ్డి :-సమయానికి నా దగ్గర సమాచారం వుండాలి కదా. వారు జీరో అవర్‌లో అడిగారు. జీరో అవర్‌లో లేవనెత్తిన అంశాలమీద చాలా స్టేట్‌మెంట్స్ నా దగ్గర ఉన్నాయి. నాలుగు గంటల టైమ్ యిస్తే చదివి వినిపిస్తాను. రోజూ మోసుకు వస్తున్నాను.

శ్రీ పి. అశోక గజపతిరాజు :- అధ్యక్షా, గౌరవసభ్యురాలు కొన్ని ప్రశ్నలు లేవనెత్తారు. అందులో ఒకటి హోం డిపార్టమెంట్‌కు సంబంధించింది. మరొకటి పార్లమెంటరీ ప్రాసీజర్‌కు సంబందించింది. గౌరవ సభ్యురాలికి పార్లమెంటరీ ప్రాసీజర్ తెలీదని నేను అనుకొవడం లేదు.

శ్రీమతి యస్. లక్ష్మీపార్వతి :- తెలీదని నేను ఒప్పుకుంటున్నాను.

శ్రీ పి. అశోకగజపతి రాజు :- తెలిసివుంటే ఫ్లోర్‌లీడర్, ఫ్లోర్ లీడర్ అని పదే పదే ఎత్తి చెప్పిడం జరిగివుండేది కాదు అని నాభావన అధ్యక్షా, పార్లమెంటరీ ప్రాక్టీస్‌లో

"The Parliamentary Group to he recognised as a Parlimentary Group - has to have 10% strength of that august House Sir. Our Parliamentary groups do not have it. As a matter of courtesy, we are requesting the members of the front benches - దానిలో అనుమానం లేదు. Sir, Government has to extend courtesy. We are extending courtesies - but courtesies demanded as a right - is a ridiculous proposition అని తమ ద్వారా గౌర సభకు, గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీమతి యస్. లక్ష్మీ పార్వతి :- అందరి విషయంలో ఒకే రకంగా వ్యవహరించి వుంటే మేము మాట్లాడి వుండేవారము కాదు.

(శ్రీ జి. బుచ్చయ్య చౌదరి నుండి యింటరప్షన్స్)

శ్రీ హెచ్. అప్పయ్య దొర (బెక్కలి):- అధ్యక్షా, వారు రిడిక్యులస్ అని, అవీ యివీ చాలా యిరిటేటింగ్‌గా మాట్లాడుతున్నారు. 'రిడిక్యులస్' అనే పదాన్ని ఎక్స్‌పంజ్ చేయవలసిందిగా కోరుతున్నాను.

(ఇంటరప్షన్స్)

శ్రీ జి. ముప్తు కృష్ణమనాయుడు :- రాష్ట్రానికి పట్టిన దుర్గతి యిది. It is irritating to the state.,...Excepting irritation, he will not do anything.....

(ఇంటరప్షన్స్)

శ్రీ డి. ఆంజనేయులు (కొండెపి):- అధ్యక్షా, మా కొండెపి నియోజకవర్గంలో వున్న ఫైర్ ఇంజన్‌ను రెండు, మూడు నెలలనాడు ఒక రోజు అర్ధాంతరంగా తీసుకొనివెళ్లి తెనాలికి పంపించారు. ఆ ఏరియా ప్రజలు యిచ్చిన మెమోరాండంను నేను అప్పుడే హోంశాఖ మంత్రిగారికి పంపించాను. అక్కడ ఇప్పుడు పొగాకు సీజన్ ఉంది. బేరన్లు కాల్పుల్లో వుంటాయి. ఆ సందర్భంగా ఎన్నో ప్రమాదాలు జరుగుతూ వుంటాయి. మేము మెమోరాండం యిస్తే హోం మినిస్టర్ గారు తప్పకుండా చూస్తామని అన్నారు. కానీ యింతవరకు చూడలేదు. ఈ మధ్యకాలంలో ఎన్నో బేరన్లు తగలబడడం వల్ల నేను ఆ ప్రాంతానికి పోయినప్పుడు రైతులు తమ ఆందోళన వ్యక్తం చేశారు. అక్కడి ఫైర్ ఇంజనును తిరిగి తెప్పించి యిస్తారా? ఎన్ని రోజుల్లో యిస్తారో సభలో వాగ్దానం చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎ. మాధవరెడ్డి :- అధ్యక్షా, ఫైర్ స్టేషన్స్ కొరకు చాలా డిమాండ్ వుంది. మన రాష్ట్రంలో 226 ఫైర్ స్టేషన్స్ వున్నా, అక్కడక్కడ కొన్ని సమస్యలు వున్నాయి. కనీసం మరొక 30, 40 ఫైర్ స్టేషన్స్ కావాలని గౌరవ సభ్యులు విజ్ఞాపన పత్రం యివ్వడం జరిగింది. ఏదిఏమైనప్పటికీ వారు మరొక ఫైర్ ఇంజన్ కావాలని అంటున్నారు. అక్కడ ఫైర్ ఇంజన్ మంచిది ఏర్పాటు చేయడానికి ప్రయత్నంచేస్తాము.

శ్రీ డి. ఆంజనేయులు :- అధ్యక్షా, బేరన్లు తగలబడిపోతున్నాయి.

శ్రీ ఎ. మాధవ రెడ్డి :- పంపిస్తాము. మన దేశంలో ఏ రాష్ట్రంలోను మన రాష్ట్రంలో వున్నన్ని ఫైర్ స్టేషన్స్ లేవు. మన రాష్ట్రంలో 226 స్టేషన్స్ వున్నాయి. ఇంకా అదనంగా కావాలని అంటున్నారు. అక్కడక్కడ ఫైర్ ఇంజన్స్ రిపెయిర్స్‌లో వున్నాయి. కొంత ఆర్థిక సమస్య కూడా వుంది. చేస్తున్నాము సర్.

శ్రీ డి. ఆంజనేయులు :- మా దగ్గర వున్న ఫైర్ ఇంజన్ తీసుకుపాయారు.

శ్రీ ఎ. మాధవ రెడ్డి :- మంచి ఇంజన్ అక్కడికి పంపుతాము.

శ్రీ వి. పండరి :- (జుక్కల్) అధ్యక్షా, ఈ యిస్యూ మేజర్ అండ్ మీడియం ఇరిగేషన్ మంత్రిగారికి సంబంధించింది. మా నియోజక వర్గంలో కాలా నాగన ప్రాజెక్టు వుంది. శ్రీ యన్.టి.రామారావుగారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు అది మంజూరు అయింది. ఈ ముఖ్యమంత్రి గారు నాబార్డ్ ద్వారా రు.20 కోట్లు మంజూరు చేశారు. పని స్పీడ్‌గా నడుస్తోంది. ఆరునెలల్లో ప్రాజెక్టు వర్క్ పూర్తి అవుతుంది. మా సమస్యలు ఏమిటంటే అక్కడ మెయిన్

కెనాల్ వుంది. డిస్ట్రిబ్యూటరీస్ 40 కిలోమీటర్స్ వుంటాయి. అక్కడ అంతా బ్లాక్ సాయిల్ కావడం వల్ల వర్షానికి కెనాల్ పడిపోతోంది. కెనాల్స్‌కు సిమెంట్ లైనింగ్ చేయించవలసిందిగా తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

11.50 డాక్టర్ కొడెల శివప్రసాదరావు :- అది మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టు. తప్పకుండా
ఉ. పరిశీలిస్తాం. లైనింగ్ ఆఫ్ డిస్ట్రిబ్యూటర్స్ గురించి చెప్పారు. ఎంతవరకు అవసరం అవుతుందో అంతవరకు పరిశీలించి, తప్పకుండా చేపట్టుతాం.

శ్రీ డి. రమేష్‌బాబు (వరంగల్):- అధ్యక్షా, ఇది మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్‌కు సంబంధించినది. వరంగల్ మున్సిపల్ కమీషనర్‌గారు గవర్నమెంట్ ఆర్డర్స్‌ను ఇంప్లిమెంట్ చేయడం లేదు. చాల జాప్యం చేస్తున్నారు. వరంగల్‌కు సంబంధించి ఇప్పటికీ మూడు రిప్రజెంటేషన్స్ వారి దగ్గర పెండింగ్‌లో ఉన్నాయి. ఒకటి, నాలుగు నెలల క్రితం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ట్రాన్స్‌ఫర్ రెండవది, "కుడా"లోని టి.పి.ఓ. ట్రాన్స్‌ఫర్. మూడవది, కౌన్సిల్ మెంబర్. ఈ మూడు ఆర్డర్స్ గురించి గవర్నమెంట్ స్పెసిఫిక్‌గా ట్రాన్స్‌ఫర్ చేయమని డైరక్షన్ ఇచ్చినప్పటికీ, కమిషనర్‌గారు దానిని ఇంతవరకు ఇంప్లిమెంట్ చేయడం లేదు. దయచేసి దీని విషయమై పురపాలక శాఖ మంత్రిగారు సమాధానం చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ చి. సత్యనారాయణమూర్తి :- టి.పి.ఓ.ను ట్రాన్స్‌ఫర్ చేయమని ఈ రోజే ఆర్డర్స్ ఇస్తాను. డి.ఇ.ఇ. విషయమై. ప్రస్తుతం కోర్టులో పెండింగ్ ఉంది. కోర్టు జడ్జిమెంట్ వచ్చిన తరువాత, దాని ప్రకారం చేస్తాం. గవర్నమెంట్ ఆర్డర్స్ తప్పకుండా ఇంప్లిమెంట్ చేస్తాం.

శ్రీ పి. పురుషోత్తమరావు (సిర్‌పూర్):- సార్, ఇది మెడికల్ అండ్ హెల్త్‌కు సంబంధించిన విషయం. అయితే మంత్రిగారు లేరు. దయచేసి ఈ విషయాన్ని రెవెన్యూ మినిస్టర్‌గారు నోట్ చేసుకోవలసిందిగా కోరుతున్నాను.

ఆదిలాబాద్ జిల్లా, బెజ్జూరు మండలం సనుపల్లి గ్రామంలో ఫిబ్రవరి 26వ తేదీని ట్యూబెక్టమీ ఆపరేషన్ క్యాంప్ ఒకటి నిర్వహించారు. అందులో దాదాపు 40 మంది స్త్రీలకు ఆపరేషన్ చేశారు. అయితే అక్కడి డాక్టర్స్ నిర్లక్ష్యం వల్ల సకాలంలో టి.టి.ఎ. ఇంజక్షన్ ఇవ్వకపోవడం, కుట్లు విప్పేటప్పుడు సరిగా విప్పకపోవడం వల్ల అనేక రోగాలతో బాధపడుతున్నారు. దానివల్ల బెజ్జూరు మండలం, చారగూడెం గ్రామస్థురాలు పుష్పాల అమ్మక్క అనే 25 సంవత్సరాల ఆవిడ చనిపోవడం జరిగింది. టి.టి.ఎ. సకాలంలో ఇవ్వకపోవడం వల్ల ధనుర్వాతం వచ్చింది. ఆమె ఇద్దరు పిల్లల తల్లి. బి.సి. కులానికి చెందినది. పేద కుటుంబం, ప్రమాదకర పరిస్థితిలో మంచిర్యాలలోని ప్రభుత్వాసుపత్రికి తీసుకొని వెళ్లితే ఆమె చనిపోవడం జరిగింది. ఈ విధంగా కుటుంబ నియంత్రణ ఆపరేషన్స్ జరిగిన తరువాత, డాక్టర్ల నిర్లక్ష్యం వల్ల చనిపోవడం జరిగిపోతున్నది. ఇందుకు బాధ్యులైన డాక్టర్లను మీరుచట్టపరంగా శిక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. అదేవిధంగా పేద కుటుంబం అయిన ఆమె కుటుంబ సభ్యులకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ బి. వేణుగోపాల్ గౌడ్ :- గౌరవ సభ్యులు చెప్పిన దానిని నోట్ చేసుకొన్నాను. అదేవిధంగా జిల్లా కలెక్టరుతో మాట్లాడి, రిపోర్టు తెప్పించుకొని, ఎవరయితే డాక్టర్లు నిర్లక్ష్యంగా

వ్యవహరించారో వారి మీద ఖచ్చితంగా చర్యలు తీసుకొంటామని మీ ద్వారా వారికి హామీ ఇస్తున్నాను.

శ్రీ పి. పురుషోత్తమ రావు :- ఇంతకు ముందు కూడ మెడికల్ అండ్ హెల్త్ డిపార్టుమెంట్ విషయంలోచెప్పితే వారు స్పందించలేదు. కాబట్టి ఈ విషయంలో ఆయినా మెడికల్ అండ్ హెల్త్ డిపార్టమెంట్ వారికి ఖచ్చితంగా ఆదేశాలివ్వవలసిందిగా కోరుతున్నాను. ఇంతకు ముందు ల్యాబ్ టెక్నీషియన్స్‌కు సంబంధించి చెప్పాను. ఇంతవరకు దానికి మీద యాక్షన్ తీసుకోలేదు.

శ్రీ బి. దేవేందర్ గౌడ్ :- తప్పకుండా మాట్లాడి, పర్‌మ్యా చేస్తాను.

శ్రీ హెచ్. అప్పయ్యదొర :- అధ్యక్షా, ఇది హోమ్ మినిస్టర్ గారికి సంబంధించి సమస్య. ఈనాడు రాష్ట్రంలో ప్రత్యేకంగా ఆంధ్ర రాష్ట్రంలో ఎంతో మంది చాల పకడ్బందీగా కార్లను దొంగిలించడం కోసం ట్యాక్సీ డ్రైవర్లనే కాకుండా, ఓనర్స్‌ను కూడ మాయం చేసిన సంఘటనలు కోకొల్లలు. అందులో ఒకటి, మొన్న 13వ తేదీన సాయంకాలం 5 గంటలకు ట్యాక్స్ ఓనర్ అయిన కృష్ణ అనే ఆయన నల్గురు ప్రయాణీకులతో విజయనగరం వెళ్ళడానికి బాడుగకు ఒప్పుకున్నాడు. 600 రూ.లు బాడుగకు ఒప్పుకున్నాడు అయితే విజయనగరం పాలిమేరలోని గంట్యాడ చేరుకొనేటప్పటికీ, ఆ కారు ఓనర్‌ను అక్కడ చంపేసి, కారు తీసుకొని వెళ్లిపోవడం జరిగింది. ఈ విషయమై మంత్రిగారికి · నేను స్వయంగా నిన్న వివరించాము. వారు స్పందించారు. దాని మీద సిబిసిజడి ఎంక్వయిరీ వేశారు. అది వేరే విషయం. ఈ విషయంలో వారు స్పందించి చర్యకూడ తీసుకొన్నందుకు నేను హర్షిస్తున్నాను. దానిమీద వాకు ఎటువంటి సందేహం లేదు. కాని చాల కేసులు ఇటువంటివి రాష్ట్రంలో జరుగుతున్నాయి. ముద్దాయిలను పట్టుకోలేని దౌర్భాగ్యస్థితిలో పోలీసు యంత్రాంగం ఉంది. రాష్ట్రంలో రాత్రిపూట ట్యాక్సీలు నడపడానికి డ్రైవర్లు ఓనర్లు భయపడుతున్నారు. ఈ విషయమై మంత్రిగారు ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాలి. ఇటువంటివి ఇప్పటి వరకు సుమారు 50, 60 వరకు జరిగాయి. కాబట్టి ఈ విషయంలో ఒక సమగ్రమైన దర్యాప్తు జరిపించి, అంతర్జాతీయ, జాతీయ. రాష్ట్ర ముఠాలున్నట్లయితే. వారి మీద సరైన చర్య తీసుకొని, ట్యాక్సీ డ్రైవర్లకు, ఓనర్లకు రక్షణ కల్పించవలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఎ. మాధవరెడ్డి :-గౌరవ సభ్యులు అప్పయ్యదొరగారు కార్ల దొంగతనం గురించి ట్యాక్సీ డ్రైవర్ల, ఓనర్ల హత్యల గురించి చెప్పారు. అది వాస్తవం. కొంతమంది ఎక్కువ ధరకు ట్యాక్సీలు మాట్లాడుకొని కొంతదూరం వెళ్లిన తరువాత డ్రైవర్‌ను చంపి, వెహికల్స్ తీసుకొని వెళ్లిపోవడం జరుగుతున్నది. ఇది ఈనాడు కాదు. నేను 1989లో హోమ్ మినిస్టర్‌గా ఉన్నప్పుడు కూడ జరుగుతూ ఉండేవి. కొన్ని ప్రభుత్వ దృష్టికి వచ్చాయి. అప్పట్లో పి.టి.సి.ఐ.డి.కి అప్పజెప్పటం జరిగింది. కొంతమందిని ఐడెంటిపై చేసి, అరెస్టుచేయడం జరిగింది. రేటు ఎక్కువ వస్తున్నది కదా అని డ్రైవర్లు కూడ వెంటనే ఒప్పేసుకొనే ప్రయాణికులు మాదిరిగా ఉన్న వారిని ఎక్కించుకొని తీసుకొని వెళ్లుతున్నారు. వారు కొత్త, కొత్త విధానాల్ని అవలంభిస్తున్నారు. తీసుకొనిపోతున్న వెహికల్స్ కొన్నింటికి పార్టులు పార్టులుగా విడదీసి అమ్ముకొన్న సంఘటనలు

కూడ ఉన్నాయి. కొన్ని రికవరీ చేశాం. కొంతమందిని అరెస్టు చేయడం జరిగింది. ఈ విషయంలో కూడ గౌరవ సభ్యులు నా దృష్టికి తీసుకొని రాగానే సి.బి.సి.ఐ.డి.ఎంక్వయిరీ వేశాం. తప్పకుండా ఇటువంటి విషయాల్లో చర్య తీసుకొంటాం.

అర్జీల సమర్పణ

శ్రీ కె. సుబ్బరాజు :- అధ్యక్షా, ఈ పిటిషన్ విజయవాడలోని శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి దేవస్థానంలోని సహాయ అర్చకులు పెట్టుకున్న పిటిషన్.

సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన తరువాత సహాయ అర్చకులు కొంతమంది బయటకు వెళ్లిపోయారు. దాదాపు 64మంది గత సంవత్సరం ఆందోళన జరిపిన తరువాత, ప్రభుత్వం వారికి ట్రైనింగ్ ఇప్పించి, వారందర్ని సహాయ అర్చకులుగా నియమించడానికి ఉత్తర్వులు ఇవ్వడం జరుగుతుందని చెప్పడం జరిగింది. అయితే ఆ 64 మందిలో దాదాపు 41 మందిని తీసుకోవడం జరిగింది. మిగిలిన వారిని కూడ తీసుకోవడానికి ప్రభుత్వం ఒప్పుకొంది. దానిని అమలు జరపడానికి చర్యలు తీసుకోవలసిందిగా, మళ్లీ ఆందోళన జరపకుండా, సత్యమే పరిష్కారం చెయ్యాలని తమరి ద్వారా గౌరవ మంత్రివర్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

(పిటిషన్ సమర్పించడమైంది)

12.00 శ్రీ వంకా సత్యనారాయణ :- అధ్యక్షా, నాలుగు చక్రాల బళ్లు నడుపుకుని పండ్లు మ.. అమ్ముకుని జీవించే వారికి కిరసనాయిలు యివ్వమని చెప్పి కిరసనాయిలు నిరాకరిస్తున్నారు. వేలాదిమంది డెమానిస్ట్రేషన్ చేశారు ఈ విషయంలో. ప్రత్యేకించి తణుకులో 2 వేల మంది ఈ వృత్తిమీద ఆధారపడి వున్నారు. వారికి కిరోసిన్ తగ్గించడం వల్ల వారి జీవనోపాధి దెబ్బతింటున్నది. వారు రాత్రి కూడా బళ్లతో తిరుగుతున్నారు. వారి విషయంలో ప్రభుత్వం యిమీడియెట్‌గా కమిటీని రిఫర్ చేసి వారికి కిరసనాయిలు సరఫరా చేయాలని కోరుతున్నాను.

(పిటిషను పంపించారు)

శ్రీ డి. చిన్నమల్లయ్య :- అధ్యక్షా, కరీంనగర్ జిల్లా ఇందుర్తి నియోజకవర్గంలో బెజ్జంకి, కోహెడల వద్ద వాగులలో యినుక మేటలను తీసుకుపోతున్నందువల్ల బావులలో ఊట తగ్గిపోయి, పంటలు ఎండిపోతున్నాయి. గవర్నమెంటు, కాంట్రాక్టర్ల వద్ద డబ్బు తీసుకున్నది. అక్కడ ఘర్షణలు వచ్చి పోలీసులు కేసులు పెడుతున్నారు. కాబట్టి యినుక తీయడం ఆపించి, వారికి రక్షణ కల్పించి. బావులలో ఊట తగ్గిపోకుండాను, కేసులు పెడితే ఎత్తి వేయాల్సిందిగాను కోరుతూ పిటిషన్ యిస్తున్నారు. దీనిపైన తగు చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

(పిటిషను పంపించారు)

శ్రీ ఎస్. నరసింహారెడ్డి (నల్గొండ):- రాష్ట్రంలోని విద్యాశిక్షణ సంస్థ 'డయట్'లో సర్వీసు రూల్సు తెస్తామని అన్నారు కాని సర్వీసు రూల్సు లేవు. 6 నెలలో చేస్తామని చేయలేదు. సిబ్బంది సమ్మె కూడా చేశారు. ఈ విషయం శాసనసభలో ప్రశ్నోత్తరాల సందర్భంలో ఒప్పుకున్నకూడా ప్రభుత్వం చేయలేదు. వెంటనే తగు చర్య తీసుకోవాలని కోరుతున్నాను

(పిటిషను పంపించారు)

శ్రీ జి. ఎర్రంనాయుడు (చోడవరం) :- అధ్యక్షా, సుమారు 500 కుటుంబాల పేదవారికి సంబంధించిన సమస్య యిది. ఆర్ అండ్ బి మినిస్టర్ గారు యిక్కడే వున్నారు. ఎవరైతే చిన్న చిన్న బడ్డీలు పెట్టుకుని జీవనం సాగిస్తున్నారో వారిని ఖాళీ చేయమని నోటీసులు సర్వ్ చేశారు. పక్కనే ఉన్న పెద్ద వారి బిల్డింగ్స్ జోలికి వెళ్లడం లేదు. అక్కడ ప్రస్తుతం ఈ విషయంలో లా అండ్ ఆర్డర్ సమస్య వస్తోంది. కాబట్టి ఈ బడ్డీల మీద ఆధారపడిన వారికి రక్షణ కల్పించాలనికోరుతున్నారు.

రెండవ విషయం. యిదివరలో చోడవరంలో రెవెన్యూ డివిజను పెడతామని, విశాఖపట్నం జిల్లా కలెక్టర్1982లో ఆర్‌సి. 5939/82, తేది 21-7-82 న చోడవరంలో ప్రంటేనే బాగుంటుందని చెప్పారు. ప్రస్తుతం రెవెన్యూ మంత్రి గారికి కూడా తెలియజేయడం జరిగింది. దయచేసి చోడవరం సెంటరు పాయింటు కనుక చుట్టుపక్కల రెవెన్యూ మండలాలకు అందుబాటులో వుంటుంది కనుక అక్కడ రెవెన్యూ డివిజను కావాలని కోరుతున్నారు. మాడుగుల ఎమ్మెల్యే. ఎం.పిలు కూడా యిది కోరుతున్నారు. బండారు సత్యనారాయణమూర్తిగారు కూడా పూర్తి సహకారాలిచ్చి , రెవెన్యూ మంత్రిగారి ద్వారా తప్పకుండా దీనిని గ్రాంటు చేస్తారని కోరుతున్నాను.

(పిటిషను పంపించారు)

(అధ్యక్ష స్థానంలో ఛైర్‌పర్సన్ శ్రీమతి వై. సీతాదేవి వున్నారు.)

శ్రీ చింతల రామచంద్రారెడ్డి :- అధ్యక్షా, చిత్తూరు జిల్లా వాయల్పాడు నియోజకవర్గంలో కనిగిరి పట్టణంలో రోడ్డు యిరుకుగా చిన్నదిగా వున్నందున యిబ్బందులు వస్తున్నాయి. రోడ్డుపై ఉన్న ఎన్‌క్రోచ్‌మెంటును తొలగించి, వైడ్రెన్ చేయాలని నియోజకవర్గ ప్రజలు చాలాకాలంగా కోరుతుకున్నారు. వారిచ్చిన పిటిషను పంపుతున్నాను. తగు చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

(పిటిషను పంపించారు)

శ్రీ ఎం. రంగారెడ్డి (మలకపేట):- అధ్యక్షా, నా నియోజకవర్గం, ఎల్.బి.నగర్ పురపాలక సంఘం ప్రాంతంలో వున్న ఆటోనగరులో వేస్తున్న చెత్తాచెదారం వేరేచోటుకు తరలించడం కోసం ఎన్నోసార్లు మీ ద్వారా మనవి చేసినప్పటికి ఈరోజు వరకూ ఎలాంటి చర్యలు తీసుకోలేదు. మరొకసారి ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. ఆ ప్రాంతంలో వందలాది కాలనీలు ఈ చెత్తాచెదారం వల్ల కనీసం మంచిగాలి పీల్చుకునే అవకాశం లేదు. హైదరాబాద్ నగరంలో వున్న కంపునంతా తీసుకువెళ్లి నా నియోజకవర్గంలో వేస్తుంటే ఎన్నోసార్లు ప్రభుత్వ దృష్టికి తెచ్చాను. ఈనాటివరకూ ఎలాంటి చర్యలూ తీసుకోలేదు. మునిసిపల్ అధికారులను ఆదేశించి తక్షణం ఈ చెత్త చెదారాన్ని తొలగించే ఏర్పాటు చేయాలని కోరుతునాను.

(పిటిషను పంపించారు)

శ్రీ కె. హనుమంతరావు (నూజివీడు) :- అధ్యక్షా, యిది మార్కెటింగ్ శాఖామంత్రిగారికి సంబంధించిన అంశం యిది. మామిడి పండ్లకు నూజివీడు. తిరువూరు ప్రాంతాలు ప్రసిద్ధి. ప్రస్తుతం విజయవాడ మార్కెట్‌యార్డ్‌లో వీటికి మార్కెట్ జరుగుతోంది. తప్ప వేరే ప్రత్యామ్నాయంగా మార్కెట్‌లో జరగడం లేదు. గత 3 సంవత్సరాలనుంచీ విజయవాడ మార్కెట్ యార్డుతో బాటు మరొక మార్కెట్ యార్డును పెట్టాలని అధికారులకు ఎన్ని విజ్ఞప్తులు చేసినప్పటికీ చర్యలు తీసుకోలేదు. విజయవాడ మార్కెటు యార్డులో ఒక్కొక్క కొట్టు విలువ వెయ్యిరూపాయలు వుండగా అది రూ.50 వేలకు చేరిపోయింది. అక్కడ దిగుమతి చేయడానికి ఒక్కొక్క కొట్టు విలువ వెయ్యిరూపాయలు వుండగా అది రూ.50 వేలకు చేరిపోయింది. అక్కడ దిగుమతి చేయడానికి ఒక్కొక్క లారీకి సుమారు 12 గంటలు వెయిట్ చేస్తే గాని కుదరడం లేదు. పోలీసుల హెరాన్‌మెంట్ కూడా ఎక్కువ అయింది. ఇంతటి రద్దీని మార్కెట్ తట్టుకోలేకపోతోంది. మరొక మార్కెట్ యార్డు కొరకు స్థలం ఎంక్వయిరీ చేయమని చెప్పినప్పటికీ యింతవరకూ చూడలేదు. ఈ పీజనులో ఎంక్వయిరీ చేస్తే కనీసం వారు పాకలు వేసుకుని మార్కెట్ డెవలప్ చేసుకుంటారు. మార్కెటింగ్ శాఖామంత్రి గారు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

12.10 Ms. Della Godfrey :- Madam Chairperson, This is a request from మ. minority institution. It is a B.Ed. training college. The request has been for increase in the seats which has been granted by the University. The Government has not approved certain divisions. This is in mathematics, biological sciences and social studies. The request is for increase in seats in accordance with the approval.

శ్రీమతి పి. భారతి :- మేడం, నత్తెనపల్లిలో అగ్రికల్చర్ మార్కెట్‌యార్డ్ ఉంది. అందులో రైతుల దగ్గరనుంచి ఏ ఉత్పత్తులు వ్యాయపరంగా కొనడం తగ్గిపోయింది. దానివలన ప్రైవేట్ వ్యాపారస్థుల చేతులలో రైతులు చిక్కి నకాలంలో వారు డబ్బులు ఇవ్వక, సరైన రేటు రాక రైతులు ఇబ్బంది పడుతున్నారు. రెండవది ఆ యార్డులో అనేకమంది కార్మికులు పనిచేస్తున్నారు. వారికి చేతినిండా పనిలేదు. 1985లోనిర్ణయించిన వేతనాలే ఇప్పటికీ వారికి కొనసాగుతూన్నయి. నిత్య జీవితావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి బ్రతకలేని పరిస్థితిలో వేతనం సరిగా లేక పోవడంతో వారు పస్తులకు గురవుతున్నారు. ఈ మార్కెట్‌యార్డును పరిశీలించవలసిందిగా సంబంధిత మంత్రివర్యులకు ఇంతకుముందే పిటీషన్ ఇచ్చాము. తమ ద్వారా దీనిని ప్రభుత్వం పరిశీలించాలని, దీనిని పిటీషన్స్ కమిటీ ఆలోచించాలని కోరుతున్నాను.

(పిటీషన్‌ను అందజేయడం జరిగింది)

సభాకార్యక్రమం

శ్రీ జి. ముద్దు కృష్ణమ నాయుడు :- మేడం, ఈరోజు జీరో అవర్లో, లక్ష్మీపార్వతిగారు, నేను స్టార్‌లీడర్‌గా వున్నాను. నప్లిమెంటరీ క్వశ్చన్స్ అడగడానికి స్పీకర్‌గారు పర్మిషన్ ఇవ్వడంలేదు". అవే అన్నారు.

(అంతరాయం)

పాయింట్ ఆఫ్ ఆర్డర్ రెయిజ్ చేస్తున్నాను. దానికి అశోక్‌గజపతిరాజుగారు ఏమన్నారంటే.... It is the courtesy of the Government. అని మీ ఫ్లోర్‌లీడర్స్ స్టేటస్‌గురించి అంటూ, మీ గవర్నమెంట్ దయాదాక్షిణ్యాలమీద మీ స్టేటస్ ఉందని అశోక్ గజపతి రాజుగారు ఫ్లోర్‌లీడర్స్‌ను అనడం జరిగింది. శాసన సభావ్యవహారాల మంత్రి శాసన సభలో ఫ్లోర్ లీడర్స్ మీద వారికి రాజ్యాంగంలో ఏమీ స్టేటస్‌లేదు గవర్నమెంట్ కర్టెసీ ఇచ్చింది కాబట్టి దానికి క్లైమ్‌గా తీసుకోవద్దు. అని చెప్పారు. రాజ్యాంగంలో శాసనసభ స్పీకర్‌కు గానీ, ముఖ్యమంత్రికిగానీ. మంత్రులకు గానీ డిఫైన్ చేశారు. ప్రతి శాసనసభకు రూల్స్ ఫ్రేంచేసుకొనే అధికారం రాజ్యాంగంలో ఇచ్చారు. దాని ప్రకారం రూల్స్ ఆఫ్ ప్రొసీజర్ అండ్ కాండక్ట్ ఆఫ్ బిజినెస్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ అసెంబ్లీకి 24-12-93న మనం మోడిఫైడ్ రూల్స్ ఫ్రేం చేసుకొన్నాము. సభ ఆమోదంతో అదే పద్ధతి నడుస్తోంది. స్పీకర్‌గారు కూడా ఆ నిబంధనల ప్రకారమే నడుపుతున్నారు. కన్వెన్షన్స్ ఉన్నాయి. ఈ రోజు ఫ్లోర్ లీడర్‌ను ఎలక్షన్ కమీషన్ గుర్తించి, వారు ఒక్కరు గానీ. 10 మందిగానీ ఎంతమంది ఉన్నా ఫ్లోర్ లీడర్స్‌ను గుర్తిస్తున్నారు. బి.ఎ.సిలో వారిని సభ్యులుగా పిలుస్తున్నారు. స్పీకర్ గారి వద్ద ఫైల్స్ చూడాలంటే వారినే పంపిస్తున్నారు. వారి స్టేటస్‌ను కించపరిచేవిధంగా లెజిస్లేటివ్ ఎఫయిర్స్ మంత్రిగారు ఈ విధంగా It is the courtesy of the Government అంటే I would like to know whether the floor leaders are recognised by the Government or this House. No less than a person like the Minister for Legislative Affairs has passed this remark. ఫ్లోర్‌లీడర్స్ "మా కర్టసీ " అంటున్నారు. వారికి రైట్ ఉందో లేదో తేల్చండి. ఈ అసెంబ్లీ వాటిని ఆమోదిస్తుందా లేదా చెప్పండి. ఈ పాయింట్ ఆఫ్ ఆర్డర్‌కు క్లారిఫికేషన్ఇవ్వండి. స్పీకర్‌గారు గుర్తించారు. లక్ష్మీపార్వతి ఫ్లోర్‌లీడర్ అని గుర్తించి వారికి లెటర్ పంపారు. అమానుల్లా ఖాన్‌గారిని గుర్తించారు. ఒవైసీ గారిని గుర్తించారు. వెంకటేశ్వరరావుగారిని గుర్తించారు. విఠల్ రెడ్డిగారిని గుర్తించారు. జనార్థన రెడ్డిగారిని గుర్తించారు. విద్యాసాగరరావుగారిని గుర్తించారు. లెజిస్లేటివ్ ఎఫయిర్స్ మంత్రి ఈవిధంగా రిమార్క్ పాస్ చేయడం భావ్యంకాదు. ఒక మంత్రిగా, సభను శాంతియుతంగా, సక్రమంగా నడపాలి. కానీ లెజిస్లేటివ్ ఎఫయిర్స్ మంత్రిగా, వుండే వ్యక్తి ఈ విధమయిన ఇరిటేటింగ్ స్టేట్‌మెంట్స్ ఇస్తే సభ ఏవిధంగా నడుస్తుంది? తెలుగుదేశం పుట్టింది రామారావుగారితో. ఇదే శాసనసభలో రామారావుగారి దగ్గరకు వచ్చినా చంద్రబాబుగానీ, అశోక్‌గానీ ఆయన ప్రక్కన కూర్చోలేకపోయేవారు. అటువంటి రామారావుగారిని Helocopter hoppings of a barking dog ఆయనకే వాలుగు ఇంగ్లీషు ముక్కలు వచ్చాయి కదా అని వచ్చీరాని ఇంగ్లీషులో అసభ్యకరమయిన కామెంట్స్ చేయడం దురదృష్టకరం. రాజ్యాంగం ఆయనకే తెలిసినట్లు ఆయనే ఎడ్వకేటు అయినట్లు, ఆయనే అన్నీ అయినట్లు ఆయన కామెంట్ చేయడం మంచిదికాదు. దానిగురించి ఫ్లోర్‌లీడర్స్‌కు అధికారం ఉందా లేదా అనేది తేల్చమని చెప్పండి. తేల్చండి ముందు; తరువాత బిజినెస్ జరుగుతుంది. What is the status of the Floor Leaders? Are they recognised or not? ఒకప్పుడు ఎన్.టి.రామారావు దగ్గర పనిచేసి.....

(తెలుగుదేశం పార్టీ గౌరవ సభ్యురాలు శ్రీమతి కె. ప్రతిభా భారతి బిగ్గరగా మాట్లాడసాగారు)

"ఎందుకు కేకలు పెడుతున్నారు. నువ్వు ఎందుకు కేకలు పెడుతున్నావో మాకు తెలుసు. మీ హాబీలు మాకు తెలుసు. మీరు అరిస్తే మేము భయపడే దానికి లేదా." ఈరోజు ఈ ఫ్లోర్‌లీడర్స్....

చైర్ పర్సన్ : - దయచేసి డైరెక్ట్‌గా మాట్లాడుకోవద్దు.

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు : - అసెంబ్లీ ఫ్లోర్ లీడర్స్‌ను గౌరవిస్తుందా లేదా చెప్పమని చెప్పండి.

శ్రీమతి ఎస్. లక్ష్మీ పార్వతి : - ఫ్లోర్ లీడర్ల హక్కులు, అర్హతలు ఏమిటో కూడా చెప్పమనండి.

శ్రీసిహెచ్. రాజేశ్వరరావు : - మేడం. గౌరవ సభ్యులు ముద్దు కృష్ణమ నాయుడు గారు లేవదీసినది పాయింట్ ఆఫ్ ఆర్డర్ కాబట్టి దానిపైన ప్రతిస్పందించి నేను నిలబడ్డాను. అయితే వారి పాయింట్ ఆఫ్ ఆర్డర్‌లో రెండు భాగాలు వున్నాయి. మొదటి భాగానికి సమాధానం ఇస్తాను. రెండవ భాగంతో నాకు సంబంధం లేదు. మొదటిభాగం ఏమిటంటే, శాసన సభలో ప్రతిపక్ష ఫ్లోర్‌లీడర్స్‌కు మాట్లాడటానికి అవకాశం ఇవ్వడంలేదని శ్రీమతి లక్ష్మీపార్వతిగారు స్పీకర్‌గారిని అడిగినప్పుడు దానికి సమాధానంగా అశోక్ గజపతిరాజుగారు లేచి ఈ శాసనసభలో ఎవరూ ఫ్లోర్ లీడర్స్ లేరు. రికగ్నయిజ్డ్ అపోజిషన్‌లో 10 శాతం సభ్యులు ఉంటే అది గుర్తించబడిన అపోజిషన్ పార్టీ అవుతుందని అన్నారు. అది అందరికీ తెలిసిన విషయమే కాబట్టి దానిని ప్రస్తావించవలసిన అవసరం లేదు. మిగిలింది ఏమిటంటే గ్రూప్స్ ఉన్నాయి. కాంగ్రెస్‌పార్టీ కావచ్చు. మేము కావచ్చు. తరువాత మిగిలిన వారు కావచ్చు. దీనిని ప్రస్తావించవలసిన సందర్భం ఏమిటి? ఒకరు ఒక పార్టీకి ఫ్లోర్‌లీడర్‌గా వున్నప్పుడు అవకాశం ఇవ్వాలి అంటే ఇవ్వాలి. ఇవ్వకపోతే ఇస్తామని అనాలి. మా దయాదాక్షిణ్యాల వలన మిమ్ములను గుర్తించాము అని అసలు రాజ్యాంగపరంగా, నిబంధనల ప్రకారంగా అసెంబ్లీలో ఎవరూ ఫ్లోర్‌లీడర్స్ లేరని వ్యాఖ్యానించారు. వారు లేవదీసిన పాయింట్ ఆఫ్ ఆర్డరును మేము కూడా బలపరుస్తున్నాము. అందులో సందేహం లేదు. ఆ తరువాత రాజకీయంగా మాట్లాడినదానితో మాకు నిమిత్తం లేదు.

శ్రీ జక్కంపూడి బాలరెడ్డి : - మేడం స్పీకర్, ముద్దు కృష్ణమనాయుడుగారు లేవదీసిన పాయింట్ ఆఫ్ ఆర్డరును మా బిజెపి నుండి బలపరుస్తున్నాను. పదే పదే ఈ సభలో అధికార పార్టీవారు ఒకరు, ఇద్దరు, ముగ్గురు అనే ప్రశ్న లేవదీస్తున్నారు. ఇది మంచి పద్ధతి కాదని నిన్ననే చెప్పాము. పెద్దలు రాజేశ్వరరావుగారు విషయాన్ని దృష్టికి తెచ్చారు. 10 శాతం సభ్యులు ఉంటేనే గుర్తింపు పొందినట్లుగా అవుతుందనీ, దానిని స్పీకర్‌గారు గుర్తిస్తారని తెలుసు. అట్లా కాని అపోజిషన్ ఉండరా? మిగిలిన అపోజిషన్‌లలో ఆల్ ఇండియా పార్టీలు ఉన్నాయి. దానిని కూడా లెక్కచేయకుండా ఈ విధంగా మాట్లాడటం పద్ధతి కాదు. ఒక సందర్భం గుర్తుచేస్తాను. గతంలో నర్సిరెడ్డిగారు జనతాదళ్ పార్టీకి ఈ సభలో ఆయన ఒక్కరేవున్నా ఫ్లోర్ లీడర్‌గా గుర్తించడం జరిగింది. ఎన్.టి.ఆర్.తెలుగుదేశం వాయకురాలు లక్ష్మీపార్వతిగారిని కూడా ఫ్లోర్ లీడర్‌గా గుర్తించవలసి ఉంది. ఎం.బి.టిని గాని, ఎం.ఐ.ఎంను గాని, బి.జె.పిని గాని ఏవిధంగా గుర్తించారో వారిని కూడా అదేవిధంగా గుర్తించాలి కానీ కించపరిచే విధంగా మాట్లాడటం మంచి పద్ధతా అని మీ ద్వారా అడుగుతున్నాను. నిన్న కూడా శాసన సభలో ఒకరిద్దరు సభ్యుల పార్టీ

అన్నారు. గతంలో పార్లమెంట్ జరిగేటప్పుడు రాజీవ్‌గాంధీ బి.జె.పి వారని 'దో యా తీన్ అని ఫ్యామిలీ ప్లానింగ్ పద్ధతిలో అనేవారు. ఇప్పుడు బిజెపి పార్లమెంటులో అతిపెద్ద పార్టీ అనేది యునైటెడ్ ఫ్రంట్ తెలుసుకోవలసి అవసరం ఉంది. ప్రతి విషయంలోనూ ఒకరు అనే పద్ధతి కాకుండా ఫ్లోర్ లీడర్‌గా గుర్తించాలనీ, అన్ని విషయాలలో అవకాశం ఇవ్వాలనీ మీ ద్వారా కోరుతున్నాను.

12.20 శ్రీ వి. వెంకటేశ్వరరావు : - మేడమ్ స్పీకర్. ఎన్నికల కమిషన్ చెప్పింది. ఇక్కడ మ. గ్రూపుగా వుండే ఒక పార్టీ వుంది. గుర్తించడం మంచిది. ఆ రకమైన వ్యాఖ్యానం మంత్రిగారు చేయడం మంచిది కాదు. గ్రూపుగా గుర్తించారు.

శ్రీ మహమ్మద్ అమానుల్లా ఖాన్ : - మేడమ్ స్పీకర్, లెజిస్లేటరీ అఫెయిర్స్ మినిస్టర్, ఫైనాన్స్ మినిస్టర్ అశోక్ గజపతిరాజుగారు ఇక్కడున్నారు. ఇది ఫస్ట్‌టైమ్ కాదు. మాటిమాటికి గ్రూప్ లీడర్స్ అని అంటున్నారు. అది అలవాటైపోయింది. వారు చెప్పింది నిజమేనా? అసెంబ్లీ సెక్రటేరియట్ నుండి మాకు ఫ్లోర్ లీడర్స్ మీటింగ్ అని ఇంటిమేషన్ వస్తుంది. ఫ్లోర్‌లీడర్స్ అనేది నిజమా లేక గ్రూపు లీడర్స్ అనేది నిజమా? మీది కూడా ఒక గ్రూపు వుంది. భారతదేశం మొత్తం చూసుకుంటే మీది కూడా ఒకగ్రూపు. మీరు రీజనల్ పార్టీగా వున్నారు. మీరు కర్నాటకలో లేదు. మహారాష్ట్రలో లేరు. ఈ రకంగా ఇరిటేట్ చేస్తూ మాట్లాడడం బాగోలేదు. పాయింట్ ఆఫ్ ఆర్డర్ గురించి ఒక రూలింగు ఇచ్చి మళ్లీ మళ్లీ ఇది రాకుండా చూడండి.

Sri Asaduddin Owaisi :- Madam Speaker, the Hon'ble Minister for Legislative Affairs, in a state of emotion, has made a wrong statement. He has got confused. The fact is, totally agree with what sri Ch. Rajeswara Rao has said that the strength of 10% delas only with regard to the status of the Leader of the Opposition. Even if you have one Member from any recognised political party he can be called Floor Leader. He should correct his stand. He is very well versed with rules but he made a frightening speech. He should correct himself.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి : - మేడమ్‌స్పీకర్, ఫ్లోర్ లీడర్స్‌గా మాకు గుర్తింపునిచ్చారు. సభ నిర్వహించే పద్ధతిని బట్టి నేను అడుగుతున్నాను. ఏదైనా క్వశ్చన్ అడుగుదామనుకుంటే నాకు సరియైన అవకాశం ఇవ్వడం లేదని స్పీకర్‌గారికి చెప్పడం జరిగింది. దానిమీద గౌరవ మంత్రిగారు ఫ్లోర్ లీడర్స్ అందరినీ అవమానించారు. మంత్రిగారు వారి మాటను విత్‌డ్రా చేసుకోవాలి. సభకే అవమానం జరిగింది. మీరు గుర్తించారు కనుకనే ముందు సీటు ఇచ్చారు. ప్రతి కార్యక్రమానికి పిలుస్తున్నారు. చట్టబద్ధంగా చేస్తే కూడా ఈనాడు ఇక్కడ కూర్చున్న వారందరూ ఎన్.టి.ఆర్. పార్టీ సభ్యులవుతారు. ఈనాడు ప్రత్యేకించి అశోక్ గజపతిరాజుగారు ఫ్లోర్ లీడర్స్‌ను కేవలం గవర్నమెంటు దయాదాక్షిణ్యాల మీద ఆధారపడి వున్నట్లు చిత్రీకరించి మాట్లాడడం దురదృష్టకరం. దానిని వారు విత్‌డ్రా చేసుకోవాలని కోరుతున్నాను.

Sri P. Ashok Gajapathi Raju :- Madam Speaker, I am of the opinion that we are generating strong emotion and excitement. Mrs. Rao claimed that she had right to intervene and immediately she stands up she has an

inherent right to speak. The business of the House has to come to a grinding halt. This is what has happened in the House. She has inherent right to speak because she is a Floor Leader. In a way this is what she claimed. In Parliamentary practices it is clear that any party which has 10% strength is recognised as a party and gets the Floor Leader status.

Sri G.Muddukrishnama Naidu :- The late Sri N.T. Rama Rao was Leader of Opposition. Amanullah Khan is a Floor Leader. Whichever party gets 10% strength is called Opposition party.

Sri P. Ashok Gajapathi Raju :- If a political party gets 10% seats it gets Leader of the Opposition. There are four hundred political parties in India. All parties are reflected in various States regionally and sub-regionally. They are there. They are registered parties. Here, there is a question that courtesy has not been extended. Courties are necessary in life and more so in public life. I am far interested in extending courtesies.

Chair-Person:- Let him finish. Let him say what he wanted to say. I do not allow anybody. He is just expressing his mind.

Sri P. Ashok Gajapathi Raju :- I am the first person to accept mistake. But, I want someone to look into it. I am not going to take the time of the House. If you are willing I am also willing to give my version. Rather, I will show you the correct paragraphs. With regard to each paragrapn I have come up. If I am wrong I will tender unqualified apology to this House. I have never wasted the time of this august House.

Sri Ch. Rajeswara Rao :- Has he completed?

Sri P. Ashok Gajapathi Raju : - I have not been allowed to complete. This is the position in the Parliamentary practices. I am submitting it. I will also submit to Rajeswara Rao garu. You keep him as Judge. We can go out of this House to my chamber, sit and talk. There is no problem on that score. If I said some wrong I will tender unqualified apologies to this House. My submission is, unnecessary issues are raised here. I have been elected on TDP ticket. This Government is a Telugu Desam Government and the Telugu Desam Party was founded by the late Sri N.T. Rama Rao. There are no two things about it.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు : - మొదట్‌ స్పీకర్‌, రాజ్యాంగబద్ధమైన మన శాసన సభ నిబంధనలకు సంబంధించి ఒక సంక్షోభం వచ్చినపుడు స్పష్టం చేసుకోవడానికి అంతవరకూ

పరిమితం కావడం సముచితంగా వుంటుంది. ఆర్డర్ చేసుకోవడానికి వీలుగా ఉంటుంది. కాబట్టి రాజకీయాలు కాని, పక్షపాతాలు కాని, గత చరిత్రలు చర్చించుకోవడం కాని న్యాయం కాదని నేను మనవి చేస్తున్నాను. గౌరవ శాసనసభా వ్యవహారాల మంత్రిగారు చాలా సౌమ్యంగా చెప్పారు. అందులో ఏ మాత్రం నిబంధనలకు విరుద్ధంగా మాట్లాడినా 'అపాలజీ' చెబుతానని అన్నారు. 'అపాలజీ'కు పోయే పని లేదు కరెక్షన్ చేసుకుందాము. నిబంధనలు స్పష్టంగా వున్నాయి. పరిశీలించండి. ఈ పార్టీలన్నీ కూడా దేశంలో ఒకానొకచోట అధికారంలో వున్నాయి. మరొకచోట సంఖ్యాబలం తక్కువగా వున్నాయి.

12.30 ఈ తరతమ భేదాలు తప్ప దేశంలో దేశవ్యాప్తంగా జాతీయపార్టీలు వున్నాయి.
మ. అందులో మా పార్టీకూడా ఉంది కొన్ని పార్టీలు రీజనల్ పార్టీలుగా ఉన్నాయి. అది ప్రాంతీయపార్టీనా లేక జాతీయ పార్టీయా అనేది ప్రజలే నిర్ణయిస్తారు. రిప్రజెంటేషన్ ఆఫ్ పీపుల్ యాక్ట్‌క్రింద ఎన్నికల సంఘం ఎప్పటికప్పుడు దీనిని స్థడీచేస్తారు. మనమంతా ప్రతిపక్ష గ్రూపులలో వున్నాము ఈ రాష్ట్రంలో ప్రతిపక్షాలకు 10 శాతం సీట్లు రాకపోవడం వలన రికగ్నయిజ్డ్ ప్రతిపక్షం లేదు. అది అందరికీ తెలిసిన విషయమే. మిగిలిన పార్టీలు కొన్ని రాష్ట్రపార్టీలు, కొన్ని ఆల్‌ఇండియా గ్రూప్స్ ఉన్నాయి. గ్రూపులుగా ఉన్న ఫ్లోర్‌లీడర్స్ ఎమిటో రాజ్యాంగం నిర్ణయించలేదు. అన్ని సమస్యలకు పరిష్కారమార్గం రాజ్యాంగంలో ఏదేశంలోనూ రూపొందించలేదు. సంప్రదాయం ఉంది. పార్లమెంటరీ ప్రాక్టీసెస్ ఉంది. ఆంధ్ర రాష్ట్రంలో అనేక దశాబ్దాల నుండి గుర్తించబడిన పార్లమెంటరీ ప్రాక్టీసెస్ రూల్స్ ఎఫెక్ట్ కాబడింది. రికగ్నయిజ్ చేసిన పార్టీ సంఖ్యాబలం బట్టి ప్రతిపక్ష పార్టీ ఉంటుంది. రెండు ఉండవచ్చు. లేకపోతే ప్రతిపక్ష గ్రూప్ ఉంటుంది. ఈ గ్రూపుకు ఫ్లోర్‌లీడర్ ఉంటారు. ఫ్లోర్‌లీడర్స్ అడుగుతారు. ఏదన్నా సమస్య ఉంటే ఇవ్వండి లేకపోతే లేదు. అంతేగానీ పాపం ఆని ఇస్తే అని అర్థం వచ్చే విధంగా మాట్లాడటం ఇదేమి పద్ధతి? మాకు మెర్సీ అవసరం లేదు. మేము అంగీకరించడం వలన మీరు ఫ్లోర్‌లీడర్స్ అయ్యారనే మాట మాకు అభ్యంతరం లేదు. రాజకీయం తెలియదు అని కాదు. మీ దయాదాక్షిణ్యం అని అర్థంవచ్చింది కాబట్టి దానిని మీరు ఉపసంహరించుకొంటే సమస్య లేదు.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు :- ప్రజాస్వామ్యంలో కామెంటరీ చేసినా కూడా, అధికారంలో వున్న పార్టీ ప్రతిపక్ష పార్టీలపైన ఏ వైఖరి అవలంబించారు అనే విషయం వస్తే, రెండు అనీ, మూడు అనీ, లేకపోతే 26 మంది వుండవచ్చు. ప్రతిపక్షం అధికారంలోకి రాగలిగిన పార్టీ, అర్హతగల పార్టీ అని తెలుసుకొని రెస్పెక్ట్ ఇవ్వవలసిఉంది. నేను మిమ్ములను కోరేది వారిచేత క్షమాపణ చెప్పించాలని మా పార్టీ తరపున కోరుతున్నాను. రాష్ట్ర శాసన సభను గవర్నరు గుర్తించిన తరువాత. శాసనసభ సమావేశం అయిన తరువాత స్పీకర్‌గారిని మనం ఎన్నుకొన్నప్పుడు స్పీకర్‌గారు మాకు లెటర్లు రాశారు. ఆశోక్ గజపతిగారు కాదు. ఆశోక్‌గారు ఏదో దయాదాక్షిణ్యాల మీద మాట్లాడుతున్నాము. అనేమాట్లాడే అర్హత లేదని చెబుతున్నాను. స్పీకర్‌గారు మా పార్టీకి ఉత్తరం రాసిన తరువాత ఇతర రికగ్నయిజ్డ్ పార్టీలకు కూడా లెటరు రాసిన తరువాత మా పార్టీ పెద్దలు శాసనసభలో వీరు మా ఫ్లోర్‌లీడరు, వీరు డిప్యూటీ లీడరు, వీరు సెక్రటరీ అని

స్పీకర్‌గారికి రాస్తారు. దాని ప్రకారం స్పీకర్‌గారు మమ్ములను ఫ్లోర్ లీడర్స్‌గా గుర్తించడం జర్గుతుంది. సీటు కేటాయించడం జరుగుతుంది. మెయిన్ అపోజిషన్ రికగ్నయిజ్డ్ అపోజిషన్ అయితే క్యాబినెట్ హోదా ఉంటుంది. ఇప్పుడు 10 వంతు మెజారిటీ లేదు కాబట్టి ఇవ్వలేదు. అది వేరే సమస్య. అంతేకానీ ఫ్లోర్‌లీడర్‌గా మేము గుర్తించలేదనీ. వారి దయాదాక్షిణ్యాల మీద ఇస్తున్నామని చెప్పి రాష్ట్ర శాసన సభను అవమానపరిచేవిధంగా వారు చెప్పడం జరిగింది. ఇది సహించరానిది. తమరు వారిని డైరెక్ట్ చేయండి. బేషరతుగా క్షమాపణ చెప్పవలసి ఉంది. వారు అన్ని ప్రతిపక్షాలకు క్షమాపణ చెప్పాల్సిన అవసరంఉందని మీద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ వి. వెంకటేశ్వరరావు : - ఇప్పుడు ప్రతిపక్ష నాయకులు చాలా వివరంగా చెప్పారు. కానీ దురదృష్టం ఏమిటంటే, పార్లమెంట్‌లో గానీ, శాసనసభలో గానీ మనకు కొన్ని ప్రాక్టీసెస్, కన్వెన్షన్స్ ఉన్నాయి. వాటిని పాటిస్తున్నాము. దానికి భిన్నంగా అశోక్ గజపతిరాజుగారు మా దయాదాక్షిణ్యాలమీద గ్రూప్ లీడర్స్ ఉన్నారని అన్నారు. ఇది అవమానపరచడమే అవుతుంది. మీరు ప్రాంతీయపార్టీగా అధికారంలోకి వచ్చినమాట నిజం. అది వేరేవిషయంగాని ప్రధాన ప్రతిపక్ష పార్టీలను ఈ విధంగా అనడం, గుర్తింపబడిన పొలిటికల్ పార్టీలను అవమానపరిచినట్లే భావిస్తున్నాను. రికార్డులు చూచి సరైన నిర్ణయం తీసుకొని మంత్రిగారు సమాధానం చెప్పాలి. మన కన్వెన్షన్లకు, పద్ధతులకు విరుద్ధంగా మాట్లాడటం మంచిది కాదని విజ్ఞప్తిచేస్తూ, దానిని పరిశీలించి విత్‌డ్రా చేసుకోవాలని కోరుతున్నాను. దీనికి ఆయన సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను.

(మిస్టర్ స్పీకర్ అధ్యక్ష స్థానములో ఉన్నారు)

శ్రీ పి. అశోక్ గజపతి రాజు : - అధ్యక్షా, నాపైన. నేనేదో గౌరవ సభ్యులను అగౌరవ పరచే ఉద్దేశ్యంతో మాట్లాడానని నాపైన ఎందుకు వచ్చిందో నాకు అర్థం కావడంలేదు.

(అంతరాయం)

మహమ్మద్ అమానుల్లా ఖాన్ : - వారు జవాబు ఎట్లా చెబుతున్నారు. మా దయతో అక్కడ కూర్చున్నారు అని ఇందాక చెప్పారు కదా?

శ్రీ పి. అశోక్ గజపతి రాజు : - అధ్యక్షా, గౌరవ సభ్యులు ఆవేదన వ్యక్తంచేశారు. నాకు కూడా ఆవేదనగానే ఉంది. గౌరవ సభ్యులు ఆరోపణ చేశారు. నేను వారిపైన ఆరోపణ చేయదలచుకోలేదు. వన్ను ఆగ్రహానికి గురిచేశారు. ఎందుకోసం? నేను ఎవరినీ కించపరచదలచలేదు. స్పీకర్‌గారి అధికారాన్ని అవహరించడానికి ప్రయత్నం చేశావనే భావనతో కూడా ఆరోపణ వచ్చింది. నాకు అర్థం కానప్పటికీ నా ఉద్దేశ్యం అదికాదని.

(అంతరాయం)

ఒక గౌరవ సభ్యుడు : - వారు విజయనగర సామ్రాజ్యం నుండి వచ్చినట్లున్నారు.

శ్రీ పి. అశోక్ గజపతి రాజు : - సామ్రాజ్యం ఎక్కడనుండి వచ్చింది. మనం ఎక్కడ వున్నాము అదికాదు. వాకు ఆ ఉద్దేశ్యం అపలు లేదు.

(అంతరాయం)

నాకు అలాంటి ఉద్దేశ్యం అసలు లేదని తమరి ద్వారా సభకి with all the humility at my command I am submitting. I have no intention of insulting anybody. I have just brought a fact.

12.40 p.m. I have just brought the fact in that background. When Mrs. Rao got up and said that she has a right to talk whenever she wants to do so and whatever she wants to talk because she is a Floor Leader, the House missed the other business in the background. This is the background in which this issue has come bout. My submission is.....

(interruptions)

Mr. Speaker :- Let him complete....Please take your seats.....(To Sri Gali Muddu Krishnama Naidu) I am not permitting you.

Sri G. Muddu Krishnam Naidu :- Sir, he is distroting the facts and twisting the problem. Please call for the records and examine them.

Mr. Speaker :- Please take your seat....

Sri G. Muddu Krishnama Naidu :- Will you hear whatever he says?

Mr. Speaker :- I will examine the record. Let him (Sri Ashok Gajapathi Raju) say whatever he wants...Please take your seat...Don't interrupt..

Sri P. Ashok Gagapathi Raju :- That was the background in which I made my subission.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు :- అబద్ధాలు చెప్పడంలో ఆయన బ్రహ్మ.

Sri P. A shok Gajapathi Raju :- When I have been pulled out for a particular background and sought to be projected in another background...That was not my intention at all. Sir, courtesies are to be extended not only by the Hon'ble Speaker to the Hon'ble Members....

(Interruptions)

Mr. Speaker :- Let him complete please....

Sri G. Muddu Krishnama Nadu :- You verify the record. please.

Mr. Speaker :- I will see and verify the record, Please....Please take your seat...

Sri G. Butchaiah Chowdary :- Sir, point of order....

Mr. Speaker :- There is no point or order...

(Interruptions)

Under what rule? Please quote the rule...Where is the deviation? Point of order arises only when there is deviation...You have to quote the rule when he is going out of rules.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి :- అధ్యక్షా, ఇంతకు ముందు తమరు ఈ సభలో లేరు. ఆ సమయంలో అశోకగజపతిరాజుగారు స్పెసిఫిక్‌గా ప్రతిపక్షాల గుర్తింపు గుర్తించి పాయింట్ రెయిజ్ చేశారు. వారు మేధావి కనుక వారిని ఒకటే అడుగుతున్నాను. మీరు జనరల్ ప్రాక్టీస్‌కి విన్నంగా మాట్లాడారు. ఈ రోజు కాన్‌స్టిట్యూషన్‌లో క్యాబినెట్ సెక్రటేరియట్ ఉంది కాని ప్రయిమినిస్టర్ స్పెకటెరియట్ లేదు. ముఖ్యమంత్రికి గానీ, ప్రధానమంత్రికి గాని ఏవిధమైన అధికారం ఉందో చెప్పమనండి.

Mr. Speaker :- What is the relation? Don't go beyond the subject. I will get everything examined..Please take your seat....I will go through the record, please..

Sri P. Ashok Gajapathi Raju :- Sir, I mentioned as to how groups are recognised as envisaged in parliamentary practice. There is also another thing that any member who wants to speak in the august House....not only in this House, but in the numerous legislaures in our country....they catch the eye of the Speaker. Taunting the speaker that the Speaker or the chair has done a mistake by not jumping to the command of immediately providing the mike .....నాకు కొంచెం బాధ వేసిన మాట నిజమే. I did not point it out at that time. Sir, courtesies are not only to be extended to the Chair; courtesies are to be extended from the chair to the Floor Leaders or to the group leaders, as the case may be and courtesies are to be extended by the Government also of the day, whoever is in the Government...Sir, insisting that it is a matter of right to speak here and then mis-understnading me...అనేది నాకు బాధ వేస్తోంది.

(Interruptions)

Sir, my intention has never been to belittle anybody. I am a parliamentarian of reasonable standing; I might not be of Sri Rajeswara Rao's standing, but I have been of a reasonable standing. I have never insulted intentionally anybody, even when the Hon'ble Member has cursed the name of the place which I come from, though I am proud of my place. I have never held it against anybody. Sir, my intention is not to insult anybody; my intention is to honour everybody and honour parliamentary practices in particular. This is what I wanted to mention. If anybody has felt insulted because of my submission. I applogize because it is not my intention to insult anybody.

(Interruptions)

Mr. Speaker :- He has apologized. He said, 'sorry.' Then what is it?

(Interruptions)

That is why he has apologized....Please take your seat....Some issue has come up. Knowingly or unknowingly it has been done. Since one Member has apologized we have to close it. That is the tradition of the House.

Sri Asaduddin Owaisi :- You give a ruling...

Mr. Speaker : - Not necessary.... We have recognised the Floor Leaders...

Sri Asaduddin Owaisi :- Sir, you have the power to pull up the Government.

Mr. Speaker :- That is why the Minister said apologies...Let us close it...

(Interuptions)

You have placed before the speaker in the first place....Please take your seats...Let us go to the next business. Once apoliogy is tendered you have to go to the next subject. That is the tradition

(Interruptions)

Again you are deviating from the tradition...Please take you seats...

శ్రీ సి.హెచ్. విద్యాసాగర్ రావు : - అధ్యక్షా, ఇప్పుడు వారు క్షమాపణ చెప్పారు. వీరు ఈ అంశంపైన ఇందులో ఉన్న విషయాలను పార్లమెంటరీ ప్రాక్టీసెస్ as per the recognition of the Floor Leaders concerned, Legislative Affairs Minister కి అనుమానం వచ్చినప్పుడు మీరు స్పష్టముగా రూలింగ్ ఇచ్చి వారికి నచ్చచెప్పే విధంగా అయినా ఖచ్చితంగా చర్యలు గైకొని భవిష్యత్తులో ఇటువంటివి రాకూడదు. ఇటువంటివన్నీ చదివి

వినిపించే బదులు ప్రభుత్వానికి కూడా మీరు ఒకసారి చెప్పాలి. గవర్నర్‌గారు సమన్ చేసిన తరువాత మీ దయాదాక్షిణ్యాల పైన ఆ వర్డ్స్ మళ్లీ ఉపయోగించకుండా వారికి కూడా equally it applied to the Government as well as the opposition parties...అని స్పష్టంగా కామెంటరీలో ఉంది. ఆ అంశంలో మరొసారి అనుమానాలు రాకుండా ఉండడానికి మీరు చెప్పండి.

Mr. Speaker :- Having it examined, we have given the status. I examined all these things. Depending upon the tradiion we have given...

Sri P. Ashok Gajapathi Raju :- Sir, should I read it out?

(Interruptions)

Mr. Speaker :- Not necessary. We have examined.

Sri P. Ashok Gajapathi Raju :- Sir, in what I said is clearly this. If you think I have insulted the House, I have appologized. if you want me to read, I will read (from the book he held). Wht is it that you want?

(Interruptions)

Mr. Speaker : - We have examined everything. We have taken a decision. But giving time is a different matter. Let us go to the next business.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి : -అధ్యక్షా, మేము ప్రివిలేజ్ మోషన్ ఇచ్చాము.

Mr. Speaker :- Yes, it is under examination. I have received it.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి : -దెప్పుడో స్పీకర్‌గారు జీరో అవర్ అయిన వెంటనే దీనిపైన ఇస్తామన్నారు.

(అంతరాయం)

Mr. Speaker :- Please take your seat ...I have received them. they are under examination. Plese take your seat.

12.50 శ్రీ సి.హెచ్. విరల్ రెడ్డి : -అధ్యక్షా. రైతులపై లాఠీచార్జీ జరగడం గూర్చి మేము ఒక మ॥ అడ్జోర్న్‌మెంట్ మోషన్ యిచ్చాము. మీరు క్వశ్చనవర్. జీరో అవర్ తరువాత యిస్తామని అన్నారు.

(అంతరాయం)

Mr. Speaker :- We have got other business. I request all the Floor Leaders to please cooperate with the Chair. We have discussion on Lakdawala Report, which we have to take up. For the last few days it has been postponed.

(Interruptions from Sri Baddam Bal Reddy)

Just now I requested all the Floor Leaders to cooperate with the Chair. If you want, I will request you also. Please take your seat.

(Interruptions)

Sri G. Muddu Krishnama Naidu :- Please read out the privilege motion.

మిస్టర్ స్పీకర్ :- ప్రివిలేజ్ మోషన్ చదివి వినిపించరు. మీరు కూర్చోండి.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి :- రైతుల సమస్య గురించండీ. అది చాలా తీవ్రమైన సమస్య. నిన్న కూడా వారిపై లారీ చార్జ్ జరిగింది. ఇంతకుముందు స్పీకర్‌గారికి చెప్పాము. ఒకసారి దానిని చదివి వినిపించండి.

Mr. Speaker :- That is not the tradition.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి :- సభను తప్పుదోవ పట్టిస్తున్నారు.

Mr. Speaker :- Once it is admitted, then you can discuss it. That is the rule position. Don't prevent the House. Will go according to the system and rules.

శ్రీ పి.హెచ్. రాజేశ్వరరావు :- అధ్యక్షా, మేము చాయిదా తీర్మానం గూర్చి తమ దృష్టికి తెస్తున్నాము. నిన్న హైదరాబాదులో రాష్ట్ర వ్యాప్తంగా వున్న రైతులందరూ తమ సమస్యలకు స్పందించి రైతు సంఘాల పెద్దల ఆధ్వర్యంలో తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు రావాలనుకున్నారు. ఆ విషయం తమకు తెలుసు. అప్పుడు మనం చర్చలుజేస్తున్నాము. ప్రభుత్వం దృష్టికి తమ సమస్యను తెచ్చేందుకు వారు అంబేద్కర్ విగ్రహం వద్ద ముందుకు వస్తున్నప్పుడు పోలీసులు అడ్డుకోవడం, ప్రదర్శకులు ముందుకు వస్తూ వుంటే లారీ చార్జీచేసి, కొట్టి, గాయపరచి, వారిని పోలీసులు చిందరవందర చేశారు. ప్రదర్శకులు ఇంకా ముందుకు వచ్చి రాళ్లు రువ్వడం వంటివి చేయడం ద్వారా పోలీసులు కూడా గాయపడినట్లుగా తెలిసింది అయితే రాష్ట్రవ్యాప్తంగా వున్న విద్యుత్ కొరతవల్ల పంటలు పాడై, వచ్చిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతాంగం గగ్గోలు పడుతూ ధర్నాలు, రాస్తారోకోలు, చేస్తున్నారు. ప్రదర్శనలు చేస్తున్నారు. వారు శాంతియుతంగా ప్రదర్శనలు చేస్తున్నారు. ఆవిధంగా రైతాంగం బాధపడుతూ ప్రభుత్వం దగ్గరకు, కలెక్టరుగారి దగ్గరకూ వస్తూవుంటే, వారి సమస్యలను శాంతియుతంగా పరిష్కారం చేయడానికి బదులు పోలీసులు వారు చెలరేగి ఏదో చేస్తున్నారు. ఆశాంతిని సృష్టిస్తున్నారని రైతాంగంపై దురాగతాలను సాగిస్తున్నారు. దమనకాండ సాగిస్తున్నారు. వారిపై తప్పుడు కేసులు బనాయిస్తున్నారు. అది అగ్నికి ఆజ్యం పోసినట్లు ఆవుతున్నది. రైతుల ఇబ్బందులు తొలగించే బదులు యింకా వారిని కొట్టడం, గాయపరచడం, కేసులు పెట్టడం వంటి వాటిమూలంగా ప్రభుత్వం పట్ల, ప్రజానాయకుల పట్ల ప్రజాస్వామ్యానికి తీవ్రమైన దురభిప్రాయం కలుగుతుంది. కనుక ప్రభుత్వం పోలీసు బలగాలకు శాంతియుతంగా ప్రదర్శనలు,

రాస్తారోకోలు, ధర్నాలు చేస్తున్న రైతాంగం పట్ల దయతో ప్రవర్తించే విధంగా ఆదేశాలు యివ్వాలని, యిప్పుడు జరిగినటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా వుండేట్లు చూడవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ వి. వెంకటేశ్వరరావు :- అధ్యక్షా, ఈ విషయం పత్రికలలో వచ్చింది. ఈ విషయమై చాలా చర్చ జరిగింది. ఎంతో బాధ వుంటేనేగానీ, ఎక్కడెక్కడినుంచో ఈ రైతులు యిక్కడకు రావడం జరగదు. కరెంటు కోతవల్ల పంటలు ఎండిపోయి, మోటర్లు కాలిపోయి, పంట నష్టం జరిగి తమ బాధను ప్రభుత్వానికి తెలుపుకునేందుకు యిక్కడికి వచ్చి ప్రదర్శనలు, రాస్తా రోకోలు, ధర్నాలు చేస్తున్న రైతాంగం పట్ల సానుభూతి చూపకుండా పోలీసులు అమానుషంగా ప్రవర్తించడం గూర్చి నిన్న యిక్కడ చెప్పడం జరిగింది. హోం మంత్రిగారు ఈ విషయమై ఒక ప్రకటన చేయాలని, వారిపై పెట్టిన కేసులను ఎత్తి వేయాలని కూడా మేము కోరాము. నేను ఆ వివరాలలోకి పోను. అందువల్ల ఈ విషయమై యిక్కడ ఒక వివరణ యివ్వడం, స్టేట్‌మెంట్ చేయడం, పోలీసు యంత్రాంగాన్ని వారిపట్ల నిగ్రహంతో వ్యవహరించవలసిందిగా ఆదేశించవలసిందిగా కోరుతున్నాను. భవిష్యత్‌లో యిలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని, ప్రభుత్వాన్ని తమద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్ :- అధ్యక్షా, త్రూ ఔట్ స్టేట్‌లో ఈ పవర్ గూర్చి చాలా ప్రాబ్లం వుంది. దీనిని గూర్చి చర్చ కూడా జరిగింది. ఖమ్మంలో రైతాంగం పట్ల 307 సెక్షను అమలు పెట్టారు. దానిని గూర్చి నిన్న యిక్కడ మాట్లాడాం. అయితే నిన్న వచ్చిన ప్రదర్శకులను యిలా కొట్టి చంపడం అదీ చేస్తే ఎలాగండీ? కనుక దానిని గూర్చి చర్చ తీసుకొని, వారిపై కేసులను విత్‌డ్రా చెయ్యాలని మీరు చెప్పాలండీ.

మిస్టర్ స్పీకర్ :- మీరు నోటీసు యివ్వండి.

శ్రీ మహమ్మద్ అమానుల్లా ఖాన్ :- అధ్యక్షా, పేద రైతులను మీరు యిలా బాధించడం మంచిది కాదు. కరెంటు మీరు 9 గంటలు యిస్తాం అంటున్నారు. రాత్రి ఏడు నుండి 10 వరకు కరెంటు యివ్వాలని చెప్పారు. కానీ రాత్రి 10 గంటలవరకూ పవర్ కట్ వుంటే ఏమి చేయాలండీ? రైతులు ఈ పవర్ గూర్చే ఇదంతా చేస్తున్నారు.

మిస్టర్ స్పీకర్ :- మీరు లాఠీచార్జ్ గూర్చి, నిన్న ట్యాంకుబండ్ వద్ద జరిగిన దాని గూర్చి చెప్పండి.

శ్రీ ఇక్రం బాల్‌రెడ్డి :- రైతులు నిన్న సాయంత్రం సభ జరుగుతున్నప్పుడు శాంతియుతంగా ధర్నా, ప్రదర్శనచేస్తూ యిక్కడకు వచ్చి తమ విన్నపం ప్రభుత్వానికి చెప్పుకోవాలన్న అభిప్రాయంతో యిక్కడకు వస్తూ వుంటే వారిని విచక్షణా రహితంగా లాఠీచార్జ్ చేయడం ద్వారా, గాయపరచడం, కొట్టడం ద్వారా హింసించారు. వారు శాంతియుతంగా కరెంటు కోత గూర్చి చెప్పుకోవాలనుకున్నారు. ముఖ్యమంత్రిగారు 9 గంటలు కరెంటు యిస్తాము అన్నారు, కానీ అలా ఇవ్వడం లేదు. జిల్లాలో కూడా రైతాంగం తమ బాధను ఎం.ఆర్.ఓలు, ఆర్.డి.ఓలు, సబ్‌స్టేషన్స్ వర్క అధికారులకు చెప్పుకోవాలని శాంతియుతంగా ధర్నాలు చేస్తూ వెళితే అక్కడ వారిని పోలీసులు రెచ్చగొట్టి, వారిపై కేసులు పెట్టడం, అశాంతిని సృష్టిస్తున్నారని, ఉద్యమాలను చేస్తున్నారని వారిపై నిగ్రహం లేకుండా ప్రవర్తించడం మంచి పద్ధతి కాదు. కనుక ఈ తప్పుడు కేసులన్నింటినీ వారిపై ఎత్తివేయాలని తమ ద్వారా కోరుతున్నాను.

1.00 తప్పుడు కేసులు అన్నీ విరమించుకోవాలని మళ్లీ ఒకసారి కోరుతున్నాను. మ॥

శ్రీమతి ఎన్.లక్ష్మీపార్వతి :- అధ్యక్షా, మళ్లి కాల్దరి సంఘటనలాగా నిన్న హైద్రాబాదులో జరిగిన సంఘటన పునారావృతం అయిందని అందరూ అంటున్నారు. సమస్య యొక్క తీవ్రతను బట్టి అర్థం చేసుకొని పరిష్కరించాలి. తెలంగాణా జిల్లాలకు సంబంధించిన రైతులు వాళ్ల సమస్యల పరిష్కారం కోసం వారి హక్కులను సాధించుకోవడం కోసం ప్రభుత్వానికి వినతి పత్రం సమర్పించడం కోసం వచ్చారు. ఈనాడు దేశంలో మామూలుగా అడుక్కొనే వారికి కూడా యూనియన్‌లు ఉన్నాయి. నోరు తెరచి అడుక్కోలేని రైతులను ఈనాడు హింసించి లారీఛార్జీ చేయించడం జరిగింది. ఆత్మహత్యలు జరిగేటువంటి పరిస్థితులలో ఎన్నో కుటుంబాలు బజారునపడి ప్రమాదకరమైనటువంటి పరిస్థితుల్లో రైతులు ఉన్నారు. రైతులు అందరు ఆందోళన తెలియచేయడానికి హైద్రాబాద్ వస్తే వారి మీద విచక్షణారహితంగా లాఠీఛార్జీ చేస్తే ఆరుగురికి గాయాలు అయినాయి. విచక్షణారహితంగా రైతుల మీద దాడులు జరిగితే దానిమీద విచారణ కమిటీ వేయడానికి ప్రభుత్వం ఎందుకు అంగీకరించడం లేదు? ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత రైతుల మీద జరుగుతున్నటువంటి దాడులు గతంలో బ్రిటీష్ ప్రభుత్వ కాలంలో కూడా జరగలేదనే మాట వినవస్తున్నది. ఈప్రభుత్వం రైతుల యొక్క సమస్యలను పరిష్కరించలేకపోయి ఈనాడు వేసుకొన్నటువంటి పంటలు ఎండిపోతుంటే 9 గంటలు, 12 గంటలు కరెంటు ఇస్తామని హామీలు మాత్రం ఇచ్చారు. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వర్షాలు వచ్చాయి. పంటలు వేసుకోమని చెప్పారు. ఈ రోజు రైతులు పంటలు వేసుకొన్న తరువాత లో ఓల్టేజి వలన ట్రాన్సుఫార్మర్స్ కాలిపోతున్నాయి. మోటార్లు, కాలిపోతున్నాయి వేసిన పంట అంతా కళ్లముందనే వండిపోతున్నది. పెట్టిన పెట్టుబడి కూడా రాని పరిస్థితి ఉన్నదని రైతులు అందరు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రైతు సేవా సమితి అనే పేరుతో రైతులు 15 గంటలు కరెంటు ఇవ్వాలని. పండిన పంటలకు గిట్టుబాటు ధర ఇవ్వాలని, ఆత్మహత్యలు చేసుకొన్న రైతులకు మార్కెటు సెస్ నుంచి లక్షరూపాయలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. రైతులకు ప్రభుత్వం మీద భీతి కలిగింది. దానిని పోగొట్టాలంటే ప్రభుత్వం లారీచార్జి ఎవరు చేశారో వారిమీద ఎంక్వైరీ కమిటీ వేయాలి. ఈ సంఘటన మళ్లీ పునరావృతం కాకూడదు కనుక ముఖ్యమంత్రిగారు రైతులకు క్షమాపణ చెప్పవలసిన అవసరం ఉంది. రైతుల సమస్యలను ప్రభుత్వం గమనించి వాళ్లకి సకాలంలో కరెంటు సరఫరా చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ వై. క్రిష్ణా రెడ్డి (కల్వకుర్తి) :- అధ్యక్షా, కరెంటు సరఫరా విషయంలో ఈవాడు గ్రామాల్లో హృదయవిదారకమైన పరిస్థితులు ఉన్నాయి. ఎండిపోతున్న పంటలను కాపాడుకోవడానికి రైతులు భాగ్యనగరానికి వస్తే నిన్న జరిగినటువంటి సంఘటన చాలా బాధాకరమైనటువంటిది. దురదృష్టకరమైనటువంటి సంఘటన. ఇకముందు రైతుల పైన ఏ రకమైన దాడులు జరగకుండా, లారీచార్జీ జరగకుండా వారి సమస్యలను పరిష్కరించడానికి ప్రయత్నంచేయాలి. ఈనాడు తెలంగాణా ప్రాంత రైతులు వారి సమస్యలను ప్రభుత్వానికి తెలపడానికి, మెరుగుపరచుకోడానికి వస్తే మిగిలిన పంటలను కాపాడుకోవడానికి వచ్చిన సందర్భంలో ఈనాడు పత్రికలు చూస్తే చాలా బాధాకరంగా ఉంది. రాబోయే రోజుల్లో రైతుల

పైన సానుభూతి కనపరచి ఏ పరిస్థితిల్లోను లాఠీ ఛార్జీ జరగకుండా అక్రమ కేసులు బనాయించకుండా ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని చెప్పి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఎ. మాధవరెడ్డి :- అధ్యక్షా, నిన్నటి రోజున పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి ఫౌండేషన్ పేరిట వాళ్లు ప్రొసెషన్ తీసుకోవడం కోసం పోలీసు డిపార్టుమెంట్ పర్మిషన్ ఇవ్వడం జరిగింది. ప్రొసెషన్ ముఖ్యంగా ఇందిరా పార్కునుండి వయా అంబేద్కర్ స్టాట్యూ, లోయర్ ట్యాంక్‌బండ్, ఇందిరా పార్కుకు రావలసియున్నది. ప్రొసెషన్ 2-30లకు ఇందిరాపార్కు నుంచి మొదలై అంబేద్కర్ స్టాట్యూ దగ్గరకు వచ్చేప్పటికి 3-45 అయినది. 3,4వేల మంది వాళ్లు, అక్కడ రాస్తారోకో చేయడమే కాకుండా అసెంబ్లీకి రావడానికి ప్రయత్నం కూడా చేయడం జరిగింది. అంతక్రితమే ఒక 10 మంది డెలిగేషన్‌గా వచ్చి ముఖ్యమంత్రిగారిని కలసిన తరువాత ముఖ్యమంత్రిగారు అన్నీ వివరంగా చెప్పారు. వాళ్లు అందరూ సాటిన్‌పై అయి వెళ్లిపోవడం జరిగింది. రైతులు రాస్తారోకో చేస్తూ అసెంబ్లీకి రావడానికి ప్రయత్నం చేస్తున్న సందర్భంలో రైతులలో ఉన్న కొన్ని దుష్టశక్తులు అక్కడకు చేరి పోలీసుల పైన చెప్పులు, రాళ్లు వేయడం జరిగింది. అక్కడ ఉన్న సి.ఐ.కి, ఎస్.ఐ.కి, నలుగురు కానిస్టేబుల్సుకు దెబ్బలు కూడా తగిలాయి. గతంలో కూడా అసెంబ్లీని అటాక్ చేసిన సంఘటనలు ఉన్నాయి. సెక్రటేరియట్‌కు వచ్చివర్శ సంఘటనలు కూడా ఉన్నాయి. అవి అన్నీ దృష్టిలో పెట్టుకుని దానిని అరికట్టడం కోసం లాఠీఛార్జీ చేసిన సందర్భంలో ఒకరు, ఇద్దరికి గాయాలు అయిన సందర్భంలో ముఖ్య మంత్రిగారు సీనియర్ మంత్రిగారైన విద్యాధరరావుగారిని అక్కడకు పంపడం జరిగింది. 7 గంటలకు రైతులు అందరు వెళ్లిపోవడం జరిగింది. ఏది ఏమైన్పటికి రైతులను హింసించాలని కేసులు పెట్టాలని ఈ ప్రభుత్వానికి లేదు. మొదటనే పోలీసు వారిపైననే దాడి చేశారని తరువాతనే ఈ సంఘటన జరిగింది. ఇది వాస్తమైన విషయం అని సభ ముందు ఉంచుతున్నాని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి :- అధ్యక్షా, గాంధీనగర్ పోలీస్ స్టేషన్ వద్ద జరిగిన దానిమీద హోంమంత్రిగారు స్టేటమెంట్ ఇస్తామన్నారు.

శ్రీ ఎ. మాధవరెడ్డి :- అధ్యక్షా, జీరో అవర్‌లో శాసన సభ్యులు లేవనెత్తిన విషయాలపైన ఇన్ని స్టేటుమెంట్లు ఉన్నాయి. స్పీకరుగారు నాకు అనుమతి ఇచ్చినట్లయితే స్టేటమెంట్లు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాము.

Mr. Speaker :- Not now. O.K., you make out the copies and send a copy to the Member.

లఘు చర్చ :

లకడావాలా కమిషన్ నివేదికపై

1.10 మ. **Mr. Speaker** :- Now, short discussion on Lakdawala commission's report.

Sri P. Ashok Gajapathi Raju :- Do you wnat me to initiate or will it come from that side? Other wise. let me brief first

Mr. Speaker :- Did you supply the copies to them?

Mr. P. Ashok Gajapathi Raju :- Yes we have supplied.

Mr. Speaker :- Then they must have gone through the copies.

శ్రీ సిహెచ్. దాజేశ్వరరావు :- అధ్యక్షా, మన రాష్ట్రానికి ఉన్న సమస్యలను పరిష్కరించటానికి పూనుకుంటున్న ఏ ప్రభుత్వమునకైనను చాలా ఇబ్బంది కలిగించే ఒక నిర్ణయం గురించి ఈనాడు కేంద్రప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు స్పష్టంగా తెలుస్తోంది. పేదరికం అనేది అనేక రంగాలలో ఉంది. పేదరికం పేరుతో అనేకమంది రాజకీయాలు చేయడం జరుగుతుంది. ఆ రాజకీయాలు కూడా ధనవంతులు కొంతమంది పేదలను అడ్డుపెట్టుకుని స్వార్థంతో, సంపాదించుకునే తలంపుతో చేయడం జరుగుతుంది. పేదరికం అనే సమస్య, 40. 50 సంవత్సరములకు ముందు నుండే ఉంది. ప్లానింగ్ కమిషన్ పేదరికమును నిర్ధారణ చేయటానికి ఒక మూల సూత్రాన్ని రూపొందించారు. అది ఆచరణలో కూడా పెట్టడం జరిగింది. దాని ప్రకారం ప్రతి మానవుడు జీవితంలో, పట్టణంలో అయితే 2100ల కేలరీల ఆహారం తీసుకోవాలి. అలాగే గ్రామ సీమల్లో 2400 కేలరీల ఆహారం పొందగలిగితే, ఆ శక్తి సంపాదించుకోగలిగితే అతను పేదరికంలో లేనట్లు. అంతకంటే తక్కువ పొందగలిగేవాడు అది కూడా లభ్యం కానివాడు పేదరికం క్రింద ఉన్నట్లు గుర్తించాలని ప్లానింగ్ కమిషన్ భావించింది. ఈ విధమైన పేదరికం ప్రపోర్షన్‌ను ప్లానింగ్ కమిషన్ నిర్ణయించింది. దానిని అమలు జరుపుతున్నారు కూడా. ఇంతమాత్రం కేలరీల శక్తిని సంపాదించుకోవటం సాధ్యంకానటువంటివారు అనేది నిర్ధారించే దానిని యావత్ భారతదేశం ప్రాతిపదికగా తీసుకుని దానికి ఇన్ని రూపాయలని నిర్ధారణ చేయడం జరిగింది. కొన్ని సందర్భాలలో 4,5,6 లేకపోతే అంతకు మించిన గాని గ్రామసీమలలో, పట్టణాలలో ఇంతమాత్రం శక్తిని సంపాదించుకోవటం కొరకు ఎన్నిరూపాయలు అవసరమో అన్ని రూపాయలు కూడా సంపాదించుకోలేని వారందరూ పావర్టీలైన్ క్రింద వారని, వారికోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించడం జరిగింది. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఒక ఎక్స్‌పర్ట్ గ్రూప్‌ను ఏర్పాటుచేసి దీనిని పునర్‌నిర్ణయం చేయడానికి ప్రయత్నం చేయడం జరిగింది. వారు కూర్చుని చర్చించి యావత్ భారతదేశంలోని కొనుగోలు శక్తినికాక, అయా రాష్ట్రాలలో ఉన్న స్పెసిఫిక్ ధరలు తీసుకొని పేదరికాన్ని నిర్ణయించడం వలన ఈరోజు ఆంధ్రరాష్ట్రం, పేదరికంలో ఒకప్పుడు 10వ రాష్ట్రంగా ఉన్న ఆంధ్రరాష్ట్రం కొత్త అంచనాల ప్రకారం పంజాబ్ తరువాత 2 వ ధనిక రాష్ట్రంగా పేదరికం నుండి బాగా పైకి వచ్చింది. రాష్ట్రంలో ఉన్నటువంటి ధరవరల ప్రకారం ఈ నిర్ణయం చేశారు. స్పెసిఫిక్ కాస్ట్ ఆఫ్ ప్రైవ్ ఇండెక్స్ అని పెట్టారు. దీనివలన ఆంధ్రరాష్ట్రం 10వ స్థానం నుండి 2 వ స్థానానికి వెళ్లింది. అంటే అభివృద్ధి చెందిందని అర్థం. బాగా ఉన్నారని నూతన కొలమానం పెట్టారు. ఇది కూడా ఫైనల్ కాదు. ఆలోచిస్తున్నారు. కేంద్రం ప్రస్తుతం రూ.4.50 చొప్పున మనకు ఆహారధాన్యములు ఇస్తుంది. ఇకముందు పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్‌కు ఆహార ధాన్యాల నిధులు ఇవ్వటానికి దీనిని ప్రమాణంగా తీసుకోబోతున్నారు. డి.ఆర్.డి.ఎ. పథకం, పావర్టీ ఎరాడికేషన్ పథకం, జవహర్ రోజ్‌గార్ పథకాలు, ఇంకా అనేక సంక్షేమ పథకాలలో పేదరికం నిర్ధారణ చేసే సందర్భాలలో నూతనంగా నిర్ధారణ చేయబడినటువంటి కొలమానం ప్రకారం పంపిణీ చేయాలి. తప్పు పురాతనమైన ప్లానింగ్ కమిషన్ చేసిన పద్ధతిలో కాకుండా సరిక్రొత్త పద్ధతిలో పోదామని కేంద్ర

ప్రభుత్వం ఆలోచిస్తున్నది. ఎక్స్‌పర్ట్ కూడా చెబుతున్నారు. ఆ రాష్ట్రంలో ఉన్న నిర్దిష్టమైన ధరవరలను దృష్టిలో పెట్టుకుని రూపాయి విలువ మార్చాలని చెప్పటం కూడా పూర్తిగా శాస్త్రీయమైనది కాదని వారే చెబుతున్నారు. సమగ్రమైన పరిశీలన చేసి పేదరిక నిర్ధారణ చేయాలన్నది స్పష్టంగా చెప్పలేదు. 15 సంవత్సరముల నుండి ఆంధ్ర రాష్ట్రంలో మనం పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ ద్వారా 2 రూపాయల కిలో బియ్యం పథకం అమలు జరుపుకుంటున్నాము. 25 శాతం, 30 శాతం, 40 శాతం లేక 60 శాతం లేక 70 శాతం జనాభా ఈరోజు ఈ రెండు రూపాయల కిలో బియ్యం ఉపయోగించుకుంటున్నాయి. ఈ విధంగా ఇవ్వటం ధాన్యం ధరలు మార్కెట్‌లో బాగా పడిపోయాయి. దీనికి కారణం ఏమంటే ప్రభుత్వం రంగ ప్రవేశం చేసి రెండు రూపాయలకు కిలో బియ్యం ఇవ్వటమే. ఎక్స్‌పర్ట్ గ్రూప్‌వారు చెప్పిన దానిప్రకారం ఆంధ్రరాష్ట్రంలో నిర్దిష్ట ధరవరల పరిస్థితి చూసినప్పుడు చాలామటుటకు సులభంగా ఆహార ధాన్యాలు దొరుకుతున్నాయి. కాబట్టి పేదరికం తగ్గింది. అందువలన పంజాబ్ తరువాత రాష్ట్రంగా ఆంధ్రరాష్ట్రం పైకి వచ్చింది. ఇది శాస్త్రీయమైన పద్ధతి కాదు. మానవుడు తన జీవిత ప్రమాణం పెంచుకోవడానికి, కుటుంబ జీవన ప్రమాణమును పెంచుకోవటానికి, నిత్య జీవితావసర వస్తువులను సంపాదించుకోవటానికి ఎంత పెర్ కేపిటా ఇన్‌కం ఈ రాష్ట్రంలో ఉన్నదన్నది చూడాలి. కుటుంబంను ప్రామాణికంగా తీసుకుని ధరల క్రమంలో నిర్ధారణచేస్తే అది శాస్త్రీయము అవుతుంది కాని, ఇది శాస్త్రీయము కాదు. ఆహారధాన్యాలను పేదవారి సంక్షేమం కొరకు తక్కువ ధరకు అందజేస్తే ధనవంతులు అయినారు. ధాన్యం ధరలు తగ్గిపోవడంతో ఎక్స్‌పర్ట్ ఈనిర్ణయానికి రావడం జరిగింది. ముఖ్యమంత్రిగారు స్పష్టంగా స్పందించి ప్రధానమంత్రికి ఉత్తరం వ్రాసారు. సంక్షేమ కార్యక్రమాల కొసం మేము ఖర్చు పెడుతున్నాము ధరలను బట్టి రాష్ట్రంలో పేదరికం తొలగించామని, ప్రజలందరూ బాగా ఉన్నారని అనుకోవడం తప్పని వాదించారు. అనేక రకాల నిధులు రాకపోవడంవలన మా రాష్ట్రం మరింత పేదరికంలో కూరుకుపోతుంది. మేము పేదరికంను తగ్గించడానికి వేల కోట్లు సరఫరా చేస్తే మీరు ఇవ్వటం అసలు మానేస్తారా. ఇది శాస్త్రీయమైనది కాదు అని ముఖ్యమంత్రిగారు ఉత్తరం వ్రాయడం జరిగింది. అంకెల ద్వారా బుజువు చేయడం కూడా జరిగింది. పేదరికాన్ని, పావర్టీ లైన్‌ను నిర్ణయించేందుకు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్నటువంటి నూతన పద్ధతి,ఎక్స్‌పర్ట్ గ్రూప్‌వారు సూచించిన పద్ధతి కాకుండా, ఇదివరకు ప్లానింగ్ కమిషన్ ఏ కొలమానం ప్రకారం, మొత్తం భారతదేశాన్ని దృష్టిలో తీసుకుని నిర్వచనం చేసిందో దానినే ఆధారంగా చేసుకొని మన రాష్ట్రానికి అవసరమైనటువంటి పంపకాలు కేంద్రం నుండి జరగాలని కోరుతున్నాను. ఆహారధాన్యాలకే కాక, మిగిలిన వాటికి కూడా నిధులు అదేరకంగా రావాలని, నూతన పద్ధతి శాస్త్రీయమైనది కాదని, శాస్త్రీయమైనది అంటే ఎంత ఉత్పత్తి పెరిగింది. ఎంత ఉత్పాదన పెరిగింది. పెర్ కేపిటా ఇన్‌కమ్ ఎంత పెరిగింది, అనేకానేక రకాలుగా రాష్ట్రం ఏవిధంగా అభివృద్ధి చెందింది అన్నది చూడాలి తప్ప రెండు రూపాయల వలన, మూడు రూపాయల వలన ధాన్యం ధరలు తగ్గటం వలన పేదరికం నిర్ధారించడం అన్నది మంచిదికాదు. కేంద్రప్రభుత్వం అవసరమైతే శాస్త్రీయమైన పరిశీలన చేయాలి. లేకపోతే ప్లానింగ్ కమీషన్ నిపుణిక ప్రకారం పోవాలి.

1.20 మ॥ శ్రీ చి. వెంకటేశ్వరరావు :- అధ్యక్షా, ఈ లక్డావాలా కమిటీ దారిద్ర్యరేఖకు సంబంధించి చేసిన సూచనలు చాలా అశాస్త్రీయమైనవి. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం కూడా పేదలకు జీవితావసర వస్తువులను వారు తినగలిగే స్థాయిలో ఉండాలనే ఉద్దేశ్యంతో నూతన ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా కొన్ని పథకాలను ప్రకటించి, అమలు చేస్తున్నది. ఇప్పుడు ఈ నివేదిక వల్ల ఎలా చేస్తారో చూడాలి భవిష్యత్‌లో. ఇప్పుడు ఈ పథకం ప్రకారం ప్రతిరాష్ట్రంలో పేదరిక తీవ్రతను బట్టి కేంద్రం కేటాయింపులు చేస్తుంది. ఇక్కడ ప్రధానమైన సమస్య ఏమంటే ఆయా రాష్ట్రాలకు సంబంధించినంతవరకు పేదరిక తీవ్రతను బట్టి ఎవరు పేదవారు, ఎవరు కాదని అంచనా వేస్తారు. ఈ పద్ధతి ప్రకారం గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలు రోజుకు సగటున 2400 క్యాలరీల ఆహారాన్ని, పట్టణ ప్రాంతాలలోని ప్రజలు రోజుకు సగటున 2100 క్యాలరీల ఆహారాన్ని తీసుకోగలిగిన వారిని దారిద్ర్యరేఖకు ఎగువన ఉన్నట్లు భావిస్తారు. ఇది పూర్తిగా అశాస్త్రీయమైనదని నేను మనవిచేస్తున్నాను. ఎందుకంటే పేదవారు అని గుర్తించడానికి పల్లెల్లో ఎండకు ఎండి, వానకు తడిసి, గుడిసెల్లో జీవించేవారు 2400 క్యాలరీల ఆహారాన్ని తినగలిగితే వాడు బాగా తినగలిగేవాడి క్రింద లెక్కనా అని అడుగుతున్నాను. గుడిసెల్లోగాని, హైదరాబాదు లాంటి నగరములలో మురికి కాలువలు ప్రక్కన, ఫుట్‌పాత్‌ల మీద నివసించేవారు అందరు కూడా పేదవారు కానట్టే లెక్క. ఫుట్‌పాత్‌లమీద నివసించే వారే కాకుండా ఒక మనిషి కూడా పట్టని గుడిసెలో 10 మంది నివసించే వారు ఇలాంటివారందరు 2400 క్యాలరీల ఆహారాన్ని తినగలిగితే వారు ఉన్న వారి క్రింద లెక్కఅని ఈ విశ్లేషణ చెబుతుంది. చాలామంది నిపుణుల అంచనా ప్రకారం పేదరికాన్ని అంచనా వేయడానికి అతడు తినే తిండిని మాత్రమే ప్రమాణంగా తీసుకొనకుండా దానితోబాటు అతడు ఎలాంటి నివాసంలో నివసిస్తున్నాడు, ఆ ఇంటి పరిసరాలు ఏమిటి, ఎటువంటి దుస్తులు ధరిస్తున్నాడు, అతని ఆరోగ్య పరిస్థితి ఏరకంగా ఉంది, వైద్య సదుపాయం అందుబాటులో ఉందా, ఏవిధమైన విద్యా సౌకర్యాలున్నాయనే విషయాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని చెప్పారు. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం కూడా పేదలకు కనీసం తినగలిగే తిండి పెట్టాలని కొత్త ప్రజాపంపిణీ వ్యవస్థను చేసింది. అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం చౌకధరకు బియ్యం ఇచ్చింది కాబట్టి దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న వారి సంఖ్య తగ్గింది. అతనికంటే ఘనుడు ఆచంట మల్లన్న అని ప్రణాళికా సంఘంవారు ఇంకా ముందుకువెళ్లి 18.9 శాతం అని చెప్పారు. ఈ లక్డావాలా గారు కనీసం పల్లె ప్రాంతాల్లో 17.9 శాతం, పట్టణ ప్రాంతాల్లో 41 శాతం ఉందికాబట్టి సగటున 22.8 శాతం పేదరికం ఉందని చెప్పారు. నేను చెప్పిన ప్రకారం ఫుట్‌పాత్‌ల మీద నివసించేవారిని, ఒంటిగుడిసెల్లో నివసించే వారిని దుస్తులు లేకుండా ఉండేవారిని, వైద్యసౌకర్యాలు లేనివారిని, విద్యా సౌకర్యాలు లేని వారిని వీరందరిని గమనంలోకి తీసుకోకుండా కేవలం ఆహారాన్ని మాత్రమే ప్రాతిపదికగా తీసుకొని పల్లె ప్రాంతాల్లో, 2400 క్యాలరీలని, పట్టణ ప్రాంతాల్లో 2100 క్యాలరీలని విశ్లేషణ చేయడం ఏరకంగాను సరియైనది కాదు.

1990వ సంవత్సరంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇలాంటి వాటివి నిర్ధారించడానికి కొన్ని విషయాలు సూచించింది. ఈ ప్రపంచ ఆరోగ్య సంస్థకూడా పేదరికాన్ని అంచనా వేయడానికి, దానిని నిర్మూలించడానికి నేను పైన చెప్పిన వాటన్నింటినీ గమనంలోకి తీసుకోవాలని చాల

స్పష్టంగా చెప్పింది. కాబట్టి పేదరికాన్ని అంచనా వేయడానికి ఇవన్నీ గమనంలోకి తీసుకోవలసిన అవసరమున్నది. ఈ సూచిక లెక్కించడానికి శిశుమరణాలు పుట్టిన సంవత్సరం తరువాత జీవన ప్రమాణ ఆధారం ఇవన్నీ కూడా లెక్కలోకి తీసుకోవలసిన అవసరమున్నది. ఈ సూచిక ఆధారంగా కేంద్రప్రభుత్వం వివిధ రాష్ట్రాలకు ఇచ్చే కేటాయింపులు ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని తిరిగి కోరాలి. దీనివల్ల అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు అన్యాయం జరుగుతుంది కాబట్టి వీటన్నింటినీ ప్రాతిపదికగా తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రనికి రాయవలసిన అవసరముంది. ముఖ్యమంత్రిగారు కేంద్రానికి రాసిన లెటరును మేము సంపూర్ణంగా బలపరుస్తున్నాము. అంతేకాకుండా ఇంకొక విషయం ఏమిటంటే కేంద్రం ఇచ్చే కేటాయంపులు ఒకదానితో ఒకటి పొంతన లేకుండా ఉంది. దీనికి ప్రధాన కారణం రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే రాయితీలపైన పేదలకు బియ్యం సరఫరా చేయడమేనని గమనించాలి. దీనివల్ల గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ కార్మికుల ధరల సూచికగాని, పట్టణ ప్రాంతాలలోని వినిమయధరల సూచికగాని మిగతా రాష్ట్రాలకన్నా మన రాష్ట్రంలో కృత్రిమ పేదరికముందని నిర్ణయం చేశారు. ఇది ఏరకంగాను సరియైనది కాదని మా అభిప్రాయం. ఈ లకడావాలా వారు ఇచ్చిన నివేదిక కూడా సరియైనది కాదని మా అభిప్రాయం. కాబట్టి కేంద్రప్రభుత్వానికి ముఖ్యమంత్రిగారు రాసిన లేఖను బలపరుస్తూ మేము ఇంకొక సూచన కూడా చేస్తున్నాము. ఇప్పుడు మన రాష్ట్రంలో 7 కోట్ల పైగా జనాభాఉంది. దీనిప్రకారం చూసినట్లయితే మన పేదవారి సంఖ్య 162లక్షలు. మనం ఇస్తున్న తలసరి రాయితీలు 160 రూపాయలు. ఈ 162 లక్షలను 160తో పెంచిస్తే 259.20 కోట్లు. మన ప్రధానమంత్రిగారు ప్రకటించారు 450 కోట్ల రూపాయలు వస్తుందని. ఇది ఏరకంగాను శాస్త్రీయం కాదు. మన రాష్ట్రంలో పేదవారి సంఖ్య 162 లక్షలు కాగా మనమిచ్చే రాయితీలు 160 రూపాయలనుకుంటే రెండింటిని పెంచిస్తే దాదాపు 259.20 కోట్ల రూపాయలు వస్తాయి. దీనిని ఉదహరిస్తే మనకు కేంద్రం నుండి దాదాపు 800 కోట్ల రూపాయలు రావలసి వుంది. మీరు ఇప్పుడు రాసిన లేఖలో మన రాష్ట్ర జనాభా 7 కోట్లలో 162 లక్షల మంది పేదవారుంటే, వారిచ్చే తలసరి రాయితీలు 160 రూపాయలు అనుకుంటే ఈ రెండింటిని పెంచిస్తే 259.20 కోట్ల రూపాయలు వస్తాయి. అంటే 450 కోట్లు మరియు ఈ 259.20 కోట్లు కలిపితే 700 కోట్ల రూపాయలకు పైగా మనకు రావలసివుంది. ఈ అంశాన్ని కూడా మీరు ఆ లేఖలో రాయవలసిన అవసరముందని చెప్పి రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న వైఖరిని సమర్థిస్తూ, పేదరిక నిర్ధారణకు గాని, నిర్మూలనకుగాని ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచించిన ప్రకారం, నిపుణుల అంచనా ప్రకారం చేయాలని, నేను పైన చెప్పిన అనేక విషయాలను కూడా గమనంలోకి తీసుకొని నిర్ధారించవలసిన అవసరముందని విజ్ఞప్తి చేస్తూ, నేను చెప్పినరెండు విషయాలను కూడా దృష్టిలోకి తీసుకోవలసిన అవసరముందని కోరుతున్నాను.

1.30 శ్రీ బద్ధం బాలిరెడ్డి :- అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు 23.2.97న ప్రధానమంత్రి మా॥ దేవెగౌడగార్కి ఈ లక్డావాలా నివేదిక మీద లేఖ వ్రాసినదాన్ని నేను మా పార్టీ తరపున బలపరుస్తున్నాను. ఈ రోజు శాసన సభలో ప్రధానమంత్రిగారు లక్డావాలా కమిటీ యిచ్చిన రిపోర్టులో తెలియజేసిన విషయాలను మార్చుకోవాలని మన గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ తీర్మానాన్ని అందరి శాసనసభ్యులతోపాటు, మా పార్టీ తరపున నేనుకూడా దీన్ని బలపరుస్తున్నాను.

ఈనాడు మన రాష్ట్రంలో 7 కోట్ల మంది జనాభా వున్నారు. అయితే ఈరోజు వరకు కూడా తినడానికి తిండి, వుండడానికి గూడు లేక దారిద్ర్యంలో వున్నటువంటివారు 30 శాతం కంటె ఎక్కువే వున్నారు. మూడు పూట్లలో, ఒక్కపూట కూడా సరిగా తిండిలేని ప్రజానీకం దారిద్ర్యంలో క్రుంగిపోతున్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని, వారికి కొనుగోలు శక్తిలేదని చెప్పి 1983 నుంచి బియ్యంపై సబ్సిడీ ప్రకటించారు. దీని వల్ల పేద ప్రజానీకానికి ఆహారం దొరుకుతుందనే ఉద్దేశంతో ఈ సబ్సిడీ పధకాన్ని అమలు చేస్తున్నారు. దీన్ని గమనించకుండా లక్డావాలా కమిటీ తన నివేదికను తయారు చేసింది. బియ్యం పైన ఈ సబ్సిడీని ఎందుకు యిస్తున్నారో ఒకసారి వాళ్ళు ఆకళం చేసుకోవలసిన పరిస్థితి వుంది. ఈరోజు రైతులు దారిద్ర్యాన్ని అనుభవిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ధాన్యం ధరను నిర్ణయిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు విషయంలో కేంద్రప్రభుత్వం మీద ఆధారపడుతుంది. ధాన్యం పండించే రైతులకు రు.400. 500లు కూడా లభించడం లేదు. అయితే హైదరాబాద్ సిటీలో కిలోబియ్యం రూ.10 నుంచి 15 వరకు అమ్ముతున్నారు. గ్రామీణ ప్రాంతాలలో సబ్సిడీ లేకపోతే వాళ్ళ కూడా బియ్యంను రూ.8లకు లేదా ఆపైన కొనవలసిన పరిస్థితి వుంది. ప్రజానీకానికి కొనుగోలు శక్తిలేదనే వుద్దేశ్యంతో గత 5 సంవత్సరాలనుండి సబ్సిడీ బియ్యం పధకాన్ని కొనసాగించడం జరుగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం యిచ్చిన వివరణ ప్రకారం 1996-97 లో 5.5 కోట్ల జనాభా లబ్ధిపొందారని చెబుతున్నారు. రాష్ట్రప్రభుత్వం ఈ సబ్సిడీకి 875 కోట్లు భరిస్తుంది. గతంలో కూడా రెండు రూపాయలకు కిలోబియ్యం అందించడానికి రాష్ట్రప్రభుత్వం సుమారు 1250 నుంచి 1500 కోట్ల వరకు ఖర్చుపెట్టారు. మన బడ్జెట్‌లో 50 శాతం నిధులను సబ్సిడీకి కేటాయించిన చరిత్ర మనకున్నది. ఈ విషయాన్ని లక్డావాలా గమనించలేదా? మేము కొన్ని గ్రామాలకు వెళ్ళి చూసినపుడు, స్వాతంత్ర్యం వచ్చి 50 సంవత్సరాలు అయినా అక్కడ ప్రజానీకానికి వుండడానికి ఇళ్లులేవు కట్టుకోవడానికి సరైన గుడ్డలువారికిలేవు. యిటువంటి ప్రదేశాలు మన రాష్ట్రంలో చాలా వున్నాయి. ఈరోజు వరకు గ్రామాలలో 50 శాతం వరకు రోజు విడిచి రోజు బట్టలు మార్చుకునే పరిస్థితిలో ప్రజలున్నారు. వారికి అటువంటి స్తోమతలేదు. యిటువంటి కటిక దరిద్ర్యాన్ని మనం అనుభవిస్తుంటే వారికి ఈ విషయం కనబడలేదా అని అడుగుతున్నాను. గ్రామీణ ప్రాంతాలనుంచి హైదరాబాద్ నగరానికి జీవనోపాధికి వచ్చిన ప్రజలు సరైన వసతులు లేక, మురికికూపాలలో, స్లమ్స్‌లలో హీనాతిహీనంగా జీవనం గడుపుతుంటే ఈ పరిస్థితి లక్డావాలా కమిటీకి కనబడలేదా అని అడుగుతున్నాను. రోజు 20, 30 రూపాయలు సంపాదించినా వారు జీవనం గడపలేని పరిస్థితిలో వున్నారు. భార్యాభర్తలు యిద్దరూ పనిచేసినా కుటుంబాన్ని పోషించలేని పరిస్థితి వుంది. ఈవిధంగా కటిక దారిద్ర్యాన్ని అనుభవిస్తున్న 50 శాతం ప్రజానీకాన్ని దృష్టిలో పెట్టుకోకుండా ఈ రకంగా లక్డావాలా కమిటీ నిర్ధారణ చేసినదాన్ని ఈరోజు శాసన సభలో ప్రవేశపెట్టడం అది చర్చకు రావడం ఎంతో ముదావహం. లక్డావాలా కమిటీ నిర్ధారించిన దాన్ని వ్యతిరేకిస్తున్న మన రాష్ట్ర ప్రభుత్వాన్ని మా పార్టీ తరపున నేను బలపరుస్తూ, నాకు ఈ విషయంపై మాట్లాడటానికి అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. కేశవ్ (ఉరవకొండ) :- అధ్యక్షా, ఈ లక్డావాలా కమిటీ యిచ్చినటువంటి నివేదికను గమనించినట్లయితే, ఈరోజు మన రాష్ట్రంస్త్రీవనష్టానికి గురయ్యే ప్రమాదం వుంది.

యింతవరకు కొందరు గౌరవసభ్యులు మాట్లాడుతూ, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరిచారు. దీంట్లో కొన్ని విషయాలను మనం కూలంకషంగా చర్చిస్తే, ముఖ్యంగా దీనివల్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కొన్ని లక్షల కుటుంబాలకు అందుతున్న సబ్సిడీ బియ్యం గాని, లేక ఉపాధి పథకం ద్వారా పొందుతున్న ఉపాధి గాని, లేదా ఎంప్లాయ్‌మెంట్ ఎస్యూరెన్స్ స్కీము క్రింద పొందుతున్న ఉపాధిగాని, వీటన్నించిని వీరు కోల్పోయే ప్రమాదం ఉంది. జె.ఆర్.వై గాని యితర స్కీములలన్నింటినీ యింప్లిమెంట్ చేస్తున్నప్పటికీ వాటిని కోల్పోయే ప్రమాదం వుంది. ఈ నివేదిక ప్రకారం ఈరోజు దేశం మొత్తంమీద దారిద్ర్యరేఖకు ఎగువన వున్న రాష్ట్రాలలో మన రాష్ట్రం 2వ స్థానంలో ఉంది. వాస్తవంగా అయితే మనరాష్ట్రం ఆ స్థానంలో లేదు. దీనిని మనం ఆలోచించవలసిన అవసరం వుంది. గతంలో ప్లానింగ్ కమిషన్ తన నివేదికను యిచ్చినపుడు, ఆంధ్రప్రదేశ్ దేశంలో 10వ స్థానంలో వుంటే ఈ రోజు 2 వ స్థానంలో గుర్తించబడింది. ఈ నివేదికను ఆధారం చేసుకొని, కేంద్రప్రభుత్వం వారు 9 వ ప్రణాళికలో కేటాయింపులు చేయడం మూలాన ఈ రాష్ట్రం తీవ్రంగా నష్టపోయే పరిస్థితి వుంది. ముఖ్యంగా బలహీన వర్గాలకు కేటాయిస్తునటువంటి పథకాలు. ఏవయితే వున్నాయో, వాటన్నింటిలో కూడా రాష్ట్రప్రభుత్వంనష్టపోయే ప్రమాదం ఉంది. ప్లానింగ్‌కమిషన్ లెక్కల ప్రకారం, దాదాపు రాష్ట్రానికి 4200 కోట్ల రూపాలయు రావలసి వుండగా, ఈ నివేదిక ప్రకారం 3000 కోట్ల రూపాయలు మాత్రమే వచ్చే అవకాశం ఉంది. ఈవిధంగా మన రాష్ట్రానికి ఎన్నో విధాల నష్టం వచ్చే ప్రమాదవుంది. కాబట్టి లక్డావాలా సూచించిన ఫార్ములాను పునఃసమీక్షించవలసిన అవసరం ఎంతైనా వుంది. ఎందుకంటే దేశంలో వున్నటువంటి మేధావి వర్గం ఈవిషయంలో ఏకాభిప్రాయంతో లేదు. యిందులో లోటుపాట్లు వున్నాయని పలు ప్రాంతాలనుండి పత్రికలవ్వారా వ్యక్తం చేయడం జరిగింది. ఎందుకంటే దీంట్లో లోపభూయిష్టమయిన విధానాలను. పద్ధతులను పాటించారు. వీరు, ఒక సామాన్యమానవుడు ఒకరోజు తీసుకునే ఆహారంలో వున్నటువంటి కెలారీస్ విలువను పరిగణనలోకి తీసుకున్నారు. గ్రామీణ ప్రాంతాలలో అయితే 2400 కేలరీస్ పట్టణప్రాంతాలలో అయితే 2100 కేలరీస్ అని పరిగణన లోకి తీసుకున్నారు. ఈ విధంగా లభిస్తుంటే, వారికి సమగ్రమయిన ఆహారం లభిస్తోందని వారు భావించారు. ఈ రాష్ట్రంలో వున్నటువంటి కేలరీల ఆహారం యింతవరకు ప్రజానీకం సంపాదించుకున్నది కాదు. కేవలం రాష్ట్రప్రభుత్వం సబ్సిడీబియ్యం ద్వారా మాత్రమే వారు ఈ కేలరీల ఆహారాన్ని భుజిస్తున్న విషయాన్ని లక్డావాలా కమిటీ పరిగణనలోకి తీసుకోలేదు. ఎందుకంటే 10 సంవత్సరముల నుంచి కూడా రాష్ట్రంలో ఈ సబ్సిడీ పథకం అమలులో వుంది. దాదాపు ఈ 10 సంవత్సరాలలో 5280 కోట్ల రూపాయలు మనం ఈ పథకం మీద ఖర్చుపెట్టాం. కంపేరిజన్ చేసుకుంటే, ఈ ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన నాటినుండి యిరిగేషన్ మీద మనం 5 వేల కోట్లు మాత్రమే ఖర్చుపెట్టాం. అంతకంటె ఎక్కువగా మనం ఈ సబ్సిడీ మీద ఖర్చుపెడుతున్నాం. అంత డబ్బును ఖర్చుపెట్టి ప్రజానీకాన్ని ఆదుకోవాలని, ప్రజలకు సరైన ఆహారాన్ని అందించాలనే ఉద్దేశంతో ఈ సబ్సిడీ పథకాన్ని ప్రవేశపెడితే, దీనిని వారు పరిగణన తీసుకోకుండా, నిర్ధారించినట్లయితే, ఈ ఫార్ములాను తీవ్రంగా వ్యతిరేకించవలసిన అవసరం వుంది. ఎక్కడో ఢిల్లీలో కూర్చొని, ఈ విధంగా నివేదికలను తయారు చేస్తే. కేంద్రం నుండి రాష్ట్రానికి వచ్చే నిధులు తగ్గిపోతాయి. గతంలో

సూచించిన విధంగా రాష్ట్రానికి 7.22 శాతం నిధులు రావలసి వుండగా. ఈ లక్డావాలా నివేదిక ప్రకారం 4.95 శాతం మాత్రమే నిధులు వచ్చే అవకాశం వుంది. దాదాపు నూటికి మనం 3,4 1.40 రూపాయలు నష్టపోయే అవకాశం వుంది. ఒకవేళ కేంద్ర ప్రభుత్వంవారు కొత్త మ॥ ఫార్ములాను ఇంప్లిమెంట్ చేయాలనుకొంటే ఈ రాష్ట్రంలో ఇంప్లిమెంట్ చేయబడుతున్న సబ్సిడీ బియ్యం పధకానికి రాష్ట్ర ప్రభుత్వం ఎంత డబ్బు ఖర్చుపెడుతుంది దానిని కూడా - అంటే సుమారు 5 వేల కోట్ల రూపాయలను యాడ్‌చేసి స్టేట్ స్పెసిఫిక్ ప్రైస్ అనేది నిర్ణయిస్తే బాగుంటుంది తప్ప ఆల్ ఇండియా ప్రైస్ ఆధారంగా ఒక నిర్ణయానికి రావడాన్ని మనం వ్యతిరేకించవలసిన అవసరం ఉంది. ఇది ఆలోచనకు రాగానే కమిషన్ నిర్ణయం లోపభూయిష్టమైందనీ, దానిని సరిచేసుకోవాలని ముఖ్యమంత్రిగారు ప్రధానమంత్రిగారికి లేఖ వ్రాయడం జరిగింది. ముఖ్యమంత్రిగారు మరొక లేఖద్వారా కమిషన్ రిపోర్టువల్ల రాష్ట్రం ఏవిధంగా నష్టపోతున్నదో వివరిస్తూ ఈ పరిస్థితులలో భారతదేశంలోని మేధావులంతా మరొకసారి ఆలోచించాలని కోరడం జరిగింది. అయినాసరే నిన్న, మొన్న పార్లమెంటు దీనిని ఆమోదించినట్టు తెలుస్తోంది. కాబట్టి ఈ పరిస్థితులలో మొత్తం శాసనసభ్యులందరూ పార్టీలకు అతీతంగా ఈ రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయాన్ని వ్యతిరేకిస్తూ ముఖ్యమంత్రిగారు ప్రతిపాదించిన తీర్మానాన్ని ఏకగ్రీవంగా బలపరచవలసిందిగా కోరుతూ ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలుపుతూ విరమించుకొన్నాను.

శ్రీ కరణం రామచంద్రరావు (మెదక్) :- అధ్యక్షా, కొత్తగా ఇటీవల లక్డావాలా కమిషన్ చేసిన సిఫారసుల ప్రకారంగా మన రాష్ట్రానికి తీవ్రమైన ప్రమాదం ముంచుకువచ్చే పరిస్థితి కనపడుతున్నది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో తీసుకొనే ఆహారం 2400 క్యాలరీస్, పట్టణ ప్రాంతాలలో 2100 క్యాలరీస్‌కు సరిపడా ఆహారం తీసుకుంటున్నారా లేదా అంచనా వేసి నిర్ణయం తీసుకొనే విధానం సమంజసం కాదు. ఈ రకంగా అంచనా వేయడంలో నిపుణులలోనే భిన్నాభిప్రాయాలు, కనపడుతున్నాయి. దీనివల్ల ముఖ్యంగా మన రాష్ట్రానికి నష్టం వాటిల్లే ప్రమాదం కనపడుతున్నది. మన రాష్ట్రం 1993-94 లో అప్పటి అంచనాల ప్రకారం 10వ స్థానంలో వుంటే కమిషన్ కొత్త విధానం వల్ల రెండవ స్థానానికి వచ్చే ప్రమాదం ఉంది దీని ఫలితంగా జె.ఆర్.వై..-డి.ఆర్.డి.ఏ. వంటి పధకాల క్రింద, ఇతరత్రా బలహీన వర్గాలవారికి ఉపయోగపడే పధకాల క్రింద వచ్చే నిధులు తగ్గిపోయే పరిస్థితి ఉంది కాబట్టి దీనిని తప్పకుండా వ్యతిరేకించవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. అందువల్ల ముఖ్యమంత్రిగారు తీసుకొన్న నిర్ణయం సముచితమైననిర్ణయం. ఈ తీర్మానాన్ని అన్ని పార్టీలవారు కూడా రాజకీయ విభేదాలకు అతీతంగా ఏకగ్రీవంగా ఆమోదించి రాష్ట్రానికి కేంద్రంనుంచి ఎక్కువ నిధులు వచ్చేట్టు చూడవలసిన అవసరం ఉంది. పాత విధానంలో 7.22 నిధులు రావలసి వుండగా కొత్త విధానాన్ని అనుసరించడం వల్ల 4.95కు తగ్గిపోయే పరిస్థితి ఉంది. రాష్ట్రం అన్ని విధాలుగా నష్టపోయే పరిస్థితి ఉంది. కాబట్టి కమిషన్ రిపోర్టును వ్యతిరేకిస్తూ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానానికి అందరూ సంపూర్ణమైన మద్దతును తెలపాలని మరొకసారి విజ్ఞప్తి చేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ పి. పురుషోత్తమ రావు :- అధ్యక్షా, మీకు తెలుసు. ఈ రోజున సంక్షేమ పథకాలకు సబ్సిడీ ఇవ్వడంలోగానీ, ఇతర కార్యక్రమాలను అమలు చేయడంలో గాని రాష్ట్రం ఆర్థిక

సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న పరిస్థితి ఉంది. ఇలాంటి పరిస్థితులలో కమిషన్ సిఫారసులను గనక ఆమలు చేసినట్లయితే కేంద్ర ప్రభుత్వంనుండి వివిధ పథకాలకొరకు రావలసిన నిధులు కూడా రాకుంతా పోయే ప్రమాదం ఉంది. ఈరోజున ప్రణాళికా సంఘంగానీ, ఎక్స్‌పర్ట్ కమిటీగాని గ్రామాలలోగానీ, పట్టణాలలోగానీ తినే క్యాలరీల ఆహారాన్ని బట్టి దారిద్ర్య నిర్ధారణ చేసినట్లయితే ఆయా ప్రాంతాలలోని ప్రజలు పరిసరాల అపరిశుభ్రత, దోమల బాధవంటి అనేక కారణాలవల్ల ఎన్ని క్యాలరీల ఆహారం తీసుకొన్నా అది శరీరానికి పట్టే పరిస్థితి లేని పక్షంలో ప్రస్తుతం నిర్ణయించిన విధానం లోపభూయిష్టమైన విధానమని మనవిచేస్తున్నాను. లోపభూయిష్టమైన ఈ రిపోర్టు ఆధారంగా తీసుకొన్న నిర్ణయం వల్ల గతంలో 10వ స్థానంలో వున్న ఆంధ్రప్రదేశ్ రెండవ స్థానంలోకి వచ్చింది. అంటే పేదరికాన్ని అంచనా వేయడంలో నిపుణత్వాన్ని ఏ విధంగా ప్రదర్శించారో అర్థంకాని పరిస్థితి ఉంది. అందువల్ల దీనిని మనం తీవ్రంగా వ్యతిరేకించాలి. ఇందరం తప్పకుండా ఈ తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించవలసిందిగా మనవి చేస్తున్నాను.

శ్రీ ము. ఆంజనేయులు :- ఆధ్యక్షా, ఈ సమస్యపై మనం చర్చించి మన అభిప్రాయాలను కేంద్ర ప్రభుత్వంచే అంగీకరింపజేయాలంటే ఈ సమస్యను ఒక శాస్త్రీయమైన దృక్పథం నుంచి చూడాలని మనవి చేస్తున్నాను. గతంలో ప్లానింగ్ కమిషన్ ఒక పద్ధతిన లెక్కగడితే ఇప్పుడు ఎక్స్‌పర్ట్ గ్రూపు మరొక పద్ధతిన లెక్కకట్టింది. గతంలో పేదరికానికి కొలమానంగా ప్లానింగ్ కమిషన్ నిర్ణయించిన పద్ధతినే తీసుకొమ్మంటే అది అశాస్త్రీయమే అవుతుంది. వాస్తవ దూరం అని క్రూడా నా అభిప్రాయం. గతంలో ప్లానింగ్ కమిషన్ నిర్ణయించినదానివల్ల ఎక్కువ దబ్బు వచ్చినా అది సరైంది కాదు. ఇప్పుడు లక్డావాలా కమిటీ తీసుకొన్న నిర్ణయమే సరైందని నా అభిప్రాయం. అయితే ఇది శాస్త్రీయమైందా అంటే కాదని నా అభిప్రాయం. లక్డావాలా తీసుకొన్న ఫ్యాక్టర్స్ ఒక్క యాస్పెక్ట్‌కు మత్రమే సంబంధించింది కాబట్టి ఇది అశాస్త్రీయమైంది. దీనికన్నా బెటర్ మెథడ్ తీసుకోవాలని మనం వాదించాలి. తప్పిస్తే మనకు ఏ పద్ధతి అయితే ఎక్కువ లాభం అని ప్లానింగ్ కమిషన్ చెప్పేటటువంటి లెక్కలలోకి పోకూడదని నా అభిప్రాయం. ఎందుకంటే ఇది అశాస్త్రీయమైనదని మనం చెబుతున్నాం. ఇలా ఎందుకు అంటున్నామంటే పేదరికాన్ని నిర్ధారించడానికి అనేక ఫ్యాక్టర్స్‌ను తీసుకోవాలి. కాని ఇలాకాకుండా కేవలం ఫుడ్ ఇంటేక్‌ను మాత్రమే తీసుకోవడం తప్పని వారే చెప్పారు. కాబట్టి ఆ అంశంలోకి ప్రత్యేకంగా పోనవసరం లేదు. అయితే దనికి పర్‌క్యాపిటా ఇన్‌కం తీసుకోవాలి. కాని పర్‌క్యాపిటా ఇన్‌కం గురించి మీరు మాట్లాడలేదు. పర్‌క్యాపిటా కన్‌జ్యూమర్ ఎక్స్‌పెండిచర్‌ను తీసుకోవచ్చు. అట్లా తీసుకుంటే 7 వ స్థానంలోనో ఎక్కడో ఉన్నాం. లేకుంటే పాపులేషన్ బేసిస్ లేక అన్‌ఎంప్లాయ్‌మెంట్ రేట్స్ తీసుకోవచ్చు. అట్లాగే ఎన్.డి.పి. తీసుకోవచ్చు. ఎగ్రికల్చరల్ ప్రొడ్యూస్, ఇతర సెక్టార్స్‌లో ప్రొడక్షన్‌ను తీసుకోవచ్చు. ఇండస్ట్రీస్, ఇండస్ట్రియలైజేషన్ వాటి సికినిస్ - నెంబర్ ఆఫ్ ఎంప్లాయీస్, పర్‌క్యాపిటా కన్జంప్షన్ ఆఫ్ ఎలక్ట్రిసిటీ -ఇలాంటివాటిని ఎన్నింటినో పరిగణన లోకి తీసుకొని నిర్ధారణ చేయవచ్చు. Electricity is playing a crucial role in the life of the people. అలాంటిది తీసుకొంటే కన్జంప్షన్‌లో మనం పదరన్ స్టేట్స్‌లో మూడవ స్థానంలో ఉన్నాం. అలాంటిది దేశం మొత్తం మీద

తీసుకొంటే ఏ స్థానంలోకి పోతాం అన్నది ఇలాంటివన్నీ లెక్కలోకి తీసుకోవాలి. 1993-94 సంవత్సరంలో ప్లానింగ్ కమిషన్ లెక్కల ప్రకారం మనం చాలా వెనుకబడి ఉన్నాం. అందుకని మనం వాదించేప్పుడు వేరియస్ ఫ్యాక్టర్స్‌ను లెక్కలోకి తీసుకోవాలి. ప్లానింగ్ కమిషన్ గతంలో తీసుకొన్న నిర్ణయం కంటే ఇప్పుడు లక్డావాలా తీసుకొన్న నిర్ణయం సైంటిఫిక్‌గా ఏమీలేదు. ఎందుకంటే గతంలో ప్రణాళికా సంఘం జాతీయ దారిద్ర్య నిష్పత్తి 16.8 శాతం వుందని చెప్పింది కూడా వాస్తవం కాదు. దానికంటే ఇది బెటర్‌గానే వుండవచ్చు. వీరు ఒక ఫ్యాక్టర్‌ను తీసుకొని చెప్పారు. కాని మిగతా విషయాల సంగతి ఏమిటి? మెడికల్ ఫెసిలిటీస్ ఏమిటి? అలాగే పర్‌కేపిటా కన్జంప్షన్, స్టేట్ డొమెస్టిక్ ప్రొడక్షన్ - ఇలాంటివాటినన్నింటినీ దృష్టిలో పెట్టుకొని పావర్టీ లైన్‌ను ఫిక్స్ చేయవలసిన అవసరం ఉంటుంది. అందువల్ల ప్రస్తుతం పద్ధతిని మార్చుకోవాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయవలసిన అవసరం ఉంది. ఏదో ఒక ఫ్యాక్టర్‌ను తీసుకొని రాష్ట్రాన్ని రెండవ స్థానంలోకి తీసుకు వెళ్లి సంపన్న రాష్ట్రమని చెపితే దానివల్ల చాలా నష్టం జరుగుతుందన్న విషయాన్ని మీరు దృష్టిలో పెట్టుకోవాలి. అందువల్ల కేంద్ర ప్రభుత్వానికి నచ్చజెప్పి, గతంలో ప్లానింగ్ కమిషన్ నిర్ధారించిన దానికన్నా ఇప్పుడు లక్డావాలా నివేదికలో చెప్పినదానికన్నా ఎక్స్‌పర్ట్ గ్రూపు చెప్పిన దానికన్నా మరింత సైంటిఫిక్‌వేలా పావర్టీ లైన్‌ను ఫిక్స్ చేసే విధంగా వత్తిడి తేవాలి. ఆ రకంగా ఎలోకేషన్స్ తెచ్చుకోవాలని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

1.50 శ్రీ జక్కా వెంకయ్య :- అధ్యక్షా, లక్డావాలా పరిశీలించిన పద్ధతిగాని, అంతకు ముందు మా॥ ప్లానింగు కమీషన్ పరిశీలించిన పద్ధతిగాని భారతదేశంలో వాస్తవంగా పేదవారుగా వుండేవారి సంఖ్యను తెలియచేసేవి కావు. ప్లానింగు కమీషన్‌ని, లక్డావాలా వారు సూచించింది సరైంది కాదు. ఎందుకని చెపుతున్నాను అంటె, మనదేశంలో అందరికి లభించే ఆహారధాన్యాలలో 1800 కేలరీలు వున్నాయా? పుడ్ ప్రొడక్షన్ లెక్కవేసుకుని చూస్తే 2,400 కేలరీలు ఎంతవరకు వస్తుంది. అందుకని 30 పర్సెంటు అయింది. 60 పర్సెంటు అయింది అనే లెక్కలు అగమ్యగోచరమైన లెక్కలు. వాస్తవాన్ని ప్రతిబించించడం లేదు. రెండవది : పేదరికాన్ని నిర్ణయించేటప్పుడు కేవలం పుడ్ ఇన్‌టేక్‌గాని, వారికి నివాసవసతి, పరిసరాలు, బట్టలు, బిడ్డలను చదివించుకోవడం, తల్లిదండ్రులను పోషించడం వారికి ఏదైనా ఇబ్బందులు వస్తే ఎదుర్కోగలిగిన శక్తి వుండాలి. ఎన్నో అంశాలు వున్నాయి. పేదరికారినికి సంబంధించి, పేదరికాన్ని నిర్ణయించేటటువంటి విధానం ఇలా వుండాలి. అటువంటిది ఏమీ లేదు. కాబట్టి, ఇప్పుడు లక్డావాలా రిపోర్టులో మన రాష్ట్రానికి సబ్సిడీ బియ్యం ఇస్తున్నాము. కాబట్టి మనది క్రిందిస్థానానికి వచ్చిందని చెప్పడం జరిగింది. ఇచ్చే సబ్సిడీ బియ్యం ఎంతవరకు వుంది - పేదరికం నిర్మూలించడానికి ఉపయోగపడేది కాదు. చాలా కొద్దిగా అంటే నెలకు 5కిలోలు బియ్యం వారికి యిచ్చేది. ఆ కొద్ది దానివల్ల మన స్థానం పెరిగిందనేది కాదు. దానివి ప్రత్యేకంగా ఉదహరించకూడదు. వారి ఇబ్బందుల్లో చాలా కొద్ది మాత్రమే ఇవ్వగలుగుతున్నాము. వాస్తవంగా ఇవ్వలేకపోతున్నాము. వ్యవసాయ కార్మికులకు, కష్టజీవులకు సంబంధించిన యీ లక్డావాలా రిపోర్టును మనమందరం ఖండించాలి. శాస్త్రీయమైన పద్ధతిలో వేను చెప్పిన అంశాలన్నీ చేర్చి పేదరికం అనేదానికి సరైన నిర్వచనంతో ఆల్టరనేటివ్‌గా కేంద్ర ప్రభుత్వానికి పంపించాలి. ఈ విధంగా చూసినపుడు ఆంధ్రరాష్ట్రంలో 48 శాతానికి పైగా పేదరిక రేఖకు

కిందిస్థాయిలో జీవించేవారి సంఖ్య వుందని నేను చెపుతున్నాను. ఈ అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం పరిగణలోకి తీసుకోవాలని, మన రాష్ట్రానికి వచ్చే నిధులు తగ్గడానికి వీలు లేదు. ఆయన చెప్పిన సూచనలు సరిగా లేవు. కాబట్టి, ఖండించాలి. ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని ఒక ఆంగిల్‌లో బలపరుస్తున్నామని చెపుతున్నాను.

పేదరికాన్ని నిర్ధారించే అంశంపైన, కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటి ద్వారా రాష్ట్రాల్ల ఖ్యొక్క పేదరికాన్ని నిర్ధారించే విధానం పూర్తిగా లోపభూయిష్టమైనది. నేను రెండు, మూడు సూచనలు చెప్పదలచుకున్నాను.దీనిపై ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూ వున్నాను. 2400, 2100 కాలరీలు అనే అంశాలు తీసుకున్నారు. కాలరీలను నిర్ధారించేటప్పుడు ఆ రాష్ట్రాలలో వున్న ఉత్పత్తులలో, పుడ్‌గ్రేన్స్‌లలో యీ కాలరీలు మారుతూ వుంటాయి. కాలరీస్ పెరుగుతూ ఉంటుంది. వాటిని ప్రాతిపదికగా తీసుకోవడం సరైంది కాదు. దేశంలో అన్ని రాష్ట్రాలను వరుసక్రమంలో చేర్చడం సరైంది కాదు. ఈనాడు దేశంలో ఆంధ్రప్రదేశ్‌ను రెండవస్థానంలో పెట్టిన విధానం చూస్తే అభివృద్ధి చెందినట్లుగా కనిపిస్తుంది. ఆర్థిక పరిస్థితి బాగుపడ్డవారుగా అనుకోవాలి. తలసరి ఆదాయం పెరిగితే తప్పకుండా పర్చేజింగ్ పవర్ పెరుగుతుంది. తద్వారా అతని ఫ్యామిలీ సంక్షేమాన్ని పెంచుకోవడానికి అవకాశం పెరుగుతుంది. తలసరి ఆదాయం పెరిగినప్పుడు రాష్ట్రాభివృద్ధి కూడా జరుగుతుంది. ఎంత అభివృద్ధి సాధించగలిగాము. జాతీయ ఆదాయం ద్వారా ఎన్ని ప్రాజెక్టులు మనం చేపట్ట గలిగాము. అప్పులు తీసుకోవాలి. వడ్డీలు కట్టాలి. ఏ స్థానంలో ఉన్నాం అనే విషయాన్ని వారు ఆలోచించుకోవల్సి వుండె. ఎన్ని ప్రాజెక్టుల నిర్మాణం జరిగింది. ఎన్ని పరిశ్రమలు స్థాపించగలిగాము. ఎన్ని ఇళ్ల స్థలాలు పేదలకు ఇవ్వడం జరిగింది. ఎలాంటి అభివృద్ధి జరిగింది అనే తమాషాగా తీసుకోవల్సివుండె. జనాభా ప్రాతిపదికపై తీసుకోవలసిన అవసరం వున్నది. సంవత్సరం సంవత్సరం జనాభా పెరుగుతున్నది. జనాభా పెరుగుదలకు సమానంగా నూతనంగా వనరులు రాష్ట్రంలో కల్పించడ్డాయా? ఆవిధంగా ఇన్‌కం పెరిగిందాయని క్వశ్చన్ చేసుకోవలసిన అవసరం వుంది. మౌలికమైన అంశాలను తీసుకోకుండా, కేవలం తప్పుదారి పట్టించే విధంగా రాష్ట్రాన్ని నష్టాల ఊబిలోకి తీసుకెల్లడానికి ఉపయోగపడేవిధంగా వుంది యీ రిపోర్టు. దీన్ని అందరూ ఖండించవలసి అవసరం వున్నది. సైంటిఫిక్ అప్రోచ్‌లో తీసుకోవలసిన అవసరం వుందని నేను తీర్మానాన్ని బలపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి. రాజశేఖర రెడ్డి (నందికొట్కూరు):- స్పీకర్‌సార్, నిన్నటివరకూ మనం ఆల్మట్టి వివాదాన్ని ఏరకంగా ఎదుర్కోవాలని ఆలోచిస్తున్నాము. ఆల్మట్టి, మన రాష్ట్రాభివృద్ధికి ఏరీతిగా నష్టపర్చబోతున్నది? బచావత్ అవార్డు ద్వారా రెండువేల సంవత్సరాల వరకు రెవ్యూచేసే పరిస్థితులు ఉన్నాయి. ఒకవైపు ప్రజాసంక్షేమం. పేదరిక నిర్మూలన విషయాలన్ని కూడా మనముందున్నాయి. అదేరకంగా, ఈనాడు తుఫానుకు రాష్ట్రంయొక్క వెన్నువిరిగి, ఆర్థికంగా క్లిష్టపరిస్థితులలోవున్నటువంటి సమయంలో లక్డావాలా కమిటి విపత్తుగా మన ముందుకు వస్తున్నది. దీనివల్ల జరుగుతున్నటువంటి నష్టం అపారమైంది. తిరిగి మనం కోలుకోలేనివిదంగా యీ రాష్ట్రాన్ని దెబ్బతీసే పరిస్థితులు ఉన్నాయి. లక్డావాలా కమిటి ఏరకంగా యీ పావర్టీలైన్‌ను

డిసైడ్ చేశారంటే పూర్తిగా అందరికి ఆమోదయోగ్యం కాకుండా నిర్ధారణ చేయడం జరిగింది. భారతదేశంలో మన రాష్ట్రాన్ని రెండవ స్థాయికి తీసుకురావడం జరిగింది. మనం ధనికులం అయిపోయాము. పిడికెడు అన్నం పేదవాడికి పెట్టడం వల్ల అరకంగా ధనిక వర్గాల్లో చేరిపోయిందని చెప్పడం యిది అన్యాయంగా వున్నది. యీ దేశంలో, యీ రాష్ట్రంలో కొన్ని పార్టీలు గరీబీ హటావో అనే నినాదంతో ఓట్లు వేయించుకుని అధికారానికి రావడం జరిగింది. కాని, మొట్టమొదటిసారిగా యీ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ హయాంలో ఎన్.టి.రామారావుగారి నాయకత్వంలో పేదరికాన్ని గుర్తించడం జరిగింది. పేదవానికి సంక్షేమ పధకాలు అందచేయాలని ఎన్.టి.రామారావుగారి హయాంలో పేదవారిని గుర్తించడం జరిగింది. తరువాత చంద్రబాబు నాయుడుగారి నాయకత్వంలో పేదవానికి నిరాఘాటంగా సంక్షేమ పధకాల ద్వారా వారికి అందజేస్తూ వస్తున్నాము. ఈనాడు పేదవానికి సబ్సిడీలు ఇవ్వడంవల్ల స్టేటులో వున్న ప్రైస్ ఇండెక్స్‌వల్ల లక్డావాలా యీనాడు పేదరిక నిర్మొల అయిపోయింది. ఆంధ్రప్రదేశ్ ఈనాడు ధనికమైందని చెప్పడం జరిగింది. అలా మనకు నష్టాన్ని తీసుకురావడం ఎంతవరకు కూడా బరించే పరిస్థితులు లేవు. ఈనాడు ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని ఆమోదించవలసిన అవసరం వుంది. దానికి తోడు మనం అంతా కూడా రాజకీయాలకు అతీతంగా లక్డావాలా కమిటి రిపోర్టును మనం అంతా వ్యతిరేకిస్తూ కేంద్రప్రభుత్వం దృష్టికి తీసుకురావాలి. ఇప్పటికే మనం కష్టాల సుడిగుండంలో చిక్కుకుపోయాము. బచావతు అవార్డును దృష్టిలో పెట్టుకుని యీ లక్డావాలా కమిటి వల్ల జరిగే నష్టాన్ని కేంద్రప్రభుత్వం దృష్టికి తీసుకుపోవాలి. ఆ రకంగా గౌరవ సభ్యులందరికి కూడా విజ్ఞప్తి చేస్తూ, యీ అవకాశం యిచ్చినందుకు మీకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

2.00 శ్రీమతి వై. సీతాదేవి (ముదినేపల్లి) :- అధ్యక్షా, నాకు అవకాశం ఇచ్చినందుకు మ॥ ధన్యవాదాలు. పావర్టీ లైన్‌ను ఏ బేసిస్ మీద నిర్ధారించాలి. అనేది వాస్తవంగా చూసుకుంటే, ఈ రిపోర్ట్‌లో కేలం ప్రణాళికా సంఘం అంచనా మేరకు ఆహారన్ని బట్టి దారిద్ర్య రేఖను నిర్ధారించడం జరిగింది. కానీ వాస్తవంగా చూస్తే, వారు చెప్పిన దానికి, గతంలో వైట్ పేపర్ చూపినప్పుడు, ముఖ్యమంత్రిగారు స్పష్టంగా చెప్పారు. ఆ రోజున పావర్టీ లైన్ క్రింద ఉన్న వారు 40 శాతం అని నిర్ధారించారు. ఆ బేసిస్ మీద చూస్తే, ఈ రిపోర్టును బట్టి ఆంధ్రప్రదేశ్‌కు చాలా అన్యాయం జరుగుతుంది. ఇది తీవ్రమైనది. దారుణమైనదిగా రాష్ట్రం గుర్తించాలి. ఈ లక్డావాలా రిపోర్టును బట్టి మనకు ఎంతో అన్యాయం జరుగుతుందని ఖచ్చితంగా చెప్పవలసి ఉంటుంది. ఈ రిపోర్టులోని ఒక వాక్యం చదువుతాను పరిశీలించండి. తీవ్రంగా పరిగణించాలి. కేంద్ర ప్రభుత్వం, నేషనల్ లెవెల్‌లో వారి వరకే స్వార్థంగా చూసుకుంటారు. కాని స్టేట్ లెవెల్, స్టేట్ పాపులేషన్, ఎకనమిక్ క్రైటీరియా చూడకుండా. రాష్ట్రాన్ని బీదరికంలోకి తోస్తున్నారని అర్థం అవుతోంది. లక్డావాలా కమిటీ రిపోర్టులోని ఈ అంశం చూడండి. "It explains how the nutritional level of a person depends not so much on the food consumed but on the food absorbed. Food absorptive capacity, in turn, depends on access to social infrastructure such as minimum levels of hygiene and sanitation, potable drinking water and health care. It is possible as he explains, for a person to be taking food above the poverty level but still getting trapped in

a vicious circle of malnutrition and morbidity." ఇది చాలా ఇంపార్టెంట్. మన రాష్ట్రం అదే పరిస్థితిలో ఉందని గుర్తించాలి. గ్రామీన ప్రాంతాలలో 60 శాతం మంది ఇదే కండిషన్‌లో ఉన్నారు. కనుక దీనిని తీవ్రంగా పరిగణించి ఈ రిపోర్టును కాకుండా, వేరేగా సర్వే చేయించి, వేరే రకంగా నిర్ధారణ చేసి, రావలసిన ఫండ్స్ వచ్చేందుకు ముఖ్యమంత్రిగారు గట్టిగా కృషి చేయాలని కోరుతున్నాను. వారు ప్రవేశపెట్టిన ఈ తీర్మానాన్ని సమర్థిస్తూ, చాలా బాగా వ్రాసినందుకు ధన్యవాదాలు.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, ఇందులో రెండు అంశాలున్నాయి. లఖ్‌డావాలా కమిటీ రిపోర్టు యాక్సెప్ట్ చేస్తే, కేంద్రం నుంచి వచ్చే అడ్జస్ట్‌మెంట్స్ లేకుండా పోతాయి. రెండవది కాలరీస్‌ను, డబ్బును కౌంట్ చెయ్యలేదు. మన ఆంధ్రప్రదేశ్ ఇండెక్స్ ఉందా, లేదా అనేది చూడకుండా, ఆ విషయాన్ని దాటవేసి, 2 ప్రక్కనగల రాష్ట్రాలనుచూసి, తీసుకున్నారు. చతురానన్ మిశ్రాగారు తూర్పు రాష్ట్రాలైన అస్సాం వంటి ఏడు రాష్ట్రాలను దృష్టిలో పెట్టుకుని అక్కడి ఇండెక్స్‌ను తీసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ ఇండెక్స్‌ను దృష్టిలో పెట్టుకోకుండా, పొరుగు రాష్ట్రాలను దృష్టిలో పెట్టుకుని ఈ అంశాన్ని నిర్ధారించినట్లుగా ఉంది. ప్రధానంగా పట్టణాలలో ఉండే వారు దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నారని, పల్లెలలో ఉండేవారు ఎగువన ఉన్నారని భావించారు 1983 తరువాత రెండు రూపాయల కిలో బియ్యం పెట్టడం మహాపాపంగా పరిగణించడం దురదృష్టకరం 60 శాతం ప్రజలు గ్రామీణ ప్రాంతాలలో ఉన్నారు. కానీ వారు ఇచ్చిన రిపోర్టులో దారిద్ర్య రేఖకు దిగువన గల వారు ఈ గ్రామీణ ప్రాంతాలలో 15.92 శాతం మాత్రమే అని, పట్టణాలలో 41.51శాతం ఉన్నారని చెప్పారు. ఇదెక్కడి విచిత్రం? పట్టణాలలో ఎక్కువ ఉంటారు, పల్లెలలో తక్కువ ఉంటారు అనడం ఏమిటి? 60 శాతం గ్రామీణ ప్రాంతాలలో ఉంటున్నారు. ఇది ఒక చిక్కు ప్రశ్నగా మిగులుతుంది. ముఖ్యమంత్రిగారు లెటర్ వ్రాశారు. ఈ లక్‌డావాలా రిపోర్టును ఆమోదించడానికి వీలులేదని వారు ప్లానింగ్ కమిషన్‌కు, ప్రధానమంత్రిగారికి చెప్పారు. ముఖ్యమంత్రిగారు ప్రధానమంత్రిగారితో చర్చించిన తరువాత కూడా, ఇది యాక్సెప్ట్ అయిందంటే ఏమనాలి? రెండవ ధనిక స్థానంలో మన రాష్ట్రాన్ని చూపారు. ముఖ్యమంత్రి గారు ప్రయత్నం చేస్తున్నారు. ఉత్తరం వ్రాశారు. శాసన సభలో కాపీ పెట్టారు. దానిని ఆసరాగా తీసుకుని, ముఖ్యమంత్రిగారు నివృత్తి చేయాలి. వారి చిత్తశుద్ధిని తప్పు పట్టను. పదేపదే వారు చెబుతున్నారు. ప్రపంచ బ్యాంకు చెప్పింది. రూ. 2.00 కిలో బియ్యం పథకం ద్వారా రూ 900 కోట్లు నష్టపోతోందని అంది. లఖ్‌డావాలా రిపోర్టును ఆధారంగా చేసుకుని తెల్ల కార్డులను తీసివేస్తే, రూ.7,500 కోట్లు ఇవ్వడానికి ప్రపంచ బ్యాంకు అగ్రీ అయింది కనుక ఆంధ్రప్రదేశ్‌లో రూ.2 కిలో బియ్యం పథకం ఎత్తివెయ్యరాదు. రాష్ట్ర శాసన సభలో తీర్మానం పెట్టడం మాత్రమే కాకుండా, చతురానన్ మిశ్రాగారితో మాట్లాడండి. ప్రధాన మంత్రిగారితో మాట్లాడండి. వారు వాగ్దానం చేశారు. కాదనను. ఆల్‌మట్టి విషయంలో ఎంత ప్రయత్నం చేసినా వారు స్పందించడం లేదు. ఇది పేద ప్రజలకు సంబంధించినది కనుక ఖచ్చితంగా స్పందించాలి. రాష్ట్ర ప్రజలు వ్యతిరేకంగా ఉన్నారని ప్రధానమంత్రిగారితో చెప్పండి. వారిని ఒప్పించి పునఃపరిశీలన చేయించి, శాస్త్రీయ పద్ధతిలో మరొకసారి రిపోర్టు తయారు చెయ్యాలి. రాష్ట్రానికి సంబంధించిన స్థాయిని నిర్ధారించడానికి ఏదయినా ఒక ఇండెక్స్ ఉండాలి. ఏ

ప్రాతిపదిక మీద ఇస్తున్నారనేది చూడాలి. ముఖ్యమంత్రిగారు వివరించాలని కోరుతున్నాను. అందరూ యాక్సెప్ట్ చేశారు. నేను మాత్రం చేసేదేముంది అని కాకుండా, ముఖ్యమంత్రిగారు గట్టి ప్రయత్నం చెయ్యాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు :- అధ్యక్షా, ఇంతకు ముందు చాలా మంది గౌరవ సభ్యులు మాట్లాడారు. ఫైనల్‌గా విద్యాసాగరరావుగారు కొన్ని విషయాలు చెప్పారు. నేను ఈ ఇష్యూని చాలా సీరియస్‌గా తీసుకున్నాను. ఎందుకంటే రూ.291 కోట్లు. బిలో పావర్టీ లైన్ ఏదయితే ఉందో, వారికోసం రూ. 3.50 కిలో బియ్యం కేంద్రం ఇస్తోంది. కనుక ఆ ప్రకారంగా రూ.291 కోట్లు నష్టం వస్తోంది. రావలసిన ఎలిజిబిలిటీ ఉన్నా రాకుండా పోయే అవకాశం ఉంది. ఇటువంటి ఇష్యూలను చర్చించాలి. ఇటువంటి ప్రాముఖ్యతగల విషయాలు చర్చించాలి. సిన్సియారిటీని శంకించడం లేదు కానీ ఇంకా గట్టిగా ప్రయత్నం చెయ్యాలని అన్నారు. గౌరవ సభ్యులు అందరినీ తప్పుపట్టడం లేదు. కానీ ముఖ్యమైన విషయాలు చర్చించాలంటే 5 రోజుల నుంచీ సమయం కుదరడం లేదు. అతిప్రాముఖ్యం గల విషయాలను ఇగ్నోర్ చేస్తున్నాము. మైనర్ విషయాలు తీసుకుంటున్నాము. ప్రజలు మనల్ని వాచ్ చేస్తున్నారు. రైతులు నిన్న సాయంత్రం వారు నా వద్దకు వచ్చారు. నేను మాట్లాడాను. రాళ్లు వేస్తున్నారు. అంటే ఇమీడియేట్‌గా వారిని తీసుకురమ్మని చెప్పాను. వారు వచ్చారు. మీటింగ్ పెట్టాము. ఇద్దరు మంత్రులను పంపి అడ్రెస్ చేయించాను. ఇన్ని చేసినా, అసెంబ్లీలో ఇన్ని గంటల సమయం వృధా చేశామంటే ప్రజలు వాచ్ చేస్తున్నారు. రైతులు శాటిస్‌ఫై అయ్యారు కానీ ఇక్కడ వీరు మాత్రం శాటిస్ ఫై అయ్యే పరిస్థితిలో లేరు. ఇంకా బాధ ఏమంటే ఆల్‌మోస్ట్ విషయంలో కానీ, లఖ్‌డావాలా రిపోర్టు విషయం కానీ, జన్మభూమి కార్యక్రమాల గురించి కానీ, గౌ. సభ్యులను ఆమోదింపచెయ్యాలని, హవుస్‌లో డిస్కస్ చెయ్యాలని ఎంతో ప్రయత్నం చేసినా, తగిన 2.10 ప్రాముఖ్యత, ప్లేస్ రావడం లేదు. అది కూడా ఆలోచించాలి. అధ్యక్షా, ఈ రోజు మ॥ లక్డావాలా కమిటీ రిపోర్టు ప్రకారం ఒకసారి ఆలోచించినప్పుడు 23.1 వాతం మనకు బిలో పావర్టీ ఇండికేట్ చేశారు. అదేవిధంగా పావర్టీ రేషియో వేసే సదరన్ స్టేట్స్‌తో చూస్తే పర్‌క్యాపిటా ఎస్.డి.పి ఎట్ కరెంట్ ప్రైసెస్ 1993-94 ప్రకారం రూ.6242లు ఉంది. లక్డావాలా కమీషన్ ప్రకారం 26.8 వచ్చింది. ఇన్‌ఫ్యాంట్ మొర్టాలిటీ17, భర్త్ రేట్ 17.7 డెత్‌రేట్ 6 లిటరసీ రేటు 89.8 కేరళలో ఉంది. ఆంధ్రప్రదేశ్ పర్‌క్యాపిటా ఎస్.డి.పి. ఎట్ కరెంట్ ప్రైస్ రూ.6651, లక్డావాలా రిపోర్టు ప్రకారం 23.1 ఇన్‌ఫ్యాంట్ మొర్టాలిటీ బర్త్‌రేట్ 26.6 డెత్‌రేట్ 8.9 లిటరసీ 44.1గా ఉంది. కర్నాటక రూ.7029లు 33.2, 73, 26.3, 8.0, 56.0, తమిళనాడు రు. 7352, 36.6, 58, బర్త్‌రేట్ 20.7, డెత్ రేట్ 8.2 లిటరసీ 62.7 గా ఉంది.

ఆ విధంగా మనం కంపేర్ చేసుకుంటే లిటరసీలో కాని అదర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో కాని ఎడ్యుకేషన్‌లో కాని, డ్రింకింగ్ వాటర్ కాని చూసుకుంటే మన రాష్ట్రం చాలా వెనుకబడి వుంది. పర్ క్యాపిటా ఎస్.డి.పి కూడా వెనుక ఉన్నాము. అయితే వారు ఒక్కటే చూశారు. వారు చూసింది రూ. 2 లు కిలో బియ్యం ఆరోజు వారు రిపోర్టు తయారు చేసినప్పుడు 1993-94లో 4.73 కోట్ల పాప్యులేషన్‌కి రూ.740 కోట్లు మనం సబ్సిడీ కిలో రూ.2/-ల బియ్యం పైన ఇచ్చాము.

వారు చూపిన మొత్తం 100 పాయింట్స్‌తో అందులో ఉన్న వెయిటేజ్ చూసుకుంటే రైస్‌కాని పీట్‌కాని, పప్పుధాన్యాలు కాని చూసినప్పుడు 54.66 పర్సెంట్ వెయిటేజ్ ఇచ్చారు. 54.66 పర్సెంట్ ఇచ్చారు. కాబట్టి ఆటోమ్యాటిక్‌గా రు.740 కోట్లు సబ్సిడీ ఇచ్చాము. ఈ రేట్స్ చూసినప్పుడు కన్జంప్షన్ బాస్కెట్ చూసినప్పుడు 100 పాయింట్స్‌లో 55 శాతం ఇది ఉంది కాబట్టి ఆటోమ్యాటిక్‌గా మన వారికి పర్చేజింగ్ కెపాసిటీ పెరిగింది. పెరిగిందని వారు తీసుకున్నారు. అది పెట్టినప్పుడు స్టేట్ గవర్నమెంట్ మిగిలిన అన్ని ఎమినిటీస్ వదిలిపెట్టి పెట్టారు. రోడ్లు, కెనాల్స్, చెరువులు. పీటి అభివృద్ధి వదిలిపెట్టి అప్పటినుంచీ సబ్సిడీ ముఖ్యంగా రెండు రూపాయల కిలో బియ్యం ఇస్తూ పేదవారిని ఆదుకోవాలని మనం ప్రారంభించాము.

అయితే కేంద్రంలో ఇన్ని రోజులనుంచి ఇవ్వకుండా ఇప్పుడు వారు మనం చెప్పిన ప్రకారం ఇస్తాము అన్నారు. మనం 10 సంవత్సరాల నుంచి ఇంప్లిమెంట్ చేశాము కాబట్టి, మన రాష్ట్రంలో పేదరికం నిర్మూలన చేశారు. కాబట్టి ఇక్కడ ఇచ్చే దానికి కట్ చేస్తానని కేంద్రం చెప్పడం చాలా అన్యాయం. ఇంతకు మునుపు కూడా మనం ఆలోచిస్తే అఫీషియల్ ప్లానింగ్ కమీషన్ ప్రకారం ఇస్తున్నారు. ఆ ఫిగర్స్ మామూలుగా ఆలోచన చేసినట్లయితే అన్ని రాష్ట్రాలకు తక్కువ ఉన్నాయి. చాలామంది చెప్పినట్లు మనం ఆర్గ్యుమెంట్ చెప్పి కూడా చెప్పలేదు. కాని ఆ ఫిగర్స్ కాకుండా లక్డావాలా ఫిగర్స్ తీసుకున్నాము. ఏదయితే రాష్ట్రప్రభుత్వం ఇచ్చామో సబ్సిడీ అది తీసుకోకుండా కాలిక్యులేట్‌చేయమని చెప్పాము. అది కాకుండా వారు అదే తీసుకుంటామని చెప్పి కాలిక్యులేట్ చేయడం జరిగింది. దీనివల్ల చాలా వరకు నష్టం వచ్చింది. అదే మాదిరిగా లక్డావాలా ఎక్స్‌పర్ట్ గ్రూప్ కూడా టోటల్‌గా తీసుకోలేదు. మామూలుగా అనేటప్పుడు మేము టోటల్‌గా తీసుకున్నాము అన్నారు కాని ఇటీవల మార్చారు. ఉదాహరణకు - ప్లానింగ్ కమీషన్ ఇటీవల మీట్ అయినప్పుడు మామూలుగా ఉంది. అర్బన్ ఏరియాలో ఇండస్ట్రియల్ వర్కర్స్ ఇండెక్స్ వచ్చి 1234 ఉంది. నాన్ మాన్యువల్ వర్కర్స్ ఇండెక్స్ 1254 ఉంది. ఎక్స్‌పర్ట్ కమిటీ తీసుకున్నప్పుడు రెండూ కలిపి యావరేజ్ క్రింద వెయిటేజ్ తీసుకోవడం జరిగింది. కాని నిన్న ప్లానింగ్ కమీషన్ మాత్రం రెండూ కలిపి వెయిటేజ్ కాకుండా ఏదయితే ఇండస్ట్రియల్ వర్కర్స్ ఇండెక్స్ ఉన్నదో 1234 ఆ ఫిగర్స్‌ని అడాప్ట్ చేశారు. నేను ఈ సందర్భంలో వారిని కోరేది మీరుఅక్కడ ఇండస్ట్రియల్ వర్కర్స్ ఇండెక్స్ తీసుకున్నారు కాబట్టి అదే మాదిరిగా ఆంధ్రరాష్ట్రంలో రు.740 కోట్లు ఆరోజు సబ్సిడీ ఇచ్చాము కాబట్టి ఈ ఫిగర్స్‌ని బ్యాలెన్స్ చేస్తూ తీసుకోవల్సిందగా వారిని కోరడం జరిగింది. నేను ప్లానింగ్ కమీషన్ వి.సి.తో కలిశాను. అదే మాదిరిగా స్టీరింగ్ కమిటీలో చెప్పాను. ముందుగా ఇది పాస్ చేయమని చెప్పి కన్సర్న్డ్ మినిస్టర్స్‌కి ప్రొపెస్టలో పంపించాము. అయినప్పటికీ కూడా వేరే మార్గం లేదని దీనిని అడాప్ట్ చేశారు. ఇంకా స్పష్టంగా అనేక సందర్భాలలో చెప్పాను. ఎట్టి పరిస్థితిలో ఇది ఆంధ్ర రాష్ట్రానికి యాక్సెప్టబుల్ కాదని నేను స్పష్టం చేశానని మీకు తెలియజేసుకుంటున్నాను.

అదే మాదిరిగా ఇంకో విషయం కూడా ఆలోచన చేస్తే రేపు మళ్లీ వారు చెప్పిన వర్షన్ కూడా ఉంది. ఒకటి బిలో పావర్టీ లైన్ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న గైడ్‌లైన్స్ ఉంది. పర్సెంటేజ్ ప్రకారం లక్డావాలా ప్రకారం వస్తున్నది 10 కిలోల రైస్ కిలో రూ.3.50 కి ఇస్తున్నారు. అదే మాదిరిగా అబౌ పావర్టీ లైన్‌లో అప్పటి నుంచి ఇస్తున్నారు. 10 సంవత్సరాల నుంచి మనం రైస్ తీసుకుని ఏదయితే ఇస్యూ ప్రైస్ ప్రకారం తీసుకుని మనం సబ్సిడీ చేస్తూ డిస్ట్రిబ్యూట్

చేస్తున్నాము. ఈరోజు వారు చెప్పిన లెక్కల ప్రకారం అన్ని రాష్ట్రాల నుండి ఆ లెక్కల ప్రకారం ఆంధ్రరాష్ట్రంలో బిలో పావర్టీ లైన్‌కి 211.68 ఉంది. ఎబౌ పావర్టీ లైన్ రూ.453 కోట్లు ఉంది. మొత్తం రూ.664 కోట్లు ఉంది. ఎఫ్.సి.ఐ కి సబ్సిడీ ఇస్తున్నామని కొత్త ఆర్గుమెంట్ పెట్టారు. ఆల్ ఇండియా లెవల్లో బిలో పావర్టీ లైన్ తీసుకుని ఆ విధంగా ఇస్తున్నారు. ఆరోజు సబ్సిడీ ఇస్తున్నాము కాబట్టి దానిని కన్సిడర్ చేయకుండా అదికూడా డిలీట్ చేసి టోటల్‌గా కాలిక్యులేట్ చేయమని కోరినా - ఈ విషయంలో మిమ్ములను కోరేది మనం అందరమూ యునానిమస్‌గా ఇది వచ్చే వరకు పోరాడాలి. ఒకసారి రిజల్యూషన్ కాకుండా మేము మళ్లీ సెంటర్‌కి వెళ్లినప్పుడు మాట్లాడతాము. దీనిలో ప్రధాన మంత్రిని కలిసినప్పుడు మళ్లీ ఒక మీటింగ్ పిలుస్తాము అన్నారు. అదే మాదిరిగా ప్లానింగ్ కమీషన్ వి.సిని కలిసినప్పుడు ఆయన కూడా డెప్యూటీ చైర్మన్ మీటింగ్‌కు పిలుస్తామని చెప్పడం జరిగింది. ఏది ఏమైనా హౌస్‌లో యునానిమస్‌గా ఈ ఇష్యూమీద పోరాడవలసిన అవసరం ఉంది. ఆ విధంగా పోరాడక పోతే రు.291 కోట్లు ఇప్పుడు పోతుంది. అదేకాకుండా ఇది పాలసీగా రాబోయే రోజులలో జె.ఆర్.వై., ఐ.జె.ఆర్.వై, పి.ఎం.ఆర్.వై, ఇ.ఎ.ఎస్, ఐ.ఆర్.డి.పికి పెడితే చాలా తీవ్రంగా నష్టపోతాము.

ఆ విధంగా మనం ఏదో బియ్యం ఇచ్చిన పాపానికి, మన రాష్ట్రంలో పేదరికాన్ని అదుకున్న పాపానికి టోటల్‌గా పనిష్‌చేసే పరిస్థితి వస్తున్నది. కాబట్టి ఈ స్కీమ్స్‌కి వచ్చేవి అదికూడా మనకు ఇ.ఎ.ఎస్ గురించి ఎక్కువ డబ్బులు వస్తున్నాయి. జె.ఆర్.వై., ఐ.జె.ఆర్.వై పంచాయితీలకు వస్తున్నాయి. ఈ ఫారమ్‌లో పెడితే రాష్ట్రం పూర్తిగా నష్టపోతుంది. ఈ విధంగా పెట్టవద్దు అని మన రాష్ట్రం అవసరం అయితే ఒక ఎక్స్ పర్ట్ కమిటీనో, ఇంకో కమిటీనో వేసి టోటల్‌గా ఎవాల్వ్ చేయాలని కోరుతున్నాము. ఇంతకు ముందు మనం బెన్త్ ప్లేస్‌లో ఉన్నాము. 1972-73 లో అఫిషియల్ మెథడాలిజీ ప్రకారం 12లో ఉన్నాము. ఎక్స్‌పర్ట్ గ్రూప్ కాలిక్యులేట్ చేస్తే 7 అయ్యాము. 1977-78 లో 7 కి వచ్చాము. అఫిషియల్ మెథడాలజీ ప్రకారం, ఎక్స్‌పర్ట్ గ్రూప్‌లో 6 కి వచ్చాము. 1983-84లో 11 ప్లేస్‌లో ఉన్నాము. ఎక్స్‌పర్ట్ గ్రూప్ ప్రకారం 5 అయ్యాము.1987-88లో 11 ర్యాంక్‌లో ఉంటే ఎక్స్‌పర్ట్ గ్రూప్ ప్రకారం 5 అయ్యాము. అదే మాదిరిగా 1993-94లో 10 వ ర్యాంక్‌లో ఉంటే ఇప్పుడు 2 ర్యాంక్‌లో ఉన్నాము. ఎప్పుడూ కూడా 10, 11 రేషియోలో ఉన్నాము. నేను అందుకని కేంద్రాన్ని కోరేది తమిళనాడు 10 వ ప్లేస్‌లో ఉన్నారు కాబట్టి మనకు కూడా బెన్త్‌ర్యాంక్ ఫిక్స్ చేసి వారికి ఎంత ఇస్తున్నారో అంతా ఇవ్వండి. మీరు వేరే కమిటీ వేయండి. ఆ కమిటీ ప్రకారం ఎవాల్వ్ చేయండి. ఆ రేటు ఎవాల్వ్ చేసిన తరువాత తిరిగి మాకు ఎంత రావాలో అంతా ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాము. ఆ విధంగా కాకపోతే 1993-94 లో రెండు రూపాయలు కిలోబియ్యానికి రు.740 కోట్లు సబ్సిడీ ఇచ్చాము. ఆ ఫిగర్స్ క్లియర్‌కట్‌గా ఉన్నాయి. ఆ ఫిగర్స్ డిలీట్ చేసి టోటల్‌గా ఈ కన్జంప్షన్ బాస్కెట్ రేట్స్‌ను కాలిక్యులేట్ చేయమని కోరుతున్నాము. ఈ సందర్భంలో హౌస్‌ని కోరేది మనం అందరమూ యునానిమస్‌గా తీర్మానం చేసి సెంటర్ కి పంపించడం కాకుండా మళ్లీ మీరందరూ మీమీ ఎం.పిలతో అందరమూ కలసి కేంద్రంతో పోరాడవలసిన అవసరం ఉంది. ఆ విధంగా తీర్మానాన్ని పూర్తిగా సపోర్ట్ చేయవలసిందిగా మిమ్ములను కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు :- అధ్యక్షా, ఇందులో తీర్మానం పాస్, చేయడంలో ఖచ్చితంగా చేస్తాము. అందులో ఎలాంటి ఇబ్బంది లేదు. స్టేట్‌యొక్క కాస్ట్ ఆఫ్ లివింగ్

ఇండెక్స్ ఉంటుంది. లక్డావాలా రిపోర్టులో 41.1 పట్టణ ప్రాంతంలో నివసించే వారు బిలోపావర్టీ లైన్, గ్రామీణ ప్రాంతంలో 15 శాతం ఉందని చెబుతున్నారు. మన స్టేట్‌కి ఇతర రాష్ట్రాలకు అన్వయించి ప్రిపేర్ అయ్యారా? దానికి అసలు బేస్ ఏమిటి? దానిని స్టేట్ ఇండెక్స్ ప్రకారం బట్టి ప్రిపేర్ చేస్తే ఏ విధంగా ఉన్నాము? ప్రభుత్వ పరంగా డాక్యుమెంట్ తయారు చేయడం ప్రభుత్వ పరంగా దానిని రివైజ్ చేయడానికి ఒక ఆర్గ్యుమెంట్ పెట్టడం చేస్తున్నారు కదా? లేకపోతే అన్ని రాష్ట్రాలకు ఇండెక్స్ లేదు. వాటీజ్ ది ఇండెక్స్? చతురానంద మిశ్రా కూడా ఎన్నో సందర్భాలలో చెప్పడం జరిగింది. కాస్ట్ ఆఫ్ లివింగ్ ఇండెక్స్ మొత్తం భారత దేశంలో అన్ని రాష్ట్రాలకు లేదు నైబరింగ్ రాష్ట్రాలలో తీసుకున్నారని చెప్పడం జరిగింది. మన ఆంధ్రరాష్ట్రానికి ఇండెక్స్ ఉంది. ఆస్సాం తీసుకున్నారా, దేనిని తీసుకున్నారు? కాస్ట్ ఆఫ్ లివింగ్.

2.20 మ॥ **శ్రీ పి. అశోక గజపతి రాజు** :- అధ్యక్షా, వారు కాస్ట్ ఆఫ్ లివింగ్ అని అంటున్నారు. అంటే as against the State specific prices. Here also, the depressed price in the market as far as rice is concerned, he has come across. The Planning Commission was initially taking the All India prices. There also, they have done two surveys. Sometimes, those surveys gave different figures.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు :- అధ్యక్షా, కేంద్రంలో దీనికి సంబంధించి వివరణ యిస్తూ చతురానన్ మిశ్రాగారు చాలా స్పష్టంగా చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో అర్బన్ పాపులేషన్ ఎక్కువ అయిందనీ వారన్నారు.

Sri P. Ashok Gajapathi Raju :- Do you want to know the Urban Basket prices?

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు :- అధ్యక్షా, వారు పట్టణ ప్రాంతాలలో దారిద్ర్య రేఖకు దిగువన వున్నవారి సంఖ్య ఎక్కువగా వున్నట్లు, గ్రామీణ ప్రాంతాలలో దారిద్ర్య రేఖకు దిగువన వున్న వారి సంఖ్య తక్కువగా ఉన్నట్లు చెప్పారు. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వారి సంఖ్య గ్రామీణ ప్రాంతాలలో 15 శాతం, పట్టణ ప్రాంతాలలో 41 శాతం వున్నట్లుగా చెప్పారు. దీనికి సంబంధించి కాస్ట్ ఆఫ్ లివింగ్ యిండెక్స్ అనేది లక్డావాలా గారి కాస్ట్ ఆఫ్ లివింగ్ యిండెక్స్ పరిగణలోనికి తీసుకున్నారా! లేదా? భారతదేశంలో ప్రతి రాష్ట్రానికి కాస్ట్ ఆఫ్ లివింగ్ యిండెక్స్ లేదు. ఈశాన్య రాష్ట్రాలలో అస్సాం రాష్ట్రాన్ని ప్రాతిపదికగా తీసుకున్నారు. ఆంధ్రరాష్ట్రంలో యిండెక్స్ ఏ రకంగా తీసుకున్నారు? పక్క రాష్ట్రాల యిండెక్స్‌ను ప్రాతిపదికగా తీసుకున్నారా? ఒకవేళ ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేకంగా కాస్ట్ ఆఫ్ లివింగ్ యిండెక్స్ వున్నట్లయితే ఎంత వుందో తెలుపవలసిందిగా కోరుతున్నాను.

Sri P. Ashok Gajapathi Raju :- Some States do not have State Specific Prices like the North-Eastern States. Andhra Pradesh has it. Andhra Pradesh State Specific Prices were taken into account. Our Subsidised Rice scheme had a role to play in Lakdawala coming to this conclusion.

Sri Ch. Vidyasagar Rao :- What is the cost of living index?

Sri P. Ashok Gajapathi Raju : - We will get you.

ప్రభుత్వ తీర్మానము :

"పుల్ సబ్సిడీ ప్రోగ్రాము ననుసరించి లకడావాలా కమిషన్ సిద్ధాంతమును మార్పు చేయాలని ప్రతిపాదిస్తూ"

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు :- అధ్యక్షా, ఎక్స్‌పర్ట్ గ్రూప్ చెప్పిన ప్రకారం యిన్‌కం లెవెల్ కాలిక్యులేట్ చేసినప్పుడు, నేను యింతకు ముందు చెప్పిన ప్రకారం నార్త్ ఈస్టరన్ స్టేట్స్‌లో అగ్రికల్చర్ లేదు. కాబట్టి వేరేగా తీసుకుంటున్నారు. ఆంధ్రప్రదేశ్ బ్యూరో ఆఫ్ ఎకనమిక్స్ అండ్ స్టాటిస్టిక్స్ వారి లెక్కలను అడాప్ట్ చేస్తున్నారు. 1973-74లో రూరల్ రు.41.71, అర్బన్ రు.55.11, 1977-78లో రూరల్ రు.50.88, అర్బన్ రు.71.55 వుంది. 1983-84లో రూరల్ రు.72.66, అర్బన్ రూ. 111.84 వుంది. 1987 -88 లో రూరల్ రు. 91.94, అర్బన్ రు. 159.50 వుంది. 1993-94 లో రూరల్ రు.163.01 అర్బన్ రు.278.14వుంది. ఈ కాలిక్యులేషన్ ప్రకారం యింతకుముందు నేను చెప్పినట్లు రూరల్ ఏరియాలో ఎగ్రికల్చరల్ లేబర్‌ను లెక్కలోకి తీసుకుంటున్నారు. ఇండస్ట్రియల్ లేబర్, అర్బన్ నాన్‌మేన్యువల్ ఎంప్లాయీస్‌ను కలిపి అర్బన్ ఏరియాలో బ్రేక్ ఏవరేజ్ ఎక్స్‌పర్ట్ గ్రూప్ తీసుకుంటున్నారు. దాని ప్రకారం కేలిక్యులేట్ చేసి వేశారు. నేను యింతకుముందు చెప్పాను. కేలరీస్ లెవెల్ చూసినప్పుడు ఆంధ్రప్రదేశ్‌కు 54.66 శాతం, టోటల్ నూరు శాతం అనుకుంటే, కంజమ్షన్ బాస్కెట్ లెవెల్ తీసుకుంటున్నాము. 2,400 కేలరీస్ రూరల్ ఏరియాలో తీసుకుంటున్నారు. 2,100 కేలరీస్ అర్బన్ ఏరియాలో తీసుకుంటున్నారు. కంజమ్షన్ అర్బన్ ఏరియాలో తక్కువ వుంటుందని లెక్కించారు. ఫుడ్‌గ్రూపింగ్ మాత్రమే కాకుండా ఫ్యూయెల్ అండ్ లైట్, క్లాతింగ్ అండ్ ఫుట్‌వేర్, హౌసింగ్, మిసిలేనియస్ ఈవిధంగా తీసుకుంటే 100 పాయింట్స్‌లో 78.18 పాయింట్స్ అగ్రికల్చరల్ లేబర్‌కు రూరల్ ఏరియాస్‌లో లెక్కించారు. ఫ్యూయెల్ అండ్ లైట్ 6.89 శాతం, క్లాత్ అండ్ ఫుటోవేర్ 5.78 శాతం, రూరల్ ఏరియాలో తీసుకుంటే అర్బన్ ఏరియాలో 8.06 శాతం అర్బన్ నాన్‌మేన్యువల్ ఎంప్లాయీస్‌కు ఫ్యూయెల్ అండ్ లైట్ కొరకు, 17.04 శాతం క్లాత్ అండ్ ఫుటోవేర్ కొరకు ఈ రకంగా క్రైటీరియా తీసుకొని కాలిక్యులేట్ చేశారు. అందుకని మనం ఏమి అంటున్నామంటే వారు చెప్పిన కాస్ట్ ఆఫ్ లివింగ్ ఇలా వస్తుంది. తప్ప వేరే ఏమీ లేదు. కంజమ్షన్ బాస్కెట్ లెవెల్ తీసుకొని పర్చేజెస్ కాలిక్యులేట్ చేసి ఎక్స్‌పర్ట్ గ్రూప్ యిచ్చింది. 1993-94 సంవత్సరం కట్ ఆఫ్‌గా తీసుకొని రూరల్ ఏరియాలో రు. 163.01. అర్బన్ ఏరియాలో రు. 278.14 లెక్క వేసుకున్నారు. రైస్‌కు యింత అవుతుంది. అంటూ లెక్కలు వేసుకొని, అంతకంటే క్రిందికి వుంటే బిలో పావర్టీ లైన్, అంతకంటే ఎక్కువ వుంటే ఎబవ్ పావర్టీ లైన్ అని లెక్కించారు. ప్లానింగ్ కమిషన్ వారు, అదే మాదిరిగా ఎక్స్‌పర్ట్ గ్రూప్ వారు కంజమ్పన్‌ను కన్సిడరేషన్‌లోకి తీసుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో మనం రైస్ యిస్తున్నాము కాబట్టి, లోలెవల్‌లో యిస్తున్నాము. కాబట్టి అది కాలిక్యులేట్ చేసి, పర్చేజింగ్ కెపాసిటీ బాగా వుంది కాబట్టి రు.278 ప్రకారం చాలామందికి తినుగోలు శక్తివుందని ఆ విధంగా కట్‌చేశారు. అది యిస్యూ. కాబట్టి ఆవిధంగా రు.740కోట్లు తీసివేస్తే ఆటోమేటిక్‌గా మనకు 35 శాతం లేదా 36 శాతం వస్తుంది. అంటే 24 శాతనికి బదులు 11 శాతం అంటే రు.291 కోట్లు మనకు అడిషినల్‌గా వస్తుంది.

ఇప్పటికైనా మిత్రుపీకి అర్థం అయిందనుకుంటాను. ఇంకా క్లారిఫికేషన్స్ కావాలంటే మా ఫైవాన్స్ సెక్రటరీ గారు యిస్తారు. అందుకని నేను మిమ్మల్ని కోరేది. to approve the resolution, which I am going to move unanimously. Sir, I beg to move :

"That this House is of the opinion that the use of the methodology recommended by the Lakdawala committee for estimation of poverty ratio of states is erroneous and distortionary, particularly in repect of Andhra Pradesh as the price index used under this methodology is significantly influenced by the large food subsidy programme being implemented by the state Government. The State's entitlement based on poverty ratio should not be reduced on account of a programme financed by the public exchequer.

This House, therefore, resolves that the poverty ratio of Andhra Pradesh should be reestimated under the Lakdawala methodology by eliminating the price depressing effect of the Government sponsored food subsidy programme."

Mr. Speaker :- Resolution moved.

Now the question is :

"That this House is of the opinion that the use of the methodology recommended by the Lakdawala Committee for estimation of poverty ratio of States is erroneous and distortionary, particularly in respect of Andhra Pradesh as the price index used under this methodology is significantly influenced by the large food subsidy programme being implemnted by the State Government. The State's entitlement based on poverty ratio should not be reduced on account of a programme financed by the public exchequer.

This House, therefore, resolves that the poverty ratio of Andhra Pradesh should be reestimated under the Lakdawala methodology by eliminating the price depressing effect of the Government sponsored food subsidy programme

(Pause)

The Resolution was adopted.

Now the House is adjourned to meet again at 4.30 P.M. today.

(Then the House adjourned to meet again at 4.30 P.M. on the same day.)

(సమావేశం తిరిగి సాయంత్రం 4.30 నిముషములకు ప్రారంభమైనది)

(మిస్టర్ డెప్యూటీ స్పీకర్ అధ్యక్ష స్థానంలో వున్నారు.)

ప్రభుత్వ బిల్లు :

1996, ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ బిల్లు

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- వుమెన్స్ కమిషన్ బిల్ తీసుకుందాము.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి :- అధ్యక్షా, చాలా ముఖ్యమైన ఓట్స్. డిమాండ్స్ చర్చించడానికి వున్నాయి. కాంగ్రెస్ వారు గేట్ నంబర్ రెండు దగ్గర ధర్నా చేస్తామన్నారు. వారికి హౌస్‌లోకి అనుమతించడం మంచిదని నేను భావిస్తున్నాను. ప్రతిపక్షంలో వున్న కాంగ్రెస్ పార్టీవారికి అవకాశం కల్పించకపోతే ఎలా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- మీరు చెప్పిన విషయం స్పీకర్‌గారికి చెబుతాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి :- తమరు అధ్యక్షస్థానంలో వున్నారు. తమరు అనుగ్రహించి లోపలికి రమ్మంటే బాగుంటుంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- ఇప్పుడే కదా మీరు చెప్పండి. అలోచిస్తాను.

శ్రీమతి పి. అరుణ :- మహిళా శిశు సంక్షేమ శాఖామంత్రి, అధ్యక్షా, ఈరోజు ప్రవేశపెడుతున్నటువంటి మహిళా కమిషన్ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించవలసిందిగా సభను కోరుతున్నాను.

ఈ రాష్ట్రప్రభుత్వం మహిళా సంక్షేమంకోసం, వారి అభ్యున్నతి కోసం కృషి చేస్తోంది. స్త్రీలకు విస్తృతాధికారాలు యివ్వాలనే వుద్దేశంతో ఈ బిల్లును ప్రవేశపెట్టడం జరుగుతోంది. మహిళల పట్ల అనుచిత ప్రవర్తన, హింసాకాండ, వివక్ష మొదలైనవి సమస్యలుగా కొనసాగుతూనే ఉన్నాయి. అందువల్ల మహిళల రక్షణకు, మహిళా సంక్షేమం కోసం శాసనం చేయడం కోసం విధానపరమైన నిర్ణయం తీసుకోవడం జరుగుతోంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- బిల్ మూవ్ చేయండి.

శ్రీమతి పి. అరుణ :- అధ్యక్షా, బిల్ యొక్క ఉద్దేశ్యాన్ని గౌరవ సభ్యులందరికీ తెలియజేయాలి కదా. విధానపరమైన ఆలోచనలకు సంస్థాగతమైన రూపకల్పన చేయడానికి ఈ బిల్లును సభముందు వుంచుతున్నాను.

Smt. P. Aruna :- Sir, I beg to move :

"That the Andhra Pradesh Women's Commission Bill, 1996 be taken into consideration.

Mr. Deputy Speaker :- Motion moved.

శ్రీ ఒద్దం బాల్‌రెడ్డి :- అధ్యక్షా,

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- ముందు మహిళలకు అవకాశం యిద్దాము.

శ్రీ ఒద్దం బాల్‌రెడ్డి :- మహిళలు కానివారు మాట్లాడ కూడదా?

శ్రీమతి కె. ప్రతిబా భారతి :- అధ్యక్షా, నాది ఒక మనవి. గౌరవసభ్యులు ఎలాగూ మాకు తక్కువ అవకాశాలు యిస్తూ వుంటారు. ఈరోజు వుమెన్స్ కమిషన్ బిల్‌పైన మొట్టమొదటిసారిగా మహిళా శాసనసభ్యులకు అవకాశం యివ్వాలని తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ యస్. రాఘవరెడ్డి .- అధ్యక్షా, మహిళా శాసన సభ్యులకు ముందుగా అవకాశం యివ్వడానికి మాకెమీ అభ్యంతరం లేదు. అదే సందర్భంలో నా సూచన ఏమంటే మేము ఒక ఎమెండ్‌మెంట్ పెట్టాము. సెలక్ట్ కమిటీకి పంపించవలసిందిగా, క్రొత్తగా బిల్ తీసుకు వస్తున్నారు. కమిషన్ వేయడంలో మైనారిటీస్‌కు ప్రొవిజన్ లేదు. అంతేకాకుండా యితరత్రా మరొకరిని పెట్టవలసిన అవసరం వుంది. ఒకరిద్దరు సభ్యులను పెంచడమే కాకుండా మహిళలకు జరుగుతున్న యిబ్బందులను కమిషన్ పరిశీలించి ఏవిధంగా యింకా ఆదనంగా అధికారాలను యిస్తే బాగుంటుందో సమగ్రంగా చర్చించి బిల్‌పెడితే ప్రయోజనకరంగా వుంటుందని, ఇందువల్ల సెలెక్ట్ కమిటీకి పంపవలసిందిగా మేము ఎమెండ్‌మెంట్ మూవ్ చేయడం జరిగింది. అందుకు అంగీకరించి ఒకటి, రెండు సిట్టింగ్స్ కూర్చున్న తరువాత బిల్ పెడితే ఎక్కువ ప్రయోజనకరంగా వుంటుందని మంత్రిణిగారి దృష్టికి తీసుకువస్తున్నాను.

శ్రీ కె. సుబ్బరాజు :- అధ్యక్షా, ప్రభుత్వంవారు మహిళల సంక్షేమాన్ని దృష్టిలో వుంచుకొని తీసుకువచ్చిన ఈ బిల్లుకు సంబంధించి మేము కూడా మహిళలను బలపరుస్తూనే మాట్లాడుతున్నాము.

శ్రీ ఒద్దం బాల్‌రెడ్డి :- ప్రతిభా భారతిగారు మొదట మాట్లాడితే మాకు అభ్యంతరం లేదు.

శ్రీ కె. సుబ్బరాజు :- బిల్లుల గురించి ప్రతిపక్షాలు ముందు మాట్లాడడం సాంప్రదాయం. మా పార్టీ మహిళా సభ్యురాలు మాట్లాడుతారు.

4.40 సా॥ శ్రీమతి కె. ప్రతిభా భారతి (ఎచ్చెర్ల) :- అధ్యక్షా, మహాశయా గౌరవనీయులైనటువంటి మంత్రివర్యులు మహిళా కమీషన్ బిల్లును ప్రవేశపెట్టడం జరిగింది. ముఖ్యంగా ఈ కమిషన్‌ను రాష్ట్రంలో ఏర్పాటు చేసినందుకు గౌరవనీయులైనటువంటి ముఖ్యమంత్రిగారికి ప్రత్యేకంగా మహిళల తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మహిళల కోసం ప్రత్యేకంగా ఏ కార్యక్రమం చేపట్టినా, చేసింది ఎవరు అని ఒకసారి చూసినట్లయితే...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- కొంచెం ఉండండమ్మా. There is an unofficial amendment.

Sri B. Venkateswara Rao :- Sir, I beg to move:

"That the Bill be referred to a Select Committee."

Mr. Deputy Speaker : - Motion moved. The question is:

"That the Bill be referred to a Select Committee.

(Pause)

The motion was lost and the amendment was negatived.

శ్రీమతి కె. ప్రతిభా భారతి :- ....1983 నుంచి కూడా ఈ రాష్ట్రంలో మహిళలకు ప్రత్యేకంగా తెలుగుదేశం ప్రభుత్వం ఎన్నో రకాలైన కార్యక్రమాలను ఏర్పాటు చేసినటువంటి సంగతి ఈ రాష్ట్రంలో ఉన్న ప్రజలకు గాని, సభ్యులకుగాని, పబ్లకు గాని తెలుసును. 1983 నుండి వరకు వుమెన్ వెల్ఫేర్‌కు ప్రత్యేకంగా డిపార్ట్‌మెంట్ అందలేదు. అంతవరకు లేబర్ అండ్ ఎంప్లాయిమెంట్ డిపార్టుమెంటుతో బాటు కలిసి ఉండేది.

ఈ కమీషన్ యొక్క ఏర్పాటులోని ఉద్దేశ్యం ఈ రాష్ట్రంలో మహిళలకు చేపట్టబడుతున్న కార్యక్రమాలన్నీ సక్రమంగా అమలుజరగటానికే ఉద్దేశ్యించి ప్రభుత్వం లయినటువంటి ముఖ్యమంత్రి ప్రత్యేకంగా ఈ కమీషన్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలియచేస్తున్నాను. ఈ రాష్ట్రంలో మహిళలకు ప్రాపర్టీ విషయాల్లోగాని, లోక్షన్ భాదిస్తల్లోగాని సమానహక్కుల్ని కల్పించాలని, జోగినులకోసం ఒక ప్రత్యేక చట్టాన్ని, విడోస్ పెన్షన్ ఇంబర్డ్యూస్ చేయడం, ప్రెగన్సీ ఉమెన్‌కు స్టయిఫెండ్ ఇవ్వడం, బాల్య మహిళా ప్రాంగణాలు, వర్కింగ్ వుమెన్ హాస్టల్స్ గాని, వుమెన్ ప్రొటెక్షన్ సెల్‌గాని, స్పెషల్ కోర్టుగాని ఈవిధంగా తరచుగా ప్రత్యేక కార్యక్రమాలను మహిళల కోసం తెలుగుదేశం ప్రభుత్వం చేసిన నిర్ణయం మన అందరికీ తెలిసిందే.

మహిళల హక్కుల్ని పరిరక్షించేందుకే ఈ కమ్మిషన్ ఏర్పాటు చేయడం జరిగిందన్న సంగతి మన అందరికి తెలిసినదే. ఈ బిల్‌ను నేను పూర్తిగా బలపరుస్తూ కొన్ని సూచనలు చేయదలచుకున్నాను.

పేజ్ నంబర్ 3 లో " అన్ ఫెయిర్ ప్రాక్టీస్" అని ఇంగ్లీషులో వ్రాసి ఉంది. అదే తెలుగులో వాడిన పదం అంత ఎఫెక్టివ్‌గా లేదు. కాబట్టి తెలుగులో నిష్టమైన పదాన్ని పరిశీలించి ఎఫెక్టివ్‌గా ఉండే పదాన్ని చేర్చవలసిందిగా కోరుతున్నాను.

అదేవిధంగా పేజ్ నంబర్ 4లో పేరా 2లో ఎవరెవరు మెంబర్‌గా ఉండాలో వ్రాశారు. ఎస్.సి, ఎస్.టి, బి.సి.ల నుండి ఒక్కో మెంబర్ అని చెప్పారు. అల్పసంఖ్యాకవర్గాలనుండి కూడ ఒక మహిళను మెంబర్‌గా తీసుకోవాలని పెట్టినట్లయితే బాగుంటుంది.

అదే విధంగా కమీషన్ చైర్మన్ యొక్క ఎలిజిబిలిటీ గురించి చెప్పుతూ, వీరు చెప్పారంటే, 'The Chairperson shall be an eminent women committed to the cause of welfare of women with sufficient knowledge and experience in dealing with women's problems.' కాని, అదే సభ్యుల అర్హత విషయంలో వీరు వ్రాసినట్లైతే,

'The members of the Commission shall be women of ability, intergrity and standing who have served the cause of women or have had sufficient

knowledge and experience in law or legislation, administration of matters concerning the advancement of women or leadership of any trade union or voluntary organisation for women for protection, upliftment and promotion of common interests of women." సార్, మెంబర్ దగ్గరకు వచ్చేనరికి ఇన్ని క్వాలిటీస్ ఉండాలని, చైర్మన్ దగ్గరకు వచ్చేనరికి ఆ క్వాలిటీస్ అవసరం లేదా? నా ఉద్దేశ్యం ఏమిటంటే, మెంబర్‌కు ఏదయితే క్వాలిటీస్ పెట్టారో, యాజ్ ఇట్ ఈజ్‌గా చైర్మన్ నియామకానికి కూడ వర్తింపచేస్తూ, "వుమెన్ అండ్ మెంబర్" అని వాడాలని నా యొక్క రిక్వెస్ట్ అని మంత్రిగారికి తెలియచేస్తున్నాను. అదేవిధంగా మెంబర్స్ యొక్క కాలపరిమితి గురించి స్పెసిఫిక్‌గా మెన్షన్ చేయడం జరిగింది. చైర్‌పర్సన్ విషయం వచ్చేసరికి, అది పెట్టలేదు. 'Every member shall hold office for a period of five years.' The Bill has not provided the period for which the Chairperson holds Office. If the period is not prescribed, then the Chairperson, if once appointed, will continue for ever as it is a permanent Office. అన్నట్లుగా ఉంది. కాబట్టి చైర్‌పర్సన్ యొక్క కాలపరిమితి కూడ 5 సంవత్సరాలుగా పెట్టవలసిన అవసరం ఎంతైనా ఉంది. 5 సంవత్సరాలే కాకపోయినా, ఒకటో, రెండో, మూడో సంతకాలు అంటూ నిర్దిష్టంగా కాలపరిమితి పెట్టండి.

అదే విధంగా మెంబర్స్‌కు సంబంధించి పేజ్ నంబర్ 7లో లాస్ట్‌లో వ్రాశారు. అక్కడ కూడ చైర్‌పర్సన్ అని ఉండాలి. ప్రతి దగ్గర మెంబర్ అని వ్రాసినచోటల్లా మెంబర్ లేదా చైర్‌పర్సన్ అని పెట్టాలని నేను గౌరవ ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. పేజ్ 7 లోని ఐటమ్11(ఇ)లో "నాట్ వెనసరీ ఫర్ చైర్‌పర్సన్" అని తీసేసినట్లయితే పరిపోతుందని నా ఉద్దేశ్యం. నేను ఏవయితే సూచనలు చేశానో, వాటిని పరిగణనలోకి తీసుకొని అఫీషియల్ ఎమెండ్‌మెంట్స్‌గా పెట్టవలసిందిగా గౌరవ మంత్రిగారిని కోరుతూ, ఈ బిల్‌ను నేను బలపరుతూ, ఇటువంటి మంచి కమీషన్‌ను ఏర్పాటు చేసినందుకు గౌరవనీయులైనటువంటి ముఖ్యమంత్రిగారికి మహిళల తరపున నేను ధన్యవాదాలు తెలియచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ కె. సుబ్బరాజు :- అధ్యక్షా, రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి ఈ బిల్‌ను మేము హృదయపూర్వకంగా ఆహ్వానిస్తున్నాం. కాని ఇదే సందర్భంలో కొన్ని సూచనలు కూడ చేయవలసి అవసరం ఉందని మనవి చేస్తున్నాను.

రాష్ట్రంలో ముఖ్యంగా దాదాపు పురుషులతోబాటు సమానంగా ఉన్నటువంటి స్త్రీలకు కూడ సమాన హక్కులు కల్పించాలని, ఈ సమాజంలో వారి యొక్క స్థాయి పెంపొందింప చేయాలని, గౌరవ ప్రతిష్టలు పెంపొందింపచేయాలనే ఉద్దేశ్యంతో మహిళా కమిషన్ ఏర్పాటు చేయడం అనేటటువంటిది హర్షణీయం. అట్లాగే, మహిళా కమిషన్ ఏర్పాటు చేయడం బాగానే ఉంది. కాని ఇదే సందర్భంలో మహిళలకు గతం నుండి కల్పించినటువంటి అనేక రకాలైన అవకాశాలు అవి ఏ రకంగా ఏ పద్ధతిలో అమలు జరుగుతున్నాయి. ఏ పద్ధతిలో వాటిని ముందుకు తీసుకొని వెళ్లాలో కూడ ఆలోచించవలసిన అవసరం ఉందని కూడ మనవి చేస్తున్నాను. అట్లాగే మహిళా కమీషన్‌కు సంబంధించినంతవరకు, చైర్మన్‌తో సహా ఏడుగురు

సభ్యులు ఉంటారని చెప్పారు. ఇందులో ఎస్.సి., ఎస్.టి., బి.సి.ల నుండి మెంబర్స్ ఉంటారని చెప్పారు. నేను ఈ సందర్భంగా ఒకటి మనవి చేస్తున్నాను. మహిళల సంక్షేమం కోసం పాటుపడే అనేక మహిళా సేవా సంస్థలు ఉన్నాయి. వాటినుండి కూడ ఒకరిని ఎన్నుకొవలసి ఉంటుంది. అట్లాగే మైనార్టీలకు చెందిన మహిళల్లో నుండి ఒకరిని తీసుకోవాలి. మహిలా కమిషన్ పేరుతొనైనా బయటకు ఎక్కువగా రాని మహిళలను, యాక్టివైజ్ చేయడానికి, వారికి అవకాశం కల్పించవలసిన అవసరం ఉంది. ఈ వేళ మహిళలకు ఉద్యోగాల్లో గాని, లోకల్ బాడీస్‌లో గాని 33 శాతం రిజర్వేషన్ అమలు చేయడం వల్ల వర్కింగ్ వుమెన్ సంఖ్య బాగా పెరుగుతున్నది. అట్లాగే గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ, కార్మిక, వృత్తిపనుల్లో కూడ మహిళల పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నారు. వాటన్నింటిని దృష్టిలో పెట్టుకొని, వర్కింగ్ ఉమెన్ నుంచి కూడ మహిళా కమిషన్‌లో ప్రాతినిధ్యం ఉండవలసిన అవసరం ఉంది. అట్లాగే, రాష్ట్రవ్యాప్తంగా స్థానిక సంస్థల్లో మహిళలకు అవకాశం కల్పించారు. చాల ఆనందదాయకరీతిలో అది ఉంది. కాని అదే సందర్భంలో మహిళలకు తగినటువంటి గౌరవం కాని, అట్లాగే ముఖ్యంగా గ్రామ పంచాయితీల స్థాయిలో మహిళలను గౌరవపరుస్తున్నట్లుగా లేదు. ఇది సరిచేయడానికి కావలసిన కట్టుదిట్టమయిన చర్యలు తీసుకొవలసిన అవసరం ఉందని గౌరవ సభ్యులకు మని చేస్తున్నాను.

4.50 మహిళల ఏద జరుగుతున్న అత్యాచారాలను నివారించడానికి కావలసిన చర్యలు సా॥ తీసుకోవాలి. ఈనాడు చట్టం చేయబడి, నిబంధనలు చేయబడినా అమలు జరిగే పరిస్థితి ఉందా? మహిళా పోలీసు స్టేషన్లు పెట్టారా? ఇది రాష్ట్రవ్యాప్తంగా విస్తరింపచేయాలనే ఆలోచన ఆలోచనగానే ఉంది తప్ప అమలు జరగలేదు. ఈరోజు వరకు రాష్ట్రంలో మహిళలకు సంబంధించిన తగాదాల మీద వారిని పోలీస్‌స్టేషన్‌కు తెచ్చినా రాత్రివేళ పోలీస్‌స్టేషన్లోవుంచకూడదు అన్నా అది పాటించే పరిస్థితి అనేక ప్రాంతాలలో లెదు. ఈనాడు మహిళలకు సమానహక్కులు కావాలనే పద్ధతిలో ప్రపంచవ్యాప్తంగా అనేక సభలు జరుగుతున్నా పరిస్థితిలో మన రాష్ట్రం కల్చరల్‌స్టేట్‌గా వున్నా, అసభ్యపోస్టర్లు, అశ్లీల సాహిత్యం మహిళల ప్రతిష్ట దిగజార్చే చర్యలు తగ్గడం కాదు. రొజు రోజుకు తారాస్థాయికి చేరుతున్న పరిస్థితి ఉంది. దీనికి తగినంత నివారించడానికి అవసరమయిన చట్టం తెచ్చి కట్టుదిట్టమయిన చర్యలు తీసుకొవలసిన అవసరం ఉందని మీద్వారా మనవి చేస్తున్నాను. ఈ రిపోర్టు మొత్తం కూడా సమగ్రమయిన పద్ధతిలోనే ఉంది. గౌరవ సభ్యులు కొంతమంది చూచించిన పద్ధతిలోనే ఎమెండ్‌మెంట్ వచ్చింది. కేవలం ఎమెండ్‌మెంటుకు మాత్రమే పరిమితం కాకుండా ప్రభుత్వం వాస్తవమయిన దృక్పధంతో ఎమెండ్‌మెంట్ సవరణను అంగీకరించి, దీనిని మరింత పరిపుష్టం చేయడానికి వీలయే పద్ధతిలో మహిళాచట్టం చేస్తేచాలదు. స్త్రీ, శిశు సంక్షేమ శాఖ చూస్తే బడ్జెటులో ఆఖరు స్థానంలో వుంది. చట్టపరంగా స్థానికసంస్థలో 10శాతం, బడ్జెటు నిధులు నుండీ ఖర్చుచేయాలని ఉంటే రాష్ట్రంలో ఉన్న వేలాది స్థానికి సంస్థలకు, గ్రామపంచాయతీలకు.మునిసిపాలిటీలు, కార్పొరేషన్లు అమలుజరిపే పరిస్థితి లేదు. అందువలన ఈ శాఖకు సమగ్రమయిన ఆర్థిక పరిపుష్టి అవసరం. దీనిపై ప్రభుత్వం ఆలోచించాల్సిన అవసరం ఉందని విజ్ఞప్తి చేస్తూ, ఈ బిల్లును హృదయపూర్వంగా ఆహ్వానిస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి పి. భారతి :- అధ్యక్షా, ఈ బిల్లులో పొందుపరచబడిన అంశాలలో మాకు విభేదం లేదు. కాకపోతే ఒకటి రెండు సూచనలు కూడా ఇందులో చేర్చాలని మా అభిప్రాయం. ఒకటి ఏమిటంటే, ఈ మహిళా కమీషన్‌లో ప్రధానంగా ఛైర్‌పర్సన్ నిమించడంతో పాటు స్త్రీల అంశాలపట్ల సామాజిక దృక్పథం, కీలకసమస్యల పరిష్కారానికి పూనుకొని అవగాహన కలిగిన వ్యక్తులను నియమించాలని పొందుపరిచారు. అయితే ఈ పొందుపరచిన దానిని ఉన్నది ఉన్నట్లుగా అమలుచేస్తే ఈ బిల్లుకు న్యాయం జరుగుతుంది. ఆచ్చాకాకుండా తమకు అనుకూలమయిన వారిని, అనుభం ఉన్నా, లేకపోయినా ఇంతేకాక సమాజంలో సగంమంది జనాభా వున్న స్త్రీలు బహుముఖ సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యలు కమీషన్ దృష్టికి తేవడానికి, ఓపికగా చర్చించడానికి తగిన సమయం, అవగాహన ఈ కమీషన్ ఛైర్‌పర్సన్‌లో ఉండితీరాలి. అదేవిధంగా ఇప్పుడు మైనారిటీల నుండి, మహిళా సంఘాలలో పనిచేస్తున్నవారి నుండి కూడా ఇందులో పాత్ర కల్పించాలనేదే మేము చేర్చే ఎమెండ్‌మెంట్. ఈ రోజు దేశంలో స్త్రీలు ఎదుర్కొనే సమస్యలలో నామటుకు నాకు అనిపిస్తుంది. మేము ప్రభుత్వం చేసే ప్రయత్నాలను అభినందిస్తూనే, హర్షిస్తూనే మరొకవైపు చేస్తున్న ప్రయత్నాలలో చిత్తశుద్ధి, ఆచరణ సాధ్యంగా ఉండేట్లు ఉండాలనేది ఒకటి. అమలు జరగాలనేది మరొకవైపు. ఈనాడు స్త్రీ వివక్షకు గురవుతోంది. ఇందులో సందేహం లేదు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తొలరోజులలో పౌరులందరికీ సమానహక్కులు ఇచ్చారు. కానీ మహిళ మాత్రం రెండవశ్రేణి పౌరురాలుగానే చూడబడుతోంది. ఇంట, బయట కూడా ఈ సమస్య వస్తోంది. ఈ వివిక్షతను తగ్గించడానికి,చేస్తున్న ప్రయత్నాల వలన ఈ సమస్య పరిష్కారం అవుతున్నట్లు నా అనుభవంలో అనిపించడంలేదు. ఈ విషయంలో మహిళలు దృష్టి సారించాలి. ప్రభుత్వం స్పందించాలి. ఈనాడు దేశంలోనూ, రాష్ట్రంలోను, అనేక రాష్ట్రాలలో కూడా ప్రభుత్వాలు ఒకటే ఆలోచిస్తున్నాయి. అది ఏమంటే స్త్రీ జాతి కదిలింది అని ప్రభుత్వాలు గుర్తించి భయపడుతున్నాయి. ఈ రకమయిన భయంతోనే స్త్రీలకు ఈ విధయమయిన తాయిలం చూపిస్తున్నారు. స్త్రీల కోసం కమీషన్ వేయడం, రిజర్వేషన్ ఏర్పాటుచేయడం, లేకపోతే పార్లమెంటులో, అసెంబ్లీలో బిల్లు తేవాలనే ప్రయత్నం చేస్తున్నామని చెప్పడం, కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే స్త్రీ జనాభాను గుర్తించి ఇటువంటి వాగ్దానాలు చేస్తున్నారు. ఈ వాగ్దానాలలో భాగమే మహిళ కమీషన్ బిల్లు. దీనికి ముందు మహిళలకు స్వేచ్ఛ కావాలని మహిళా సంఘాలు, స్వచ్ఛందసంస్థలు అనేకమంది పెద్దఎత్తున ఆందోళన చేయడం జరిగింది. ఈ మహిళా బిల్లు ఎందుకు అవసరం అని చెప్పామంటే దేశంలో కోర్టులు ఉన్నాయి. అందులో లక్షలాది కేసులుస్త్రీ, పురుషుల మధ్య సంభవించిన కుటుంబ తగాదాలు, వివాదాలు, ఆస్థి తగాదాలు, వివక్షత, అసమానతలు వీటన్నింటికీ సంబంధించి స్త్రీలపై జరిగిన దాడులను కేసులు పెడితే పట్టించుకొనే పరిస్థితి లేదు. వీటి గురించి ఆలోచించే నాధుడు లేడు. వ్యాయస్థానాలలో సహితం మహిళలను చిన్నచూపు చూస్తున్నారు. కనీస్తం కమీషన్ వుంటే వారు కూడా వినడానికి, చెప్పడానికి అవకాశం ఉంటుందని ఆశించాము. అందుకనే మహిళా కమీషన్ రావాలని ఆందోళన చేశాము. మహిళా కమీషన్ వేసినంత మాత్రాన సరిపోతుందని కాదు. దీనికి కావలసిన నిధులు కేటాయించాలి. చిత్తశుద్ధితో పనిచేయాలి. ఎప్పటికప్పుడు దీనిపై పరిశోధన వుండాలి. అదేవిధంగా కేటాయించే

నిధులు సక్రంగా ఖర్చువుతున్నాయా, లేక దుర్వినియోగం అవుతున్నాయా అనేది పరిశీలించాలి. ఆ రకంగా ఈ కమీషన్ పనిచేసేందుకు గాను తగిన జాగ్రత్తలు తీసుకోవడం అవసరం అని మీద్వారా మంత్రిగారికి, ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. సమాజంలో నగం మంది ఉన్న స్త్రీల పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. ఒకవైపు నిరక్షరాస్యత ఏమాత్రం అయినా వెసులుబాటు ఉండి విద్యాలయాలలో చేరితే ఆ ఆడపిల్లల బ్రతుకులు ఏ విధంగా అల్లరి అవుతాయో తెలియని పరిస్థితి. వ్యవసాయ విశ్వవిద్యాలయంలో చదువుకొనే విద్యార్థిని మీద యాసిడ్‌పోసి అందవికారం చేసిన సంఘటన ఈ మధ్యకాలంలో జరిగింది. వీటన్నింటినీ ఎదిరించేందుకు, స్త్రీ చైతన్యవంతురాలై సమాజంలోని దౌర్భాగ్యాన్ని అర్థం చేసుకొని. తాను స్థిరంగా నిలబడగలిగే అవకాశం ఇవ్వమని ఆర్థిస్తోంది. ఈ మధ్య యునిసిఫ్‌లోన ఒక నివేదిక చూచాను. దాని ప్రకారం ఏడాదికి ఆరులక్షల మంది మహిళలు చనిపోతున్నారు. సంవత్సరానికి 6 లక్షల మంది
5.00 మహిళలు వివిధ కారణాల వల్ల చనిపోతున్నారు. జబ్బుల వల్ల, రక్తహీనత వల్ల, సరైన
సా॥ వైద్యసదుపాయాలు లేక, పట్టించుకునేదిక్కులేక, ఆదాయ వనరులు లేక సంవత్సరానికి 6 లక్షల మంది మహిళలు చనిపోతూన్నరని యునిసెఫ్ లెక్కలు చెబుతున్నాయి. అదే విధంగా ప్రతి సందర్భంలోను స్త్రీ లవిషయంలో కొట్టవచ్చినట్లు కనిపంచేది అసమానత. ఆడవాళ్లు పోలీసు స్టేషనుకు, లాయర్ల వద్దకు. గ్రామ పెద్దల వద్దకు పోతే వారు చెప్పే గోడు పూర్తిగా వినడానికి ఎవరూ సిద్ధంగా వుండరు. స్త్రీ బయటకు వస్తే ఆమెకు ఎవరైనా దిక్కు వున్నారా అని అంటే ఎవరూ లేరు. స్త్రీలకు సంబంధించి కోర్టులలో అనేక కేసులు మూలుగుతున్నాయి. వాటిని పట్టించుకునే పరిస్థితి లేదు. సెపరేట్‌గా స్త్రీల కొరకు కోర్టులు ఏర్పాటు చేయాలని ప్రయత్నానికి అనేకసార్లు విన్నవించుకోవడం జరిగింది. కాని ప్రభుత్వం ఎంటువంటి చర్యా తీసుకోలేదు. ధనిక, పేద అంతరాలు పెరుగుతున్నాయి. పెరుగుతున్న ఆర్థిక అంతరాలు వీరిని మరింత కృంగదీస్తున్నాయి. పెరుగుతున్న ధరలు. నిరుద్యోగం. హింస, జనాభా అన్నీ ముందుగా స్త్రీలను వేధించి, యిబ్బందులలో పెట్టిన తర్వాతనే సమాజంలోకి వస్తున్నాయి. ఆర్థిక అసమానతలు తగ్గాలని మీ వైపునుంచి చెబుతున్నాం. అలాగే ఆస్తి హక్కు స్త్రీకి కూడా వర్తింపచేయాలి. స్త్రీని పుట్టనప్పడే గుర్తించాలి. 1983లో ఎన్.టి.రామారావు గారుచట్టాన్నిచేశారు. అది ఎక్కడి వరకూ వరిమితమైంది. కాని కేంద్రప్రభుత్వం యింతవరకూ పెండింగులో పెట్టింది. మనముఖ్యమంత్రిగారు స్టీరింగు కమిటీకి కన్వీనరుగా వున్నారు కాబట్టి వారైనా దీని ఆవశ్యకతను గుర్తింపజేయాలి. నేను ప్రత్యేకంగా చూసిన కొన్ని అంశాలను తమ ద్వారా ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. గ్రామీణ ప్రాంతాలలో స్త్రీలు అర్థిక యిబ్బందులకు యిబ్బడి ముబ్బడిగా గురవుతున్నారు. సరైన వైద్యం లేక, తమ బిడ్డలను చదివించుకోలేక, స్కూల్సులో టీచర్సు లేక నానా యిబ్బందులూ పడుతున్నారు. నాలుగు రోజులు తిండిలేకపోయినా బ్రతకవచ్చునేమో గాని త్రాగడానికి మంచినీళ్లు లేక మహిళలు ఆవస్థ పడుతున్నారు. పగలంతా చాకిరీ చేసి, సాయంత్రం అయ్యే సరికి దూరం నుంచి బిందెల తోటి, కుండల తోటి నీరు తేవడానికి ఓపిక తెచ్చుకోవాలి. బిడ్డలను బ్రతికించు కొవలంటే, అతిసారం, కలరా వంటి వ్యాధుల నుంచి వారిని రక్షించుకోవాలంటే, అవసరమైన నీరు తెచ్చుకోవాలంటే గ్రామాలలో మంచినీరు, లేక ఫ్లోరైడు ఎఫెక్టెడ్ నీళ్లతో కాళ్లు, నడుము వంగిపోయి యువతులు, ముసలివాళ్లు అవకరాలతో బిడ్డలు

ఈ విధంగా నానా అగచాట్లు పడుతోంది. సమాజపరంగా స్త్రీ సెకండరీగా చూడబడుతుంది. ఆర్థిక అసమానతల వల్ల సాంఘిక పరిస్థితులవల్ల స్త్రీ చిన్నచూపు చూడబడుతోంది. ఎన్ని ప్రభుత్వాలు మారినా స్త్రీ తలరాత మాత్రం మారడం లేదు. ఎవరూ ఈ విషయంలో ఆలోచించడం లేదు. మాటలు మాత్రం చెబుతూన్నారు. రికార్డుల్లో, వున్నాయి కాని ఆచరణ లేదు. వృద్ధాప్యం ఫించను, గర్భిణీ స్త్రీలకు, అలవెన్సు, వ్యవసాయం చేసే స్త్రీలకు మరిన్ని నిధులు మంజూరు చేయాలి. ఓపికగా వున్నపుడు పని చేయగలిగే స్త్రీలు వృద్ధాప్యం రాగానే పనిచేయలేనిస్థితిలో ఉంటున్నారు.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి :- అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ రాజ్యములో మహిళల హోదాను పెంచుటకును, మహిళల పట్ల జరుగుతున్న అనుచిత వ్యవహరణల గురించి పరిశీలించుటకును ఒక మహిళా కమీషన్‌ను ఏర్పాటు చేయుట కొరకును, అందుకు సంబంధించిన లేక వాటికి అనుషంగికమైన విషయములు కొరకును నిబంధనలు చేయుటకైన బిల్లును ప్రవేశపెట్టారు. మా పార్టీ తరపున మేము ఈ బిల్లును మనస్ఫూర్తిగా సమర్థించడం జరుగుతోంది. భారతి గారు చెప్పినట్లు తెలుగుదేశం వచ్చేక మన ఆంధ్రారాష్ట్రంలో మ హిళలకు సమాన హక్కులను కల్పించాలనిపెట్టినప్పటికీ, కేంద్రంలో మరి అవిధంగా చేయకపోవడం బాధాకరంగా వుంది ఇక రెండవది, మహిళలకు 33 శాతం రిజర్వేషను మనం అమలు చేస్తామంటున్నాం కాని కేంద్రంలో ఈ బిల్లు రావాల్సి వుంటుంది. యునైటెడ్ ఫ్రంటు స్టీరింగు కమిటికి కన్వీనరుగా వున్న మన ముఖ్యమంత్రి కేంద్రంలో ఈ బిల్లును తెచ్చేప్రయత్నం చేయడంలో ఎందుకు వెనుకంజ వేస్తున్నారు? మహిళల విషయంలో ఆర్థికసమానతలు తీసుకురావాల్సిన అవసరం వుంది మహిళలపై అత్యాచారాలు లేకుండా రక్షణ కల్పించాల్సిన బాధ్యత మనందరిపైన వుంది అశ్లీలత విషయానికొస్తే, బ్లూఫిల్మ్స్ సమజాంలో స్త్రీ తలెత్తుకోలేని పరిస్థితిలో, అవమానపరిచే స్థితిలో వుంటున్నాయి. వీటిని ఎంతవరకూ అరికట్టకలుగుతూన్నం. మహిళపై అత్యాచారాలను నిజంగా అరికట్టలేని నాడు సమానతను ఏ విధంగా తెస్తాము. కమీషను పెట్టేక మహిళలకు హక్కులను కల్పిస్తున్నామని వివరణ యివ్వడం జరిగింది. మరి చట్టబద్ధంగా నిర్వర్తించడానికి పూర్తి అధికారం వుంటుందా? పోలీసు స్టేషన్సులోను, జైళ్లలో మహిళా ఖైదీలకు, రక్షణ కరువైన మహిళలకు రక్షణ కల్పించాలి. ప్రభుత్వ సంస్థలతోబాటు, మహిళలకు సహకరిస్తున్న సంస్థలకు సహకారం అందించాలి. ఈ బిల్లును సమగ్రమైన పద్ధతిలో తీసుకురావడానికి మనం ప్రయత్నించాలి

5.10 సా॥ నిజంగా ఈ బిల్లు అసెంబ్లీలో ప్రవేశపెట్టింది 30 సెప్టెంబరు, 1996నాడు. అంటే, ఈవాట్లకి 6నెలలు అవుతుంది. గతంలో ఈ బిల్లును సెలక్ట్‌కమిటీకి పంపించినట్లుయితే బాగుండేది. మహిళా సంఘాలు, మహిళాభ్యుదయ సంఘాల యొక్క అభిప్రాయాలను తెలుసుకొనే అవకాశం వుండేది. ఇప్పటికైనా నేను కోరేది, అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేసి సెలక్ట్ కమిటీకి దీనిని పంపించి, మహిళాభ్యుదయ సంఘాల యొక్క సలహాలు వింటే బాగుంటుంది. అదరా బాదరాగా ఈ బిల్లును మనం ఎందుకు పాస్ చేసుకోవాలో నాకు అర్థం కావడం లేదు. ఏ పార్టీకి చెందినవారైనప్పటికి, ఇక్కడున్న మహిళలందరికి మాట్లాడే అవకాశం కల్పించండి. వారు మాట్లాడేందుకుమేము భంగం కలిగించబోము. ఇప్పుడు అధికారంలోవున్న పార్టీ సభ్యులు చిటికీ మాటికీ మేము 250 మంది మెంబర్స్‌ము వున్నామని చెబుతున్నారు. మీరు

మంత్రి పదవులలో 33 శాతంమేరకు ఇచ్చారా అని అడుగుతున్నాను. రిజర్వేషన్ ఎందుకు పాటించలేదని అడుగుతున్నాను. ఆదామాషా ప్రకారం మీరు పాటించాలని కోరుతున్నాను. గ్రామీణ స్థాయిలో సర్పంచులకు కాని, మండలా అధ్యక్షులకు గాని , సభ్యులకు కాని, ఎం.పి.టి.సి. జడ్.పి.టి.సి. అధ్యక్షులు. సభ్యులకు కాని ఈ దామాషాను పాటించాలి. రాబోయే రోజులలో కేంద్రంలో బిల్లు పాస్ అయినట్లయితే మేము అధికారంలోకి వస్తే తప్పకుండ ఎం.ఎల్.ఎ.లు. ఎం.పీ.ల సీటల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్‌ను కలిగిస్తాము.

(అధికార పక్ష సభ్యులచే అంతరాయం)

మా ఆల్ ఇండియా పార్టీ సమావేశంలో మేము ఒక రిజల్యూషన్‌ను పాస్ చేసుకున్నాము. భారతీయ జనతాపార్టీ కేంద్రంలో అధికారంలోకివస్తే తప్పకుండా మేము రిజర్వేషన్‌ను పాటిస్తాము.

శ్రీమతి కె. ప్రతిభా భారతి :- సర్, వీళ్లు 12 రోజులు కేంద్రంలో అధికారంలో వున్నపుడు సుష్మా స్వరాజ్ గారికి ఒక్కరికే మంత్రి పదవినిచ్చారు.

(అంతరాయం)

శ్రీ బద్దం బాలిరెడ్డి :- ఛెయిర్ పర్సన్ ఒకరితో మీరు కమిషన్‌ను ఏర్పాటు చేస్తున్నారు. మేము వ్యతిరేకించడంలేదు. బి.సి., ఎస్.సి., ఎస్.టి.లకు అవకాశం కల్పించారు. మైనారిటీ మెంబర్స్‌ను కూడా తీసుకోవడం సమంజసం. ఈ బిల్లును ప్రవేశపెట్టినవాడు. 1996-97కు రూ. 31.56 లక్షలు ఖర్చు పెడతామని పొందుపరిచారు. మహిళాభ్యుదయానికి మహిళలలో అసమానతలను తొలగించడానికి, వారికి ఆర్థికంగా బాగు చేయడానికి, సంక్షేమ కార్యక్రమం తీసుకోవడానికి ఈ కమిషన్ పగడ్బందిగా పనిచేయాలంటే కనీసం కోటి రూపాయలతో బిల్లును ప్రవేశపెట్టాలి. మహిళల పట్ల మీకు శ్రద్ధ వుందని ఎలా అనుకోవాలి? పేద చాలీచాలని బడ్జెట్ పెట్టుకుంటే ఎంతవరకూ మన ఆశయాన్ని సాధించగలుగుతాము. పేద ప్రజానీకానికి ఏమేరకు సహాయపడగల్గుతాము కనీసం కోటి రూపాయలైనా కేటాయించడం సమంజసం. ఈవాళ మహిళా సంక్షేమ కార్యక్రమాలకై బడ్జెట్‌లో కేటాయింపులు చాలా తగ్గుతున్నాయి. ఎస్.సి.కార్పొరేషను. బి.సి.కార్పొరేషన్‌కు, మైనారిటీ కార్పొరేషన్‌కు ఎన్.టి. కార్పొరేషన్‌కు ఎక్కువకేటాయింపులు చేయడంవల్ల అవి ఆర్థికంగా సహాయపడడానికి ముందుకు వస్తున్నాయి. కాని మహిళా కార్పొరేషన్‌కు ఎక్కువ కేటాయించేందుకు ముందుకు రావడంలేదు. కష్టించి పనిచేసుకుని బ్రతికే వారికి జీవనోపాధిని కల్పించేందుకు మహిళా కార్పొరేషను ఏమైతే వున్నాయో వాటికి డబ్బులు ఎక్కువ కేటాయించాలి. కనీసం రూ. 25.00 కోట్లు కేటాయిస్తే, మహిళాభ్యుదయం గురించి పాటుబడ్డ వారమవుతాము. ఈ కమీషన్‌కు ఇన్ని హక్కులూ, సర్వాధికారాలూ కల్పిస్తేనే ఈ బిల్లుకు సార్థకత వుంటుంది. లేకపోతే మా పార్టీ తరపున దీనిని సెలక్ట్ కమిటీకి పంపించి సమగ్రంగా చర్చించాలని కోరుతున్నాను.

శ్రీ మతి ఇ. సీతారామమ్మ (కూచినపూడి) :- అధ్యక్షా. ఆంధ్రప్రదేశ్ శాసన సభలో సెప్టెంబరు 30వ తేదీన 1996లో ఈ బిల్లును ప్రవేశపెట్టడం జరిగింది. ఈ దేశంలో ఎక్కడా ఏ రాష్ట్రంలోనూ లేని ఈ మహిళా కమీషన్ బిల్లులను మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుగారు ప్రవేశపెట్టడం జరిగిందని మీ ద్వారా విన్నవించుకుంటున్నాను. మహిళల

యొక్క సంక్షేమం కోసం, మహిళల సాంఘిక దురాచారాన్ని రూప మాపడానికి, మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు . హింసాకాండలు, దౌర్జన్యాలను అరికట్టడానికి ఈ మహిళా కమీషన్ ఏర్పాటు చేయబడిందని సభకు విన్నవించుకుంటున్నాను. ఎందుకంటే ఎన్నో చట్టాలుచేశారు. 1929లో శారదా బిల్లును బాల్య వివాహాలను రద్దు చేయడానికై పెట్టినప్పటికి, 1930 వరకూ ఈ బిల్లు ఇంప్లిమెంటు కాలేదు. ఈ రకంగా మహిళల సంక్షేమ కోసం. మహిళల రైట్స్ కోసం అనేక బిల్లులు చేశారు. అయినప్పటికి ఒక్క బిల్లు కూడా సక్రమంగా పనిచేయలేదని ఈ సభద్వారా విన్నవించుకుంటున్నాను. ఈ సందర్భంగా మహిళలు బాగోగులు చూసేందుకు కాని, మహిళా కమీషన్ నియమించడం జరిగింది. ఇందుకు కారణం మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారే ఎందుకంటే మనకు ఎన్ని బిల్లులు ఉన్నాయి. ఎన్ని చట్టాలు ఉన్నాయి అవి సక్రమంగా అమలు జరుగుతున్నాయా అని అడుగుతున్నాను. ముఖ్యంగా విడాకుల చట్టం. సమానహక్కులు వరకట్నం బిల్లు, జోగినులు, మేరేజి రైట్స్ - ఇవన్నీ వున్నాయి. 7 సంవత్సరాల తరువాత మహిళమీద అత్యాచారం జరిగినట్లయితే ఈ బాధ్యత ఎవరైతే మేరేజ్ చేసుకుంటారో వారి మీద పడుతుంది. మేరేజ్ లిమిట్స్ చట్టం కూడా పెట్టారు. ఇవన్నీ అమలు జరుగుతున్నాయా అని అడుగుతున్నాను. ఒక్కటి కూడా అమలు జరగడం లేదు. అందుచేత, ఈనాడు మహిళా కమీషన్ యొక్క ఉద్దేశ్యమిటంటే, ఎన్ని బిల్లులు పెట్టినా, చట్టాలు, వున్నా కూడా ఒక్కటి కూడా అమలు జరగడం లేదు. అందుకని ఈ రాష్ట్రముఖ్యమంత్రిగారు మహిళా సంక్షేమం కోసం. మహిళాభ్యుదయం కోసం. వారికి అనుకూలమైన రూపంలో తీసుకురావాలని తలచి. ప్రభుత్వం నుంచి వారికి కావలసిన అవసరాలు. రైట్సు గురించి మహిళా కమీషన్‌ను వేయడం జరిగింది. ఇందాక చిరంజీవి ప్రతిభా భారతిగారు ఛెయిర్ పర్సన్ విషయం గురించి చెప్పారు. మైనారిటీ విషయం కూడా చెప్పారు. అది కూడా నేను ప్రస్తావించబోను. కాని ఏమిటంటే, ఆరు మంది సభ్యులతో మహిళా కమీషన్ ఎందుకుండాలి? దానికి 11 మంది మెంబర్స్ కావాలి. జనాభాలో సగభాగమున్న మహిళలకు న్యాయం చేయాలంటే, ఐదారుగురు సభ్యులున్న కమీషన్ సరిపోదు. కనీసం 10,11 మంది వుండాలి. అప్పుడే సమానన్యాయంజరుగుతుంది. ఎక్కడా అత్యాచారం జరిగినా, హింసాకాండ జరిగిన వారిపై వెంటనే చర్య తీసుకోవలంటే 9 లేక 11మంది సభ్యులు వుండాలని కోరుతున్నాను.

6వ. 28పేజీలోని పరిచ్ఛేదంలో ప్రతి సభ్యురాలు 5 సంవత్సరాల పాటు పదవిలో వుంటారని చెప్పారు. కాలపరిమితి 5సం॥లు అక్కరలేదు. 3సం॥లు ఉన్నట్లయితే, ఈ 3ఏళ్ళలో మహిళలకు సక్రమముగా న్యాయం జరిగినట్లయితే తరువాత పెంచబచ్చును. కాబట్టి ఈమహిళా కమీషన్‌కు 5సం॥ల కాలపరిమితి అక్కరలేదని తెలియజేస్తున్నాను. తరువాత పరిచ్ఛేదము 7లో కోసం నాలుగున్నాలుంటే సరిపోతుందని చెప్పారు. ఇది చాలా తక్కువ. సగభాగంలో వుండే 5.20 మహిళలకు కోరం నలుగురా? ఇదెక్కడి న్యాయం కోరం చాలదు. 8 మంది కావాలి. సా॥ 15వ పరిచ్ఛేదములో 'బి'లో మహిళలకు సంబంధించిన శాసనములు అమలుకాని లేక తగినంత పటిష్టముగా అమలుజరగని ప్రాంతములను గుర్తించు ఉద్దేశముతో శాసనములు అమలును పరిశీలించుట. తీసుకొనవలసిన కార్యనిర్వాహక లేక శాసనాత్మక చర్యలను సిఫారసు చేయుట అని అన్నారు. మహిళల మీద అన్యాయం జరిగితే, ఈ శాసనం అమలుజరగని

సందర్భాల్లో ఆయా ప్రాంతాలలో అమలు జరపడానికి ఈ బిల్లును ప్రవేశపెట్టడం జరిగింది. ఈనాడు కూడా 15.16 సంవ్సరాల పిల్లలకు వివాహం చేస్తున్నారు. అలా జరగకూడదు. కాబట్టే ఈ బిల్లును ప్రవేశపెట్టడం జరిగింది. ఆ వయసులో ఆడపిల్లల మెదడు మెచ్యుర్ అయి ఉండదు. ఆ సమయంలోనే వివాహం చేస్తున్నారు. ఇక వారికి భవిష్యత్తు ఉండదు. వారి జీవితం నాశనమే.

(అంతరాయం)

15 నెంబరులో ఏ పరిచ్ఛేదములో ఏదయినా అనుచిత వ్యవహరణకు గురయినట్లయితే ఏదయినా మహిళనుండి ఫిర్యాదు అంటే ఆమె తల్లి, తండ్రి లేక సోదరుడు మహిళాసంస్థ నుండయినా ఫిర్యాదు అందిన మీదట అన్నారు. అది 4వ ఉపపరిచ్ఛేదములో వ్రాయడం జరిగింది. 4వ ఉపపరిచ్ఛేదము 3 క్రింద కమీషను సిఫారసు అందిన తేదీ నుండి రెండు మాసముల లోపల, ప్రభుత్వం దానిపై నిర్ణయము తీసుకొనవలెను అన్నారు. అసలు అత్యాచారము జరిగిన మహిళ మీద విచారణ జరపాలంటే ఎన్ని రోజులు కావాలి? రెండు నెలలు తరువాత ప్రభుత్వానికి పంపించడం, రెండు నెలల తరువాత కమీషన్ చేయడం అంటే ఏమిటి ఇది స్వయంప్రతిపత్తికలిగినది. ఈ కమీషన్‌కి రెండునెలలు అవసరం లేదు. 15 రోజులు చాలు. అత్యాచారం అయినతరువాత 15 రోజులకి చర్య తీసుకోవాలి. దానికి రెండు నెలలు అవసరం లేదు. 15 రోజులకే సరయిన రిజల్ట్ ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. 1996-97 ఈ కమీషన్ ఏర్పాటు చేయటానికి రు. 31.56 లక్షలు అని పొందుపరచారు. అసలు ఇది చాలా తక్కువ. రు. 31 లక్షలు ఏమిటి. దేశ జనాభాలో సగభాగం మహిళలు ఉన్న ఈసమయంలో ఈ కమీషన్‌కి రు.31లక్షలు చాలా తక్కువ. సిబ్బంది జీతభత్యాలకు ఇతరత్రా అన్నింటికి అంటే కమీషన్‌కు కావలసిన అదనపు ఖర్చులకు రు. 31 లక్షలు ఏమిటి? రు. 3కోట్లు కావలసిన అవసరం ఎంతయినా ఉందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. నారా చంద్రబాబునాయుడు ప్రభుత్వం మహిళలపై ఉన్న ఆదరాభిమానములకు, మహిళా హక్కులను పరిరక్షించడం కోసం ఈ కమీషన్ ఏర్పాటు చేసినందులకు మరొకసారి వారికి ధన్యవాదాలు తెలియజేస్తూ, ఈ అవకాశాన్ని ఇచ్చిన డిప్యూటీ.స్పీకర్‌గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ మహిళా కమీషన్ బిల్లును సెలెక్ట్ కమిటీకి రిఫర్ చేయవలసిన అవసరం లేదని అంటూ, దీనికి పూర్తిగా సమర్థిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

Miss. Della Godferey (Nominated Member):- Sir, I appreciate the Government for implementing the Bill on Women's Commission. I have noticed that there is no provision made for Minority representation. You all kmow that a minority is sent to interior parts of the state. We do need to have a representation from the Minorities in this Commission. Christain community is also a Minority Community. There are other Minority Communities also which are willing to come forward and help the Government to implement the scheme. We have the SIKR Minority. We have the Muslim Minority. We have

the Parsi Community. They in their own way can help the Government to implement whatever mentioned in this bill. We have many Voluntary Organisations which are willing to come forward to help the Government. But the Commission is oniy comprising of six member with one Chairman. This may not be sufficient for proper functioning of the Commission. I would suggest that more women should be made involved. We should encourage more women to come and take part an have an open inter-action to women issues and be able to allocate different areas where move women would come forward. Let us know what is happening so that we could in turnput it forward to the Goverrment. The empowerment of 33% for women is very welcome. We are as it is trying to get the seats allocated to the extent of 33% for women legislaters and partesipentation it is also a welcome proposition. This will improve women to be more inter-Acting is it other women since some women may not feel free to get their problems which they may face whether domestic problems or some other problems. By implementing this bill and recommending to the Central Government this will be a great impetus to the women to come forward. Since women are comprising of 50% population, this would be a step ahead. I would also make a reference particularly to page no. 10 which has monitoring the recrutitments. The women legislators who are taking the active part in seeing that this is implemented shall also have proper feedback from the Government. Sometimes, the Government is not able to get back from the departments. We should give them the deadline. This bill must be implemented and the women must begiven their required placements. The women must be given their require placements. I would also make a mention about the jails i.e., with referece to para(8) which has unfair practices, particularly, implementing part i.e., the physical and mental torture to women. Here, I would say that as the Commission is going to play an active role we should have regualr visits to women in jails and other women's home inculding mental homes for women. I feel that these are the most neglected areas and a particular interest should be taken for this. The most important request to you is that you should ensure the minority representation in the Commission. Further, the number on the Committee is required to be increased so that we can have effective implementation of the Commission. There is aslo a need to invite other women organisations to have more interaction with the Government to

see that these are implemented because many a time when we are invited to speak to other women organisations, there is a gap, there is a lacunae and we are not able to bring the same to the notice of the Government. I request you to taken an acitve decision on this. I once again request you to see that minorities are given equal representation on the Commission and that the voluntary organisations also are in some way brought into the main stream so that they would be able to help the Government and the Government would be able to take more assistance from them. Thank you.

5.30 సా॥ శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- అధ్యక్షా, ప్రభుత్వం మహిళల ఎడల ఒక ఆలోచనతో కమీషన్ వేయడానికి బిల్లు తేవడం జరిగింది. సంతోషం ఈ బిల్లులో చాలా సరిమితులు ఉనాయని తెలియజేస్తున్నాను. అందుకనే సెలెక్ట్ కమిటీకి పంపాల్సినదిగా మనవి చేస్తున్నాను దీని అధికారాలు పెంచితే బాగుంటుంది. మైనారిటీల నుంచి ఒకరిని, ఉమెన్స్ ఆర్గనైజేషన్ నుంచి ఒకరిని తీసికొని ఈ కమిషన్ సంఖ్య పెంచితే బాగుంటున్నది. మీరు ఇచ్చిన ఈ బిల్లుని చూస్తే స్వతహాగా ఏ అధికారం ఈ కమీషన్‌కి లేనట్లు కనిపిస్తోసంది. ఇది కేవలం ఒక సలహాసంఘంగానే ప్రభుత్వానికి ఇది ఉపయోగపడుతుంది. సలహా సంఘం గురంచి ఒక చట్టము కావాలా? అని ప్రశ్నిస్తున్నాను సెక్షన్ 15ని పరిశీలిస్తే "ఏదేనీ అనుచిత వ్యవహారం గురించి పరిశీలించి, దానిపై నిర్ణయం తీసికొనుట మరియు ఆ విషయమంలో తీసుకొనవసిన చర్యను ప్రభుత్వమునకు సిఫారసు చేయుట" అలాగే ప్రభుత్వానికి సలహా ఇచ్చుటఅన్నారు. అలాగే మహిళలకు స్థితిగతులను మెరుగుపరచు ఉద్దేశ్యముతో ప్రభుత్వము అవలంభించవలసిన మరియు అమలు చేయాల్సిన సంక్షేమ చర్యల గురించి ప్రభుత్వమునకు సిఫారసు చేయుట అన్నారు?? అలాగే "మహిళలకు సమాన అవకాశములను కలుగజేయుటకై ఒక సమగ్రమైన మరియు స్థిరమైన పథకము రూపొందించుట మరియు అట్టి పథకమునకు అమలు చేయుటకై కార్యక్రమమును రూపొందించి దానిని మార్పులతో గాని, మార్పులు లేకుండా గానీ ఆమోదించు నిమిత్తము ప్రభుత్వమును పంపుట, దానిని అమలు పరచుట అన్నారు.ఇలా ప్రతి దానికి సిఫారసులు చేయుట సలహాలు ఇచ్చుట అను దానికి ఒక చట్టము కావాలి? అని అడుగుతున్నాను. ఈరోజు మహిళల పట్ల అనుచిత వ్యవహారాలు జరుగుతున్నాయి. పేపర్లో రోజూ మనం చూస్తున్నాము. కిరోసిన్ పోసి తగుల పెట్టిన కేసులు. మందలు త్రాగించి చంపుతున్న కేసులు మనం చూస్తూనే ఉన్నాము. ఊరందరికి నేను లోకువ నాకు నా భార్య లోకువ అన్న పద్ధతిలో మన సామాజిక పద్ధతి ఉంది. దీనిని మనం పోగొట్టి మహిళలకు స్వాతంత్ర్యం తీసుకురావలన్నది మన ఉద్దేశ్యం. మహిళలు స్వతంత్రులు కావాలి. అసలు మహిళా కమీషన్‌కి స్వాతంత్ర్యం ఇవ్వలేని దశలో మనం ఉన్నాము. ఉమెన్ ప్రొటెక్షన్ సెల్ అనేది ఉంది. అది దీని ఆధ్వర్యములో పనిచేసి చట్టరీత్యా నేరాలపై కేసులు పెట్టి పద్ధతి ఎందుకు అమలు పరచకూడదో చెప్పాలి. ప్రభుత్వం ఆవిధంగా ఉన్నప్పుడు డైరెక్ట్ యాక్షన్ తీసుకోడానికి అభ్యంతరము ఏమిటి? ఉమెన్ ప్రొటెక్షన్ సెల్‌కి ఇచ్చిన దరఖాస్తులు కునికిపాట్లు పడుతున్నాయి. ఎక్కడివక్కడే పడిఉన్నాయి. నా దగ్గర ఇద్దరు వ్రాసిన లేఖలు ఉన్నాయి. ఒక రైతు బిడ్డని అన్యాయంగా కొ

చంపారు. వారు ఆ సెల్‌కి పిర్యాదు చేసినా చడీ చప్పుడు లేదు. పోలీసులకు కంప్లయింట్ ఇచ్చినా ఏమీ చేయలేదు. దీనిని పర్యవేక్షించే అధికారం లేకుండా ఎందుకు ఈ సంఘం అని అడుగుతున్నాను. ఈ సంఘం కేవం సిఫారస్సులు చేయడానికే ఉందనిపిస్తోంది. దీనికి కమీషనే ఎందుకు? మామూలు అడ్వయిజరీ బోర్డ్ పెట్టుకోవచ్చు కదా? చట్టబద్ధత అన్నప్పుడు ఒక స్ట్యాచురీ బాడీగా ఒక విధమైన అధికారములు గల సంస్థగా ఈ కమీషన్ ఉండాలే తప్ప కేవలం సిఫారసులు చేసే సంస్థగా ఉండడం ప్రయోజనం కాదని నా అభిప్రాయం. ఈ బిల్లుని చూసినట్లయితే " మహిళలకు సంబంధించి ఏదైనా విషయం పైన మరియు ముఖ్యముగా కాయకష్టము చేయుచున్న మహిళలు ఎదుర్కొను అనేక ఇబ్బందుల గురించి ప్రభుత్వమునకు నియత కాలిక నివేదికలు సంపుట" అన్నారు. మరి ప్రభుత్వం ఏమి చేస్తోందా ఎక్కడా చెప్పలేదు. పంపేవా ఇంకా ఎన్ని రోజులకు అంటే దాని పైన ఏమీ లేదు. అలాగే ప్రభుత్వం ఏదైనా చర్య తీసుకొంటే ఆ చర్య తీసుకొన్న రెండు మానములలోపు శాసనసభ సమావేశములైతే దానికి తెలియ చేస్తామంటే ఎట్లా? ఒక వేళతీసుకోక పోతే ఏమి అనేది లేదు. ఇటువంటి పద్ధతిలో ఈ బిల్లు ఉంటే దాని వల్ల పెద్దగా ప్రయోజనం ఉండదు. ఇలా ఈ బిల్లు ఉంటే మహిళలపై జరిగే అత్యాచారాలు, అన్యాయాలు, అసమానతలు ఎలా పోయతాయిన ప్రశ్నిస్తున్నాను. అందుకనే మేము ఈ బిల్లుని సెలక్ట్ కమిటీకి పంపిమని ప్రతిపాదించాము. ఈ అంశాలన్నిటినీ పరిశీలించడానికి అధికారులతో మనం చర్చిస్తే వివరణలు వస్తాయి. మంత్రిగారు ఏమి చెప్పలేరు. ఆది నాకు తెలును. గడచిన శాసనసభ అనుభవాలు దృష్టిలో పెట్టుకొని చెపుతాన్నాను. ఏ మంత్రి ఇక్కడ అమెండ్‌మెంట్స్‌కి ఒప్పుకోడు. దీంట్లో మార్పులు చేయాలంటే అధికారం కూడా కావాలి. వారు ఏ ఉద్దేశ్యంతో వ్రాశారో మంత్రిగారికి తెలియదు. నేను అంటే బాధ పడకూడదు. అందరు మంత్రుల పరిస్థితి అలాగే ఉంది. సెలక్ట్ కమిటీ ఎందుకు పెట్టమంటున్నానంటే అధికారులు, మంత్రులు, వ్యాయశాఖ వారు అందరు ఉండి చర్చించవచ్చు, అనుమానాలు నివృత్తి చేయడానికి, అవసరమైతే దీంట్లో ఏమైనా అంశాలు చేర్చడానికి అవకాశం ఉంటుంది. అప్పుడే ప్రయోజనకరంగా ఉంటుంది అవసరమైతే ఈ శాసనసభా సమావేశాలలోనే రెండు రోజులు కూర్చుని కూలంకుషముగా చర్చించేదుకే ఈ సెలక్ట్ కమిటీని కోరుతున్నాను. బిల్లుని వ్యతిరేకంగా తప్పపడదామన్న ఉద్దేశ్యం కాదు. ఈ బిల్లు కేవలం సిఫారసుల బిల్లు లాగానే ఉంది. ఇంతకు ముందు పీతారావమ్మగారు మాట్లాడుతూ ఇంత మంది మహిళల ఉంటే 30లక్షల రూపాయలే కేటాయించారని అన్నారు. ఆ 30 లక్షల రూపాలయలు ఆఫీస్‌కి మాత్రమే ఇచ్చారు. మరొకరికి కాదు. జీతాలకు వెలకు 3కోట్ల రూపాయలు ఇస్తే అది తనకు తానే బరువు అవుతుంది. అందుకని ఇది మహిళలకు సహాయం చేయడానికి కాదు.

ఈ కమీషన్‌లో 6 మెంబర్స్‌ని ఇచ్చారు. అందులో నలుగురు అంటే మూడింట రెండు వంతులు ఔతుంది. తక్కువ కాదు. కాని ఆరుగురి కంటే ఎక్కువ ఉంచండి. అవసరమైతే ఒక రిటైర్డ్ జడ్జీ లాంటి వారిని పెట్టి చట్ట రీత్యా చర్యలు తీసుకొనే అధికారాలు దీనికి ఇవ్వండి. చివ్వచిన్న కేసులపై వారే స్వయంగా శిక్షలు ఇచ్చేట్లు చేయండి మహిళా ప్రొటెక్షన్ సెల్ దీనికి అనుబంధంముగా ఉండేట్లు పెట్టండి. దీని యాక్టివిటీలను, కార్యకలాపాలను సమీక్ష చేసే విధంగా ఈ సంస్థకి అధికారములు ఇవ్వండి. అప్పుడే ఈ కమీషన్ ఏర్పాటు ప్రయోజనం

ఉంటుందని మనవి చేస్తున్నాను. దయచేసి మంత్రిగారు సెలక్ట్ కమిటీకి అంగీకరించండి. అంగీకరిస్తారని ఆశిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఆర్. చంద్రశేఖర్ రెడ్డి :- అధ్యక్షా.

శ్రీ మతి వై. సీతాదేవి :- అధ్యక్షా. మాకు అవకాశం ఇవ్వండి. మేము మాట్లాడతాము

5.40 పా॥ శ్రీ ఆర్. చంద్రశేఖర్ రెడ్డి :- అధ్యక్షా. ఒకవేళ ఒక్కరే మాట్లాడాలంటే నేను మాట్లాడను. మహిళలు మాట్లాడడం సమంజసంగా ఉంటుంది. నేను కూడా కొన్ని సూచనలు చేయాలన్న ఉద్దేశ్యంతో మాట్లాడడానికి లేచాను. సమయం పరిపోదంటే మేడమ్ శ్రీమతి వై.సీతాదేవి గార్కి అవకాశం ఇవ్వండి ఈ రోజు ప్రత్యేకించి మహిళల కోసం ప్రత్యేకించి ఈ చట్టాన్ని స్టేట్ లెవల్ కమిషనను ఏర్పాటు చేసింది. దీని సదుద్దేశాన్ని పరిగణించాము. దీనిని మేము మనస్ఫూర్తిగా బలపరుస్తున్నాము. అయితే ఇంతకు ముందు కూడా పలురకాల చట్టాలు. ఈ రాష్ట్రంలో. ఈ దేశంలో వున్నాయి. అయితే చట్టాల గూర్చి సరైన అవగాహన, విజ్ఞానం ప్రత్యేకించి మహిళలకు లేకుండానే వీటిని పాస్ చేయడం జరుగుతోంది. అందువల్ల అవి వారికి. అనుభంలోకి చాలా మటుకు రాలేదు. వీటి ఆధారంగా మహిళలు పైకి వచ్చిన దృష్టాంతాలు చాలా తక్కువగా వున్నాయి. ప్రత్యేకించి టి.డి.పి. అధికారంలోకి వచ్చిన తరువాత చాలా విప్లవాత్మక మార్పులు మహిళల పట్ల. వారి సంక్షేమం పట్ల. వారి అభ్యుదయంకోసం ప్రభుత్వం చేసింది. ఇలాగే మొట్టమొదటిసారిగా ఈ దేశంలోనే ప్రత్యేకించి మన రాష్ట్రంలో ఆస్తిలో మహిళలకు సమాన హక్కును కూడా ప్రభుత్వం కల్పిస్తూ చట్టం చేసింది. ఇలాంటి సంచలనాత్మక నిర్ణయాలు టి.డి.పి ప్రభుత్వం చేసిందని తెలియజేస్తున్నాను.

శ్రీ పి. రామస్వామి :- అధ్యక్షా, నా మాట వినండి

శ్రీ ఆర్. చంద్రశేఖర్ రెడ్డి :- అధ్యక్షా. రామస్వామిగారి ఆవేదన పట్ల నా సానుభూతిని తెలియజేస్తున్నాను. కాని నేను చెప్పేది వాస్తవం.

శ్రీ ఎన్. రామువ రెడ్డి :- అధ్యక్షా తమ ద్వారా నేను అడుగుతున్నాను. ఈ చట్టం చేసి 11 సంవత్సరాలు అయింది. ఇందులో ఎన్ని పేర్లు నమోదు అయినాయో ఎంతమందికి భాగాలు యిచ్చారన్నదానిని రెవిన్యూ అధికార్లు తెప్పించి చూపండి. హాతీకో బాందో భాసేకా ఔర్ దిఖాసేకా ఔర్ అన్న పరిస్థితి వుంది. అమలు మాత్రం లేదు.

శ్రీమతి కె. ప్రతిభా భారతి :- అధ్యక్షా, చట్టం తెచ్చాము. సద్వినియోగం చేసుకోవలసిందిగాను. ఉపయోగించుకోవలసిందిగానూ చెపుతాము. అయితే అర్హులు అయిన వారు చట్టాన్ని గూర్చి తెలుసుకుని ఆ ప్రకారం దానిని ఉపయోగించుకోవాలి. ఈ రోజు కమీషన్ వస్తుంది. దాని ముందుకు అన్యాయం జరిగిన వారు ఈ విధంగా జరిగిందని చెప్పుకోవాలి, అప్లికేషన్స్ పెట్టుకోవాలి. ఆ బాధ్యత మహిళలపై వుంది. అందువల్ల చట్టం తెచ్చారు. సక్రమంగా అమలు కాలేదంటే ఎలాగండీ? ఈ విషయాలను ప్రజలు తెలుసుకోవాలి. ఇంకా ఏమైనా తెలుసుకోవలసిని వుంటే అవసరం అయితే మంత్రిగారు చెపుతారు.

శ్రీ ఆర్. చంద్రశేఖర్ రెడ్డి :- పెద్దలు రాఘవ రెడ్డిగారు ఆవేశపడ్డారు. కానీ నేను ఈవిషయం గూర్చి ముందుగానే చెప్పాను. ఈ దేశంలో చాలా చట్టాలు, నిర్ణయాలు నిబంధనలూ ఎన్నో వచ్చాయి. కాని అవి క్రింది స్థాయివారికి పోవడం లేదు. ఎవరకోసం నిర్దేశించబడ్డాయో వారు ఈ విషయంలో అవగాహన చేసుకోవడం లేదు. కనుక వారికి అవగాహన తీసుకు వచ్చే బాధ్యత కూడా మన మీద వుంది. అందువల్ల దీనిపై విస్తృత చర్చలు జరగాలి. అప్పుడే యిది ప్రత్యేకంగా ప్రజానీకంలోకి పోతుంది. ఇక ఆస్తి హక్కు విషయంలో ఎన్ని కేసులు వున్నాయి. ఎంతమంది పేర్లు నమోదు అయ్యాయి ఉన్నవి, ఎంత మందికి ప్రయోజనం జరిగింది అన్నది మన దగ్గర ఫ్యాక్ట్ అండ్ ఫిగర్స్ వున్నాయి. In due course, definetly వాళ్లకు న్యాయం జరుగుతుందని తెలియజేస్తున్నాను. ఇటీవల మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుగారు మరొక విప్లవాత్మక నిర్ణయాన్ని చేపట్టారు. గర్ల్ చైల్ ప్రొటెక్షన్ పేరిట ఒక స్కీం పెట్టారు. అందుకోసం ప్రభుత్వం పరంగా కొంత డబ్బు కేటాయించారు. అయితే కొంతమంది అంటున్నారు పుట్టిన ప్రతి పిల్లకూ దీనిని అమలు చేస్తారాని. అలా ఎక్కడ సాధ్యమవుతుంది. ప్రత్యేకించి ఈ ప్రభుత్వానికి వాళ్ల పట్ల శ్రద్ధ, సానుభూతి వున్నాయని మేము చెపుతున్నాము. అందువల్ల ఈ పథకం పెట్టడం జరిగింది. అంతేతప్ప మొత్తం సమాజంలోని ఆడవారికి దీనిని యివ్వాలంటే ఎన్ని కోట్ల రూపాయలు అవసరం అవుతాయో ఆలోచించండి. అలాగే ఆర్.టి.సిలో కండక్టర్స్ పోస్టు ల విషయంలో పురుషులు మాత్రమే ఆ ఉద్యోగాన్ని చేయగలరు. స్త్రీలు ఆ పదవిని నిర్వహించలేరనే అపప్రద వుండేది. అయితే మా ప్రభుత్వం వచ్చిన తరువాత అవి పోస్టులలో స్త్రీలను నియమించడం జరిగింది. వారు తమ విధులను సక్రమంగా, సమర్థవంతంగా కూడా నిర్వహిస్తున్నారు. అలాగే మహిళా కానిస్టేబుల్స్‌ను కూడా ఈ ప్రభుత్వంలోనే ఎక్కువ మందిని నియమించడం జరిగింది. ఇలాంటి విప్లవాత్మకమైన నిర్ణయాలన్నింటినీ మా టి.డి.పి. ప్రభుత్వమే అధికారంలోకి వచ్చిన తరువాత చేసింది. అలాగే ఈరోజు ఈ కమీషను కూడా తీసుకురావడం జరిగింది. ఇందులో . the State level Commission deals with the issues effecting women, civil heritages and recommends policy changes and also for improving their social and economic status. అయితే ఈ సందర్భంగా దీనికి విస్తృతఅధికారాలు వుండాలి. అయితే ప్రత్యేకించి కోర్టులకు పోకుండా అటానమస్ బాడీ అని చెప్పారు. రూల్ 23లో ఈ విధంగా చెపుతున్నారు. అయితే ఇటువంటప్పుడు ప్రత్యేకించి లీగల్ ఎక్స్‌పర్ట్‌కును పర్మినెంట్ బేసిస్‌లో ఈ కమీషనుకు తీసుకోవలసిన అవసరం ఎంతైనా వుంది. ఎందుకంటే రూల్ 15 క్లాజు వన్ 4- ఎ,లో యిలా చెపుతున్నారు. The Director or any officer of the Commission authorised by the Commission in that behalf, prisons, police stations, lock -ups , sub-jails, rescue homes or other places of custody where women are kept as prisoners or other wise. కనుక అలాంటి పవర్స్ పెట్టినప్పుడు, కొన్ని సందర్భాలలో ఎటువంటి యిబ్బందులు లేకుండా వారికి సరైన సలహాలు, సూచనలను యిచ్చేందుకు ఎవరైనా లీగల్ ఎక్స్‌పర్ట్‌ను పర్మినెంట్ బేసిస్‌లో పెట్టవలసిందిగా సూచిస్తున్నాను . అలాగే ఇతర అంశాలలో ఈ చైర్ పర్సన్‌తో బాటు ఆరుగురికి మించి వుండరు అన్నారు. అయితే మైనారిటీ సభ్యులు కూడా వుండాల్సిందిగా వా అభిప్రాయం. మేడం ప్రతిభా భారతిగారు చెప్పినట్లు యిందులోమైనారిటీ

సభ్యురాలినికూడా ఇంక్లూడ్ చేయాలి. When we are giving representatiion to scheduled castes and scheduled tribes, difintely, there should be representation for minority women. తప్పకుండా మైనారిటీ సభ్యులుండాలని తమద్వారా నేను తెలియసేస్తున్నాను. అలాగే యింతకు ముందు మంత్రుల గూర్చి చెప్పాను. ఇక్కడ ఆరుగురు ప్యానల్ స్పీకర్స్ వుంటే అందులో ఇద్దరు మహిళలు మాత్రమే వున్నారు. అంటే 1/3 మాత్రమే వున్నారు. అలాగే ఈ బిల్లు పైనల్‌గా మహిళా ప్యానల్ స్పీకరుగారు పాస్ చేస్తే బాగుంటుందని కూడా తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి పై. సీతాదేవి :-అధ్యక్షా, నాకు అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు. మొట్టమొదటిసారిగా ఆంధ్రరాష్ట్రంలో ఈ మహిళా కమిషన్‌ను ఏర్పాటు చేస్తూ బిల్లు పెట్టడం జరుగుతుంది. అదేబిల్లు పెట్టారు. దీనిని మేము సంపూర్ణంగా సమర్థిస్తున్నాము. ఒకటి మనం గుర్తించవలసింది ఏమిటంటే స్వాతంత్ర్య పోరాటంలో కూడా సగ భాగం మహిళలే పోరాటం జరిపారు. అలాగే ఈరోజు మన రాజ్యాంగంలో, రాజ్యాంగం ప్రకారం ఈ రోజు సమానహక్కులు కలిగి వున్నామంటే అందుకు కారణం, శ్రీమతి సరోజినీనాయుడు, హంసామెహతా, రేణుకా రాయ్, దుర్గాబాయ్ దేశ్‌ముఖ్, బేగం అజాత్ రసూల్ వంటి మహిళల ఆశీర్వాదం మాత్రమే నని నేను ఖచ్చితంగా చెపుతున్నాను.

శ్రీ పి. రామస్వామి :- పురాణాలలో సత్యభామ కూడానండి.

శ్రీమతి పై. సీతాదేవి :- రామస్వామిగారు ఎవో చరిత్రలను గూర్చి చెప్పతున్నారు. నేను 1940 తరువాత పుట్టాను కనుక నాకు ఆ విషయాలు తెలియవు ఈ బిల్లులో స్పష్టంగా చెప్పారు. ఇది రెకమెండెడ్ బాడీగా మాత్రమే మిగులుతుందని అన్నారు. నాకు కూడా అదే అభిప్రాయం కలిగింది. కాకపోతే రెకమెండెడ్ బాడీ.... All recommendations should go before the State legislature. మేము గతంలో ఎన్నో రెకమెండేషన్స్ రెజిస్లేటర్స్ చేశాము. అయితే ప్రభుత్వం దానిని ఎంతవరకు అమలు చేసిందో అది ప్రశ్నార్థకంగా మిగిలిపొయింది. ఇందులో ముఖ్యంగా కొన్ని సూచనలు చేస్తున్నాను. ఇందులో కొన్ని క్లారిఫికేషన్స్ కూడా కావాల్సి వుంది. ఇంకో విషయం ఇక్కడ సభ్యులనుగానీ, ఛైర్‌పర్సన్‌ను గానీ అప్పాయింట్ చేశారు. వాళ్ల విధులను నిర్ణయించారు. కానీ వారికి కావలసిన రెమ్యునిరెషన్స్ గూర్చి, సైటస్ గూర్చి గానీ రూల్స్ ఫ్రైమ్ చేస్తారా? లేక అందుకోసం ప్రత్యేకంగా ఏమైనా ఏర్పాట్లు చెస్తారా? దానికి క్లారిఫికేషన్ కావాలి. మోహినీ గిరి క్యాబినెట్ ర్యాంకులో సెంచరీ వున్నారు.

ప్యానల్ స్పీకర్ శ్రీ మతి కె. ప్రతిభా భారతి అధ్యక్ష స్థానంలో వున్నారు దీనికి మరి క్లాజు 15, సబ్ క్లాజ్ 12లో కార్పస్ ఫండ్ అన్నారు. దీనికి వున్న పవర్స్ ఏమిటి? ఆ వచ్చిన ఫండ్ ఎలా కలెక్ట్ చేస్తారు. గతంలో మాకు డ్రైనేజ్ బిల్ ఒకటి పెట్టరు. దాంట్లో మేము కలెక్ట్ చేసిన అమౌంటును స్టేట్ పర్పస్‌కు వెళ్లేవి. కనుక ఈ కార్పొస్‌ఫండ్స్ ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నారు. అదుకోసం మేము ఎన్ని రోజులు బ్రతికుంటే అన్ని రోజులు రోజుకు రూపాయి చొప్పున యివ్వడానికి సిద్ధంగా వున్నాము. ఎందుకంటే ఎన్ని కేసులు అయితే వస్తాయో అన్ని కేసులకు లీగల్ మాటర్స్‌లో అడ్వయిజ్ యివ్వడానికి, కోర్టులలో పొరాడడానికి గాని డబ్బు

అవసరం అవుతుంది. ఆ డబ్బును పేద వ్యక్తి పెట్టుకోలేదు. కనుక కమీషను దానిని పెట్టుకోవలసిన అవసరం వుందని తెలియజెస్తున్నాను. అయితే దీని రూల్స్, పవర్స్ గూర్చి నాకు అనుమానం వుంది. ఇంకోటి ముస్లిం మైనారిటీకి సంబంధించిన సభ్యులకు చేర్చలేదు. వారిని కూడా చేర్చవచ్చుగా ఆ సభ్యులకు మైనారిటీలకు సంబంధించిన ఎట్రాసిటీల గూర్చి, మరి ఇలాంటి వాటి గురించి వారు కమిషను ముందుకు వచ్చే అవకాశం వుంటుంది. లేకపోతె that would be treated as personal law. అప్పుడే వాళ్లను పైకి తీసుకు రాగలుగుతామని తెలుపుతూన్నాను. అలాగే సెషనల్ కమీషను కోడిఫికేషను ఒకటి మొదలుపెట్టింది. దాని ప్రకారం మళ్ళీ వాళ్లు ఒక కొత్త చట్టాన్ని చెయ్యాలన్నదే వారి ఉద్దేశ్యం. అందుకోసం అందులో 5.50 నాలుగు భాగాలుగా వారు రచించడం జరిగింది. (1)లేడీస్ మీద అట్రాసిటిస్ జరిగినా నా॥ న్యాయ విచారణ పద్ధతి మార్చాలి. (2) క్రిమినల్ జస్టిస్ అడ్మినిస్ట్రేషన్ ఒకటి. (3) పనిష్మెంటు ప్రొటక్షన్ మొదలైనవి ఏ రకంగా చేశారో ఆ రకంగా ఒక చట్టాన్ని పుల్ సెట్లలోతేవాలి. వాళ్ళు చెయ్యబోతూవ్నారు దానిని కూడా మనం ఎదాపు చేయాలి. ఎదాపు చేసినప్పుడే స్వయం ప్రతిపత్తిగా ఉమెన్ ప్రొటక్షన్ సెల్ అనేక రకాలుగా పనిచేస్తుందని చెప్పి మాభావన స్టాట్యూటరీ పవర్సు ఇవ్వాలని కోరుకుంటున్నాము. ముఖ్యంగా ఐపిసి చట్టంలో కొన్ని మార్పులు తెవాలి.The need of the hour is to bring certain changes in certain sections of Indian Penal Code like section 262 of IPC, Section 292 of IPC, There is also a need to bring an amendment to the Section 144 of IPC in order to punish the culprits sercerely. and to maintain the law and order in the State. ప్రతి యాక్సులోనూ ఇంతవరకు కేసు రిజిస్టర్ కాలేదు కాని జరిగింది. ఐపిసి 294లో పనిష్మెంటు మూడు ఎలలు ఉంది. అది పెంచాలి. 292లో అశ్లీలత సాహిత్యం గురించి పనిషమెంటు ఉండదు వాళ్లకి బ్యాస్ అనేది ఉండదు అది కూడా మార్పు తీసుకురావాలి. 362లో పనిష్మెంటు లేదు. అది కూడా మార్పు తీసుకురావాలి ఇవి అన్నీ తీసుకొని వచ్చినట్లయితే మహిళా కమీషన్‌కు ఒక సమగ్రమైన రూపం వస్తుంది. ప్రొటక్షన్ సెల్‌ను పూర్తి పోలీసు డిపార్టుమెంటు నుంచి లేపేసి కమీషన్ క్రింద పెడితే స్వయం ప్రతిపత్తి తో పనిచేసే విధంగా ఏర్పాటు చేస్తే మహిళలను రక్షణ కలుగుతుంది. మహిళల హక్కులను పునర్దరించగలుగుతాము. మన రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా మహిళలకు ఆస్తి హక్కును కల్పించుకొన్నాము. చట్టాలు అన్నీ ఏర్పరుచుకొని మనం ముందజంలో ఉండగా అమలులో వెనుకబడిపోతున్నామని చెప్పి మీద్వారా మనవి చేస్తున్నాము ఈ కమీషన్‌కు ప్రత్యేకంగా స్వయంప్రతిపత్తి ఏర్పాటు చేయాలని చెప్పి మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. గోపాల్ (ఆచంట) :- అధ్యక్షా, సమాజంలో మహిళలు తరతరాలుగా అనగదొక్కబడుతున్నారు. పురుషునితో సమానంగా స్త్రీని చూడడం అనేటువంటిది ఈ బిల్లు విషయంలో మంచిగా ఉంటుందని మేము అభిప్రాయపడ్డాము. ఈ బిల్లులో సెక్షన్ 15 చూసినట్లయితే సలహాలు సూచించే విధంగా ఉంది తప్ప వాస్తవంగా మహిళల ఇబ్బందులు, అనేక రకాలుగా అన్యాయాలను ఎదుర్కొనే విధంగా ఈ బిల్లులో లేదు. మన రాష్ట్రంలో కాని దేశంలో కాని అనేక రకమైనటువంటి అకృత్యాలు మహిళలపై జరుగుతున్నాయి. ఈ బిల్లులో స్టాట్యూటరీ ప్రొవిజన్ పెట్టి దేసి ఒక మహిళా రిటైర్డ్ హైకోర్టు జడ్జిని అప్పాయింట్ చేసి

ప్రివిలెజ్ కమిటీకి ఏ విధంగా సమన్ చేస్తామో ఆ విధంగా ఈ మహిళా కమీషన్‌కు అధికారం ఇస్తే చాలా ఉపయోగం ఉంటుంది. ఈ స్ట్యాట్యుటరీ ప్రావిజన్ పెట్టకపోవడంవల్ల ఈ బిల్లు వల్ల ఉపయోగం లేదు. మహిళల కొరకు పరువు ప్రతిష్ట కావాలంటే ఖచ్చితంగా మహిళా రిటైర్డు హైకోర్టు జడ్జిని ఛెయిర్‌పెరసన్‌గా పెట్టి సమన్ చేసే విధంగా కొన్ని అధికారాలు కల్పించినట్లయితే ఈ బిల్లు వల్ల ఉపయోగం ఉంటుంది. ఈ బిల్లు నిస్సారమైన, అస్థిపరంజమైన. ఉపయోగం లేని బిల్లు. అయినా ఈ బిల్లును మేము సపోర్టు చేస్తున్నాము. 27వ తేదీ వరకు అసెంబ్లీ ఉన్నది కాబట్టి రెండురోజుల చాయిదా వేసి ఈ బిల్లును సెలక్టు కమిటీకి పంపించండి. స్ట్యాట్యుటరీ పవర్సు పెట్టి మహిళలకు ఉపయోగపడే విధంగా సమస్యలు తీర్చే విధంగా ఉండాలి. మహిళల సమస్యలు మీద అన్యాయాలను అరికట్టడానికి నిలదీయడానికి ఈ బిల్లు ఉపయోపడాలి. చంద్రబాబునాయుడు. ముఖ్యమంత్రిగారి అధ్వర్యంలో ఈ బిల్లు పెట్టామని చెప్పుకోవడానికి, డబ్బా కొట్టుకోడానికి ఉపయోగపడుతుంది. ఈ రాష్ట్రంలో ఇంకా అభివృద్ధి చేయలంటే ఈ బిల్లును సెలక్టు కమిటీకి పంపించండి. మా సలహాలు కూడా తీసుకోండి. క్లాజ్ 5 సబ్ క్లాజ్ 1లలో 6 బదులు 8 చేర్చామని ఎమెండుమెంటు కూడా ఇచ్చాము. క్లాస్ 16లో సబ్ క్లాస్ 1(ఎ)లో అన్‌పెయిడ్ ప్రాక్టీస్ బదులుగా ఎరాస్‌మెంట్ అని కూడా యాడ్ చేయమన్నాము. దానికి ప్రభుత్వానికి అభ్యంతరం ఉండదు. క్లాజ్ 19లో సబ్‌క్లాజ్‌లో1లో 3నెలలు బదులుగా రెండునెలలు అని చెప్పి ఎమెండుమెంటు ఇవ్వటం జరిగింది. ఈబిల్లును సపోర్ట చేస్తాము కాని ఈ బిల్లువల్ల ఉపయోగం లేదు. మహిళలకు అన్యాయం జరుగుతుంది అని చెప్పి సెలవు తీసుకొంటున్నాను.

శ్రీమతి ఎ. అన్నపూర్ణదేవి (ఆర్మూరు) :- అధ్యక్షా, మహిళా కమీషన్ బిల్లు మీద మాట్లాడడానికి కూడా కొట్లాడి మాట్లాడపించమంటే కూడా అవకాశం లేని పరిస్థితుల్లో మీరు అక్కడ కూర్చొన్నారుకాబట్టి నాకు అవకశం ఇచ్చినందుకు చాలా ధన్యవాదాలు. ఈ మహిళా కమీషన్ బిల్లు చాలా స్పష్టంగా లేదు. ఈ బిల్లు అధికారాలు ఏమిటి. చట్టరీత్యా దీంట్లో ఉన్నా దీనికి సంబంధించిన పరిధిలో చెప్పుకోతగ్గ పరిధిలో లేదు. దీనికి సమాధానం చెప్పవలసిన 6.00 అవసరం ఉందని నేను మంత్రిగారిని కోరుతున్నాను. మహిళలకు 30 శాత రిజర్వేషన్ సా॥ కల్పిస్తున్నారు. ఎన్నికలు వస్తున్నాయంటే ఈరోజు రాజకీయ పార్టీలుగాని, రాజకీయ నాయకులుగాని ఇంకా ఎన్నో సౌకర్యాలు మహిళలకు కల్పిస్తామని ఎన్నికల సభలలోమాట్లాడతారు, ఎవరైనా గాని. ఏ ప్రభుత్వమైనా గాని మహిళలకు చెబుతున్నది చాలామటుకు చేయలంలేదన్నది తెలిసిన విషయమే. మహిళలను చిన్నచూపు చూస్తున్నారని చెప్పటనికి ఇది చాలు. కమిటీలో మహిళలు ఉంటారని ఈ రోజుచెబుతున్నారు. మైనారిటీవారు కూడా ఉండవలసిందే. అప్పుడే దీనికి ఖచ్చితమైన రూపం ఏర్పడుతుంది. మహిళలపట్ల జరుగుతున్న అన్యాయాలు. అక్రమాలు అరికట్టటానికి ఈ కమీషన్ చట్టపరంగా పూర్తి అధికారాలతో ఖచ్చితంగా పనిచేస్తుందని నా అభిప్రాయం. నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

శ్రీమతి పడాల అరుణ :- అధ్యక్షా, మహిళా కమీషన్ బిల్లుపైన సుమారు 11 మంది మాట్లాడటం జరిగింది. చాలా డీప్‌గా గంటన్నర పైపు వరకు డిస్కషన్ జరిగింది. మీ అందరికీ నా హృదయపూర్వక ధన్యవాదములు. విలువైన సూచనలు, సలహాలు, అభిప్రాయాలు,

ఇచ్చినందుకు మీ ద్వారా గౌరవసభ్యులకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. ఏ ప్రభుత్వంలో కూడా ప్రవేశపెట్టని ఈ బిల్లును మొట్టమొదటిసారిగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుగారి చొరవ్యంలో అక్టోబర్ 30,1996న ప్రవేశపెట్టడం జరిగింది. మహిళలు అన్ని రంగాలలో వెనుకబడి వున్నారు. వారికి అన్యాయం జరుగుతోంది కాబట్టి వారికి న్యాయం చేయాలనే సదుద్దేశ్యంతోనే ఈ బిల్ ప్రవేశపెట్టడం జరిగింది. మన రాష్ట్రంలో మొట్టమొదటి సారిగా ఈబిలును ప్రవేశపెట్టాము. ఇంతకుముందు మూడురాష్ట్రాలలో, మహారాష్ట్ర, కేరళ, వెస్ట్ బెంగాల్‌లలో పెట్టడం జరిగింది. ఢిల్లీ టెరిటరీ లో కూడా ఇది పెట్టడం జరిగింది. మొట్టమొదటి సారిగా పెడుతున్నాము. కాబట్టే చాలామంది సభ్యులు సూచనలు ఇచ్చారు. రూల్స్ ఫ్రేమ్ చేసే సమయంలో సభ్యుల సూచనలు పరిగణలోకి తీసుకుంటాము. అధ్యక్షా, మహిళల కోసం పోరాడింది డాక్టర్ అంబెద్కర్‌గారు. ఆయన 'లా' మినిస్టర్‌గా ఉన్న రోజులలో ఎమండ్‌మెంట్ తెచ్చాడని అప్పుడు ఉన్న పార్లమెంట్‌లో చెబితే వీగిపోతుందన్నారు. కాని ఖచ్చితంగా వచ్చింది. మహిళలకు స్వయం ప్రతిపత్తి కల్పించడానికి, వారిని అన్ని రంగాలలో ముందుకు తీసుకుపోవటానికి సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా అన్ని రంగాలలో ముందుకు తీసుకుపోవటానికి ఈ బిల్లు ప్రవేశపెట్టడం జరిగింది. మహిళలపట్ల ఖచ్చితమైన వాటిగురించి రాష్ట్రప్రభుత్వమునకు ఈ కమీషన్ రిపోర్ట్ అందచేస్తుంది. 3 నెలలుకు ఒకసారి మీటింగ్ జరుపుకుంది. ఒక చైర్‌పెరసన్, 6గురు సభ్యులతో ఈ కమీషన్ ఏర్పడుతుంది. ఎస్.సి. బి.సి. స.మీలుకూడాసభ్యులుగా ఉంటారు మైనారిటీస్‌ను కూడా ఇన్‌క్లూడ్ చేయాలని గౌరవసభ్యులు చాలా మంది సలహా ఇచ్చారు. తప్పకుండా పరిశీలనలోకి తీసుకుని ఇన్‌క్లూడ్ చెస్తాము. ఈ కమీషన్ మహిళలకు సంబంధించి చాలా కార్యక్రమాలను చేస్తుంది. ప్రభుత్వ సర్వీసులు, కార్పొరేషన్‌ల నియామకాల విషయంలో మహిళలు ఉండేట్లుగా పర్యవేక్షణ చేయుట, మహిళలకు సంబంధించి శిక్షలు వేసిన జైళ్లు, మహిళల కొరకు ఏర్పాటు చేసిన సంస్థలనుండి ఫిర్యాదు అందిన వెంటనే వాటిని తనిఖీ చేయుట, మహిళల స్థితిగతులను మెరుగుపరచుట, చేపట్టాల్సినటువంటి చర్యలను సిఫారసు చేయుట, మహిళలకు సంబంధించి సామాజిక, ఆర్థిక విషయాలపై ప్రభుత్వమునకు ప్రతీ సంవత్సరం సలహాలనిచ్చుట, మహిళలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను పరిష్కరించుటకు కృషి చేయుట, మహిళల పట్ల నిష్పాయితీగా వ్యవహరించుటకు ఇది సలహాలు, సూచనలు అందజేస్తుంది. మహిళలనుండి ఫిర్యాదులు అందినట్లయితే, విచారణ జరిపి చర్య తీసుకొవడానికి కూడా అవకాశం ఉంటుంది. గౌరవసభ్యులు మాట్లాడుతూ మైనారిటీలను కమీషన్‌లో పెట్టమని కోరారు. దానికి నేను సభాముఖంగా అంగీకరిస్తున్నాను. అధ్యక్షా, అపిషియల్ ఎమెండ్‌మెంట్ పెట్టడం కూడా జరిగింది. బాలరెడ్డిగారు మాట్లాడుతూ ఒకసారి మీటింగ్ పెస్తే బాగుంటుందని అన్నారు. అందరూ కలిసి పరిశీలిస్తే బాగుంటుందని, అందరు సభ్యులతో మీటింగ్ చేయమని సభ్యులు సూచనలు చేశారు. లేడీ గవర్నర్ అధ్యక్షతన 1996 ఆగస్ట్‌లో స్టేట్‌ల వారి మీటింగ్ జరిగిందని తెలియజేస్తున్నాను. కనుక మరల దీనిని సెలక్ట్ కమిటీకి పంపటం అనేది అవసరంలేదని గౌరవసభ్యులకుమనవిచేస్తున్నాను. రాఘవరెడ్డిగారు చెప్పారు. ఎంక్వయిరీ చేసిన తరువాత పాస్ చేయమన్నారు. శాసనసభలో పెట్టిన తరువాత వెనక్కు వెళ్లిచేయడమంటే కష్టం. మన స్టేట్ గవర్నమెంటులో మహిళా కమీషన్‌కు ఉన్న

అధికారాలు ఎక్కడా లేవని, ఈవెన్ సెంట్రల్ మహిళా కమీషన్‌కుకూడా ఇటువంటి అధికారాలు లేవని తెలియచేస్తున్నాను. చంద్రశేఖరరెడ్డిగారు మాట్లాడుతూ లీగల్ ఎక్స్‌పర్ట్ కంపల్సరీ చేయాలని అన్నారు. తప్పకుండా రూల్స్‌లో ఫ్రేమ్ చేసి కంపల్సరిగా తీసుకుంటాము. ఎమెండ్‌మెంట్ చేయమంటున్నారు.ఎమండ్‌మెంట్ అవసరం లేదని అంటున్నాను. అలొరెడీ లీగల్ ఎపాయింట్‌మెంట్ బాడీలో కూడా డిస్కస్ చేయడం జరిగింది. గౌరవ సభ్యురాలు సీతాదేవి మాట్లాడుతూ స్టేటస్ ఆప్ చైర్‌పర్సన్, మెంబర్స్‌కు రూల్స్ ప్రిస్క్రిబ్ చేయాలని అన్నారు. రూల్స్ ఫ్రైమ్ చేసేటప్పుడు తప్పకుండా అన్ని రకాలుగా వస్తుందని తెలియచేస్తున్నాను. కార్పస్ ఫండ్ బిల్‌లోకూడా పెట్టటం జరిగింది. చర్చించిన తరువాత నిర్ణయం తీసుకుంటాము. గౌరవ పెద్దలు మాట్లాడుతూ 8మంది మెంబర్స్‌ను పెట్టాలని చెప్పారు. అంతమంది అవసరంలేదు. ఆరుగురు అయితే సరిపోతుందని అలొరెడీ కమిటీలో కూడా డిసైడ్ అయినది. 2 నెలల్లో కాకుండా 15 రోజులలో చేయాలని గౌరవసభ్యులు చెప్పారు. 15 రోజులల్లో కరెక్ట్ అయిన రిపోర్ట్ రాదు కాబట్టి, 2నెలల్లో కరెక్ట్ అయిన రిపోర్ట్ రావటానికి అవకాశం ఉంది కాబట్టి ఇది పెట్టడం జరిగింది. మీరు కూడా 5 సంవత్సరములు ఉండాలని చెప్పారు. బిల్‌లోకూడా 5 సంవత్సరములే ఉందని తెలియచేస్తున్నాను గౌరవసభ్యులు సుబ్బరాజుగారు మాట్లాడుతూ అనభ్య చిత్రాలు. అశ్లీల చిత్రాలు ఉన్నాయని, దాని మీద యాక్షన్ తీసుకోవాలని చెప్పారు. కమీషన్‌కు రిపోర్ట్ ఇచ్చినప్పుడు. కమీషన్ దృష్టిలోకి వచ్చినప్పుడు తప్పకుండా చర్యలు తీసుకుంటామని తెలియజెస్తున్నాను. భారతిగారు మాట్లాడుతూ మహిళలకు అన్ని రంగాలలో సంపూర్ణ అధికారాలు కావాలన్నారు తప్పకుండా పరిగణలోకి తీసుకుంటాము. చాలామంది నిధుల గురించి ఆందోళన వ్యక్తం చేశారు. కమిటీ ఫార్మషన్‌లో ప్రస్తుతం రూ. 31 లక్షలు ఇవ్వటం జరిగింది.

6.10 సా॥ ఈ కమీషన్ ప్రారంభమైన తరువాత తప్పకుండా బడ్జెట్ పెంచుతారని మీ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. మీరందరు సుమారు గంటన్నర సేపు డిస్కస్ చేశారు. దీనిని మనస్ఫూర్తిగా అందరూఏకగ్రీవంగా ఆమోదించాలని గౌరవ సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఎస్. రాఘవ రెడ్డి :- మంత్రిగారు మాట్లాడుతూ ఏదో మొదటి ప్రయత్నం కాబట్టి బాగుటుందని అంటున్నారు. నేను చేప్పేదేమంటే 'తినుకూడు మెతుకు మాత్రం ముట్టకు' అన్నట్టుంది. ఎందుకంటే ఈ కమీషన్ రికమెండ్ చేయడానికి తప్ప చేసేది ఏమీ లేదు. రికమెండ్ చేయడానికి చట్టం ఎందుకండీ? నేను నిర్దిష్టంగా చెప్పేది ఏమంటే వివిధ ప్రొటెక్షన్ సెల్‌ను ఈ కమీషన్‌కు అనుబంధం చేసి, దాని ద్వారా చట్టరీత్యా ఎప్పటికప్పుడు జరిగే నేరాలపై కేసులు పెట్టి విధంగా చేస్తే ఉపయోగంగా ఉంటుంది. అలాగే స్త్రీ సంక్షేమ శాఖ చేస్తున్న ఖర్చుల మీద పర్యవేక్షణ చేసే అధికారం ఈ కమీషన్‌కు ఉంటే ఉపయోగంగా ఉంటుంది. ఆ విధంగా కొన్ని అధికారాలైనా ఇవ్వకుండా ఏదో చట్టం చేశాం. ఒక కమీషన్ వేశామని అంటే ఏం బాగుంటుంది. నేను అన్న తరువాత మైనారిటీ వారిని తెస్తా ఒక అమెండ్‌మెంటు తెస్తామని అన్నారు. దానికి సంతోషం లేని ఈ మైనారిటీ మెంబర్ ఆరుగురిలో ఒకరని అంటున్నారు. మేము అడిగేది ఏడుగురివన్నా లేక తొమ్మండుగురో పెట్టమని, వివిధ ఆర్గనైజేషన్స్ ఉన్నాయి. వాటిలో నుండి ఒకరిని తీసుకోండి వారి అనుభవం కూడా ఉపయోగపడుతుందని చెప్పాము. ఈ పద్ధతి

చేయండి. ఎందుకంటే చట్టం చేస్తే అది కొందరికైనా ఉపయోగపడి, కొన్నింటినైనా ఆపగలిగేతే దానివల్ల సమాజానికి ప్రయోజనం. చట్టం చేసినట్లు చూడు, ఏమి జరగనట్లు చూడు అంటే దానివల్ల ఉపయోగలం లేదు. కాబట్టి దీనిని సెలెక్ట్ కమిటీకి పంపిస్తే అధికారాలు కూడా ఉంటారు కాబట్టి వారు వివరణలు ఇస్తారు కాబట్టి ఒకటి, రెండు సార్లు కూర్చొని ఈ సభలోనే ఒక గంటసేపటిలో బిల్లును పాస్ చేయవచ్చని చెప్పాము. దానికి తమరు అంగీకరించడం లేదు. ఇదే బాగుందని చెబుతున్నారు ఏం బాగుందో నాకు అర్థం కాలేదు. కేవలం రికమెండ్ చేయడానికే ఉంది. ఎవరైనా రికమెండ్ చేయవచ్చు. ఈ చట్టం లేకుండా కూడా రికమెండ్ చేయడానికి ప్రతివానికి కూడా హక్కు ఉంది. అందులో ఇది ఒకటి తప్ప.

సమన్స్ పంపి పిలవచ్చునట, సాక్ష్యం తీసుకోవచ్చునట- శిక్షించే అధికారం మాత్రం లేదు. ఆడవారికి కూడా మగవారితో సమానంగా హక్కులు కల్పిస్తూ మేం చట్టం చేశామని చెప్పుకోవడం తప్ప చట్టాన్ని అమలు చేయకపోతే ఎం.ఆర్.ఓను ఏం చేయాలో చెప్పడానికి అధికారం పెట్టుకోండి. అది కూడా లేదు. ఏం చేస్తారు? అన్ని అధికరాలున్న శాసనసభ హౌస్ కమిటీలను వేసి, రికమెండేషన్ చేస్తే , ఆ రికమెండేషన్లన్నీ అలమార్లలో మూల్గుతున్నాయి. అటువంటప్పుడు దీనికి ఏం దిక్కుంటుంది? దిక్కులేని పద్దతుల్లో ఉంటుంది కాబట్టి దీనికి ఏదైనా కొంత ప్రాణం కల్పించమని కోరుతున్నాము. లేకపోతే ఏమీ ఉపయోగం లేదు. దయచేసి అంగీకరించాలని మంత్రిగారిని కోరుతున్నాము.

శ్రీ పి.వెంకట్. విద్యాసాగర రావు :- అధ్యక్షా ఇంతవరకు ఈ అంశాన్ని సెలెక్ట్ కమిటీకి పంపాలని కోరడం జరిగింది. దీనిని మహిళలకు దాదాపు వ్యతిరేకంగా ప్రవేశపెట్టారని చెప్పదలచుకున్నాను. అంతేగాకుండా ఇంతవరకు ఉన్నటువంటి చట్టాలే అమలుకావడంలేదని అనుకుంటున్నప్పుడు దీనికి చట్టబద్దత లేనట్లు ప్రవేశపెట్టడం, అత్యవసరంగా ఈ బిల్లును పాస్ చేయాలనడంలో ఈ చట్టాన్ని తీసుకురావడం ద్వారా రాష్ట్రంలో ఉన్న మహిళల హక్కులను పరిరక్షించాలనే తొందరను మంత్రిగారు ప్రకటిస్తున్నారు శ్రీమతి ఈవూరి సీతారావమ్మగారు ప్రవేశపెట్టిన బిల్లును ఇప్పుడు ఆరుణమ్మగారు మంత్రి అయిన తరువాత చర్చకు వచ్చింది. ఇంతలోపల కొంపలేమీ మునగవు. ఇప్పటికే చాల ఆలస్యమైంది. ఈ బిల్లును చర్చించే ముందు జాతీయ మహిళా కమీషన్ ఏమైంది? అదేవిధంగా ఒరిస్సా గాని, కర్నాటక గాని, తమిళనాడు గాని, మహారాష్ట్ర గాని ఆయా రాష్ట్రాలలో ఉన్నటువంటి మహిళా కమీషన్లు ఏవిధంగా పని చేస్తున్నాయో గమనించాలి. ఒక్కమహారాష్ట్రలో తప్ప మిగతా రాష్ట్రాలలో చేసిన చట్టాలు ఘోరంగా విఫమయ్యామి. ఎందుకంటే కేంద్రంలో ఉన్న జాతీయ మహిళా కమిషన్ విషయం తీసుకుంటే ఆ కమిషన్ చైర్‌పర్సన్‌కు, ఒక మెంబర్‌కు జరుగుతున్న పోరాటం దేశవ్యాప్తంగా తెలిసిపోయింది. ఎందుకంటే ఎం.ఎల్.ఎ.గానో. ఎం.పి.గానో టికెట్లు దొరకని వారికి పునరావాసం కల్పించడానికి ఆ కమిషన్ పనిచేస్తున్నదే తప్ప వారు చేస్తున్నదేమీ లేదు. కాబట్టి జాతీయ మహిళా కమిషన్‌తో పాటు మిగతా రాష్ట్రాలలోని కమిషన్లు కూడా విఫలమయ్యాయి. ఒక్క మహారాష్ట్రలోని కమీషన్ మాత్రంవిజయవంతమైంది. అక్కడ మెయింటెన్స్ ఇవ్వకపోతే అక్కడి మహిళలకు ఇంటీరియలమెయింటెనెన్స్ ఇవ్వడానికి కూడా అధికారాలు సంతరించుకున్నది అక్కడి కమీషన్. 125 సి.ఆర్.పి.ఎస్.కు అమెండ్‌మెంట్ లేనప్పుడు కూడా ఇంటీరియం రిలీఫ్‌ను మంజూరు చేస్తున్నారు. ఆ విధంగా ఇంటీరియం రిలీఫ్ మంజూరు చేయడం కోసం మన

చట్టంలో ప్రావిజన్ లేదు. కాబట్టి మీరు ఒకసారి మహారాష్ట్రలో ఏవిధంగా పకడ్బందీగా అమలు చేస్తున్నారో చూడండి. రెండు మూడు రోజులు ఆగితే నష్టంలేదు. ఆ బిల్లును తెప్పించుకొని పరిశీలించండి. ఈ బిల్లులో సలహాలు తప్ప ఏమీలేవు. తెలుగు మహిళలు వస్తారంటే మాకేమీ అభ్యంతరం లేదు. చట్టబద్ధత కల్పించండి.

అధ్యక్షా, ఇందులో ఏమెన్ అనేదానికి డెఫినిషన్ ఉంది woman includes adolescent girl of female child అనిఉంది. తెలుగులో మహిళ అనే పద పరిధిలో యుక్తవయస్కురాలైన బాలిక లేక ఆడశిశువు అని ఉంది. ఆ డెఫినిషన్ ట్రాన్స్‌లేషన్‌లో క్లారిటీ ఏమిటో అర్థం కావడం లేదు. ఆడశిశువు అంటే ఎన్ని సంవత్సరాలు, ఏమిటి అనేది కన్‌ప్యూజన్‌గా ఉంది. మిగతా మెబర్స్ కానివ్వండి. వారి క్వాలిఫికేషన్స్ కానివ్వండి ఏవిధంగా సెలెక్ట్ చేయాలనేదానిలో స్పష్టత లేదు. ఏదో మహిళలకు సంబంధించి ఒక బిల్లును పెట్టాలనేది తప్ప మరొకటి కాదు రూల్ ఆఫ్ రిజర్వేషన్ గాని. డి.ఆర్.డి.ఎ.లాంటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పాన్సర్ చేస్తున్న ఆర్థిక సహాయ కార్యక్రమాలు కాని తీసుకొనడానికి మహారాష్ట్రలో అవకాశముంది. మన రాష్ట్రంలో అటువంటి అవకాశం లేదు. తమిళనాడులో కూడా కనీసం రెండు, మూడు అంశాలలోనైనా చట్టబద్ధంగా తీసుకునే అవకాశముంది. మిగతా రాష్ట్రాలలో చట్టబద్ధంగా లేకపోవడం వల్ల విఫలమయ్యాయి. మహారాష్ట్రలో చట్టబద్ధత ఉంది కాబట్టి అక్కడ అమలు జరుగుతున్నది. కాబట్టి ఆ బిల్లును తెప్పించుకొని చూడండి. ఇందులో కొన్ని అంశాలను సెలెక్ట్ కమిటీకి పంపించెట్లు, కొన్ని విషయాలను ఆదనంగా చేర్చడం చేస్తే చక్కటి చట్టాన్ని రూపొందించుకుంటే సార్థకమవుతుంది. కాబట్టి మీ ద్వారా మంత్రిగారికి మనవి చేసేదేమంటే సెలెక్ట్ కమిటీకి పంపించండి. ఉన్నది ఉన్నట్లుగా చేస్తే మాత్రం ఇది మహిళలకు వ్యతిరేకంగా ఉంటుంది.

శ్రీ ఎ.జె.వి. బుచ్చిమహేశ్వరరావు :- మేడం స్పీకర్, ఈరోజు స్త్రీలకు చక్కటి అవకాశాలను కల్పించడం కోసం మన ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని బిల్లుగా మంత్రిగారు ప్రవేశపెట్టినందుకు వారికి అభినందనలు తెలియజేస్తున్నాను. ఈ కమీషన్‌కు ముఖ్యంగా ఆర్థికపరమైన అధికారాలు లేవు కాబట్టి మన రాష్ట్రంలో డ్వాక్రా, మహిళా శక్తి గ్రూపులు చక్కగా పనిచేస్తాయి కాబట్టి మహిళలకు డి.ఆర్.డి.ఎ., యస్.సి.కార్పోరేషన్, బి.సి. కార్పోరేషన్‌ల ద్వారా ఇచ్చే సొమ్మును ఈ కమీషన్ పరిధిలోకి తీసుకువస్తే బాగుంటుందని మీద్వారా గౌరవ మంత్రిగారికి తెలియజేస్తున్నాను. ఎందుకంటే కోట్లాది రూపాయలను వారికి ఇస్తున్నాము. అవి చక్కగా పనిచేస్తున్నాయి కాబట్టి వారికిచ్చే ఆర్థిక సహాయ పధకాలను ఈ కమీషన్ ద్వారా చేయిస్తే ఈ కమీషన్‌కు ఆర్థిక పరిపుష్టి కలుగుతుందని మీద్వారా మంత్రివర్యులకు తెలియజేస్తున్నాను.

6-20 పాఃశ్రీమతి ఇ. సీతారామమ్మ :- అధ్యక్షా, ఈ కమిషన్‌యొక్క ముఖ్యోద్దేశం ఏమంటే, ఆడవారి పైన అత్యాచారాలు, హింసాకాండలు, అవ్యాయాలు జరిగినపుడు రెండు మాసాలలో రిపోర్టును ప్రభుత్వానికి పంపించి, తర్వాత నిర్ణయం తీసుకుంటామని చెప్పడం జరిగింది. ఈ విధంగా వుంటే, అత్యాచారం, అపచారం చేసిన వ్యక్తి ఈ రెండు మాసాలలో అర్ధదారిలో పోయే అవకాశం వుంది. దీనికి రెండు మాసాలు అవసరం లేదు. రెండు మాసాల

టైము యిచ్చినట్లయితే ఆమెకు అన్యాయం జరుగుతుందని మీ ద్వారా మంత్రిణీగార్కి తెలియజేస్తున్నాను.

శ్రీమతి పి. అరుణ :- అధ్యక్షా, ఈ బిల్లును సెలెక్టు కమిటీకి పంపాలని గౌరవసభ్యులు కోరడం జరిగింది. దీనిమీద యింతసేపు చర్చ జరిగింది. చర్చజరిగిన తరువాత సెలెక్ట్ కమిటీకి పంపవలసిన అవసరం లేదు.

ఈ స్టేట్ మహిళా కమిషన్ కేవలం అడ్వయిజరీ బోర్డుకాదు. దీనికి కూడా పవర్స్ ఉన్నాయి. ఈ కమిషన్ సిఫారసులు, అసెంబ్లీలో పెట్టిన తర్వాత, చర్చకు వచ్చిన తర్వాత దీనిమీద యాక్షన్ తీసుకుంటాం. అయితే కొన్ని విషయాలలో పరిశీలన చేయవలసి ఉంటుంది. ఈ కమిషన్ అషామాషీగా వుండదు. అన్ని రకాలుగా, యిండియిడ్యువల్‌గా కూడా పనిచేయడానికి దీనికి పవర్ వుంది. బాధలకు గురైన మహిళయొక్క కంప్లైంట్‌ను ఆమెకు సంబంధించిన ఎవరైనా కుటుంబ సభ్యులుగాని, తల్లిదండ్రులు గాని, అన్నదమ్ములుగాని తీసుకొనివచ్చి మాకు యిస్తే. దనాని మేము స్వీకరించి దానిమీద ఎంక్వైరీ చేసి రిపోర్టు తయారుచేసి శాసనసభలో పెట్టడానికి కూడా ఈ కమిషన్‌కు అధికారం వుంది అదేవిధంగా గౌరవ సభ్యులు విద్యాసాగర్‌రావుగారు చెప్పారు. ఆయన చెప్పిన సూచనలన్నింటిని రూల్స్‌లో ఫ్రేమ్ చేస్తామని మీ ద్వారా తెలియజేసుకుంటున్నాను.

శ్రీ ఎన్. రాఘవ రెడ్డి :- అధ్యక్షా. చట్టంలో లేనిది రూల్స్‌లో పెట్టకండి. చట్టంయొక్క మూల ఉద్దేశానికి విరుద్ధంగా రూల్స్‌ను పెట్టడానికి వీలులేదు. యిక్కడ ఒక సామెత ఉంది. 'మొదలే మొకరం కాకపోతే కొస ఎట్లా దూరం అవుతుంది'. కాబట్టి ఆ విధంగా చేయకండి.

శ్రీమతి పి. అరుణ :- గౌరవ సభ్యులు చెప్పినటువంటి సూచనలను పరిగణనలోకి తీసుకుంటాం అధ్యక్షా, మళ్లీ దీనిని సెలెక్ట్ కమిటీకి పంపవలసిన అవసరం లేదు. యిప్పటికే సుమారుగా 15 మంది సభ్యులు ప్రసంగించారు. ఈ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించవలసిందిగా కోరుతున్నాను. మహారాష్ట్ర మహిళా కమిషన్‌వలె ఈ కమిషన్‌ను కూడా పవర్స్ వున్నాయి. యిండివిడ్యువల్‌గా డెపిషన్ తీసుకొని రిపోర్టు యివ్వడానికి అవకాశం వుంటుంది. యిది సెలెక్టు కమిటీకి అక్కర్లేదని మనవి చేస్తూ. ఈ బిల్లును పాస్ చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్. రాఘవ రెడ్డి :- మైనారిటీ మెంబర్స్ వుండాలని అంగీకరించారు. అయితే సంఖ్యను మరో యిద్దరికి పెంచమంటున్నాం. యిబ్బంది ఏమిటి?

శ్రీమతి పి. అరుణ :- సభ్యులు సరిపోతారు అధ్యక్షా.

Sri B. Venkateswara Rao :- Madam Speaker, I beg to move :

"That the Andhra Pradesh Women's Commission Bill, 1996 be referred to a Select Committee.

Chairperson :- Motion moved. The question is:

"That the Andhra Pradesh Women's Commission Bill, 1996 be referred to a Select Committee.

(Pause)

The amendment was negatived.

Chairperson :- The question is:

"That the Andhra Pradesh Women's Commission Bill, 1996 be taken into consideration".

(Pause)

The Motion was adopted and the Bill was considered.

CLAUSES 2 TO 4

Chairperson :- There are no amendments to Clauses 2 to 4. The question is

"That the Clauses 2 to 4 do stand part of the Bill".

(Pause)

The motion was adopted and the Clauses 2 to 4 were added to the Bill.

CLAUSE 5

Smt P. Aruna (Hon'ble Minister for Women and Child Welfare): Madam Speaker, I beg to move :

"That in sub-clause (1) of Clause 5 for "one from the Backward Classes" substitute" one from the Backward Classes and one from the Minority Communities".

Chairperson :- Motion moved. The question is:

"That in sub-clause (1) of Clause 5 for "one from the Backward Classes" substitute"one from the Backward Classes and one from the Minority Communities".

(Pause)

The motion was adopted and the amendment was carried.

The question is:

That the Clause 5 as amended do stand part of the Bill.

Sri B. Venkateswara Rao :- Madam Speaker, I beg to move :

"That in sub-clause (1) of Clause 5 in line 6 for the word "Six" suostitiue 'Eight"

Chairperson :- Motion moved. The question is:

"That in sbu-clause (1) of Clause 5 in line 6 for the word "Six" substitute "Eight"

(Pause)

The amendment was negatived.

The motion was adopted and the Clause 5 as amended was added to the Bill.

CLAUSES 6 TO 15

Chairperson :- There are no amendments to Clauses 6 to 15.

The Question is:

"That the Clauses 6 to 15 do stand part of the Bill.

(Pause)

The motion was adopted and the Clauses 6 to 15 were added to the Bill.

CLAUSE 16

Sri B. Venkateswara Rao :- Madam speaker, I beg to move :

"That in sub-clause (1) (a) of Clause 16 after the words "any unfair practice or" in the third line add "harassment in any manner or"

ChairPerson :- Motion moved. The question is:

"That in sub-clause (1) (a) of Clause 16 after the words "any unfair practice or" in the third line add "harassment in any manner or"

(Pause)

The amendment was negatived.

Sri B. Venkateswara Rao :- Madam speaker, I beg to move :

"That in sub-clause (3) of Clause 16 after the words " unfair practic in the 8th line insert the words "or harassment in any manner"

ChairPerson :- Motion moved. The question is:

"That in sub-clause (3) of Clause 16 after the words "unfair practice in the 8th line insert the words 7th or "harassment in any manner or"

(Pause)

The amendment was negatived.

The motion was adopted and the Clasuse 16 was added to the Bill

CLAUSE 17

Sri B. Venkateswara Rao:- Madam Speaker, I beg to move

"That the sub-clause (3) of clause 17 be deleted".

Chairperson : - Motion moved. The question is:

"That the sub-clause (3) of Clause 17 be deleted".

(Pause)

The amendment was negatived.

The motion was adopted and the Clause 17 do stand part of the Bill

CLAUSE 18

Chairperson :- There is no amendment to the Clause 18.

The question is :

"That the Clause 18 do stand part of the Bill.

(Pause)

The motion was adopted and the Clause 18 was added to the Bill.

Clause 19

Sri. B. venkateswara Rao :- Madam Speaker, I beg to move

"That in sub-clause (1) of Clause 19 for the words "three months" substitute "two months".

Chairperson :- Motion moved. the question is :

"That in sub-clause (1) of Clause 19 for the words "three months" substitute "two months".

(Pause)

The amendment was negatived.

CLAUSES 20 TO 26

Chairperson :- There are no amendments to the Clauses 20 to 26.

The question is:

"That the Clauses 20 to 26 do stand part of the Bill.

(Pause)

The motion was adopted and the Clauses 20 to 26 were added to the Bill.

CLAUSE 1

Smt P. Aruna :- (Minister for women & Child Welfare)" Madam Speaker, I beg to move.

"That in sub-clause (1) of Clause 1 for "1996"substitute "1997".

Chairperson :- Motion moved. The question is :

"That in sub-clause (1) of Clause 1 for "1996" substitute "1997".

(Pause)

The motion was adopted and the amendment was carried.

Chaiperson :- The question is :

"That the Clause 1 as amended do stand part of the Bill".

(Pause)

The motion was adopted and the Clause 1 as amended was added to the Bill.

ENACTING FORMULA

Smt P. Aruna :- Madam Speaker, I beg to move:

"That in the Enacting Formula for "Forty-seventh year" substitute the words "Forty-eighth year".

Chairperson :- Motion moved. The question is :

"That in the Enacting formula for "Forty-Seventh year" substitute the words "Forty-eighth year"

(Pause)

The motion was adopted and the amended was carried .

Chairperson :- The question is :

"That the enacting formula as amended added to the bill.

(Pause)

The motion was adopted and the Enacting Formula as amended was added to the Bill.

LONG TITLE

Chairperson :- There is no amendment to the Long Title.

The question is :

"That the Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and the Long Title was added to the Bill.

Smt. P. Aruna :- Madam Speaker, I beg to move.

"That the Andhra Pradesh Women's Commission Bill, 1997" be passed.

Chairperson :- Motion moved. The question is:

"That the Andhra Pradesh Women's Commission Bill, 1997 be passed".

(Pause)

The motion was adopted and the Bill was passed.

1997-98 వ సంవత్సరమునకు బడ్జెట్ (ఆదాయ, వ్యయ పట్టిక) గ్రాంట్ల కొరకు అభ్యర్థన

6.30 శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- మేడమ్ చైర్మన్ ఇప్పటి అనేక డిమాండ్స్‌పై చర్చించాలంటే కష్టం. సా॥ అందువల్ల ఒక్క హోం డిపార్ట్‌మెంట్ డిమాండ్‌పైనే చర్చించేందుకు అవకాశం కల్పించండి.

చైర్ పర్సన్ :- మిగతా డిమాండ్స్‌పై కూడా చర్చించాలి.....

శ్రీ పి. చంద్రశేఖర్ (మహబూబ్‌నగర్) :- అధ్యక్షా, న్యాయశాఖా మాత్యులు, అంతరంగిక వ్యవహారాల శాఖామాత్యులు, ఆర్థిక శాఖామాత్యులు ప్రవేశపెట్టిన డిమాండ్స్‌పై

మాట్లాడదలచుకొన్నాను. న్యాయశాఖ విషయానికి వస్తే లా ఆఫీసర్స్‌ను అపాయింట్ చేస్తున్నాం. ఈ మధ్యన మనం పేపర్లలో చూస్తున్నాం.చాలాచోట్ల భూసేకరణలో కుంభకోణాలు జరిగిన విషయాలు తెలుస్తున్నాయి. ఇలాంటి వాటిని నివారించడానికి లా ఆఫీసర్స్ సక్రమంగా పనిచేసేట్టు చూడవలసిన అవసరం ఉంది. వివిధ కేసులలో ప్రభుత్వం తరపున వాదించడానికి గవర్నమెంట్ ప్లీడర్స్‌ను నియమిస్తున్నాం. ఎక్కైనా కేసు వేసినప్పుడు గవర్నమెంట్ తరపున వకాల్తా వేయడానికి ప్లీడర్స్‌ను పంపుతున్నాం కాని ఆ తరువాత కేసులు ఏమయ్యాయో తెలుసుకొనేందుకు మన దగ్గర తగిన వ్యవస్థ లేదు. అందువల్ల నేను మంత్రిగారికి మనవిచేసేది ఏమిటంటే ప్రతి కేసుకు సంబందించి సంబంధిత ప్లీడర్‌నుంచి పిరియాడికల్ రిపోర్ట్ తెప్పించుకొని ఏ కేసు ఏ దశలో ఉందో, ఏ కేసులో తీర్పు వచ్చిందో మొదలైన వివరీలన్నీ తెలుసుకొన్నట్లయితే ప్రభుత్వం వెంటనే స్పందించి అవసరమైన కేసులలో వెంటనే అప్పీలుకు వెళ్లడం వల్ల సమయం కలిసి వస్తుంది. డబ్బు కూడా ఆదా అవుతుందని మనవి చేస్తున్నాను. అయితే గవర్నమెంట్ ప్లీడర్స్‌ను ఈ విషయం గురించి అడిగితే వారు ఏమి చెపుతున్నారంటే మా దగ్గర అసిస్టెంట్ లేదు, స్టెనో లేదు, పి.ఎ.లేదు. ఏ డిపార్ట్‌మంట్‌కు సంబంధించిన కేసులు ఉన్నాయో ఆ డిపార్ట్‌మెంట్‌కు చెందిన అధికారులు సమాచారాన్ని తెలుసుకొనేందుకు రారు. ఫోన్ చేస్తే దొరకరు. మా దగ్గర అనేక డిపార్ట్‌మెంట్లకు సంబంధించిన కేసులు ఉంటాయి. ఇలాంటి పరిస్థితి వుంటే ఏవిధంగా చేయాలని అడుగుతారు. కాబట్టి వారికి క్లర్క్‌ను ఇవ్వండి. వారినుంచి ప్రతినెలా కేసులకు సంబంధించిన వివరాలు తెప్పించుకొనే ప్రయత్నం చేయండి. అలాగే హైకోర్టులోగాని, దిగువ కోర్టులలోగాని ఆపీసర్లను నియమిస్తున్నాం. వారికి సంబంధించి రోస్టర్ సిస్టమ్‌ను మెయింటెయిన్ చేసి అన్ని వర్గాలవారికి అవకాశం వచ్చేవిధంగా చూడాలని మనవి చేస్తున్నాను. ఇక పోలీస్ డిపార్ట్‌మెంట్ విషయానికివస్తే నేను ఇతర విషయాలగురించి చెప్పను కాని ట్రాఫిక్ వింగ్ గురించి మాత్రం చెప్పదలచుకొన్నాను. హైదరాబాద్ సిటీలో ట్రాఫిక్‌కు సంబంధించి ప్రజలపై రకరకాల ప్రయోగాలు చేస్తున్నారు. ఇలా ఎందుకు ప్రయోగాలు చేస్తున్నారో అర్థం కావడంలేదు. 15 రోజుల క్రింద న్యూ ఎం.ఎల్.ఏ. క్వార్టర్స్‌నుంచి వచ్చే వాహనాలను సి.సి.ఎస్.వద్దనుంచి బషీర్‌బాగ్‌వైపు మళ్లించేవారు. వారంరోజుల తరువాత చూస్తే అదిమారిపోయింది. సడన్‌గా మార్చి తిరిగి న్యూఎం.ఎల్.ఏ. క్వార్టర్స్‌నుంచి వచ్చే వాహనాలను నాంపల్లి వైపు వదలిపెడుతున్నారు. ఈ విధమైన ప్రయోగాలు చేస్తుండడం వల్ల వాహనాలు నడిపేవారికి కన్‌ఫ్యూజన్ ఏర్పడి యాక్సిడెంట్స్ జరిగే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. అదేవిధంగా వారంరోజుల క్రితం వరకు బషీర్‌బాగ్ చౌరస్తా వద్ద స్ట్రెయిట్ సిగ్నల్, రైట్ సిగ్నల్- రెండూ ఒకేసారి వేసి ట్రాఫిక్‌ను వదలిపెట్టేవారు. ఇప్పుడు అది మార్చి స్ట్రెయిట్ సిగ్నల్, రైట్ సిగ్నల్ సపరేట్‌గా స్టార్ట్ చేస్తున్నారు. ఈవిధంగా తరచుగా కొత్త కొత్త ప్రయోగాలు ఎందుకు చేస్తున్నారని అడుగుతున్నాను. ఈవిధంగా చేయడంవల్ల రెగ్యులర్‌గా తిరిగే డ్రైవర్లు వున్నవారికి పరవాలేదు కాని నాలా స్వంతంగా వాహనాలు నడిపేవారికి మహా ఇబ్బందిగా ఉంటున్నది. ఈరోజున మాకు రక్షణ కొరకు పోలీసులను ఇచ్చారు. అయితే ఈరోజున మేము ట్రాఫిక్ పోలీసుల బెదదనుంచి రక్షించుకొనేందుకు వారిని పెట్టుకొని తిరుగుతున్నాం. లేకుంటే కార్లో పోతుంటే "కార్ రోకో, తుమ్ కౌన్‌హై, కైసా

చలారై అని అడుగుతారు. కార్లోంచి కానిస్టేబుల్ దిగగానే ఓహో, ఇది ఎం.ఎల్.ఏ.గారి కారా, తప్పయినా ఫరవాలేదు అంటున్నారు. ఈవిధంగా మమ్మల్ని కన్ఫ్యూజ్‌చేసేవిధంగా ఎప్పటికప్పుడు పద్ధతులు మారుస్తుండడంవల్ల యాక్సిడెంట్స్ జరిగాయి. అవకాశాలు ఎర్పడుతున్నాయని మనవి చేస్తున్నాను. ఇక ఇంకొక విషయం ఏమిటంటే ఈరోజున చాలాచోట్ల ట్రాఫిక్ సిగ్నల్స్‌ను పట్టించుకోకుండా, ట్రాపిక్ రూల్స్‌ను వయలేట్ చేస్తూ వాహనాలు నడుపుతున్నారు. ట్రాఫిక్ రూల్స్‌ను వయిలేట్ చేసినవారికి 70 రూపాయల జరిమానా విధిస్తామంటున్నారు. అలాంటప్పుడు అందరిపట్లా సమానంగా వ్యవహరించండి. ఎం.ఎల్.ఏ.గాని, గెజిటెడ్ అధికారిగాని, పోలీస్ ఆఫీసర్‌గాని - ఎవరైనా సరే రూల్స్‌ను ఉల్లంఘించినట్లయితే శిక్షిస్తే ట్రాఫిక్ సెన్స్‌లో మార్పు వచ్చి ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఉంటుంది తప్ప మనవాళ్లు అయితే వదలిపెడతాం, వేరేవారు అయితే ఫైన్ వేస్తామంటే బాగుండదు. ఇతర దేశాల విషయం తీసుకొంటే ట్రాఫిక్ రూల్స్‌ను ఎవరు ఉల్లంఘించినా వాళ్లపై ఫైన్‌వేయడం జరుగుతుంది. అందువల్ల స్ట్రిక్ట్‌గా వుంటే కంట్రోల్ చేయకపోతే యాక్సిడెంట్స్ పెరిగిపోయే ప్రమాదం వుందని మనవి చేస్తున్నాను. యాక్సిడెంట్స్ వల్ల ఎన్నో మరణాలు సంభవిస్తున్నాయి. ఖచ్చితంగా అందరూ ట్రాఫిక్ రూల్స్‌ను పాటించాలి. లేకుంటే ట్రాఫిక్‌రూల్స్‌ను ఉల్లంఘించిన పెద్దవారిని వదలిపెడుతుంటే ప్రజలలో నిరసన వస్తుంది. ఇక్కడచూస్తే అసెంబ్లీ ప్రక్కనే ఉన్న డి.జి.పి. ఆఫీసులోనుంచి వచ్చే డి.జి.పి.గారి కారుగాని, ఇతర పోలీసు అధికార్ల వాహనాలుగాని రాంగ్‌రూట్‌లో ఐలండ్‌వరకు వచ్చి రవీంద్రభారతి వైపు వెళ్లిపోతున్నాయి. మీరే వయిలేట్ చేస్తే సామాన్య మానవుడు ఏమనుకొంటారని అడుగుతున్నాను. అందువల్ల ఆ రకంగా అపవాదులకు గురి కాకుండా అందరూ ట్రాఫిక్ రూల్స్‌ను పాటించాలని కోరుతున్నాను. ఇకపోతే ఇటీవలి కాలంలో చాలామంది పోలీసువారు రకరకాల ఆపదలకు గురిఅవుతున్నారు. ఆపదలకు గురైన వారి కుటుంబాలకు 2 లక్షలో, 3 లక్షలో ఇస్తున్నారు. అలాకాకుండా వారిని ఇన్సూరెన్స్ స్కీమ్ క్రిందికి తెచ్చినట్లయితే బాగుంటుంది. ఇన్సూరెన్స్ స్కీమ్ క్రింద సంవత్సరానికి 1500రూ.ల చొప్పున కట్టవచ్చు. ఇలా 1500రూ.ల చొప్పున కట్టండి ప్రతి ఉద్యోగికి 35ఏళ్ల సర్వీసు వుంటుంది. కాబట్టి సంవత్సరానికి రూ.ల చొప్పున 10 సంవత్సరాలు ప్రీమియంకట్టే స్కీమ్ పరిధిలోకి తెచ్చినట్లయితే వారి సర్వీసు కాలంలో మూడున్నర సార్లు 1500 చొప్పున మూడుసార్లకు మించి సుమారు 5వేల రూపాయలదాకా కట్టినట్లయితే 5 లక్షల రూపాయలు రావడానికి అవకాశం ఉంటుంది. దీనివల్ల ప్రభుత్వంపై చాలామటుకు భారం తగ్గిపోతుందని మనవి చేస్తున్నాను. ఎన్నోరోడ్డు ఏక్సిడెంట్లు జరుగుతున్నాయి.

6.40 304 సెక్షన్ క్రింద కేసులు బుక్‌చేసి డ్రైవర్లను మర్యాదగా వదిలిపెడుతున్నారు.

పా॥ ఎందుకు శిక్షపడడంలేదు? ఆ సెక్షన్‌లో ఫైన్‌గాని, కారాగారశిక్ష వుంది. చాలాకేసుల్లో కేవలం ఫైన్సుతో వెళ్లిపోతున్నారు. 304 సెక్షన్‌ను నాన్‌బెయిలబుల్ సెక్షన్‌గా మార్చాలి. కంపల్సరిగా శిక్షను పెట్టండి. మార్పు తీసుకురావాలి. 304 కింద్ప్రాణము పోతే జీవిత కారాగారశిక్షను వేయాలి. పనిష్మెంటు చాలా తక్కువగా వుంది. రెండు వేల ఫైన్, మూడుసంవత్సరాల ఇంప్రిజన్‌మెంటు వున్నది. కంపల్సరిగా ఇంప్రిజెన్‌మెంటు పెట్టాలి. అట్లా అయితే కొంతమంది జాగ్రత్తగా వుంటారు. 304 సెక్షన్‌ను నాన్‌బెయిలబుల్‌చేసి,

శిక్షాకాలాన్ని పెంచితే అప్పుడు డ్రైవర్లు చాలా జాగ్రత్తగా వుండాలని ప్రయత్నం చేస్తారు. అప్పుడు ఏక్సిడెంట్లు కూడా తగ్గుతాయి. మొన్ననే హైదరాబాద్‌లోమంత్రిగారు చెప్పారు. అబ్‌సేన్ ఏక్టింగ్ జరుగుతున్నదని, కేసులు పెడితే యిప్పుడున్నచట్టం ప్రకారం కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకుంటున్నారు. పాటలు పాడడం అనే ముసుగులో రకరకాల అబ్‌సేన్ ఏక్టింగు చేస్తున్నారు. దీని విషయంలో, యీసమావేశంలోనే ఒక కొత్తచట్టాన్ని తీసుకురావాలని, యీ సెక్షన్‌ను మార్చాలని కోరుతున్నాను.- బాంబే, మద్రాసు[illegible]లూరులో బాన్‌చేశారు. డాన్సులను మొత్తం బాన్ చేసే ప్రయత్నం చేయండి.· మన రాష్ట్రంలో మహిళలపై అన్యాయం జరుగుతున్నది. వారి గౌరవానికి భంగ కలుగకుండా చట్టంచేస్తే బాగుంటుంది. రకరకాల మ్యాగజైన్స్ - వారపత్రికలు తెలుగులో వస్తున్నాయి. అందులో చాలా అబ్‌సేన్స్‌తో వ్రాస్తున్నారు అటువంటి వాటిని బాన్ చేయాలి. అవి మీదృష్టికి రావడం లేదా? యీ మ్యాగజైన్స్ వల్ల యువకులు చెడిపోతున్నా. వారిని పట్టుకోండి. ఏవారపత్రికను చూసినా అబ్‌సేన్స్ ఉన్నాయి. వాటిని బాన్ చేసే ప్రయత్నం చేయండి? ఎడిటర్‌పై శిక్షవేయండి. కేసుపెట్టండి? ఆక్కడక్కడ సినిమా పోస్టర్లు కనిపిస్తే, సినిమా థియేటర్లపై దాడిచేయడం జరుగుతుంది. అలాగే, యీ మ్యాగజైన్సును బాన్‌చేసే ప్రయత్నం చేయండి. ఈ వార్తాపత్రికను చూడండి. సెపరేట్‌గా ఒక మంత్రిని దీనికి కేటాయించండి. రాబోయే కాలంలో యువకులు చెడిపోకుండా ఉండడానికి అవకాశం వుంటుంది. నేను కొన్నిటిని చెపుతున్నాను. ఫైనాన్స్ మినిస్టరుగారు నోటు చేసుకోవాలని కోరుతున్నాను. డిమాండ్ నెం.48ను పాస్ చేయబోతున్నాము. దీంట్లో రకరకాలుగా గవర్నమెంటు సర్వెంట్సుకు లోన్సు ఇస్తున్నారు. ఇళ్లు కట్టుకోవడానిక్ దీంట్లో ఇచ్చారు. ఎం.ఎల్.ఏలకు ఎంత ఇస్తున్నారు? దీంట్లో ఎవరికి ఎంత కేటాయించారో చెపుతాను. హౌసింగ్ అడ్వాన్సులకు లోన్సుకు ఆల్ ఇండియా సర్వీసెస్‌వారికి ఒకకోటి 50 లక్షలు కేటాయించారు. లోన్స్ ఇతర అధికారులకు 48 కోట్లు కేటాయించారు. పంచాయతీరాజ్ అదర్ ఇన్‌స్టిట్యూషన్స్‌కు లోన్సు రెండు కోట్ల 50 లక్షలు కేటాయించారు. కాని ఎం.ఎల్.ఏలకు ఏమీ లేదు. ఇంకా ఆఫీసర్లకు మోటారు కార్లు కొనడానికి 2 కోట్లు కేటాయించారు. లోన్సు మోటారు సైకిల్సుకు 3 కోట్లు కేటాయించారు. ఇక్కడ అసలు విషయం ఒకటివుంది. లోన్సు టు మినిష్టర్సు అండ్ స్పీకర్ ఎటసెట్రా - పర్చేజింగ్ ఆఫ్ మోటార్‌కార్సు 5 లక్షలు వున్నది. లోన్స్ లు ఎం.ఎల్.ఏ.కు మాత్రం మోటరుకార్లు పర్చేజ్ చేయడానికి 15 లక్షలు మాత్రమే కేటాయించారు. మినిష్టరుగారు మొన్న ఏమన్నారంటే, 250 మంది ఎం.ఎల్.ఏస్ తీసుకున్నారు. 50 మందికి ఇవ్వలేదు. 50 లక్షలు కేటాయించాలి. కాని దాంట్లో 10 లక్షలు కేటాయించారు. మూడు సంవత్సరాల కాలంలో వారికి 5· లక్షలు యిస్తామంటే, ఎలా? ఎం.ఎల్.ఏ. కాకున్నా తరువాత పారిపోయేవారు మాత్రంకాదు. యీ రాష్ట్రంలోనే, రాజకీయాల్లోనే వుండేవారు. మీరు ఏదైనా లోన్‌ఇస్తే ప్రాపర్టీని మార్చి గేజ్ చేసుకుంటారు.

మన రాష్ట్రంలో పరాయి రాష్ట్రం నుండి వచ్చిన ఆల్‌ఇండియా సర్వీసెస్ వారికి మాగ్జిమం సీలింగ్ రు.5 లక్షలు ఎడ్వాన్సు హౌసింగ్‌కు ఇస్తున్నారు. మన రాష్ట్రంలో వుండి, ఇక్కడే పెరిగి, ఇక్కడి ప్రజలతో మన్ననలు పొంది, రాష్ట్ర ప్రజలకు సేవచేస్తున్న వారికి రు.5

లక్షలు లోను యివ్వడం లేదు. ఎం.ఎల్.ఏ.లు లోనుగురించి బ్యాంకులను అడుగుతున్నాము. అన్యదా భావించకుండా ఎం.ఎల్.ఏ.లకు పారిపోకుండా జీవితమంతా యిక్కడే వుండేవారికి, రాజకీయాల్లో వుండేవారికి, ఉద్యోగులు ట్రాన్స్‌ఫర్ అయిపోవచ్చుగాని, వీరు ఎక్కడికి పోరు. వారిని నమ్మి ఎంఎల్ఏలకు కూడా 5 లక్షల రూపాయలు తక్కువ రేటు మీద ఇవ్వాలని కోరుతూ, యీ అవకాశం యిచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి :- అధ్యక్షా, 1997-98 బడ్జెట్‌లో హోంశాఖకు రు.59 కోట్ల 91 లక్షల 77 వేలు కేటాయించారు. హోంశాఖను ఎంత పటిష్టంగా వుంచాలో అంతపటిష్టంగా యి రాష్ట్ర ప్రభుత్వం యీ తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత వుంచడం లేదు. నిజంగా మనం చెప్పుకోవాలంటే, దేశాన్ని రక్షించేది సైనికులు. ఆదేరకంగా మన రాష్ట్రంలో శాంతి భద్రతలను కాపాడేది హోంశాఖ. మన రాష్ట్రాన్ని రక్షించాలంటే ప్రజలను రక్షించాలంటె పోలీస్‌కావాలె. కాబట్టి, ఇంత ప్రాముఖ్యత ఉన్న డిమాండ్‌కు హోంశాఖకు కేటాయింపు చాలా తక్కువగా వుందని తెలుపుతున్నాను. రాష్ట్రంలో శాంతిభద్రతలు తక్కువ అయ్యాయి. ఎందుకంటె ఆంధ్రరాష్ట్రంలో ముఖ్యంగా తెలంగాణా ప్రాంతం చూసినట్లయితే తీవ్రవాదులు, హింసాకాండలో రాష్ట్రంలో ఏరకంగా రోజూ ఎంతో మందిని పొట్టన పెట్టుకుంటున్నారు. చివరకు, పోలీసులను కూడా పొట్టన పెట్టుకుంటున్నారు. ఇలాంటి తీవ్రవాదులను అణచడానికి మీరు ఏమి చర్యతీసుకుంటున్నారంటే, అన్ని అఖిల పక్షాలతో చర్చించి తరువాతే మిగతా చర్యలు తీసుకుంటామని అనడం ఎంతవరకు సమంజసం? 1996 సంవత్సరంలో పీడమ్మ్య గ్రూపుక్రింద 165 హత్యలు జరిగాయి. ఇందులో 47 మంది పోలీసు సిబ్బంది కూడా వున్నారు. ఈ రకంగా హత్యలు కాక, ప్రతిరోజూ దహనకాండలు జరుగుతున్నాయి. ప్రతిరోజూ బాంబుపేళుల్లు, జరుగుతున్నాయి. యీ బాంబులను అరికట్టలేకపోయారు. శాంతి భద్రతలను అరికట్టలేకపోయారు. హింసాకాండను అరికట్టలేకపోయారు. ఇప్పటివరకు తెలంగాణా ప్రాంతంలో శాంతిభద్రతలు తక్కువ అయ్యాయి. తెలంగాణా ప్రాంతంలోని ఎం.ఎల్.ఏ.లు గన్‌మెన్ ఏలకుండా పోలేని పరిస్థితి ఏర్పడింది దౌర్భాగ్యం ఏర్పడింది. రోజు రోజుకూ దిగజారిపోతున్నది. ఒకరుకాదు, ఇద్దరు కాదు, నాలుగు గన్‌లు అయిదుగురు గన్‌మెలను యిచ్చి రక్షణ కల్పిస్తున్నారు. అది ఎన్ని రోజులు కల్పిస్తారు? ఇవాళ ఎం.ఎల్.ఏ.లకు, ప్రజాప్రతినిధులకు కల్పిస్తున్నారు. కాని, సామాన్యమానవులకు కల్పిస్తున్నారా? సంఘసేవకులకు కల్పిస్తున్నారా? విద్యార్థులకు కల్పిస్తున్నారా? రైతు కుటుంబాలను ఆదుకుంటున్నాయని అడుగుతున్నాను. పేదరికంలో వున్నవారికి కూడా ఆదుకోవాలి. వారిక రక్షణ కల్పించలేకపోతున్నారు. దీంట్లో ఇంటలిజెన్స్ పూర్తిగా ఫెయిల్ అవుతోంది. వీరు ఎక్కడ ఏమి చేస్తున్నది అనేది తెలుసుకోలేనప్పుడు పోలీసులు తమ ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని పని చేస్తున్నారు. వారికి ఏమాత్రం కూడా ఇంటలిజెన్స్ రిపోర్టు ఇవ్వడం లేకుండా వారిని దిగజార్చడం యీ రకంగా దారుణంగా, హత్యలు జరుగుతున్నాయి.

6.50 స్వైరవిహారం చేస్తున్నారు. యూనివర్సిటీ క్యాంపస్‌లో జరిగిన చంద్రారెడ్డి హత్య సా॥ విషయంలో మొదలే ఇంటిలిజెన్స్ డిపార్ట్‌మెంటుకు తెలిసింది. తెలిసినప్పటికీ అక్కడున్న పోలీసుకు రిపోర్టు ఇవ్వలేదు. రిపోర్టు ఇచ్చినా, అక్కడున్న సంపత్‌కుమార్‌రెడ్డి ఎ.బి.వి.పిని అణచడానికి ప్రయత్నం చేసినా చంద్రారెడ్డిని రక్షించలేకపోయాము. కాని గతంలో కూడా అదే యూనివర్సిటీలో అలాంటి ఉగ్రవాదులు, తీవ్రవాదులు పన్నిన పన్నాగాన్ని ఇంటిలిజెన్స్ రిపోర్టుద్వారా అక్కడున్న విద్యార్థి నాయకులను, ఎ.బి.వి.పి నాయకులను రక్షించగలిగాము. సంపత్‌కుమార్ రెడ్డి చేసిన మోసానికి ఈరోజుకూ చర్య తీసుకోలేదు. చంద్రారెడ్డిని పొట్టన పెట్టుకోవడమే కాకుండా హోంమంత్రిగారియొక్క భువనగిరి శాసనసభ నియోజక వర్గంలో కూడా రెండు రోజులకు ఒకసారి రాజకీయ నాయకులను కాని, కార్యకర్తలను కాని అక్కడున్నటువంటి సంఘ సేవకులనుకాని హత్యచేయడం జరుగుతోంది. ఈ రకంగా జరుగుతున్న దానిని హోం మినిస్టర్ గారు అరికట్టాలి. ఈ మధ్య కాలంలో చూశాము. ఎన్నడో 303 ఉన్న రైఫిల్‌ను, మారణాయుధాలను ఇజ్రాయిల్‌కు పోయి సబ్‌స్టిట్యూట్‌గా ఉన్న ఆయుధాలను కొనుక్కోవడానికి ఒక బృందం తీసుకువెళ్లడం జరిగింది. ఈ పోలీసులకు శిక్షణ ఏ రకంగా ఇస్తున్నారు. అన్నది మనం అర్థం చేసుకోవలసిన అవసరం ఉంది.

హైదరాబాద్ సిటీలో ఉన్న సిటీ గార్డ్ దళాన్ని, ఎలైడ్‌ఫోర్స్ అన్నది దొరగారు ప్రవేశపెట్టారు. 1993లో ఆనాడు కమీషనర్ అయిన హెచ్.జె.దొరగారు ఎలైడ్ ఫోర్స్ ఏర్పాటు చేస్తే ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత సిటీ గార్డ్ దళం ఈరోజు కనిపించడం లేదు. ఎందుకు తొలగించవలసి వచ్చింది. వీరికి ట్రైనింగ్ ఇచ్చారు. ఎంతో డబ్బు ఖర్చు పెట్టారు. ఆ రకంగా ప్రభుత్వం ఆరోజు ట్రైనింగ్‌కు డబ్బు ఖర్చుపెట్టిన దానికి ఏ రకంగా బాధ్యులు అన్నది అర్థం చేసుకోవలసిన అవసరం ఉంది. సిటీ గార్డ్ దళాన్ని మళ్లీ పునరుద్ధరించవలసిందిగా కోరుతున్నాను. దీనిని జులై 23న ప్రారంభించి సెప్టెంబర్ 19కి సమాప్తం చేశారు. ఇది నేషనల్ సెక్యూరిటీ ఫోర్స్‌గా పనిచేసే సిటీ గార్డ్‌దళం మనకు స్టేట్‌లెవల్లో పనిచేస్తున్నది. స్టేట్ లెవల్లో ఈనాడు ఇచ్చినప్పుడు గార్డుల దళాన్ని మరుగువరచడం మంచి పద్ధతి కాదు. 63 మందికి ట్రైనింగ్ ఇచ్చారు. రాష్ట్రంలో స్పెషల్ సెక్యూరిటీ పోర్స్ ఎంతయినా అవసరం ఉంది. ఇప్పటికైనా ఉపయోగించడానికి ప్రయత్నం చేయాలి.

ముఖ్యంగా ఆయుదాల యొక్క ముఠాలతో పోలీసులకు సంబంధాలు ఉన్నాయని నిజామాబాద్ జిల్లాను కేంద్రంగా చేసుకుని ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, బీహార్ రాష్ట్రాలలో కొనసాగుతున్న ఆక్రమ ఆయుధాల ద్వారా ఈ పోలీసులకు, ముఠాలకు సంబంధం ఉన్నదని బయటపడింది. పోలీసులే కంచే చేనుమేసినట్లు అయింది. పోలీసులు ఆయుధ ముఠాలతో చేతులు కలిపి మారణ హోమం సాగిస్తున్న వ్యవస్థలో ఏ మార్పు తీసుకు వచ్చారు? ఆటువంటి వారికి స్థానం ఏ రకంగా కల్పించారు? తొలగించడానికి తీసుకున్న చర్యలు ఏమిటి?

(మిస్టర్ డెప్యూటీ స్పీకర్ అధ్యక్షస్థానంలో ఉన్నారు)

ఐ.ఎస్.ఐ కుట్రదారులుగా ఉన్నవారు పాకిస్తాన్ ఏజంట్స్ హైదరాబాద్ సిటీలో స్వైరవిహారం చేసే యువ మోర్చా నాయకుడు నందరాజ్ గౌడ్‌ను, పాపయ్య గౌడ్‌ను పొట్టన

పెట్టకున్నారు. శ్రీనివాస్ యాదవ్‌ను పాట్టనబెట్టుకున్నారు. అనాడు అడిషనల్ కమీషనర్ అయిన కృష్ణప్రసాద్‌ను పాట్టన బెట్టకున్నారు. కానిస్టేబుల్ వెంకటేష్‌ను పాట్టనబెట్టుకున్నారు. పాకిస్థాన్ ఏజంట్స్ హైదరాబాద్‌లో స్థావరాన్ని ఏర్పాటు చేసుకుని కాల్చి చంపుతుంటే వారిలో హంతకుడిని కోర్టుకు హాజరు పరిస్తే సెక్యూరిటీ గార్డులు కోర్టునుంచి తప్పించడానికి ప్రయత్నం చేసి తప్పించారు. అతను పారిపోయాడు. పోలీసు వ్యవస్థ ఏరకంగా కాపాడకలుగుతుంది? వారి మీద మనకు విశ్వాసం ఎలా కలుగుతుంది? దేశవిద్రోహులు తప్పించుకోగలుగుతున్నారు. దేశ భక్తులను పాట్టనబెట్టుకుంటున్నారు. అలాంటి వ్యక్తులను కేవలం సస్పెండ్ చేసినంత మాత్రాన సరిపోతుందా? అలాంటివారిని డిస్మిస్ చేయాలి. అలాంటి వ్యక్తులను ప్రభుత్వం ఈరోజు వరకూ డిస్మిస్ చేయలేకపోయింది. ఈరోజుకు కూడా విదేశీశక్తులు. సంఘవిద్రోహులు దేశద్రోహులు పాత పట్టణంలో స్థావరం పెంచుకున్నారు. వారిని ఏరిపారేయడం లేదు. పాస్‌పోర్ట్ సమయం అయిపోయింది. విదేశీయులు ఎవరయితే ఉన్నారో వారిని కూడా తొలగించలేకపోతున్నాము. వారికి రేషన్‌కార్డులు కాని, ఉండడానికి అన్ని సౌకర్యాలు కాని కల్పించడం లేదు. ఆ రకంగా ఇతర రాష్ట్రాలలో ఈ యొక్క తీవ్రవాదుల గురించి చొరవ తీసుకుంటున్నారు. మన ఆంధ్ర రాష్ట్రంలో తీసుకోకపోవడం దౌర్భాగ్యం. దేశద్రోహులను తరిమికొట్టడానికి కఠినమైన చర్యలు తీసుకోవాలి. కఠినంగా అమలు పరచాలి. ఆఫీసర్సును కూడా ధైర్యసాహసాలు కలిగిన వారిని ఈ పనికి ఉపయోగించాలని కోరుతున్నాను.

ఆదే రకంగా మనకున్నటువంటి పోలీసు వ్యవస్థలో మార్పు తేవడానికి రీపారమ్స్ తీసుకు రావడానికి గతంలో కూడా రిటైర్డ్ అయిన రామచంద్రారెడ్డి గారు ఒక నివేదిక సమర్పించారు. రామచంద్రారెడ్డి గారు ఆనివేదిక సమర్పించిన తరువాత పోలీసు వ్యవస్థలో మార్పు తీసుకు రావడానికి, ఆయన చేసిన సూచనలను అమలు పరచడానికి ప్రయత్నం చేశారు. ఆయన రిటైర్ అయి 10,15 సంవత్సరాలు అవుతోంది. ఈరోజుకు ఆయన చేసిన సూచించిన విధానలను అవలంభించలేక పోయాము. నిజంగా చెప్పాలంటే పోలీసులు కూడా మనలాంటి వ్యక్తులే. పోలీసు వృత్తిలో చేరిన తరువాత మనకు దూరంగా ఉండాలని లేదు. వారు కూడా సమాజంలో, సంఘంలో బాగమే. వారు చేయవలసిన విధులలో ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారు. వారికి ఉన్నటువంటి డ్యూటీలో వారు ఎన్నో కష్టాలకు గురవుతున్నారు. వారికున్న ఇబ్బందులను తొలగించడానికి ప్రయత్నం చేయడం లేదు. వారి ప్రతిభను బట్టి, చేస్తున్న సేవలను బట్టి మనం వారికి నిజమైన సేవ, విద్యను బట్టి ఈనాడు వారిని ముందుకు తీసుకుపోవడం వల్ల వారికి ఆత్మస్థైర్యం కలుగుతుంది. ఎక్కడయినా కాల్పులు జరిగితే జుడిషియల్ ఎంక్వయిరీ వేయండి అంటున్నాము. అతనికి సంబంధం ఉన్నా లేకపోయినా సస్పెండ్ చేయడం లాంటి చర్యలు జరగడం వల్ల వారికి ఇబ్బందులు కలుగుతున్నాయి. ప్రజల మధ్యన ఉండి కొన్ని సందర్భాలలో పోలీస్‌స్టేషన్స్‌లో అటాక్‌చేస్తే అతని ఆత్మరక్షణ కొరకు ఒకరిని కాల్చేస్తే మనం ఒక వర్గాన్ని దృష్టిలో పెట్టుకుని, ఏ వర్గానికి కోపం వస్తుందని చర్య తీసుకుంటాము. మొగల్‌పురాలో అక్కడున్న ఆఫీసర్‌ని అనాడు సస్పెండ్ చేయడం జరిగింది. ఆది ఎంత వరకు సమంజసం? గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పటి

విషయాన్ని మీ దృష్టికి తెస్తున్నాను. ఒక డి.ఎస్.పిని ఒక కానిస్టేబుల్ కాల్చి చంపేస్తే మతి భ్రమించి ఆకలి బాధతో కాల్చి చంపేసాడని ముఖ్యమంత్రి చెన్నారెడ్డి గారు జవాబు చెప్పారు. ఆ రకంగా పోలీసు ఎవరయితే ఈనాడు తమ కర్తవ్యం కోసం పోరాటం సాగిస్తున్నారో అటువంటి వారినిక సంఘ విద్రోహులు కాల్చి చంపుతుంటే వారకి మనం ఇచ్చే సర్టిఫికేట్ ఇదా? అందుకోసం వారు ఆత్మస్థైర్యం కోల్పోతున్నారు. వ్యాస్ గారిని రక్షించుకోలేకపోయాము. ఆయన మరణానికి సంబండించిన ముఠాలొని వారు తిరుగుతున్నారు. ఇంటిలిజెన్స్ పూర్తిగా విపలం అయింది.

(బెల్)

వారిని అరికట్టవలసిన బాధ్యత ఉన్నదని మీ ద్వారా కోరుతున్నాను.

వికారాబాదులో జరిగిన సంఘటన మీ దృష్టికి తీసుకువస్తున్నాను. ఈ పోలీసులు ఏరకంగా పనిచేస్తున్నారన్నది. 13వ తేదీన 10.30 గంటలకు రంగారెడ్డిజిల్లా కార్యవర్గ సభ్యుడు తన పొలం నుంచి పంట కోసుకు వస్తున్న సమయంలో కొంతమంది ప్రీప్లాన్స్‌గా అతనిని హతమార్చడం జరిగింది. ఇలా అవుతుందని రెండు గంటల ముందే పోలీస్‌స్టేషన్‌లో చెబితే పోలిసులు రాకపోవడం వల్ల అతను హత్యకు గురయ్యాడు. అతనిని చంపుతున్నారని భార్య వస్తే ఆవిడ చావు బ్రతుకుల మధ్య గాంధీహాస్పిటల్‌లో ఉంది. వారి కుమారుడు కూడా గాయపడ్డాడు. ముగ్గురు గాయపడి ఒకరు చనిపోయిన తరువాత పోలీసులు అంత్యక్రియలుజరపడానికి మాత్రం వచ్చారు. కాని వారిని రక్షించలేకపోయారు. మధ్యరాత్రి 12 గంటలకు అతని కొడుకుని వెళ్లి పొలం డాక్యుమెంట్స్ తెమ్మంటున్నారు.కాని తండ్రి శవాన్ని పోస్టుమార్టం చేయడంకాని ఇంటికి పంపించడంకాని అక్కడున్న ఇన్స్పెక్టర్ చేయలేదు. మెదక్‌జిల్లాలో, కొత్తాపురం మండలంలో, గంగారం గ్రామంలో జరిగిన సంఘటన. దీని మీద ఏమీ మానవత్వం లేకుండా కేవలం ఆ డాక్యుమెంట్స్ ఇతర ప్రత్యర్థులకు అర్పించడానికి భూమి తగాదాలలో ఇన్స్పెక్టర్ జోక్యం చేసుకున్నాడు కాని రంగారెడ్డిని రక్షించలేదు.ఇలాంటి ఇన్స్పెక్టర్స్ 7.00 ఉంటే రక్షణ కల్పిస్తామా? ఆ రకంగా కుమ్మక్కయ్యి అతని కుమారుడు దా: గాయపడితే ఉదయం హోం మినిష్టర్‌గారికి మేము చెప్పాము. గాంధీనగర్‌లో జరిగిన ప్రతాప్ విషయం అతని మరణానికి కారకులు పోలీసులే. రూ.10వేలు ఇవ్వమని అంటే ఇవ్వలేని కారణంగా దొంగతనం కేసుపెట్టి ఆరకంగా చిత్రహింసలు చేశారు. 3.4 రోజుల తరువాత ఇంటికి వెళ్లి కిరోసిన్ పోసుకుని తగులబెట్టుకుని హాస్పిటల్‌లో చనిపోవడం జరిగింది. ఆ చనిపోయిన ప్రతాప్ హరిజనుడు, దళితుడు. అతనికి ఎక్స్‌గ్రేషియా ఇవ్వవలసిన అవసరం ఉన్నదా, లేదా? పోలీస్ లాకప్‌లో చనిపోయిన వ్యక్తికి లక్ష రూపాయలు ఇవ్వాలి. రు.10వేలు ఇస్తున్నారు. పోలీసులు తప్పుడు కేసులు పెడుతున్నారు. అతను 1985లో దొంగగా ఉండేవాడట. దొంగలు మారడానికి అవకాశం ఉన్నదా? లేదా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- అగ్రికల్చర్ డిమాండ్ కూడా ఉంది. ముగించండి.

శ్రీ ఇక్తం బాల్‌రెడ్డి :- మా పార్టీకి నేను ఒక్కడినే మాట్లాడుతున్నాను. సమయం ఇవ్వండి. జరిగిన సంఘటనలు చెబుతున్నాను. కారాగార శిక్షలలో మారుతున్నప్పటికీ కూడా

తప్పుడు కేసులు పెట్టి ఆ రకంగా నిందారోపణచేయడం ఎంతవరకు సమంజసం? ఇంతవరకూ అక్కడున్న డి.ఎస్.ఐని సస్పెండ్ చేయలేదు. ఇంకా పోలీసు కారకులు ఎవరున్నారో వారినందరిని సస్పెండ్ చేయలేదు. ఇంకా పోలీసు కారకులు ఎవరున్నారో వారినందరినీ సస్పెండ్‌చేయమంటే మీ వివరణలో ఇద్దరిని మాత్రం సస్పెండ్ చేశామన్నారు. ఇది మంచి పద్ధతి కాదు. నేరస్థులను నేరాలను అదుపు చేయడనికి ప్రస్తుతం ఉన్న విధానాలు లోపభూయిష్టంగా ఉన్నాయి. నేరస్థులను విచారించడానికి ప్రస్తుతం ఉన్న పద్ధతులు, నదుపాయాలు చాలా మేరకు థర్డ్ డిగ్రీ ఇంప్లిమెంట్ చేస్తున్నారు. కాబట్టి అటువంటి నేరాలను అదుపు చేయలేకపోతున్నారు. అరికట్టలేకపోతున్నారు.

ఒక విషయం - ఈ నేరాలు జరిగిన తరువాత ఎందుకు జరుగుతున్నాయి. అని విచారించడానికి మొదలే ఎందుకు జరుగుతున్నాయో ఆలోచించి నేరాలను అదుపు చేయడానికి తీసుకోవలసిన చర్యలు ఏమిటి అని పోలీసు డిపార్ట్ మెంటుకు శిక్షణ ఇవ్వవలసిన అవసరం ఉంది. అలాంటి శిక్షణ ఇవ్వకుండా థర్డ్ డిగ్రీ ఇంప్లిమెంట్ చేసే విధానం అనాడుబ్రిటిష్ గవర్నమెంట్ ఏరకంగా చిత్రహింసలు చేసిందో ఆ రకంగా ఈనాటికీ కొనసాగుతున్నాయి. ఇలా కొనసాగడానికి వీలు లేదు. స్వతంత్రం వచ్చి 50 సంవత్సరాలు అయినప్పటికి పాత పద్ధతిలోనే మనం పోతున్నాము. ఈ నేరాలను అదుపు చేయడానికి కొత్త పద్ధతులను తీసుకోవడం చాలా మంచిది.

జైలులో సంస్కరణల గురించి జస్టిస్ ముల్లా చేసిన సిఫార్సులున్నాయి. వీటిని అమలు పరిచినట్లయితే కొంతమేరకు జైలులో ఉన్న పరిస్థితులను మెరుగు పరచగలుగుతాము. వారికి ప్రేమ, అభిమానం పంచి ఇవ్వడానికి అవకాశం ఉంటుంది. అలాంటి జైలులో ఉన్న ఖైదీల గురించి మనం తీసుకోవలసిన చర్యలు చాలా ఉన్నాయి.

మనం ఖైదీలను ఇటీవల గుర్తించడం జరుగుతోంది. అప్పుడప్పుడు మనం చెబుతున్నాము. 10 సంవత్సరాలున్న ఖైదీలను స్వతంత్ర్యం వచ్చిందవో లేకపోతే గాంధీగారు పుట్టినరోజని, ఆంధ్రరాష్ట్ర అవతరణ సందర్భమని, రిపబ్లిక్ డే అని వారిని వదలిపెడుతున్నాము. ఆ పద్ధతులు అవలంభించాలని కోరుతున్నాను. ఎంతోమంది 10 సంవత్సరాలు దాటిన వారున్నారు. వాని గురించి ఏమాత్రం కూడా పట్టించుకోవడం లేదు. కాబట్టి ఖైదీలను ఆదుకోవలసిన అవసరం ఉంది.

అదేరకంగా హైదరాబాద్ సిటీలో 60,62 పోలీసు స్టేషన్లున్నాయి. ఇక్కడ 6 పాయింట్ ఫార్ములా అమలు పరుస్తున్నారా? ఇవ్వాళ ఎస్.ఐ నుంచి ఇన్స్పెక్టర్ నుంచి డి.ఎస్.పి వరకు ట్రిబ్యునల్ ఆర్డర్ వచ్చినా, కోర్టు స్టే ఉత్తర్వులు ఇచ్చినా ఎవరూ కూడా లెక్కచేయడం లేదు. ఇవ్వాళ ఏ ఆఫీసర్ వస్తే, ఏ ఐ.జి., డి.జి.పి వస్తే వారి ఇష్టానుసారంగా కొనసాగుతుంది. అయితే దానివి ట్రిబ్యునల్ ఆధారంగా నేను ఈ రకంగా చేసాను అన్న దానికి వ్యతిరేకంగా ఉన్నారని కొంతమంది పోలీస్ ఆఫీసర్స్ కోర్టుకు వెళుతున్నారు. కోర్టు ఉత్తర్వులు వచ్చేవరకు ఆగకుండా ప్రమోషన్స్ ఇచ్చారు. 7.3 నిష్పత్తిలో ప్రమోషన్స్ ఇవ్వాలని వచ్చింది. కాని అక్కడ తగాదా ఏమంటే 1983 బ్యాచ్‌కి సంబంధించి ఏస్.ఐ.లు వీరియొక్క రిక్రూట్‌మెంట్ విషయంలో అక్కడ ర్యాంక్ ప్రమోటర్‌గా ఉన్న వారికి మాకు హక్కుగా ప్రమోషన్స్ రావాలంటే 1983 బ్యాచ్‌కి

చెందినవారు మాకు ప్రమోషన్ రావాలంటూ పోరాటం చేస్తున్నారు. ట్రిబ్యునల్ ఆర్డర్ వచ్చింది. వీరేమో కోర్టుకు వెళ్లారు. పోలీసులలో వ్యత్యాసం లేకుండా మీరు 6పాయింట్ ఫార్ములా దృష్టిలో పెట్టుకుని ట్రిబ్యునల్ కోర్టులో సమన్వయ పరచి ఎవరికి అన్యాయం జరిగిందో వారికి మీరు ప్రమోషన్స్ ఇవ్వాలని కోరుతున్నాను. 350 ఎస్.ఐ ఖాళీలు ఉన్నట్లు పోలీస్ అధికారుల ద్వారా తెలుస్తున్నది. ఆ ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని కోరుతున్నాను. ఆ ఖాళీలను భర్తీచేస్తే పకడ్బందీగా ఈ శాంతి భద్రతలను కాపాడగలుగుతాము. అదేరకంగా హోంగార్డులకు ఇచ్చే డబ్బుకూడా చాలా తక్కువగా ఉంది. హోంగార్డులకు 31 రూపాయలు డైలీవేజ్, విధినిర్వహణ భత్యం 14 రూపాయలు మొత్తం 45 రూపాయలతో బ్రతకాలి. కూలి చేసుకునే లేబర్ రోజుకు రు.100 లు సంపాదించుకుంటూ 8,10 గంటలు పనిచేస్తుంటే వీరికి దినసరి వేతనం రు.51లు విధినిర్వహణ భత్యం రు.14లకు పెంచవలసిందిగా కోరుతున్నాను. కనీసం రు.2000లు వచ్చే పరిస్థితి కలుగుతుంది. కనుక హోంగార్డులకు జీతభత్యాలు పెంచాలని కోరుతున్నాను.

ఇప్పుడు మన 'మహిళా బిల్లు విషయంలో మహిళా కమీషనరేట్ విషయంలో మాట్లాడాము. మహిళా పోలీస్ స్టేషన్స్ చంద్రబాబు నాయుడు గారు తెచ్చారు. ఇప్పుడు మనకు 8 మాత్రమే ఉన్నాయి. ఈనాడు జిల్లాల్లో మహిళా పోలీస్‌స్టేషన్స్ ఏర్పాటు చేయాలని మీ ద్వారా కోరుతున్నాను. హైదరాబాదులో కంట్రోల్‌రూము ఉంది. చార్మినార్‌లో పోలీసు కంట్రోలు రూము కావాలంటే గత 5 సంవత్సరాలుగా మనం నిర్మాణం చేయలేకపోయాము. ఇక్కడ అసెంబ్లీ దగ్గర కంట్రోలు రూము పైనే ఆధారపడి ఉన్నాము. పాత పట్టణంలో 50 శాతం జనాభా ఉంది. పాత పట్టణంలో పోలీస్ కంట్రోల్‌రూము అవసరం. అక్కడ భూకబ్జాదారులను పట్టించుకోవడం లేదు. అదేరకంగా 199.1లో మత సంఘర్షణలు జరుగుతున్నప్పుడు కె.వి.రమణాచారి కమీషన్ నియమించడం జరిగింది. అతను ఇచ్చిన సూచనలు ఇంతవరకూ పాటించడం లేదు. ఎక్కడ అవసరం అయితే అక్కడ పోలీస్ స్టేషన్ కావాలి. మత సామరస్యాన్ని కాపాడాలని ఇచ్చిన సూచనలు పాటించడం లేదు. రమణాచారి ఏకసభ్య విచారణలో ఇచ్చిన సూచనలను పాటించాలని కోరుతున్నాను. అదేరకంగా పోలీసు కానిస్టేబుల్స్‌కు కాని, పోలీసు అధికారులకు కాని , ఐ.పి.ఎస్‌వారికి కాని గెస్ట్‌హౌస్ విషయం మాట్లాడం జరిగింది. ఆబిడ్స్ పోలీస్‌స్టేషన్ వెనుక గెస్ట్‌హౌస్ నిర్మాణం కొరకు గత ప్రభుత్వం 31/2సంవత్సరాల క్రితం శంకుస్థాపన చేసినప్పటికి ఇంతవరకూ నిర్మాణం జరగలేదు. గెస్ట్ హవుస్ తప్పకుండా నిర్మాణం చేయాలని కోరుతున్నాను. పోలీస్ కానిస్టేబుల్స్‌కు ఉన్న క్వార్టర్సు బహదూర్‌పురా, కుల్సుంపురాలో అధ్వాన్న పరిస్థితిలో ఉన్నాయి. పోలీస్ కానిస్టేబుల్స్‌కు కట్టేటువంటి క్వార్టర్సు కార్పొరేషన్‌కు హేండోవర్ చేయాలని కోరుతున్నాను. ఎప్పటికయినా మెయిన్‌టెనెన్స్ అవుతుంది. పోలీస్ డిపార్టుమెంటులో ఉన్న పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్‌కు అప్పజెప్పాలి. నానిరకమైన 7.10 పనులు చేస్తే అవినీతికి పాల్పడుతున్నారు. అదే రకంగా ట్రాన్స్‌పోర్ట్‌లో కూడా రా॥ అవినీతికి పాల్పడుతున్నారు. ఒక్కొక్క వాహనానికి రు.15,000 లు ఖర్చు పెడుతున్నారు. ఇవాళ 62 పోలీసు స్టేషన్‌లలో వున్న వాహనాలలో సగంవరకు ఇవాళ పాడయిపోయి ఐడిల్‌గా వున్నాయి. ఈ వాహనాల గురించి లక్షల. కోట్ల రూపాయల ఖర్చు పెడుతున్నారు. కాబట్టి ట్రాన్స్‌పోర్ట్‌ను పరిదిద్దవలసిన బాధ్యత ప్రభుత్వం పైన వున్నది. హౌసింగ్ కార్పొరేషన్ క్రింద

పోలీస్ కానిస్టేబుల్స్ అందరికి కూడా ఇళ్లు కట్టించాలి. అదే రకంగా మెయిన్‌టినెన్స్ గురించి కూడా కార్పొరేషన్‌కు హ్యాండోవర్ చేయాలి. ఈనాడు పోలీస్ చట్టాన్ని రీజన్ వారీగా చూసినట్లయితే తెలంగాణాకు ఒక చట్టం, ఆంధ్రాకు ఒక చట్టం, గిరిజనులకు ఒక చట్టం, రాయలసీమకు ఒక చట్టం వున్నది. ఇన్ని రకాల చట్టాలు వుంటే ఎలా? 50 సంవత్సరాలు అవుతున్నది. అందుచేత సమగ్రమైన చట్టం తీసుకురావడానికి అఖిలపక్ష సమావేశాలు జరిపి మరల ఒకసారి చట్టాన్ని అమలుపరుస్తారా? అందరు ఇచ్చిన సూచనల ప్రకారంగా చట్టానికి అమెండ్‌మెంట్ తీసుకువస్తారని ఆశిస్తూ ఈనాడు ఇచ్చిన అవకాశానికి ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎన్. జయరాజు :- అధ్యక్షా, 1997-98వ సంవత్సరపు ఫైర్ సర్వీస్ బడ్జెట్ మీద మాట్లాడే అవకాశం కలిగినందులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఫైర్ సర్వీసు శాఖ ముఖ్యమైనది. ప్రధానంగా మన ఆంధ్రదేశంలో వున్న ఒకసారి పరిశీలన చేసినట్లయితే 80 శాతం పల్లెటూర్లలో నివసిస్తున్నారు. పల్లెటూర్లలో నివసిస్తున్న వారిలో 80 శాతం మంది పూరి గుడిసెలలో నివసిస్తూ ఈనాటికి కూడా స్వాతంత్ర్యం వచ్చి దాదాపు 50 సంవత్సరములు పూర్తి అవుతున్నప్పటికి కూడా దారిద్ర్యరేఖకు దిగువనే బ్రతుకుతున్నారు. అలాగే పట్టణాలలో కూడా ఫుట్‌పాత్‌ల మీద చిన్న, చిన్న తాటాకు పాకలు వేసుకొని చాలామంది నివసిస్తున్నారు. 1997-98 వ సంవత్సరానికి 27 కోట్ల 63 లక్షల 91వేల రూపాయలతో బడ్జెట్ ప్రతిపాదనలు ఇచ్చారు. అయితే ఒకసారి దీని ప్రాధాన్యతను ఆలోచిస్తే ఈ ఎమౌంట్ చాలా తక్కువ. ఎందుచేతనంటే మన రాష్ట్రంలో అగ్ని ప్రమాదాలు ఎక్కువ. 1-4-96 నుంచి 31-12-96 వరకు గల కాలంలో, కేవలం తొమ్మిది నెలల కాలంలో అగ్నిమాపక శాఖవారు హాజరు అయిన ప్రమాదాలను పరిశీలన చేస్తే 9707 అగ్ని ప్రమాదాలకు హాజరు అయినట్లు మంత్రిగారు స్టేట్‌మెంట్ ఇచ్చారు. అంటే దీనిలో సుమారు 657.6 కోట్ల రూపాయల విలువైన ప్రజల ఆస్తిని కాపాడింది. అలాగే దాదాపు 168 మందిని రక్షించిందని మంత్రిగారు స్టేట్‌మెంట్‌లో తెలియజేయడం జరిగింది. దాదాపు 50 మంది మరణించారని అంటే దీని తాలూకు ప్రాధాన్యత ఏమిటనేది గమనంలోకి తీసుకోవాలని మంత్రిగారిని కోరుతున్నాను. 1956వ సంవత్సరం నాటికి మన రాష్ట్రంలో అగ్నిమాపక కేంద్రాలు 29 మాత్రమే వున్నాయి. అవి 1996వ సంవత్సరం డిసెంబర్ నాటికి 227 వరకు పెరుగుదల కన్పించిందని మంత్రిగారు తెలియజేశారు. ఎంత త్వరగా అగ్నిమాపక కేంద్రాలు పెరిగాయో అదే తరహాలో అగ్నిప్రమాదాలు కూడా సంభవిస్తున్నాయి. అయితేదానికి అత్యంత ప్రాధాన్యత యివ్వవలసిన అవసరం వున్నది. 294 శాసన సభ నియోజక వర్గాలకు గాను ప్రస్తుతం 177 అగ్నిమాపక కేంద్రాలను మంజూరు చేయడం జరిగింది. ఇంకా కొన్ని అగ్నిమాపక కేంద్రాలను మంజూరు చేయాలనే ఆలోచన వున్నదని తెలియజేశారు. ప్రతి నియోజక వర్గం ఒక్కంటికి కనీసం ఒక అగ్నిమాపక కేంద్రం మంజూరు చేయాలని విన్నవించుకొంటున్నాను. ఈమధ్యకాలంలో కూడా శ్రీకాకుళం జిల్లాలోని కోట బొమ్మాళి, అలాగే కరీంనగర్ జిల్లాలో మహాదేవపురము వీటికి రెండు అగ్నిమాపక కేంద్రాలు మంజూరు చేసినట్లుగా తెలియజేశారు. ముఖ్యంగా మా విజయనగరం జిల్లాలో ఎక్కువగా గిరిజనులు వుండే ప్రాంతం. ఎక్కువగా పల్లెటూర్లలో ఐలహీవ వర్గాలు, గిరిజనులు ఆర్థికశాతం పూరి గుడిసెలలో నివసిస్తున్నారు. పార్వతీపురంలో ప్రస్తుతం అగ్నిమాపక కేంద్రం వున్నది. దాదాపు కిలోమీటరు దూరము వున్న మా

ప్రాంతానికి అగ్నిమాపక కేంద్రం నుంచి వాహనం రావాలంటే చాలా కష్టంగా వున్నది. విజయనగరం జిల్లాలో అగ్ని ప్రమాదాలు ఎక్కువగా సంభవిస్తూ వున్నాయంటే దాదాపు నా నియోజకవర్గంలో కూడా ప్రమాదాలు ఎక్కువగానే సంభవిస్తాయనే విషయం మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను. గతంలో ముఖ్యమంత్రిగారు కూడా అగ్నిమాపకకేంద్రం వి.ఎల్.పురంలో ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. మంత్రిగారి దృష్టికి కూడా తేవడం జరిగింది. అది ఈ బడ్జెట్‌లో కూడా చేర్చి తప్పనిసరిగా మంజూరు చేయాలని మనవి చేస్తున్నాను. అయితే ఈ అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు ప్రధానంగా అగ్నిమాపక శాఖ తీసుకోవలసిన కొన్ని అంశాలను తెలియజేస్తున్నాను. మంటలను ఆర్పడమే ఆ సిబ్బంది యొక్క విధిగాకుండా అగ్నిప్రమాదాలు జరిగే ప్రాంతాలను సర్వేచేసి, అట్టి ప్రాంతాలలో అగ్ని ప్రమాదాలు జరుగకుండా అన్ని ఏర్పాట్లుచేయాలి. అలాగే సాంకేతిక సలహాలు కూడా యివ్వవలసిన అవసరం వున్నది. అయితే ఒక విషయం పరిశీలనకు తీసుకుంటే ఈనాడు అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు అగ్నిమాపక సిబ్బంది ఆయా ప్రాంతాలకు వెళ్లి ఆ మంటలను ఆర్పడం ప్రధాన విధిగా చేస్తున్నది తప్ప ముందు జాగ్రత్తలు తీసుకోవడం ఈ శాఖ చేపట్టడంలేదు. ప్రధానంగా పల్లెటూర్లలో అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు సాధారణంగా ఇప్పుడున్న నష్టపరిహారాన్ని ఒకసారి పరిశీలిస్తే, ప్రతి గ్రామంలో 10 ఇళ్లు లేక 15 ఇళ్లు కాలిపోయినప్పుడు రు.1000లు మాత్రమే ఆ బాధితుడికి సమాయంగా యివ్వడం జరుగుతున్నది. ఇప్పుడున్న పరిస్థితులలో ఆ రు.1000 ల నష్టపరిహారం అనేది కనీసం ఆ కుంటుంబీకుడు వంటపాత్రలు కొనుక్కోడానికి కూడా చాలవు. కాబట్టి దానిని రు.5000 ల వరకు పెంచాలని కోరుతున్నాను. అది మన కనీస ధర్మంగా భావించాలి. అలాగే ఇల్లు కాల్చిపోయిన బాధిత కుటుంబానికి ఇంటిని నిర్మించాలని కోరుతున్నాను. అగ్నిమాపక కేంద్రాలలో ఇంజన్లు ఎప్పుడో బ్రిటిష్ హయాంలో వున్నవో, లేకపోతే 20 లేక 30 సంవత్సరాల నాడు కొన్ని ఇంజన్లు మాత్రమే వాడడం జరుగుతున్నది. అవి ఒకసారి స్టార్ట్ అయితే ముందుకు వెళ్లి ఆగడం, మరల స్టార్ట్‌కాకపోవడం అనేది ఎక్కువగా సంభవిస్తున్నందున. ప్రమాదాలు సంభవించిన కొంచెము సేపటికి సిబ్బంది, మిషనరీతో వెళ్లి కాపాడడం జరుగుతున్నది. అయితే పిటీలో కొంతవరకు వీటిని ఆధునికీకరణ చేసి సరైన టైమ్‌లో వెళ్లడం జరుగుతున్నది. పల్లెటూర్లలో మాత్రం సమయానికి రావడం లేదు. బూడిద అయిన తరువాత మిషనరీ రావడం అనేది జరుగుతున్నది. అందుచేత వీటిని కూడా ఆధునీకీకరించాలని మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. అలాగే సిబ్బందికి కూడా పూర్తి శిక్షణ యిప్పించాలని కోరుతున్నాను. ప్రతిరోజు నిత్యం ఇంజను దగ్గర అలాకాచుకొని కూర్చోవడం తప్ప, సకాలంలో ప్రమాదం సంభవించినప్పుడు సమర్థవంతంగా దానిని ఎదుర్కోవడంలో కొంత నైపుణ్యం తక్కువగా వున్నందున వారికి శిక్షణ ఇప్పించి సమర్థవంతంగా ప్రమాదాలను ఎదుర్కోడానికి తగిన చర్యలు తీసుకోవాలి. ఈ అగ్ని మాపక శాఖలో తూర్పు ప్రాంతం విశాఖపట్టణ, దక్షిణ ప్రాంతం అనంతపురం సెంట్రల్ రీజియన్ హైదరాబాద్ ఈ మూడు రీజియన్‌లుగా విభజించి అగ్నిమాపక కేంద్రాలు ఇంకా పురోభివృద్ధికి వివిధ చర్యలు తీసుకోవాలని మంత్రిగారిని కోరుతున్నాను. ప్రధానంగా 294 నియోజక వర్గాలలో కనీసం ప్రతి నియోజక వర్గానికి ఒక అగ్నిమాపక కేంద్రం మంజూరు చేయాలని కోరుతున్నాను. అత్యధిక శాసన సభ్యులు పల్లె ప్రాంతాలనుంచి వచ్చినవారే కాబట్టి, మనలను ఎన్నుకొన్న పేద, బడుగు వర్గాల ప్రజలకు వున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని మంత్రిగారు

ఈ శాఖ కేటాయింపులను కూడా పెంచుతూ దీని విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరుతూ అవకాశం ఇచ్చినందులకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

7-20 శ్రీ ఎం.వంగారెడ్డి :- అధ్యక్షా, రాష్ట్రంలో వున్న పోలీస్ శాఖలో చాలా మార్పులు రా॥ తేవాలని చాలామంది పెద్దలు ఇప్పటివరకు చెప్పిన విషయాన్ని మనం ఒక్కసారి ఆలోచిస్తే ఈనాడు రాష్ట్రంలో వచ్చిన వ్యవస్థ కాదు కాని పోలీస్ శాఖ అంటే మంచి శిక్షణ, ఒక మంచి కార్యక్రమాన్ని ఇచ్చి అన్నివిధాల ప్రజల రక్షణ కోసం ఏర్పాటు చేసిన శాఖ ఇది. ఇప్పుడున్న చట్టాలవలన ఈనాడు సామాన్య మానవుడు పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఒకసమస్య చెప్పాలంటే చెప్పే పరిస్థితి లేదు. ఈనాటి వరకు పోలీస్ శాఖలో మార్పులు తేలేదు. ఎన్నో సంవత్సరాల నుంచి వున్న ఈ పోలీసు వ్యవస్థను ఈనాడు మన తెలుగుదేశ ప్రభుత్వం ముఖ్యమంత్రిగారి నాయకత్వంలో బ్రహ్మాండంగా ఈ రాష్ట్రంలోని ప్రజలయొక్క సంక్షేమంకోసం, ప్రజల ఇబ్బందులను దూరం చేయడం కోసం ఎన్నో కార్యక్రమాలు తీసుకొని పోలీస్ శాఖలో మార్పులు తేవలసిన అవసరం ఈనాడు ప్రభుత్వంమీద ఎంతైనా ఉన్నది. మార్పులు తెచ్చే ముందు ప్రజానీకానికి సేవ చేయాలనే దానిమీద పోలీసులకు అన్ని విధాల వసతులు కల్పించాలి. వసతులు కల్పించిన తరువాతనే రాష్ట్రంలో వున్న ప్రజానీకాన్ని ఆదుకోవడంలో వారికి ఆదేశాలు ఇస్తే బ్రహ్మాండంగా ముందుకు వెడతామనే నమ్మకం వున్నది. ఈనాడు వార చూస్తున్నాడు. ఆంధ్రరాష్ట్రంలో కాదు. హైద్రాబాద్ నగరం చుట్టు వున్న నగర శివారు ప్రాంతాలలో బందిపోటు దొంగలు ఇళ్ళను కొల్లగొడుతూ వుంటే ఒక పోలీసు అధికారి కాని, లేకపోతే ఆక్కడున్న పోలీసులు కాని, దొంగలు పూర్తిగా దోచుకొని వెళ్ళిన తరువాత ఆ ప్రదేశాలకు పోలీస్ వాహనాలు వెళ్లే పరిస్థితి ఇవాళ మనకు వున్నది. అందుచేత పోలీసులకు అన్ని సౌకర్యాలు యివ్వవలసిన అవసరం ప్రభుత్వం మీద వున్నది. ఇది ఈనాడు వచ్చిన ఇబ్బంది కాదు. ఎన్నో సంవత్సరాల నుంచి వచ్చిన ఇబ్బంది. దీనిని దృష్టిలో పెట్టుకొని హోమ్‌మంత్రిగారు తక్షణమే చర్యలు తీసుకొంటే బాగుంటుంది. ఎప్పుడయినా పోలీసు స్టేషన్‌కు మేము వెడితే అక్కడ చాలా ఇబ్బందికరమైన పరిస్థితి వున్నది. దీనితో బాటు ఈనాడు రాష్ట్రంలో ప్రధానమైన సమస్య ట్రాఫిక్ సమస్య. హైదరాబాద్ నగరంలో ఒక కార్నర్ నుంచి ఇంకొక కార్నర్‌కు వెళ్ళాలంటే హైద్రాబాద్ నుంచి విజయవాడ వెళ్లి వచ్చే సమయానికన్నా ఎక్కువ సమయం పడుతున్నది. ఈనాడా ఆంధ్రరాష్ట్రానికి ప్రధానమైన రోడ్డు వున్న విజయవాడ నేషనల్ హైవే, విజయవాడనుంచి చౌటుప్పల్ వరకు. స్వయానా హోమ్ మంత్రిగారి నియోజకవర్గం వరకు వయా నా నియోజకవర్గం ద్వారా పోతుంది కాబట్టి ఒక 30 కిలోమీటర్లుపోవాలంటే మూడుగంటలు సమయం పట్టే పరిస్థితి ఆ రోజులో వున్నది. ఈనాడు ఇప్పటికిప్పుడు చేయమని కాదు. ఎన్నో సంవత్సరాల క్రిందట చేయవలసిన అవసరం వుండి చేయలేకపోయాము. ప్రజానీకం విజయవాడ నేషనల్ హైవే ద్వారా హైద్రాబాద్ నగరానికి వస్తున్నారు. ట్రాఫిక్ వ్యవస్థను సరైన మార్గంలోనడపాలంటే ఇప్పుడున్న మార్గాన్ని నాలుగు లైన్ల మార్గంగా చేస్తే తప్ప ఆ సమస్య పోదు.

హైద్రాబాద్ చుట్టు ఈనాడు వివిధ రకాల నేరాలు, ఘోరాలు. మోసాలు చేస్తున్న క్లబ్బులుకాని, రెస్టారెంట్ల విషయంలో కాని, గతంలో హోం మంత్రిగారి దృష్టికి తెచ్చాము. వెంటనే మూసివేస్తామని ఆనాడు హోమ్ మంత్రి చెప్పారు. కానీ నా నియోజక వర్గంలో కూడా క్లబ్బులు వున్నాయి. నేను కూడా అందులో మెంబర్‌ను. ఆ క్లబ్బులలో ఎవరువుంటారంటే రోజు ఉదయం

నుంచీ సాయంత్రం వరకు పనిచేస్తే తప్ప కడుపునిండని రిక్షాపుల్లర్స్ కాని. ఆటోరిక్షావాళ్లుకాని, తాపీ మేస్త్రీలు కాని అడుతూ వుంటే మేము ఎన్నోసార్లు పిర్యాదు చేశాము. కొన్ని బినామి పేర్లతో ఈనాడు ఆ క్లబ్బులు నడుస్తూ వున్నవి. ఈ క్లబ్బుల వలన పేద ప్రజానీకం ఎన్నో ఇబ్బందులకుగురిఅవుతూ వుంటే ప్రజానీకంలో మనకు చెడ్డపెరు వస్తుంది. అందులో రాజకీయ నాయకులు, పోలీస్ అధికారులు, ఇంకా బడా నాయకులు వున్నారు. వాటిని నిర్దాక్షిణ్యంగా మూసి వేయవలసిన అవసరం ఈనాడు హోమ్‌డిపార్ట్‌మెంట్ మీద ఉన్నది. ఎందుకు చెబుతున్నానంటే దాదాపు 30 రెస్టారెంట్స్ వున్నాయని మిత్రులు చంద్రశేఖర్‌గారు చెప్పారు. రెస్టారెంట్లపేరు మీద కోట్లాది రూపాయలు ప్రజానికం డబ్బును దోచుకొంటున్న పరిస్థితి వున్నది. చాలా సార్లు హోమ్ మంత్రిగారి దృష్టికి తీసుకువచ్చినా వారు తక్షణం చర్యలు తీసుకొన్నప్పటికికి చట్టం అమలు చేయలేక పోతున్నారు. అవసరం అయితే ఈ రోజు శాసన సభలో చట్టం తెచ్చి అయినా సరే వాటి కార్యక్రమాలను మూసి వేయవలసిన అవసరం ఈనాడు ప్రభుత్వానికి వున్నది. ఎందుకంటే మేము రోజు ఎప్పటికప్పుడు వింటూవున్నాము. మాకే బాధాకరంగా వున్నది. మేము కూడా ప్రజలచే ఎన్నుకోబడి వచ్చిన వ్యక్తులము కాబట్టి వారు బెబుతూ వుంటే ఓనవలసిన అవసరం వున్నది.నేను చెప్పకూడదు కాని. కొన్ని సివిల్ మ్యాటర్స్‌లో కాని చట్ట వ్యతిరేక కార్యకలాపాల్లో గాని ఒక పోలీస్ సిబ్బంది అనేకాదు. రాజకీయ నాయకులైనా,
7-30 ప్రజానీకానికి ఇబ్బంది కల్గించే కార్యక్రమాల్లో జోక్యం చేసుకొకపోతే బాగుంటుంది.
రా॥ నేను ఒక ఉదాహరణ చెపుతాను నా నియోజకవర్గంలోని ఒక పోలీస్ అధికారి అక్కడ ఉన్నటుచంటి పరిస్థితుల్లో ఏదయితే మన ముఖ్యమంత్రిగారు మంచి ఉద్దేశ్యంతో రాష్ట్రంలో మద్యనిషేధం పెట్టారో, దానిని పోలీసుల దయాదాక్షిణ్యాలతో. కట్టుదిట్టంగా అమలు చెయకపోవడం వల్ల అక్కడ దాదాపు 30 లారీలు నెలకు అమ్ముకున్న పరిస్థితిని ప్రభుత్వ దృష్టికి ఈ సందర్భంగా తీసుకొని వస్తున్నాను. దీని మీద తక్షణమే చర్యలు తీసుకొనవలసిన అవసరం ఉందని కూడ ఈ ద్వారా తెలియపరచుకొంటున్నాను.

అదేవిధంగా ఈనాడు హైదరాబాద్‌లో శాంతిభద్రతలు బ్రహ్మాండంగా ఉన్నాయి. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఒక ముఖ్యమంత్రిని తీసివేయడానికి నా నియోజకవర్గం నుండే మత కల్లోలాలు సృష్టించి దాదాపు 300 మందిని పొట్టన పెట్టుకున్నారు. అయితే ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత శాంతి భద్రతల పరిస్థితి బ్రహ్మాండంగా ఉంది. శాంతిభద్రతల కొసం ఈ ప్రభుత్వం ఏవిధంగా అయితే చర్యలు తీసుకొంటున్నదో, అదేవిధంగా చట్ట వ్యతిరేక కార్యకలాపాల మీద కూడా చర్యలు తీసుకోవలసిందిగా ఈసందర్భంగా మీ ద్వారా మనవి చేస్తున్నాను.

మీకు తెలియంది కాదు. హైదరాబాద్ నగరానికి ఆంధ్రరాష్ట్రంనుండి, ఇతర జిల్లాల నుండి అనేక మంది విద్యార్థినులు, విద్యార్థులు వచ్చి చదువుకొంటున్నారు. అటువంటి పరిస్థితుల్లో ర్యాగింగ్ పేరుతో ఇక్కడ చాల మంది తమ ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ రోజే ర్యాగింగ్ గురించి బిల్‌కూడ తేవడం జరిగింది. దాంట్లో ప్రావిజన్స్ బ్రహ్మాండంగా పెట్టారు. అనందించవలసిన విషయం.

అదేవిధంగా చిట్‌ఫండ్,ఫైనాన్స్ కంపెనీలు ఎన్నో ఈనాడు నడుస్తున్నాయి. ఇందులో నూటికి నూరు చెడ్డవి. మోసపుచ్చేవి అని చెప్పనుగాని. చాలవరకు మద్యతరగతి ప్రజల్ని

మోసం చేస్తున్నాయి. జి.ఎన్.ఐ.నిధి, ఆని మరో నిధి అని పేదవాళ్లను, మధ్యతరగతి వాళ్లను మోసం చేస్తున్నాయి. పిల్లలకుపెళ్లిళ్లు చేయాలనో ఇళ్లు కట్టుకోవాలనో డబ్బులు దాచుకొంటే.సదరు కంపెనీలు మోసంచేసి ఎటుపోతున్నాయో తెలీడంలేదు. వీటన్నింటి గురించి మనం పత్రికల్లో చూస్తున్నాం. నా నియోజకవర్గంలోని కొంతమంది కూడ ఈ విధంగా మోసపోవడంతో నేను ఖైరతాబాద్ వెళ్లి చేస్తే, అక్కడ ఎంతో మంది ప్రజలు డబ్బులు పోగొట్టుకొని బాధపడుతున్న సంఘటనలు నాదృష్టికి వచ్చాయి. వీట అన్నింటిని దృష్టిలో పెట్టుకొని, మనకు ఉన్న చట్టాలను సవరించాలని మీ ద్వారా కోరుకొంటున్నాను.

ఈనాడు మనకు ఉన్న పాతచట్టాలను, పాత సంస్కృతికి కొద్దిగా మారంచేసి, తెలుగుదేశం పార్టీకి భవిష్యత్‌లో ఉజ్వల భవిష్యత్ ఉన్న దృష్ట్యా, ప్రస్తుతం ఉన్న పోలీసు వ్యవస్థను పూర్తిగా పరిశీలించి ఒక మంచి వ్యవస్థగా, పోలీసులు అంటే ఆదరించేవారుగా తీర్చిదిద్దడానికి అన్ని చర్యలు తీసుకొంటే, ప్రజానీకం అభినందిస్తుంది. దానివల్ల ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంది.

పోలీసు వ్యవస్థలో కూడ ధైర్య సాహసాలతో పనిచేసే పోలీసు సిబ్బంది ఉన్నారు. వారందరినీ ప్రోత్సహించాలి. వారిని కూడ ఆదుకోవాలి. అప్పుడే ప్రజలకు వాళ్ళు సేవ చేయడనాకి అవకాశం ఉంటుంది. కాని కొంత మంది అక్కడక్కడ మాలాంటి రాజకీయ నాయకుల్ని పట్టుకొని, ఏవో కథలు నమ్మి, ఏదోచేస్తూ ఉంటారు. అటువంటి కథలను నమ్మకుండా ఉంటే బాగుంటుందని మీద్వారా మనవి చేస్తున్నాను. ఈ ప్రభుత్వానికి మంచిపేరు రావాలంటే, పోలీసు వ్యవస్థ ద్వారానే తెవడానికి ప్రయత్నం చేయాలనీ చెప్పి మీద్వారా మనవి చేసుకొంటూ, ఈ 5 నిమిషాల అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియచేసుకొంటూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ గాదె లింగప్ప (గూటి) :- అధ్యక్షా, పోలీసు డిమాండ్స్ మీద మాట్లాడేందుకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

ఈనాడు శాంతిభద్రతల విషయంలో అన్ని రాజకీయ పార్టీల వారు క్షుణ్ణంగా చెప్పడం జరిగింది. నేను ఆ డిటేల్స్‌లోకి పోకుండా, కొన్ని విషయాల్ని మీ దృష్టికి తీసుకొనిరాదలిచాను.

ఈరోజు ముఖ్యంగా ఈ రాష్ట్రంలో నక్సలిజం అనే పేరుతో కొంతమందిచేస్తున్న చర్యలను చూసినట్లయితే మరి ఈ రాష్ట్రంలో అసలు పోలీస్ వ్యవస్థ ఉందాఅనే అనుమానం కల్గుతున్నది. పోలీస్ వ్యవస్థ ఉంటే దానిని ఆకికట్టడానికి ఏమిచర్యలు ఈ ప్రభుత్వం తీసుకొంటున్నదనే విషయాన్ని ఆలోచించవలసిన పరిస్థితి ఏర్పడుతున్నది. నక్సలిజంలో యువకులు చేరడానికి కారణం ఏమిటో మనం ఒకతూరి గమనించినట్లయితే, గతంలో ప్రభుత్వాలు ప్రజాస్రవంతిలో కలిసిపోవలసిందిగా నక్సలైట్లకు పిలుపు ఇచ్చినపుడు, ళొంగిపోయిన కొంతమంది నక్సలైట్లను, అనంతపురంలో కలిసి మేము పర్సనల్‌గా మాట్లాడడం జరిగింది. వారి యొక్క అభిప్రాయం ఏమిటంటే, మాకు ఈ ప్రభుత్వాల మీద నమ్మకం లేదు. ఈ ప్రభుత్వాల వల్ల మాకు న్యాయం జరగదు. అందువల్ల వారిని ఆశ్రయించవలసిన పరిస్థితి వచ్చింది. అని చెప్పారు. 'మాయొక్క కష్టాన్ని వారి ద్వారా తీరుతుందనే నమ్మకంతో వాళ్లే దగ్గరకు వెళ్లవలసి

వచ్చిందని చెప్పారు కొంత మంది వారియొక్క సిద్ధాంతాల పట్ల ఆకర్షితులయి నక్సలిజంలో చేరితె మరికొంతమంది వారికి జరిగిన అన్యాయం గురించి చెప్పుకోడానికి వెళ్లి. అందులో చేరిపోయిన సంఘటనలున్నాయి. ఇందులో మనం ముఖ్యంగా గమనించవలసింది ఏమిటంటే, ఇక్కడ ఉన్న చాలామందికి పోలీస్ స్టేషన్స్‌లో జరిగే విషయాల గురించి బాగా తెలుసు. అక్కడ న్యాయం చేసే పరిస్థితి లేదు. వాళ్లు మన మాటలు వినరు. పోలీస్ డిపార్టుమెంట్‌కు కావలసిన సదుపాయాల్ని, డబ్బుల్ని తీసుకొని వెళ్లి లంచం ఇస్తారో, అటువంటి వారి మాటకేవిలువ ఉంది. గ్రామస్థాయి సర్పంచ్‌మొదలుకొని శాసనసభ్యుల వరకు చెప్పినా, వినిపించుకోరు. అటువంటి పరిస్థితుల్లో యువకులు వారికి జరిగిన అన్యాయాన్ని తలచుకొంటూ, అటువైపు వెళ్లిపోవడం మనమ చూస్తూ ఉన్నాం. కాబట్టి పోలీస్ వ్యవస్థలో పూర్తిగా మార్పులు తీసుకొని రావలసి ఉంది. వారిలో క్రమశిక్షణను పెంచవలసి ఉంది. పోలీస్ వ్యవస్థ అంటే మనకురక్షణ కల్పిస్తుందనే భావం ప్రతి సామాన్య మానవుడికి కలిగే విధంగా చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది.

ఈరోజు పోలీస్ కేసులు గమనించినట్లయితే, ఎక్కడ పడితే అక్కడ మానభంగాలు, అనేక విధాలుగా ఈకెసులు పెరిగిపోయి, పేట్రేగిపోయి ఘోరాలు జరుగుతున్నాయి. మద్యనిషేధం లేనప్పుడు ఏదో ఒక నియోజకవర్గంలో 100,200 లైసెన్స్‌డ్ షాపులుంటే, ఈ రోజు వేల సంఖ్యలో ప్రతి గ్రామంలో వెలిసి, ఒక వ్యక్తికాదు, 20మంది కాదు 30,40మంది కలిసి సారా ముఠాలు తయారయ్యాయి ఇక్కడ పోలీసులకు, ఎక్సైజ్ వాళ్లకు మామూళ్లు ఇచ్చి, గ్రామాల్లో విచ్చలవిడిగా రౌడీయిజం చేస్తూ, తిరుగుతూ ఉంటే, వారిని అదుపు చేసే వారే లేరు. ఎందుకంటే సారా వ్యాపారం చేసే వ్యక్తులు జనరల్‌గా ఇంతో, ఇంతో డామినేట్ నేచర్ ఉన్న వ్యక్తులే. వారికి దొంగసారా అమ్మకాల ద్వారా డబ్బు కూడుతుంది. ఈ డబ్బు ఎవరి చేతులలో వుందో వారు
7.40 లంచం తీసుకునే పోలీసు అధికారులకు యిస్తున్నారు. డబ్బులు యిచ్చి వాడు వీరు రా॥ నన్నిహితంగా తిరుగుతూ వుంటే పోలీసు వ్యవస్థ మీద గౌరవం, భయం లేదు. రౌడీలు చేస్తున్నట్లు అవుతున్నది. ఆపరిస్థితులలో పేట్రేగి, మానభంగాలు ఎక్కువ జరుగుతున్నాయి. ముఖ్యంగా మొన్న అసెంబ్లీలో చెప్పాను. నిట్టూరులో ఒక మహిళ శీలభంగం చేయబడింది. కర్నూలు జిల్లాలో 9వ తేదీన కురువ జయమ్మ అనే 22 సంవత్సరాల యువతి కోడుమూరు నియోజకవర్గం వెందికలపాడుగ్రామంలో పాలానికి వెళ్లింది. కొంతమంది దొంగసారా అమ్ముకునె వ్యక్తులు గ్యాంగుగా వచ్చి విచక్షణాత్మకంగా ఆమెను హింసించి, మానభంగంచేసి, హత్యచేశారు భర్త, కుటుంబసభ్యులు ఈ విషయాన్ని నాగులాపురం పోలీస్‌స్టేషనులో కంప్లయింట్ చేస్తే కేసును కూడా రిజిస్టరు చేసుకోలేదు. నిట్టూరు విషయమే కాదు. అనంతపురం జిల్లా వానంద్రం గేటులో ఒక మహిళనుగ్యాంగ్ రేప్‌చేస్తే, వారిని అరెస్టు చేశారు గానీ, యాక్షన్ తీసుకోలేదు. అదేవిధంగా, అధ్యక్షా, మీ నియోజకవర్గం నంద్యాల పట్టణంలో 12 వతేదీన రాత్రి 12 గంటలకు రెండు కుటుంబాలు రెండవ ఆట సినిమాచూసి వస్తూ వుంటే భర్తల ఎదుటే భార్యలను మానభంగం చేశారు. ఈ రాష్ట్రంలో యివి ఏవిధంగా జరుగుతున్నాయంటే, రౌడీయిజం చేసే వ్యక్తులు. ఆక్రమ సంపాదన చేసుకుని పోలీసులు లీనియన్సు తీసుకుని వారితో సన్నిహిత సంబంధాలు పెట్టుకుని తిరగడంవల్ల వారంటే భయం లేకుండా పోతోంది.

హత్యలువిషయానికి వస్తే , అధ్యక్షా, మనం రాయలసీమకు చెందిన వ్యక్తులం, ఫ్యాక్షను విషయాలకొస్తే యిదివరకు బాంబులతోను, కొడవళ్లతోను నరుక్కుని హత్యలు

చేసుకుంటారనుకునేవాళ్లం. ఈరోజు రాయలసీమలోను, అనంతపురంలోను నక్సలైట్లు. వారికి పోలీసులకు మధ్య ఘర్షణల వల్ల మందుపాతరలు పెడుతున్నారు. ఇవి ఫ్యాక్షను లీడర్సులోకి కూడా వెళ్ళింది. మందుపాతరల సంస్కృతి ఫ్యాక్షను లీడర్సులోకి వెడితే, ఇంటిలిజెన్స్ డిపార్ట్‌మెంటు ఏమయింది? పోలీసు వ్యవస్థ ఏం చేస్తోంది? ఆ వ్యక్తుల మీద ఎందుకు నిఘా వేయలేకపోతున్నారు? మందుపాతర పేలితే అందులో నలుగురు నుంచి 9 మంది వరకూ చనిపోతున్నారు. బలైపోతున్నారు. ఈరోజు నేను మనవి చేసేది. జిల్లాలలో కలెక్టరుకు. అక్కడ వున్న ఎస్.పి.కి మధ్య వార్ నడుస్తోంది. నిజాలు చెబుతున్నాను. ఎవరినో నిందించాలని కాదు. కలెక్టర్లకు. ఎస్.పి.లకు సమన్వయం చేయాలి. ఏదైనా వుంటే వారిద్దరూ ప్రజలకు సంబంధించి జాయింటుగా నిర్ణయాలు చేయాలి. ఇది ఏ జిల్లా కలెక్టరునో నొప్పించాలని కాదు. చాలా జిల్లాల నుంచి కంప్లయింట్సు వస్తున్నాయి. సమన్వయం చేయడానికి చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా ఒకటి గుర్తుంచుకోవాలి. తెలుగుదేశం పార్టీ ప్రజలకు రక్షణ కల్పిస్తుందని 1983లో ఎన్‌టిరామారావుగారి నాయకత్వంలో వారి మాటపై నమ్మకం వుంది. అధికారం యిచ్చారు. 1989లో మరల అధికారం కోల్పోయాక కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చి 1994వరకు పోలీసు వ్యవస్థను నిర్వీర్యం చేశారు. ఉదాహరణకు రాజీవ్‌గాంధీ హత్య జరిగినపుడు హైదరాబాద్ సిటీలో ఎన్.టి.రామారావు గారి ధియేటర్లపై దాడిజరిగినపుడు పోలీస్ అసోసియేషన్ వాళ్లే చెప్పారు. రాజకీయ నాయకుల ప్రమేయం ఎక్కువ అయిపోయిందని. కాంగ్రెస్ పార్టీవాడు వాళ్ల రాజకీయ నాయకుల ప్రమేయం వల్ల హైదరాబాద్ సిటీలో శాంతిభద్రతలు విఫలమైన పరిస్థితులలో మనం ఆరోజు ప్రతిపక్షంలో వుండి నిలదీయడం జరిగింది. ఈరోజు అధికారంలోకి మనం వచ్చేక మనం ఏమి చేస్తున్నామనేది గమనించుకోవాలి. ఏ డిపార్టుమెంటు మీద అయినా రాజకీయనాయకుల ప్రమేయం వుంటే అది చాల చెడు చేస్తుంది. ఉదయం లేస్తూనే సర్కిల్ ఇన్స్‌పెక్టరు గాని. డిఎస్‌పిగాని ఎమ్మెల్యేగారికి సలాంకొట్టాలని. ఎమ్మెల్యేగారి దయాదాక్షిణ్యాల మీద ఉద్యోగం చేయాలని ఆ పరిస్థితి కంటిన్యూ అయితే పోలీస్ వ్యవస్థ చాలా నిర్వీర్యం అవుతుంది. నేను మనవి చేసేది. ఎస్‌పిగాని. ఏఎస్‌పిగాని, డిఐజిగాని, సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌గాని ప్రజలయొక్క మన్ననా పొందాలిగాని. రాజకీయ నాయకుల మన్ననా పొందాల్సిన అవసరంలేదు. పోలీసు వ్యవస్థ ఆ విధంగా వుండకూడదు. ఎవరైతే సమాజంలో చెడు చేస్తున్నారో వారిని చీడపురుగులుగా పరిగణించి అటువంటి వ్యక్తులను నిస్పక్షపాతంగా శిక్షిస్తేనే ప్రజలకు నమ్మకం కలుగుతుంది. ఉదాహరణకు. మా నియోజకవర్గంలో గుంతకల్లు పట్టణంలో సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌వ్యవహారం చాలా పెద్ద యిస్యూ అయింది. నాకు అర్థంకాలేదు. ఎమ్మెల్యే గా నేను ఆ సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌ను ఉంచమని గాని. ట్రాన్స్‌ఫర్ చేయమని గాని చెప్పలేదు. ఎందుకు ట్రాన్స్‌ఫర్ చేశారో. ఎందుకు మరల రిటైర్ చేశారో తెలియదు. అతడు ట్రిబ్యునల్‌కు పోయి వచ్చాడు. గుంతకల్ టౌనులో ఎక్కువ ఆదాయం వుంటుందని లంచాలు పోలీసులకు విపరీతంగా వస్తాయని అందుకే ఆటౌన్‌కు పోస్టింగ్‌కోసం కొట్టాడుకుంటారని చెప్పుకుంటున్నారు. ప్రజలు అనహ్యించుకుంటున్నారు. పోలీసు వ్యవస్థలో యింత యిన్‌డిసిప్లిన్ వుంటే ప్రజలలో చులకన భావం ఏర్పడుతుంది. ఏదీ ఏమయినప్పటికీ ఉన్నతాధికారులు సిన్సియర్‌గా నీతి నిజాయితీలతో పనిచేస్తే ప్రజల మన్ననలు పొందుతారు. అటువంటి వారిని వుంచండి.

మహిళలు రాష్ట్ర వ్యాప్తంగా సారా ఉద్యమంలో పాల్గొన్నప్పుడు. వారిని అటువంటి పరిస్థితులలో అరెస్టు చేస్తే ఎక్కడా జిల్లాలలో మహిళలను ఉంచడానికి సబ్‌జైళ్లలో ఏర్పాట్లు

లేవు. ఎలక్ట్రిసిటీ మీద గత 4 రోజులుగా హౌస్‌లో చర్చిస్తున్నాం. దీని విషయంలో జరిగిన సంఘటనల్లో అరెస్టుకాబడిన మహిళలు చంచల్‌గుడా సెంట్రల్‌జెయిల్లో ఉన్నారు. జిల్లాలనుంచి ఆ మహిళలు ఏమినేరం చేశారని వారినిక్కడకు తరలించారు? ఖూనీలు చేశారా? ఈవిధంగా మహిళలను హెడ్‌క్వార్టర్సు పెట్టారు. జిల్లాలలో మహిళలకు ప్రత్యేక సెల్సు ఏర్పాటు చేయాలి. మహిళా పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేయాలి.

మరొక ముఖ్యవిషయం అధ్యక్షా, గుంతకల్లు పట్టణంలో 1993లో రాజేంద్రగుప్తాగారి కుటుంబాన్ని అతి కిరాతకంగా కుట్రపన్ని హత్యచేశారు. ఈ శాసన సభలో అనేకసార్లు ఈ విషయం ప్రస్తావించాను. మాధవరెడ్డిగారికి కూడా చాలాసార్లు విన్నవించాను. ఈరోజువరకూ అంటే ఈ 4 సంవత్సరాల కాలంలో నిందితులను ప్రభుత్వం గుర్తించలేని పరిస్థితిలో వుంది. ట్రేస్ ఔవుట్ చేయలేని స్థితిలో పోలీసులు వుంటే ప్రజలకు ఏవిధంగా నమ్మకం కలుగుతుంది? దీనిని గురించి ఆలోచించాలి. ఆరోజు కేసును సి.బి.సి.ఐ.డి.కి యిచ్చారు. వాళ్లు ట్రేస్ ఔవుట్ చేయలేని పరిస్థితిలో మళ్లీ తిరిగి పోలీసులకు అప్పగించారు. దీనిపై వెంటనే చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీమతి కె. ప్రతిభా భారతి :- అధ్యక్షా, గౌరవ హోం మినిస్టరు గారు ప్రవేశపెట్టిన డిమాండును సమర్థిస్తూ కొన్ని సూచనలు ప్రభుత్వానికి చేయదలచుకున్నాను. అసలు మాట్లాడకూడదనుకున్నాను గానీ చాలామంది సభ్యులు రాజకీయనాయకుల ఇంటర్‌ఫియరెన్స్ వుండకూడదని చెప్పారు. ఆ విధంగా చెప్పకనే నేను మాట్లాడాలను కుంటున్నాను. ఎవరైతే ఏరాజకీయ నాయకులైతే ఇంటర్‌ఫియర్ అవుతారో వారే ఇంటర్‌ఫియర్ కాకూడదు. ఇంటర్‌ఫియర్ కాకూడదు అని అంటారు. దిసీజ్ ట్రూసర్. నేను 15 సంవత్సరాలుగా 4 సార్లు ఎన్నికై శాసనసభ్యురాలిగా వుంటున్నాను. మా ఎస్.పి. గారిని అడగండి. నెవర్. నేనెప్పుడూ ఈ ఎస్.ఐ.ని మార్చండి. వారిని వుంచండి అని ఎపడూ చెప్పలేదు. ఆవిధంగా మా ఎస్.పి.కిగాని, డి.ఎస్.పి.కిగాని ఫోను చేయడం జరగలేదు. చట్టపరంగా తీసుకునే యాక్షన్, ఆ బాధ్యత పోలీసు అధికారుల పైన వుంటుంది. పోలీసు వ్యవస్థపై రాజకీయ నాయకులు యింటర్‌ఫియర్ కాకూడదనే నేను దానిని ఆచరిస్తున్నాను. నేను కొన్ని సూచనలు చేయదలచుకున్నాను.

శ్రీ గాదె లింగప్ప :- అధ్యక్షా, ఎవరి గురించి చెబుతున్నారండీ?

శ్రీమతి కె. ప్రతిభాభారతి :- నేను ఎవరి గురించీ ప్రత్యేకంగా చెప్పడం లేదండీ? గాదెలింగప్ప గారిని మెన్షన్ చేయలేదు. జనరల్‌గాచెబుతున్నాను. గుమ్మడి కాయంటే భుజాలు తడుముకుంటున్నారు. కొన్ని సూచనలు గౌరవ హోం మినిస్టరు గారి దృష్టికి తేదల్చుకున్నాను.

7.50 ఈనాడు దోపిడీలు, దౌర్జన్యాలు, దొంగతనాలు జరుగుతున్నా శాంతిభద్రతల విషయంలో రా॥ సమర్థవంతంగా పరిపాలిస్తున్న ఈ ప్రభుత్వాన్ని నేను అభినందిస్తున్నానని తెలియజేస్తున్నాను. ఈరోజు కొన్ని సూచనలు చెప్పదలచుకున్నాను. ఈరోజు మహిళలకు సంబంధించిన జైళ్లు ఈ రాష్ట్రంలో రెండు మాత్రమే ఉన్నాయి. జోన్‌కి ఒకటి చొప్పున ప్రత్యేకంగా మహిళలకు కేటాయించవలసిన అవసరం ఎంతయినా ఉంది. ఎక్కడో అరెస్ట్ అయినవారిని తీసుకువెళ్లి ఆ ఉన్న రెండు జైళ్లలో పెట్టడం బావ్యంకాదు. కనీసం జోన్‌కి ఒకటి ఉంటే బాగుంటుంది.

1984లో వుమెన్ ప్రొటెక్షన్ సెల్ ఏర్పాటు చేయడం జరిగింది. ఆ బ్రాంచీలు కొన్ని ఏర్పాటు చేసామని అన్నారు. మహిళా ఐ.పి.ఎస్‌లను వేయండి. మహిళా ఐ.పి.ఎస్‌లు సఫీషియంట్‌గా లేనట్లయితే డి.ఎస్.పి క్యాడర్‌లో మహిళలు ఉంటారు. వారిని ఈ పదవిలో దయచేసి పోస్ట్ చేయవలసిందిగా తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. మహిళా పోలీస్‌స్టేషన్స్ ఈనాడు 8 ఉన్నాయని అన్నారు. జిల్లాకు ఒకటి చొప్పున23 అయినా అవసరం. రాష్ట్రంలో ఉన్న పోలీస్ స్టేషన్‌లో ఈ రోజు పక్కా బిల్డింగ్స్ ఉండవలసిన అవసరం ఉంది. ప్రతి పోలీస్ స్టేషన్‌కి సొంత భవనం ఉండాలని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఈనాడు డైరీడెత్స్ చాలా ఉంటున్నాయి. రోజూ పేపర్లో చూస్తున్నాము. ఈ రాష్ట్రంలో ఎన్నో కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. వాటిని బుక్‌చేస్తున్నారు. విటినెసెస్‌లేనికారణంగా, ఇతర కారణంగా చర్య తీసుకోవడం జరగడం లేదు. ఎంతమంది మీద చర్య తీసుకున్నారు. ఈ రోజు చూసినట్లయితే, వాల్ పోస్టర్స్ ఎక్కడపడితే అక్కడ అసహ్యంగా, జుగుప్సాకరంగా ఉన్నాయి. వాటిమీద చట్టపరంగా చర్యతీసుకునే అవసరం ఉందని తమద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. ఈవ్‌టీజింగ్ గురించి చెప్పదలచాను. విశాఖపట్టణంలో నాయక్‌గారు. కమీషనర్‌గా ఉన్నప్పుడు అందరూ అక్కడ భయపడేవారు. ఎవరయినా ఈవ్‌టీజింగ్ చేయాలంటే భయపడేవారు. నిన్నగాక మొన్న అగ్రికల్చర్ యూనివర్సిటీలో హరిరాజ్ అనే విద్యార్థిమీద యాసిడ్ ఏ విధంగా వేయడం జరిగిందో మనం చూసాము. అవిధంగా జరగకుండా కట్టుదిట్టమయిన చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతయినా ఉంది. అంతేకాకుండా, ఫైర్‌స్టేషన్స్ 250 లోపు ఉన్నాయని అన్నారు. అవి సరిపోవు. నియోజకవర్గాలు చూసినట్లయితే 294 ఉన్నాయి. 250 ఫైర్ స్టేషన్స్ ఎలా సరిపోతాయి. 1100 మండలాలు ఉన్నాయి. అసలు ఎక్కడ ఫైర్ యాక్సిడెంట్స్ ఎక్కువ జరుగుతాయో, ఆయా ప్రాంతాల్లో, ఆయా నియోజక వర్గాల్లో ప్రాముఖ్యత ఇవ్వాలని తమద్వారా మంత్రిగారికి తెలియజేస్తున్నాను. క్రిందటిసారి మహిళా శిశు సంక్షేమం కమిటీలో అరుణగారు చైర్మన్‌గా ఉన్నప్పుడు రిజర్వేషన్ అమలు తీరును సమీక్షించే నిమిత్తం తూర్పు గోదావరి జిల్లాకు వెళ్లినప్పుడు అక్కడ జడిషినల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్‌గారు పోలీస్ డిపార్ట్‌మెంట్‌కి సంబంధించినంతవరకూ మహిళలకు రిజర్వేషన్ అమలు జరపడంలేదని అన్నారు. ఏ డిపార్ట్‌మెంట్‌లో అయినా నరే అమలు జరపవలసిన అవసరం ఎంతయినా ఉంది. ఈ రిజర్వేషన్‌వల్ల మహిళలు, డిఎస్‌పికాని, ఎస్‌పిగాని, సి.ఐ గాని అయ్యే అవకాశాలు ఉన్నాయి. హోమ్‌గార్డ్స్ విషయంలో చూసినట్లయితే మహిళా హోమ్‌గార్డ్స్ చాలా కాలంగా పనిచేస్తున్నారు. వారి సర్వీసెస్ రెగ్యులరైజ్ చేయవలసిన అవసరం ఉందని తెలియజేస్తూ ఈ అవకాశం ఇచ్చినందుకుగాను హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎ. మాధవరెడ్డి :- గౌరవ సభ్యులు. పోలీస్ అడ్మినిస్ట్రేషన్, ప్రిజన్స్, ఫైర్ సర్వీసెస్ గురించి మాట్లాడారు. శ్రీ మల్లేష్. శ్రీ వెంకటేశ్వరరావు, శ్రీ అసదుద్దీన్ ఒవైసీ. శ్రీ శ్రీనాధరెడ్డి. శ్రీ చంద్రశేఖర్, శ్రీ బాల్‌రెడ్డి, శ్రీ జయరాజు, శ్రీరంగారెడ్డి, శ్రీలింగప్ప. శ్రీమతి ప్రతిభాభారతిగార్లు ఈ పదిమంది ఈ మూడు పద్దుల మీద వివరంగా మాట్లాడటమేకాకుండా తమ అమూల్య సలహాలను, అభిప్రాయాలను అందజేశారు. అందుకు వారందరికి తమ ద్వారా ప్రత్యేకమయిన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ప్రధానంగా ఈనాడు రాష్ట్రంలో జరిగిన క్రైమ్స్ విషయం

చూసినట్లయితే, అందులో పెండింగ్ ఉన్న వాటి గురించి, ట్రాఫిక్ గురించి. జైళ్ల గురించి. ఫైర్ సర్వీసెస్ గురించి అమూల్యమయిన సలహాలు ఇచ్చారు. ముఖ్యంగా ఈ రోజు క్రైమ్ విషయానికివస్తే, ప్రాపర్టీ అఫెన్సెస్ విషయానికి వస్తే ఈ సంవత్సరం తగ్గుముఖం పట్టాయి. 1994లో 119 కేసులు మర్డర్‌కి సంబంధించి ఉంటే 1995లో 118కేసులు 1996లో 138 కేసులు ఉన్నాయి. డెకాయిటీ విషయంలో 1994లో 518, 1995లో 545, 1996లో 547 కేసులు ఉన్నాయి. రాబరీస్ చూసినట్లయితే 1994లో 937, 1995లో 816. 1996లో 742 ఉన్నాయి. ఇతర దొంగతనాలు చూసినట్లయితే 1994లో 16,169, 1995లో 14,148. 1996లో 13.441 మొత్తం 1994 లో కేసులన్నీ చూసినట్లయితే 24,345 1996లో 21,965. 1996లో 20.733 ఉన్నాయి. ముఖ్యంగా గత సంవత్సరం నుండీ చూసినట్లయితే ప్రాపర్టీ అఫెన్సెస్ విషయంలో తగ్గుముఖం పట్టడానికి కారణాలు ఉన్నాయి. క్రైమ్ కంట్రోల్ స్క్వార్డ్ 8 రేంజీలను ఏర్పాటు చేశాము. దానివల్ల 1,194 మంది క్రిమినల్స్‌ని పట్టుకోవడం జరిగింది. అదే కాకుండా 273 గాంగ్స్‌ని పట్టుకోవడం జరిగింది. ప్రాపర్టీ రికవరీ రు.4,48,18,000/-లకు గాను రు.3,37.3.000/- రికవరీ చేశారు. రేంజ్ లెవెల్లో క్రైమ్ కంట్రోల్ స్క్వార్డ్‌వల్ల కొంతమేరకు కంట్రోల్ చేయడానికి అవకాశం కలిగింది. గౌరవ సభ్యులు కోర్టులో పెండింగ్ కేసుల గురించి చెప్పారు. పోలీస్ స్టేషన్‌లో విత్ ఇన్ క్రైమ్‌లో చార్జ్‌షీట్ చేయనందున పెండింగ్ ఉన్నాయి. దానిని తగ్గించడానికి తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. అది వాస్తవం. ఈరోజు చూసినట్లయితే, 1994లో 1,59,340 కేసులు కోర్టులో ఉన్నాయి. అదేవిధంగా 1994లో చార్జ్‌షీట్ అయినవి. 70.481 మొత్తం కేసులు 2.29.821. అందులో కోర్ట్‌ద్వారా పరిష్కారమయినవి 1994లో 65.939. 1995లో 1,63,884 కేసులు ఉంటే ఆ సంవత్సరంలో ఛార్జ్ అయినవి 77.831. మొత్తం 2,41,715లో కోర్ట్‌ద్వారా పరిష్కారం అయినవి 62.080. ఈనాడు అంటే 1996లో పెండింగ్‌లో ఉన్న కేసులు 1,79,635 అయితే అందులో ఛార్జ్ అయినవి 64,199. ఈరోజు 1996 8.00 పంవత్సరంలో కేసులు చూసినట్లయితే , టోటల్ పెండిగ్ కేసెస్ 1,79.635. రా॥ అందులో 1996లో ఛార్జ్ కేసెస్ 64,199. టోటల్ 2,43,834 కేసులు. ఈ సంవత్సరం 98,221 కేసులను కోర్టులు డిస్పోజ్ చేయడం జరిగింది.

ఈ సంవత్సరం 23.320 కేసులలో కన్విక్షన్ జరగగా, అక్వీటెడ్ కేసులు 56,628. గత 3 సంవత్సరాలనుంచి టోటల్ కేసులు చూసినట్లయితే 1994లో 89,097, 1995లో 91.170, 1996లో 93,659. కోర్టులలో ఉన్న పెన్‌డెన్సీను తగ్గించవలసిన అవసరం ఉంది. ఈ సంవత్సరం సుమారు 98,221 కేసులను కోర్టులు క్లియర్ చేయడం జరిగింది. ఎప్పటికప్పుడు సి.జె.గారు తగు చర్యలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా ఛార్జ్‌షీట్ వేయడంలో డిలేవల్ల కాని, కోర్టులలో పి.పి.లు, ఎ.పి.పి.లు లేకపోవడంవల్ల కాని కొంత పెండెన్సీ పెరిగిపోయింది. దీని విషయంలో గౌరవ సభ్యులు చాలా అందోళన వెలిబుచ్చడం జరిగింది. ఇవన్నీ దృష్టిలో వుంచుకుని 23 అడిషనల్ పి.పి. పోస్టులు, 86 అడిషనల్ పి.పి.పోస్టులు శాంక్షన్ చేయడం జరుగుతోంది. రిక్రూట్‌మెంట్ ప్రాసెస్ జరుగుతోంది. రిక్రూట్‌మెంట్ పూర్తి అయితే ఈ సంవత్సరం పెండింగ్‌లో వున్న కేసులను క్లియర్ చేయడానికి అవకాశాలు వుంటాయి. కేసులు పెండింగులో వుండడంవల్ల ఎవరికి శిక్షపడాలో వారికి పడని పరిస్థితి వుంది. కేసెస్ అక్వీటెడ్

ఎక్కువ అవుతున్నాయి. కన్విక్షెడ్ తక్కువ వున్నాయి. తొందరగా డిస్పోజ్ చేయడానికి ఈ చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

గౌరవ సభ్యులు మాట్లాడుతూ ఎక్స్‌ట్రీమిస్ట్ వయొలెన్స్ బాగా పెరిగిందని బాలరెడ్డిగారూ, మల్లేష్‌గారూ, ఇంకా పెద్దలు చెప్పారు. వయొలెన్స్ బాగా పెరిగింది. వివిధ రాజకీయ పార్టీలకు సంబంధించిన నాయకులను, కార్యకర్తలను, అదేవిధంగా ప్రభుత్వ ప్రాపర్టీస్ కాని, ప్రైవేట్ ప్రాపర్టీస్‌ను కాని డేమేజ్ చేయడం జరుగుతోంది.

1994లో చూసినట్లయితే, పి.డబ్ల్యు.జి. మర్డర్స్ 103.అదర్ అఫెన్సెస్ 521.అదర్ ఎం.ఎల్.గ్రూపు మర్డర్స్ 24, అదర్ అఫెన్సెస్ 87, టోటల్ 735 కేసెస్. 1995లో పి.డబ్ల్యు .జి. మర్డర్స్ 86. అదర్ అఫెన్సెస్ 605, అదర్ ఎ.ఎల్.గ్రూప్స్ 35 మర్డర్స్ అదర్ అఫెన్సెస్ 130. టోటల్ 856. 1996లో మర్డర్స్ బై పి.డబ్ల్యు.జి.165. అదర్ అఫెన్సెస్ 1022. అదర్ ఎం.ఎల్ గ్రూప్స్ 37 మర్డర్స్ అఫెన్సస్ 208. టోటల్ 1432. 1997లో 10-3-97 వరకు పి.డబ్ల్యు.జి. చేసిన మర్డర్స్ 25, అదర్ అఫెన్సెస్ 115. అదర్ ఎం.ఎల్.గ్రూప్స్ 8 మర్డర్స్, 42 అదర్ అఫెన్సెస్. టోటల్ 140.

గత సంవత్సరంలో టోటల్ మర్డర్స్‌కాని అదర్ అఫెన్సెస్‌కాని ఎక్కువ పెరగడం జరిగింది. ఎందుకంటే ప్రభుత్వంపరంగా ఎప్పటికప్పుడు రాష్ట్రంలో శాంతిభద్రతలను చర్చించిన తరువాత, ప్రభుత్వం ఏది మారినా, ముఖ్యమంత్రి గారు మారినా విధానాలు ఒకేవిధంగా ఉండాలనే ఆలోచనతో పనిచేయడం జరుగుతున్నది. చట్టాన్ని చేతులలోకి తీసుకుని వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులను, కార్యకర్తలను పొట్టనబెట్టుకున్న సంచర్భంలో బ్యాన్ విధించాము. ఈరోజు అక్కడక్కడ అటువంటి సంఘటనలు జరుగుతున్నాయని మనవిచేస్తున్నాను. ఫాక్షన్ మర్డర్స్ విషయానికి వచ్చినపుడు కొన్ని ప్రాంతాలలో ఎక్స్‌ట్రీమిస్ట్ వయొలెన్స్‌తో కాని, మరికొన్ని ప్రాంతాలలో ఫాక్షన్ పాలిటిక్స్‌తో జరుగుతున్న మర్డర్స్‌తో కాని అభివృద్ధి కుంటుపడుతున్న విషయం మీకందరికీ తెలుసు. 1995లో వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలూ, నాయకులూ సుమారు 166 మంది మర్డర్ కాబడ్డారు. 1994లో 97 మంది, 1996లో 147మంది, 1997లో ఇప్పటివరకు 29 మర్డర్స్ అయ్యాయి.

రాయలసీమ ప్రాంతంలో ఫాక్షన్ మర్డర్స్‌ను ఎవరైతే ప్రోత్సహిస్తున్నారో, వారిపై తగు చర్య తీసుకోవడమేకాకుండా ఒక ఐ.జి.ను ఏర్పాటు చేసి అన్‌లైసెన్స్‌డ్ వెపన్స్, బాంబులను రికవర్ చేస్తూ తగు చర్యలను తీసుకోవడం జరుగుతుంది. అదేకాకుండా గౌరవ సభ్యులు ఎన్నో విషయాలను చెప్పారు. చిట్‌ఫండ్స్, ఫైనాన్స్ కంపెనీల విషయానికి వచ్చినపుడు చాలా మంది మోసం చేసి వెళుతున్నారు. వివిధ రాష్ట్రాలు - తమిళనాడు, కేరళ రాష్ట్రాల నుంచి వచ్చి ఎంతోమంది అమాయకులను మోసం చేసి వెళ్లడం జరుగుతోంది. దీని విషయంలో Special act is being introduced to check up crime and cheating by the finance companies. ఇది ఇంతకు ముందు చర్చించాము. ఈరోజు డిపార్ట్‌మెంట్‌లో వుంది. చట్టాన్ని తీసుకురావడానికి కూడా ప్రయత్నం చేయడం జరుగుతుంది. అదేవిధంగా గౌరవ సభ్యులు మాట్లాడుతూ ట్రాఫిక్ గురించి కూడా చెప్పారు. ఎందుకంటే ఎక్కడికైనా వెళ్లాలంటే ఈరోజు

ట్రాఫిక్ రద్ది వుండటం వల్ల వాస్తవానికి ఇబ్బంది అవుతోంది. ట్రాఫిక్‌ను ఇంకా మెరుగుపరచవలసిన అవసరం వుంది. రాష్ట్రవ్యాప్తంగా 1 లక్ష పాప్యులేషన్ దాటిన టౌన్స్‌కాని, అదేవిధంగా కొన్ని జిల్లాలలో కాని ఇప్పటివరకూ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లులేవు. ఇప్పటివరకూ 26 ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లు సిటీస్ కాని, డిస్ట్రిక్ట్ హెడ్ క్వార్టర్స్‌కాని ఐడెంటిపై చేయడం జరిగింది. అన్ని టౌన్స్‌లో కూడా ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేయవలసిన అవసరం వుంది.

అదేవిధంగా క్రైమ్ కంట్రోల్ స్టేషన్స్ విషయానికి వచ్చినపుడు, క్రైమ్‌ను కంట్రోల్ చేయడానికి కొన్ని జిల్లాలలో క్రైమ్ కంట్రోల్ స్టేషన్స్ లేవు. వాటిని కూడా ఏర్పాటు చేయడానికి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అదే విధంగా గౌరవ సభ్యులు పోలీస్ మాన్యువల్ గురించి చెప్పారు. రామచంద్రారెడ్డిగారు ఒక రిపోర్ట్ సబ్మిట్ చేశారు. దానిని ఎంతవరకూ అమలు చేశారని అడిగారు. పోలీస్ మాన్యువల్ 30,40 సంవత్సరాల క్రితం వచ్చిన మాన్యువల్. దానిని అప్‌డేట్ చేయవలసిన అవసరం వుంది. డిపార్ట్‌మెంట్‌లో రీ-ఆర్గనైజ్ చేయవలసిన అవసరం వుంది. రిటైర్డ్ డి.జి.పి. విజయరామారావు గారు చేయడానికి ఒప్పుకున్నారు. 6 నెలల్లో డిపార్ట్‌మెంట్లో రీ - ఆర్గనైజేషన్ విషయంలో కాని, పోలీస్ మాన్యువల్ తయారు చేయడంకోసం కాని తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

అదేవిధంగా ఒక సమగ్రమైన చట్టం కావాలని బర్ధన్ బాలిరెడ్డిగారు మాట్లాడుతూ చెప్పారు. ఎందుకంటే ఈరోజు హైదరాబాద్‌కు ఒకచట్టం. తెలంగాణా ప్రాంతానికి ఒక చట్టం, ఆంధ్రప్రాంతానికి ఒకచట్టం - 3 చట్టాలు వున్నాయి. ఒక సమగ్రమైన చట్టాన్ని తీసుకురావాలని గౌరవసభ్యులు చెప్పడం జరిగింది. అందుకనే సమగ్రమైన చట్టం తీసుకురావడానికి నేషనల్ పోలీస్ కమిషన్ ఒక రిపోర్టు ఇచ్చింది. దానికి అనుగుణంగానే. దానిని అమలు పరచడానికి ముఖ్యమంత్రిగారు ఒక క్యాబినెట్ సబ్ కమిటీని కూడా వేశారు. ఆ కమిటీ కూడా సమగ్రమైన చట్టం రాష్ట్రంలో తీసుకురావడంకోసం ఒక రిపోర్టు సబ్మిట్ చేయడం జరిగింది. త్వరలో సమగ్రమైన చట్టాన్ని తీసుకురావడానికి కృషి చేయడం జరుగుతుంది. గౌరవ సభ్యులు చాలామంది చెప్పారు. పోలీస్ స్టేషన్‌లో వుండే అధికారులు ప్రజలతో వుండే సంబంధాలను మెయిన్ పరుచుకోవలసిన అవసరం వుంది.

లాకప్ డెత్స్ విషయానికి వచ్చినా, ప్రజలతో మంచి సంబంధాలు ఏర్పరచుకోక ఎన్నో సమస్యలు వస్తున్నాయి. బిహేవియర్ మార్చుకోవాలి. ప్రజలతో మంచి సంబంధాలు పెట్టుకోవాలని గౌరవ సభ్యులు ఇచ్చిన సలహాలు అన్నిటినీ దృష్టిలో పెట్టుకుని ఈరోజు పర్ఫార్మెన్స్ అప్రైజల్ రిపోర్ట్ ఎప్పటిక్కడు తెప్పించుకోవడం జరిగింది. ఏఏ పోలీస్ స్టేషన్లలో

8.10 అధికారులు ఎలా పనిచేస్తున్నారో తెలుసుకోడానికి మార్క్స్ కూడా పెట్టాము. క్రైమ్

రా॥ ప్రివెంటివ్ విషయంలో క్రైమ్ డిటెక్షన్‌లో లా అండ్ ఆర్డర్ వర్క్‌లో, కోర్ట్ వర్క్స్‌లో station Houses, Hostels, Crime criminal functioning system, grade monitoring system and other general items ఈ విషయాల్లో. పబ్లిక్ రిలేషన్స్ మొదలగువాటిలో అంతా కలిపి మార్క్స్ పెట్టాము. పర్‌ఫార్మెన్స్ అప్రైజల్ రిపోర్ట్ అక్కడ పనిచేసే ఎస్.ఐ. సి.ఐ, డి.ఎస్.పి, ఎస్.పి. డి.జి వీరందరి నుండి అప్రైజల్ రిపోర్ట్ తెప్పించుకోవడం జరుగుతుంది.

దానివల్ల కొంతమేరకు ప్రజలలో సంబంధాలు పెంచుకోడానికి అవకాశాలు ఉన్నాయి. ఎప్పటికప్పుడు ప్రజలతో సంబంధాలు ఉన్నాయి. వాస్తవానికి అక్కడ శాంతి భద్రతలు కాపాడడానికి అవకాశాలు ఉన్నాయి. ఎప్పటిక్పుడు డిపార్ట్‌మెంట్‌లో అధికారులకు ఆదేశాలు ఇస్తున్నాము. ప్రభుత్వం చేపట్టే సంక్షేమ కార్యక్రమాల్లో వీరు కూడా భాగస్వాములు కావాలని ఈనాడు ట్రీ ప్లాన్‌టేషన్ విషయం చూసినట్లయితే, రాష్ట్ర వ్యాప్తంగా క్వార్టర్స్‌లో అయినా, పోలీస్ స్టేషన్ పరిధిలో అయినా ఈట్రీ ప్లాన్‌టేషన్ ప్రోగ్రామ్స్ టేకప్ చేసాము. శ్రమదానం ప్రోగ్రాం చూసినట్లయితే, కాంపౌండ్‌వాల్స్ మిగతా కార్యక్రమాలు చేపట్టాము. జన్మభూమి విషయంలో రాష్ట్రవ్యాప్తంగా ఒక పోలీస్ స్టేషన్‌కి ఒకటిరెండు గ్రామాలు అడాప్ట్ చేసి ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది. ఇవన్నీ కూడా ప్రజలతో కలవాలని, మంచి సంబంధాలు పెట్టుకోవాలని ఆలోచనతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది. అక్కడుండే ప్రజల సహకారంతో ఈ జన్మభూమి, శ్రమదాన కార్యక్రమాలు చాలా విజయవంతంగా చేయడం జరిగింది. కంప్యూటరైజేషన్ విషయంలో రాష్ట్రంలో అన్ని డిపార్ట్‌మెంట్స్‌లో చేయాలనే ఆలోచనతో ప్రభుత్వం ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఈనాడు ఈ విషయంలో జిల్లా స్థాయివరకు వెళ్లడం జరిగింది. ఈ క్రిమినల్ ఇన్‌ఫర్‌మేషన్ సిస్టం, గ్రేవ్ క్రైమ్ ఇంటరాగేషన్ మానిటరింగ్ సిస్టం ఇటువంటివి, ప్రాపర్టీ కోఆర్డినేట్ సిస్టం ఇవన్నీ డెవలప్ చేయడం జరిగింది. ఈనాడు రాష్ట్ర ప్రభుత్వం 1కోటి 40 లక్షల రూపాయలు కంప్యూటరైజేషన్ నిమిత్తం జిల్లాస్థాయిలో ఇంప్లిమెంట్ చేయడంకోసం ఇవ్వడం జరిగింది. అన్నీకూడా వాస్తవానికి ఎప్పటికప్పుడు అమలు చేస్తున్నాము. పోలీస్ స్టేషన్‌లో ప్రాపర్టీ రికవరీ చేయడంలో మిగతా అఫెన్సెస్ సందర్భంలో అక్యూజ్‌డ్ కేజు పెట్టుకున్నప్పుడు నాలుగైదు రోజులు పోలీస్ స్టేషన్‌లో ఉండడం గురించి గౌరవ సభ్యులు చెప్పారు. ఈనాడు సర్‌ప్రయిజ్ విజిట్స్, ఇన్స్‌పెక్షన్స్ పెట్టడం జరిగింది. సంబంధిత అధికారులకు ఈ మేకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఒక డి.ఎస్.పి రెండు పోలీస్ స్టేషన్స్‌కి వెళ్లాలి. ఎస్.పి రెండు పోలీస్ స్టేషన్స్‌కి వెళ్లాలి. డి.ఐ.జి. రెండు పోలీస్ స్టేషన్స్‌కి వెళ్లాలి. ఈ రిపోర్ట్ అంతా డి.జికి పంపించాలి. ఈవిధంగా ఆదేశాలు ఇచ్చాము. ఈనాడు నేరాలు తగ్గించడం కోసం, కేసులు డిస్‌పోజ్ చేయడం కోసం ఎప్పటికప్పుడు ఎస్.పి, డి.ఐ.జి.డి.ఎస్.పి స్థాయిల్లో జరిగే క్రైమ్‌కి సంబంధించి సమావేశాల్లో హాజరుకావడం జరుగుతోంది. వాస్తవానికి ఈ విషయాలను గౌరవ సభ్యులు చెప్పారు. వాస్తవానికి కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. మంచి పనులు చేసినప్పటికి మరికొన్ని సవరించుకోవలసిన అవసరం ఉంది. వాటన్నింటిని దృష్టిలో పెట్టుకొని ఇవన్నీ ఏర్పాటు చేసుకోవడం జరిగిందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఏది ఏమయినప్పటికిని అక్కడక్కడా చూస్తున్నాము. ఈరోజు ఎప్పటికప్పుడు రాష్ట్రంలో ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు సరయిన పద్ధతిలో అమలు జరగాలంటే ప్రశాంతమయిన వాతావరణం కావాలి. శాంతి భద్రతలు బాగా ప్రభుత్వం చేపట్టే సంక్షేమ కార్యక్రమాలు అమలు జరగడానికి వీలుంటుంది. సభ్యులు పోలీస్‌స్టేషన్ భవనాల గురించి చెప్పారు. వారి క్వార్టర్స్ విషయం చెప్పారు. ఈనాడు రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటివరకూ 31,000 క్వార్టర్స్ కట్టించగలిగాము. రాష్ట్రవ్యాప్తంగా 1,477 పోలీస్ స్టేషన్స్ ఉన్నాయి. అందులో 50 శాతం పోలీస్ స్టేషన్లకు భవనాలు

లేవు. 363 సర్కిల్స్ ఉన్నాయి. అందులో భవనాలు లేనివి ఉన్నాయి. ఈరోజు డివిజన్ ఆఫీసు చూసినట్లయితే 137 ఉన్నాయి. భవనాలు లేవు. గౌరవ శాసన సభ్యులు, పార్లమెంట్ సభ్యులు కోరిన సందర్భాల్లో కొంత డబ్బు ఇవ్వడం జరిగింది. ఈనాడు బిల్డింగ్, క్వార్టర్స్ కట్టించడానికి రాష్ట్ర ప్రభుత్వం హడ్‌కోని అప్రోచ్ చేస్తున్నది. హడ్‌కోవారు ముందుకు రావడం జరుగుతోంది. హడ్‌కో లోన్ తీసుకొని రాష్ట్ర ప్రభుత్వం నిధులతో, పదవ ఫైనాన్స్ కమీషన్ నిధులతో ఈ క్వార్టర్స్, పోలీస్ స్టేషన్ భవనాలు మొదలగునవి కట్టడం కోసం తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. గ్యాంబ్లింగ్ క్లబ్బులగురించి కూడా గౌరవ సభ్యులు చెప్పారు. అవి గత కొన్ని సంవత్సరాలుగా ఉన్నాయి. గత సంవత్సరం నుండి సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇస్తున్నాము. ఎప్పటికప్పుడు దాడులు నిర్వహిస్తున్నాము. తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. సాధ్యమయినంతవరకూ వీటన్నింటిని కంట్రోల్ చేయడం కోసం ప్రత్యేకంగా కృషి చేయడం జరుగుతుంది. జైళ్ల విషయం గురించి గౌరవ సభ్యులు అడిగారు. వాస్తవానికి రాష్ట్రంలో చూసినట్లయితే, సెంట్రల్ జైళ్లు 6 ఉన్నాయి. డిస్ట్రిక్ట్ జైళ్లు 9 ఉన్నాయి. ఓపెన్ ఎయిర్ జైళ్లు 2 ఉన్నాయి. బోస్టల్ స్కూల్స్ 2 ఉన్నాయి. మహిళలకు సంబంధించిన జైళ్లు 2 ఉన్నాయి. సబ్‌జైల్లు 148 లో ఈనాడు ప్రిజన్స్ డిపార్ట్‌మెంట్ కంట్రోల్‌లో ఉన్నవి 118. ఇంకా 30 సబ్ జైళ్లు తీసుకొవాలి. తీసుకుంటాము. వాస్తవానికి ఈరోజు జైళ్లలో ఆథరైజ్డ్ అకామడేషన్ 9,892 అయితే ఈనాడు ప్రస్తుతం ఉన్న స్ట్రెంగ్త్ 13,259. అందులో కన్‌విక్ట్ 3,315. అండర్ ట్రయల్స్ 9,994. ఆథరైజ్డ్ అకామడేషన్‌కన్నా ఈనాడు జైళ్లలో 4,000 మందివరకూ ఎక్కువే ఉన్నారు. వివిధ కేసుల మూలంగా వీరి సంఖ్య కూడా ఎక్కువే. జైళ్లలో ఆధునికీకరణ, డైట్ గురించి చెప్పారు. ఈనాడు జైళ్లలో శ్రమదాన కార్యక్రమం చేపట్టడం జరిగింది. రెండు కొత్త సెంట్రల్‌జైళ్లు కన్‌స్ట్రక్ట్ చేస్తున్నాము. హడ్‌కో లోన్ తీసుకొని సెంట్రల్‌జైలుకి మంజూరు చేయడం జరిగింది. హైదరాబాదులో ముషీరాబాదు జైల్ క్రొత్తగా కట్టడానికి తగునిర్ణయాలు తీసుకోవడం జరుగుతోంది. ఓపెన్ ఎయిర్ జైళ్లను అభివృద్ధి చేయడం జరుగుతోంది. అందులో ఉండే ప్రిజనర్స్ వాస్తవంగా అగ్రికల్చర్‌కి సంబంధించివారు కూడా ఉంటారు. ఎన్నో నూతన విధానాలు వస్తున్నాయి. వారు ఇక్కడ అవసరాన్ని తెలుసుకొని బయటకు వెళ్ళిన తరువాత వారి కాళ్లమీద వారు నిలబడడం కోసం ఈ ట్రైనింగ్ ఇస్తాము. హెల్త్, ఎడ్యుకేషన్ విషయంలో ఎప్పటికప్పుడు జైళ్లలో సరయిన చర్యలు తీసుకోవడం జరుగుతోంది. ఖైదీల జీవనస్థితులు మెరుగుపరచడానికి దినసరిభత్యం రు.10/- నుండి 20/-కి పెంచడం జరిగింది. అంతేకాకుండా అందులో పనిచేసే వేతనాలు ఈరోజు ఓపెన్ ఎయిర్‌జైళ్లలో చూసినట్లయితే రు.15/-, ఇక్కడివారికి రు.10/- ఇస్తున్నాము. వారికి పని కల్పించాలనే కొన్ని కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. స్వాతంత్ర్యం వచ్చి 50 సంవత్సరాలు అయిన సందర్భంగా ఆ స్వర్ణోత్సవాలను పురస్కరించుకుని 10 సంవత్సరాల శిక్షున్న ఖైదీలకు సెలవు రోజులతో కలుపుకుని 7 సంవత్సరాలు పూర్తి చేసినవారిని విడుదల చేయాలని గౌరవ సభ్యులు అడిగారు. ఈ విషయంలో ముఖ్యమంత్రితో మాట్లాడడం జరుగింది. ఆగస్టు 15 సందర్భంగా అటువంటివారు ఉంటే వారిని విడుదల చేయడం జరుగుతుంది. ఫైర్ సర్వీసెస్ విషయంలోచాలామంది గౌరవ సభ్యులు వివరంగా చెప్పారు. తమకు ఫైర్ స్టేషన్స్ కావాలంటున్నారు. ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా చూసినట్లయితే 227 ఫైర్ స్టేషన్స్ ఉన్నాయి. ఇంకా

డిమాండ్ ఉండాలి. వాటిని ఇంకా పెంచవలసిన అవసరం ఉంది. ఈవాడు కేసులు కూడా బాగా ఉన్నాయి. ఎప్పటికప్పుడు ప్రాణాలను కాపాడడంలో చర్యలు తీసుకోవడం జరుగుతోంది. ఏది ఏమయినప్పటికీ వాస్తవానికి ఫైర్ సర్వీసెస్‌కి సంబంధించి చట్టం తీసుకు రాబోతున్నాము. ఆ విషయంలో గతంలో చర్చించి జాయింట్ కమిటీకి పంపించడం జరిగింది. కొందరు గౌరవ సభ్యులు ఫైర్ స్టేషన్స్ కావాలని అన్నారు. అవికన్నీ నోట్ చేసుకున్నాను. అదనంగా విధులు కావాలి. అవి అన్నీ దృష్టిలో పెట్టుకొని మంజూరు చేయడం జరుగుతుంది. ఎంతోమంది గౌరవ సభ్యులు రాష్ట్రంలో శాంతి భద్రతలు కాపాడడంకోసం అమూల్యమయిన సలహాలను, 8.20 అభిప్రాయాలను ఇచ్చారు. అవన్నీ నోట్ చేసుకొన్నాను. మీరు సమాధానం రా॥ తొందరగా చెప్పాలని అంటున్నారు.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- నాకు అభ్యంతరమేమీ లేదు. మీరు మాట్లాడండి. సభ్యుల క్లారిఫికేషన్స్ అడుగుతారు లెండి.

శ్రీ ఎ. మాధవరెడ్డి :- అధ్యక్షా, సభ్యులు చెప్పిన అంశాలను దృష్టిలో పెట్టుకొని ఎప్పటికప్పుడు తప్పకుండా ప్రభుత్వం ఆలోచించి వాటిని అమలు చేయడానికి కృషి చేయడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. ఈ పద్దులను ఆమోదించాల్సినదిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

Sri P. Ashok Gajapathi Raju :- Speaker Sir, there are certain demands like Administration of Justice, Treasury, Accounts, Loans to Government Servants and other miscellaneous loans.

With regard to Administration of Justice, 101 Special Courts of Second Magistrate were sanctioned to try summary trial cases during the year. 86 posts of Assistant Public Prosecutor were sanctioned. 23 posts of Additional Public Projecutor wre snctioned for additional Session Court. 10 courts with Women District Judges were sanctioned to preside over the magesterial Family Courts like that a few good things were done during this year.

Then Sri Chandrasekhar desired that monthly statements should be prepared for Law Officers and roaster system should also be maintained with regard to appointment of Law Officers. Sir, here I would like to submit that the reservations are provided to the SC, ST, BC and women in connection with the appointment of Law Officers w.e.f. February, 1996.

Again Sri G. Mallesh has raised about long pendency cases to different courts in the state. The Hon'ble High Court of Andhra Pradesh has

taken up the Court Management Course in a big way through out the state and they are also making a concerted effort to realise the arrears. Sir, the National Judicial Pay Commission is going to be applicable to the judicial services through out the country. Then there awas an allegation of dishonesty. A request was also made for a Munsif Magistrate Court at Mancherial. I submit that all these proposals will be looked into by the High Court.

Sir, again Sri B. Venkateswara Rao spoke of conducting more Lok Adalats to reduce pendency of cases in various courts and delay in rendering justice. Regular Lok Adalats are being conducted in all the districts of our state. We will also see that their activities are stepped up and thus reduce arrears in different Courts.

Some Members have said that the stringent corrective action should be taken against certain allegations raised in some quarters. Sir, I would like to present that this matter is within the purview of the High Court and wherever they are surfacing, the concerned authorities are taking necessary action.

Sri Asaduddin Owaisi desired that the Civil, Criminal Courts of Hyderabad and Secunderabad should be arranged under one roof. Sir, the criminal Court complex is coming-up in Red Hills in Hyderabad and that all the basic amenities to all others Courts will be provided under the centrally sponsored schemes.

With regard to treasury accounts and others, the Government will look into them. As regards loans to Government servats and other miscellaneous loans some suggestions have been made by the Members and they will also be looked into by the Government.

I request the Members who have given Cut Motions to withdraw and pass the Bill.

శ్రీ ఎన్. కిష్టప్ప :- అధ్యక్షా, సెంట్రల్ ప్రెస్ హైదరాబాద్‌లో ఉంది 1468 మంది పనిచేస్తున్నారు. ఇందులో బ్యాలెట్ పేపర్లు, రేషన్‌కార్డులు, డయరీలు, గెజిట్‌లు వివిధ రకాల నివేదికలు, యింక్వయిరీ కమీషన్ రిపోర్టులు ముద్రిస్తున్నారు. అసెంబ్లీ ప్రెస్‌లో 60 మంది పనిచేస్తున్నారు. శాసన సభ అవసరాలకు కావలసిన ముద్రణ ఇక్కడ జరుగుతోంది. సెక్రటేరియట్ ప్రెస్‌ల్లో 236 మంది పనిచేస్తున్నారు. ట్రెజరీ కోసం చెక్‌బుక్స్, విద్యాశాఖకు సంబంధించిన ప్రశ్నపత్రాలు, వి.ఐ.పిల ప్రోగ్రాములు, సచివాలయములో ఉన్న అన్ని శాఖలకి

సంబంధించిన ముద్రణా పనులు చేపడుతున్నారు. ఇందులో కాన్ఫిడెన్షియల్ సెక్షన్ పవరేట్‌గా ఉంది. అది కాన్ఫిడెన్షియల్ వర్క్ జరుపుతోంది. గవర్నమెంట్ రీజనల్ ప్రెస్, కర్నూలు యందు 656 మంది పనిచేస్తున్నారు. ఫారాలు, రెవిన్యూ శాఖకు సంబంధించిన ఫారాలు, ఇతర శాఖల ఫారాలు, ఎలక్టోరల్ రోల్స్, రాయలసీమ డిస్ట్రిక్ట్ గెజట్‌లు ఇక్కడ ముద్రించబడుతున్నాయి. గవర్నమెంట్ రీజనల్ ప్రెస్, విజయవాడయందు 189 మంది పనిచేస్తున్నారు. కోస్తా జిల్లాలకు సంబంధించిన గెజట్స్, ప్రమాణీకృత పత్రాలు, ఇతర ముద్రణావసరాలు ముద్రించబడుతున్నాయి.

ప్రింటింగ్ మరియు స్టేషనరీ శాఖకు సంబంధించిన డిమాండ్స్‌పై ఎవరూ మాట్లాడక పోయినా నిన్న శ్రీ అసదుద్దీన్ ఓవైసీ మాట్లాడారు. అనారోగ్య కారణాల వల్ల వాలెంటరీ రిటైర్‌మెంట్ తీసుకొన్న 22 మంది కార్మికుల కుటుంబాలలోని సభ్యులకు ఉద్యోగాలు ఇవ్వలేదని ఆయన చెప్పారు. అది ప్రభుత్వ పరిశీలనలో ఉంది. తప్పకుండా వీటిపైన నిర్ణయం తీసుకొంటామని తెలియజేస్తున్నాను.

వివిధ పార్టీలకు సంబంధించిన గౌరవ సభ్యులు కట్‌మోషన్స్ ఇవ్వడం జరిగింది. వీటి విషయం తప్పకుండా పరిశీలించడం జరుగుతుంది. ఆ ఇచ్చిన కట్‌మోషన్స్‌ని విత్‌డ్రా చేయాలని కోరుతూ నేను ప్రతిపాదించిన డిమాండ్ నెం.14ని ఆమోదించాల్సిందిగా గౌరవ సభ్యులకు కోరుతున్నాను.

Sri P. Ashok Gajapathi Raju :- Speaker Sir, there was another demand i.e., about pensions. As regards this demand, no Member has spoken. but, there is one Cut Motion about delay in pensions. In this connection, I would like to assure that every effort will be made to pay pensions in time.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :- అధ్యక్షా. రెండు. మూడు సలహాలు చెప్పదలచుకొన్నాను. ఈ ప్రభుత్వ ప్రెస్‌ల నిర్వహనను పరిశీలిస్తే పూర్తిగా నష్టజాతకంగా నడుస్తున్నాయి. ఈ ప్రెస్‌కి పూర్తిస్థాయిలోపని కల్పించడం లేదు. ప్రభుత్వానికి చేయాల్సిన పనిని ప్రయివేట్ ప్రెస్‌లో చేయించుకొంటున్నారు. ఆ ప్రెస్‌ని నిర్వహించే అధికారులు రిటైర్డ్ ఐ.పి.ఎస్. వారిని పెడుతున్నారు. ఇది ఎట్లా ఉందంటే కొంతమందికి ఉద్యోగాలు కల్పించేందుకు మాదిరిగా కనిపిస్తోంది. ఈ ప్రెస్‌లో సంబంధిత నైపుణ్యము కలిగిన వారిని. దాని ఆర్థిక లావాదేవీలు తెలిసి సరిచేయగలిగిన సమర్థులను పెడితే బాగుంటుంది. ఈప్రెస్‌లన్నీ సంపూర్ణ నష్టములతో నడుస్తున్నాయ. కార్మికులకు సరైన పనిలేదు. ఉన్నవారిని కూడా ఉపయోగించుకోలేని పరిస్థితి ఉంది. ప్రభుత్వ ప్రెస్‌లను క్రాళనం చేసి దానికి స్వతఃశక్తిగా తయారు చేయాలని మనవి చేస్తున్నాను. ప్రభుత్వం అవసరమనుకొంటే ఇప్పుడే ఆలోచన చేసి సరైన నిర్ణయాలు చేయాలని కోరుతున్నాను.

పోలీస్‌శాఖ ఎక్కువగా శాంతి భద్రతలను రక్షించే యంత్రాంగంగానే మన్నన్నాము. ఇంగ్లీష్ వారి కాలంనుంచి ఇప్పటివరకు అదే పద్ధతి కొనసాగుతోంది. ఇందులో మార్పు రాలేదు. శాంతి భద్రతలను కాపాడాల్సినదే. అందులో బాధ్యతతగ్గలేదు. శాంతి భద్రతలు కాపాడాలంటే

వారి వైపుణ్యత పెరగాలి. కాలం మారుతోంది . యువకుల ఆలోచనలలో అనేక మార్పులు వస్తున్నాయి. పోలీసు శాఖ కేవలం ఒక నర్సరీ ఫోర్స్‌గా కేవలం ఒక నిర్భందం చేసి అదుపులో పెట్టే చట్టాన్ని అమలు పరిచేవిధంగా చేస్తూనే సమాజక స్నేహ అవసరము. దీనిని కల్పించడానికి ఎప్పటికప్పుడు ప్రజలతో ఓపెనింగ్ ఉండాలి. శాసనసభలో ఉన్నతపోలీస్ అధికారులు కూర్చోడానికి అవకాశం ఏవిధంగా ఉందో అలాగే జిల్లా పరిషత్, మండల స్థాయిల్లో ఆయా స్థాయిల్లో ఉన్న పోలీస్ అధికారులు సమావేశాలకు హాజరై అందులో భాగస్వాములై. వారు చర్చించాల్సిన అవసరం లేదు. ప్రజలు, ప్రజా ప్రతినిధులు చెప్పే అభిప్రాయాలను విని అర్థము చేసుకొని తమ పరపాట్లను సవరించుకొనే అవకాశం కల్పించడానికి ప్రయత్నం చేయండి. అవసరమైతే క్యాబినెట్‌లో చర్చించి నిబంధనలలో మార్పు తీసుకువచ్చి , పంచాయితీరాజ్ చట్టాల ద్వారా తీసుకువచ్చి అవసరమైన సవరణలు తెచ్చి. జ.ఓ.ల ద్వారా అవకాశం ఉంటే ప్రతి స్థాయిలో పోలీస్ అధికారులు ప్రజాప్రతినిధుల ప్రక్కనే కూర్చొని స్పందిస్తే బాగుంటుంది. ఈనాటి సమాజంలోని సమస్యలకు పరిష్కారానికి చాలా అవసరం. వారు ప్రజలకు సన్నిహితంగా ఉండాలి. వారిపైన ఉన్న అనుమానాలు ప్రజలలో తొలగిపోవాలి. ఈ విషయం ప్రభుత్వం
8.30 ఆలోచించాలని కోరుతున్నాను. లేకపోతే జ.ఓ. ద్వారా వీలుంటే ప్రతిస్థాయిలో పోలీసు
రాం అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రక్కన కూర్చుని స్పందించవలసిన అవసరం ఎంతైనా వుంది. ఈనాటి సమాజంలో సమస్యల పరిష్కారానికి అది చాలా అవసరం. ఆ విధంగా చేసి ప్రజల సమస్యలను తొలగించవలసిందిగా నేను సలహా యిస్తున్నాను.తరువాత మన రాష్ట్రంలో యిప్పుడు 2,3 పోలీసు చట్టాలు అమలులో వున్నాయి. మద్రాస్ ప్రాంతం నుంచి ఆంధ్రప్రాంతానికి కవర్ చేయబడే చట్టం ఒకటి. అది మద్రాస్ పోలీస్ చట్టం,రెండోది నిజాం హైదరాబాదు స్టేటులో తెలంగాణా ప్రాంతాన్ని కవర్ చేసే పోలీసు చట్టం, మూడవది హైదరాబాద్ సిటీ పోలీస్ యాక్టు. ఈ మూడు చట్టాలు పని చేస్తున్నాయి. వీటి ఆధారంతో యిక్కడ యంత్రాంగం నిర్వహించబడుతున్నది. దీనివలన చాలా యిబ్బందులు పడవలసి వస్తున్నది. కనుక ఈ మూడు పోలీస్ చట్టాలను క్రోడీకరించి ఇంటిగ్రేట్ చేసి అవసరమైన మార్పులు చేర్పులుచేసి పోలీస్ యంత్రాంగాన్ని పకడ్బందీగా చేసి ఆ చట్టాన్ని అమలు చేయడం కోసం పరిశీలన ఏమైనా చేస్తారా అని ప్రశ్నిస్తున్నాను. అయితే నాకు తెలిసినంతవరకు ఈ విషయంలో ఒక క్యాబినెట్ సబ్‌కమిటీ వేయబడిందనీ అందులో మీరు ఆలోచించారనీ నాకు వార్తలు వచ్చాయి. ఏది ఏమైనప్పటికీ ఈవిధంగా చేయడం తక్షణ కర్తవ్యం అని నా భావన. ఈ ఇంటిగ్రేటెడ్ యాక్టు ప్రవేశపెట్టి ఈ పోలీస్ అడ్మినిస్ట్రేషనును బాగా స్ట్రీమ్‌లైన చేయవలసిన అవసరం ఎంతైనా వుంది.

ఇక కోర్టులకు సంబంధించిన ఒక విషయం చెపుతాను. కోర్టులు సర్వత్రా స్వాతంత్ర్యం కలిగి వున్నవి. అయితే చీఫ్‌జస్టిస్‌వాళ్లు ఆలోచించి నిర్ణయాలు చేస్తారు. కాని ఎక్కడెక్కడ కోర్టులు అవసరమో, ఎక్కడ మున్సిఫ్ కోర్టు, ఎక్కడ సబ్‌కోర్టు అవసరం అన్నది ఆలోచించి పరిపాలనలో మార్పులు తేవడం ద్వారా వీటిని అనుసంధించవలసి వుంది. అందుకొకరు ప్రభుత్వం యిక్కడ ఒక డెప్యూటీ సెక్రటరీని పెట్టడంతో సరిపోదు. మంత్రిగారు రిజిస్ట్రారుతో లేకపోతే కోర్టు వ్యవహారాలు చూసే జడ్జిగారితో గానీ, సంబంధాలను పెట్టుకుని ప్రజల అవసరాలను బట్టి ఎక్కడ ఎన్ని కోర్టులు అన్నది చూసి, అవసరం వున్నచోట్ల కోర్టులను పెట్టాలి.

ముఖ్యమంత్రిగారు కోర్టులను పెడతామని వాగ్దానం చేస్తున్నారు. కాని అవి అమలు కావడంలేదు. ఇక్కడ యంత్రాంగంలో అవగాహనా లోపం వుంది. కనుక దానిని ముందు స్ట్రీమ్‌లైన్ మరియు సెట్‌రైట్ చేయాల్సి వుంది. మంత్రివర్యులు. ఈ విషయంలో నిర్వహణ భాద్యతలు వహిస్తున్న అధికారులంతా సంప్రదించి, సిబ్బందితో కూర్చుని చర్చించి నిజమైన అవసరాలను గుర్తించి పనులు చేయాలని పరిపాలనా యంత్రాంగంలో ఒక్క డి.ఎస్ ఏమీ చేయలేడనీ తమ ద్వారా మనవి చేస్తున్నాను. ఇక జడ్జీలకు యిచ్చే జీతాల విషయంలో చూసినట్లయితే రాష్ట్రప్రభుత్వం చొరవ తీసుకుని ఈ న్యాయ నిర్ణేతలకు జీతాలు, ప్రయాణ సౌకర్యాలు, జీతభత్యాల సమస్యలను పరిష్కరించాల్సి వుంది. వారికి వారి స్థాయికి తగినట్లుగా జీవన ప్రమాణాలను కల్పిస్తూ, రాష్ట్ర ప్రభుత్వంతో. కేంద్రంతో సంబందింత జస్టీస్‌లతో చర్చించి నిర్ణయాలను చేట్టాలని తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎం.ఏ.గఫూర్ :- అధ్యక్షా. ఇది హోంశాఖకు సంబంధించిన విషయం. ప్రత్యేకించి హోంగార్డులకు సంబంధించిన విషయం. వీరి పరిస్థితి చాలా దారుణంగా వుంది. వీరి సర్వీసు కండిషన్స్ చాలా దారుణంగా వున్నాయి. ఇందులో యువతులు కూడా వున్నారు. ఈ హోంగార్డులు పోలీసులకు చాలా తోడ్పడతున్నారు. ఎలక్షన్స్‌లో వీరు చాలా సేవ చేస్తున్నారు. కనుక వీరిని బాగా వుపయోగించుకుంటున్నప్పుడు ఉద్యోగావకాశాలను కూడా కల్పిస్తే బాగుంటుంది. ఆ ఆలోచన ఈ ప్రభుత్వానికి వుందాని నేను ప్రశ్నిస్తున్నాను. వీరికి యిచ్చే జీతాలు కూడా చాలా తక్కువగా వున్నాయి. పోలీసు రిక్రూట్‌మెంట్స్‌లో వీరికి కొంతశాతం అవకాశాన్ని కల్పించవలసిందిగా నేను తమ ద్వారా ప్రభుత్వాన్ని కొరుతున్నాను. ఈ విషయమై ప్రభుత్వం మరోసారి ఆలోచన చేయాలని తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ పి. చంద్రశేఖర్ :- అధ్యక్షా. నేను హోంమినిస్టర్ గారిని స్పెసిఫిక్‌గా రెండు ప్రశ్నలు అడుగుతున్నాను. ఒకటి పోలీస్ పర్సన్స్‌కు జనరల్ ఇన్స్యూరెన్స్ పాలసీ గూర్చి. ఇది 1500 రూపాయలు అతను కట్టినట్లయితే 10 సంవత్సరాలవరకు ఆ ఇన్స్యూరెన్స్ వుంటుంది. యాక్సిడెంట్‌లో చనిపోయినట్లయితే 5 లక్షల రూపాయలు పొందవచ్చు. అయితే 30 సంవత్సరాల సర్వీసు వున్న వ్యక్తి, 6వేల రూపాయలను సర్వీసు మొత్తంలో కట్టినట్లయితే అతని లైఫ్‌లో 5 లక్షల రూపాయలకు సెక్యూరిటీ వుంటుంది. ప్రభుత్వానికి కూడా వారి భారం ఉండదు. కనుక ఈ విషయాన్ని ప్రభుత్వం కన్సిడర్ చేయవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను.

మరో విషయం యాక్సిడెంట్ కేసులలో 304 సెక్షన్ ఐ.పీ.సి బెయిలబుల్‌గా వుంది. దానిని వాన్ బెయిలబుల్‌గా చేయడాన్ని గూర్చి మీరు ఆలోచించవలసిందిగా కోరుతున్నాను.

ఇక ఫైనాన్స్ మినిష్టరు గారికి పీరియాడికల్స్ గూర్చి నేను వారికి చెప్పాను. వారు ఊరికే ఈ విషయాన్ని మెంక్షన్ చేసారు. కాని దీనిని ఇన్‌సిస్ట్ చేస్తూ ఒక చట్టాన్ని లా ఆఫీసర్లద్వారా చేయవలసిందిగా కోరుతున్నాను. You please arrange you provide a clerk and see that the monthly reports are being submitted. It is not being maintained though you might have provided a provisions for this purpose. My request is that wherever it is not there, please initiate an immediate action.

నారాయణపేటలో ఒక సబ్ కోర్టు లాంగ్ టైమునుండి పెండింగు వుంది. చాలా కాలం క్రితమే అది శాంక్షన్ అయినా దానిని పెట్టడం లేదు. మరి ఆ విషయం కూడా చేయవలసిందిగా కోరుతున్నాను.

ఇక లోన్స్ గూర్చి I will apply my mind. I am requesting you to consider this matter and then you can see the chart.

శ్రీ బుద్ధం బాలోత్తి :- అధ్యక్షా, నేను రెండు క్లారిఫికేషన్స్ అడుగుతున్నాను. మంత్రిగారు గంటసేపు మాట్లాడారు. మాకు క్లారిఫికేషన్స్‌కు అవకాశం యివ్వాలి. చీఫ్ విప్‌గారు అడ్డుకోవడం మంచిది కాదు. అధ్యక్షా, యిప్పుడు పోలీసులలో కానిస్టేబుల్స్, హెడ్ కానిస్టేబుల్స్ మన రాష్ట్రంలో 56 వేల మంది వున్నారు. అయితే జాతీయ స్థాయి అధ్యయనం కొరకు గోరే కమిటీని వేయడం జరిగింది. ఆ కమిటీ కాలానుగుణంగా పోలీస్ కానిస్టేబుల్స్ మేధాపరమైన సాంఘిక శిక్షణను యివ్వవలసి ఉందని తమ నివేదిక సమర్పించింది. ఇప్పుడు వున్న పోలీసులను ఈ విధంగా అనుకుంటారు. అంటే మొరటుగా వుంటుంది. తప్పు పట్టవద్దు. "పోలిసోంకా దమాక్ గుట్నోంమె రహతా" అని. ఈ పాత పద్ధతికి మనం స్వస్తి చెప్పాలి. అప్పటి పరిస్థితులు యిప్పటి పరిస్థితులు వేరు. పోలీసులను అందరూ చులకనగా చూస్తున్నారు. కనుక వారికి మేధాపరమైన శిక్షణ అవసరం అని గోరే కమిటీ కూడా సూచించింది. దానిని మీరు అమలు పరచడానికి ప్రయత్నం చేస్తారా ఇక ఖైదీల విషయంలో కూడా మీ దృష్టికి తెచ్చాము. ఖైదీలను 7 సంవత్సరాలు, 10 సంవత్సరాలు శిక్షపొందిన వాళ్లను విడుదల చేస్తామని అంటున్నారు. ఆగస్టు 15న విడుదల చేస్తామని అంటున్నారు. మరి వాళ్లను ఎప్పుడు విడుదల చేస్తారు? ఈ విషయంలో ఖచ్చితమైన హామీ యివ్వాలని కోరుతున్నాను. జైలు సంస్కరణల కోసం జస్టిస్‌ముల్లా చేసిన సిఫారసులను మీరు అమలు చేసేందుకు ప్రయత్నిస్తున్నారా?

అలాగే పోలీస్ గెస్ట్ హౌస్ యాబిష్స్‌లో ఉన్నదానిని ఎప్పుడుపునర్నిర్మిస్తారు? అది ఏమైనా కోర్టు కేసులో వుందా? నా నియోజక వర్గంలో వున్న టప్పాచపుత్ర ప్రాంతంలో పోలీస్‌స్టేషను నిమిత్తం సుప్రీంకోర్టు నుంచి పర్మిషను తెచ్చుకోవడం జరిగింది. అయితే ల్యాండును పోలీసులు స్వాధీనం చేసుకున్నప్పటికీ, ఎం.ఎల్.ఏలు డబ్బులు యిస్తేనే పోలీసు స్టేషనును నిర్మిస్తాము అంటున్నారు. మరి మీరు అడిగిన డబ్బును యివ్వడానికి మేము సిద్ధంగా ఉన్నాము. 10 లక్షల రూపాయలను మేము యిస్తాము. మీరు ఆ ల్యాండును హ్యాండోవర్ చేసుకుంటారని మీ ద్వారా మంత్రిగారిని నేను కోరుతున్నాను.

శ్రీ కుంజా బొజ్జి (భద్రాచలం) :- అధ్యక్షా, ఏజన్సీ ఏరియాలో 10వ తరగతి పాసైన యువకులను హోంగార్డుగా తీసుకొంటే వాళ్లు విచ్ఛిన్నకర శక్తులకు సహాయపడకుండా వుంటారు. కానిస్టేబుల్సుకు నెలకు 150/- రూపాయలు సైకిలు అలవెన్సు ఇస్తున్నారు. అదేవిధంగా నెలకు 70/- రూపాయలు రిస్కు అలవెన్సు ఇస్తున్నారు. మా భమ్మం జిల్లాలో ఈ అలవెన్సు ఇవ్వడం లేదు. నా నోటీసుకు వచ్చింది. దీని మీద హోం మంత్రిగారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీమతి వి. రత్నకుమారి (తూర్పు విజయవాడ) :- అధ్యక్షా, హైద్రాబాద్, రంగారెడ్డి జిల్లాలో డ్యాన్సు అండ్ సాంగ్ అనే పేరుమీద మహిళల చేత అసభ్యంగా నృత్యాలు చేయిస్తున్న

రెస్టారెంట్లు కొన్ని ఉన్నాయి. ఇటువంట రెస్టారెంట్ల మీద బ్యాన్ పెడతామని గతంలో ఇదే శాసన సభలో చెప్పడం జరిగింది. కొంతమంది అధికారుల బంధువులు. వాళ్ల పిల్లలు నడుపుతున్నారు. కేసుపెడితే నృత్యం. పాటలు పాడుకొనే మహిళలు బలైపోతున్నారు. కాని ఇది చేయించుకున్న ఓనర్ను మీద మాత్రం పోలీసులు కేసులు పెట్టడంలేదు. కొంతమంది రాజకీయ నాయకుల అండదండలతోనే నడుస్తున్నాయని పేపర్లో కూడా కొన్ని ఐటమ్స్ రావడం జరిగింది. మంత్రిగారు ఇంతకుముందే దీని మీద చర్య తీసుకొంటామని, బ్యాన్ పెడతామని చెప్పారు. దీని మీద కొత్త బిల్లు తీసుకొచ్చే ఉద్దేశ్యం ఏమైనా ఉన్నదా? ఇప్పటికే మద్రాసు బెంగుళూరుల్లో బ్యాన్ చేయడం జరిగింది మన స్టేటులో కూడా బ్యాన్ తీసుకొస్తారా అని మీ ద్వారా అడుగుతున్నాను. సెంట్రల్ గవర్నమెంట్ గజట్ పబ్లికేషన్ అయ్యేదాకా లేబర్ కోర్టు జడ్జిమెంట్ ఇంప్లిమెంటు చేయడం లేదు. తక్షణమే ఈ జడ్జిమెంట్ ఇంప్లిమెంట్ చేసే విధంగా చర్యలు తీసుకొంటారా? కొన్ని సివిల్ కేసెస్ పోలీస్ స్టేషన్లోనే చేస్తున్నారని చెప్పే అభిప్రాయం ఉన్నది. ఈ మధ్య కోర్టులో కూడా దానిమీద కేసులు పెట్టడం జరిగింది ఇతర కేసుల్లో కొంతమంది పెద్ద మనుషులను తీసుకొని వెళ్లేటప్పుడు స్టేషన్లోనే ఓవర్సైట్ ఉంచడం జరుగుతోంది. నాటోరస్ కేసుల్లో అయితే మీరు అట్టే పెట్టుకోండి. రెస్పక్టబుల్ ప్రజలను అవసరం అయితే మరునటిరోజు పిలిపించుకోండి. కాని ఓవర్నైట్ ఉంచుకోవడం మంచిదికాదు అని చెప్పి మీ ద్వారా మంత్రి గారికి తెలియచేస్తున్నాను.

శ్రీ పి.కేశవ్ :- అధ్యక్షా, రాష్ట్రంలో కల్లోలిత ప్రాంతాలుగా ఏమైనా గుర్తిస్తున్నారా? కల్లోలిత ప్రాంతాలకోసం ప్రత్యేకంగా ఏమైనా చట్టాన్ని తీసుకొచ్చే ఉద్దేశ్యం ప్రభుత్వానికి ఉందా? నేను జీరో అవర్లో అసభ్య దృశ్యాలపైన సభలో ప్రభుత్వ దృష్టికి తీసుకొస్తే ప్రత్యేక బిల్లు తీసుకొచ్చే ఆలోచన ప్రభుత్వానికి ఉంది అని చెప్పడం జరిగింది. ఒక మహిళ ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసు శాఖలో రిఫార్సు తీసుకొచ్చే దానిక గతంలో కమిటీ వేయడం జరిగిందా? జరిగితే ఆ కమిటీ రిపోర్టు ఇంప్లిమెంట్ చేశారా? ఈ రోజు పోలీస్ శాఖలో తీవ్రమైన అసంతృప్తి వుంది క్రింది స్థాయిలో మోటివేషన్ లేకపోవడం వలన కొంత కారణం అయినది. వారి శాఖలో తీసుకు రావలసిన రిఫార్స్ ఏమైనా ఉంటే చేయవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది. అది చేస్తారా? రక్షణ కల్పించవలసినటువంటి పోలీస్ స్టేషన్స్కు రక్షణ లేనటువంట ఉద్దేశ్యంతోనే పట్టణాలకు తరలిస్తున్నాము. దీనిపైన ప్రజలకు భయాందోళనలు కల్గుతున్నాయి. దీనికి ప్రభుత్వం అతి తొందర్లో మళ్లీ ప్రాథమిక స్థాయికి తీసుకొని పోతుందా? వీటి వివరాలు చెప్పవలసిందిగా మంత్రిగారిని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ వి.వి. మోహన్రెడ్డి (ఎమ్మిగనూరు) - అధ్యక్షా, ప్రభుత్వం బలహీన వర్గాల ఇళ్ల కొరకు భూమి సేకరిస్తున్నారు. వెంటనే కోర్టుకు వెళ్ళి స్టే తెచ్చుకొంటున్నారు. చాలా కేసులు పెండింగ్లో ఉన్నాయి. దాని మీద ప్రభుత్వ న్యాయవాదులు పట్టించుకోవడంలేదు. వెంటనే నెలకు ఒకసారి రెవ్యూ చేయవలసిన అవసరం ఉన్నది. ఎం.ఆర్.ఓలు ఆర్.డి.ఓలు కోర్టులచుట్టూ తిరుగుతున్నారు. అక్కడేమో స్టే దొరికే పరిస్థితి లేదు. స్టేలు తొలగించి బలహీన వర్గాలకు భూమి ఇస్తారా? ఇళ్ల స్థలాలు లేక పెద్ద పెద్ద ఆంతస్థులు గల భవనాలు కడుతున్నారు. హోటల్లు, కాంప్లెక్సులు కడుతున్నారు. సైర్ యాక్సిడెంట్లు అయితే ఎన్ని ఆంతస్థుల వరకు

పోతున్నారు. లేబొరేట్రీ ఎక్విప్‌మెంట్ తెప్పిస్తున్నారా? దానిమీద ఏమి చర్యలు తీసుకుంటారు. నా నియోజకవర్గంలో మంత్రాలయం పిలిగ్రిమ్ సెంటర్ ఉన్నది. ఇతర రాష్ట్రాల నుంచి కూడా వస్తుంటారు అక్కడ చాలా ఇబ్బంది కల్గుతున్నది. అక్కడ పైరు స్టేషన్ కావాలి. పెద్ద పెద్ద నగరాలైన డిల్లీ, బొంబాయి, మద్రాసు, కలకత్తాలలో లా అండ్ ఆర్డరుకు ఒక కమిషనర్, క్రైమ్‌కు ఒక కమిషనర్ ఉన్నారు. ఆవిధంగా చేయగల్గుతారా? ప్రపోజల్ ఉందా? రాష్ట్రంలో చాలా చోట్ల పోలీస్ స్టేషన్లకు బిల్డింగ్స్ లేవు. మండల స్టేషన్లు పెట్టుకొన్నాము. పోలీస్ స్టేషన్లు కట్టించడానికి ఏమైనా చర్యలు తీసుకొన్నారా? పోలీసు హౌసింగ్‌లో కానిస్టేబుల్స్‌కు ఎంత పర్సంటేజ్ ఇళ్లు కేటాయిస్తున్నారు.

శ్రీ ఎ.వెం.వి. బుచ్చిమహేశ్వరరావు :- అధ్యక్షా, మా కోనసీమ ప్రాంతంలో బ్లోఅవుట్లు అవుతున్న సంగతి మీ అందరికి తెలుసు. అక్కడ పాతయుగం నాటి 2,3 పైరు స్టేషన్లు ఉన్నాయి. ఒ.ఎన్.జి.సి. సహాయంతోటి మోడరేట్ పైరు ఇంజన్లు తీసుకొంటే బాగుంటుంది. మా ఏరియాలో డ్రిల్లింగ్ జరిగే దగ్గర ప్రమాదాలు సంభవించినా చాలా ఉద్యోగం ఉంటుంది. మా సి.డి.ఎస్ నుంచి 2 లక్షల రూపాయలు పోలీస్ స్టేషన్‌కు ఇవ్వమని అడిగారు ఇచ్చాము. ఇంతవరకు ప్రారంభం చేయడం కాని శంకుస్థాపన చేయడం కాని లేదు కాబట్టి వెంటనే పోలీస్ స్టేషన్లు కట్టించే ఏర్పాటు చేయాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. తీర ప్రాంతాల్లో మద్యనిషేధం వలన ప్రజలను పట్టుకోవడానికి సి.ఐ.కి కాని ఎస్.ఐ.కాని వెహికిల్సు లేని పరిస్థితి ఉన్నది. వాళ్లకి వెహికిల్సు కల్పించాలని మీ ద్వారా కోరుతున్నాను. ప్రింటింగ్ ప్రెస్ విషయానికి వస్తే ప్రభుత్వం పరంగా నోటిపికేషన్ ఇంతవరకు రాలేదు. తొందర్లో ప్రింటింగ్ ప్రెస్‌లో మంచి ఉద్యోగస్థులను పెట్టుకొని తొందరగా చేయించాలి. మంచి మిషనరీ కొనుక్కోవడానికి గ్రాంటు కూడా తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ వంగా సత్యనారాయణ :- అధ్యక్షా, సెంట్రల్ గవర్నమెంట్ వారు పోలీస్ కమీషనర్ ఒకటి వేయడం జరిగింది. వాళ్లు కొన్ని రికమెండేషన్లు చేశారు. ఆ రికమెండేషన్లు ఆధారంగా పోలీసు వ్యవస్థలో ముఖ్యమైన మార్పులు తీసుకురావడానికి ఆలోచిస్తారా? ఎం.ఎల్.ఎ.లు అనేక కర్తవ్యాలు నెరవేరుస్తున్న సందర్భంలో కొంతమంది కొన్నిచోట్ల దిక్కరించి ఇంటరోఫియర్ అవుతున్నారు. ఎం.ఎల్.ఎ.లు ట్రాన్స్‌ఫర్ వాటికి లెటర్లు వ్రాస్తున్నారు. ఇది కంప్యూటర్ యుగం కాబట్టి ఎం.ఎల్.ఎ. రాసే ప్రతి ఉత్తరాన్ని కంప్యూటర్లో పొందుపరిస్తే ఎం.ఎల్.ఎ. లు ఎన్ని ట్రాన్స్‌ఫర్‌లు చేయించారు అని రిపోర్టు హౌస్‌లో పెట్టడానికి ప్రయత్నం చేస్తారా? దానిమీద మన పరువు ప్రతిష్టలు పెరుగుతాయి. ప్రజలకు మనమీద నమ్మకం ఉంటుంది. ఇది సీరియస్‌గా ఆలోచించాలని కోరుతున్నాను.

శ్రీ పి. రామయ్య :- కృష్ణా జిల్లా చల్లపల్లిలో పెద్ద షుగర్ ఫ్యాక్టరీ ఉంది. అది వ్యాపార కేంద్రం. చాలా ఎడ్యుకేషన్ సంస్థలు ఉన్నాయి. ఉద్యోగస్తులు ఎక్కువమంది ఉన్నారు, అక్కడ బ్రెజర్ లేనందువల్ల చాలా ఇబ్బందులు పడుతున్నారు. అక్కడ భవనం కూడా కట్టి సిద్ధంగా ఉన్నది. మేము చాలాసార్లు డైరక్టరుకు రిప్రజెంటేషన్స్ ఇచ్చాము. రిపోర్టు వస్తున్నాయి. మళ్లీ పంపిస్తున్నాము అంటారు. రిపోర్టు వివరాలు మాకు తెలియవు. దాని అత్యవసరం గుర్తించి

మీరు వెంటనే అక్కడ సబ్-ట్రెజరీ శాంక్షన్ చేయవలసిందిగా కోరుతున్నాను. 373 కట్ మోషన్ కూడా ఇచ్చాను. అది చాలా అత్యవసరం. మంత్రిగారు దానిని శ్రద్ధతో చూడాలని కోరుతున్నాను.

8.50 శ్రీ రెడ్డి సత్యనారాయణ :- అధ్యక్షా, నా మాడుగుల నియోజకవర్గంలోని (విశాఖపట్నం జిల్లా) దేవరపల్లిలో తరచుగా అగ్నిప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రతి సంవత్సరం 20,000 లేక 30,000 ల ఇండ్లు కాలిపోతున్నాయి. అనేక పర్యాయాలు ఈ విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చాము. అక్కడ ఒక ఫైర్‌స్టేషన్ పెట్టాలని గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. పోలీస్ జీపులు చాలా స్లోగా పోవడమే కాకుండా. మధ్యలో ఆగిపోతున్నాయని వేరే చెప్పనవసరం లేదు. మంత్రిగారు వస్తే, వారి కారు 80,60 కిలోమీటర్లు స్పీడు పోతుంటే, వారిని పాలో అవ్వవలసిన పోలీస్ జీపులు 10.20 కిలోమీటర్లు వెనుక ఉంటున్నాయి. స్లోగా పోయేటువంటి. రోడ్లమీద సడన్‌గా ఆగిపోయే జీపులతో వారు ఏమి చేస్తారు? కొత్త జీపులు కొనడం, రిపేర్లు చేయడం చేయవలెనని కోరుతున్నాను.

శ్రీ ఎన్. ఆంజనేయులు (ఎల్లారెడ్డి) :- అధ్యక్షా, ఒకప్పుడు దేశంలోనే కాక ప్రపంచంలోనే విద్యలో ఉస్మానియా యూనివర్సిటీ ప్రముఖంగా ఉండేది దీనిలో గత కొన్ని సంవత్సరములుగా హత్యలు. ఘర్షనలు జరుగుతున్న విషయం మనకు తెలిసిన విషయమే. విద్యార్థులందు అభద్రతాభావం ఏర్పడింది. అనేకమంది వస్తున్నారు. పోతున్నారు. యూనివర్సిటీకి రక్షణ కల్పించటానికి, విద్యార్థుల భవిష్యత్ బాగుచేయటానికి అక్కడ ఫెన్సింగ్‌తోపాటు అవసరమైన పోలీస్ చెక్‌పోస్టులు ఏర్పాటు చేస్తారా? విద్యార్థులు కాక వేరే వారు ప్రవేశించకుండా నిఘా పెట్టమని హోంమంత్రిగారిని అడుగుతున్నాను. నిజామాబాద్‌లోని గాంధారీ ప్రాంతం వెనుకబడిన ప్రాంతము, గిరిజన ప్రాంతము ప్రతి సంవత్సరం వేలాది ఇండ్లు అగ్నికి ఆహుతై కోట్లాది రూపాయల ఆస్థి నష్టం జరుగుతుంది. 10 సంవత్సరాలుగా అక్కడ ఫైర్ స్టేషన్ ప్రతిపాదన ఉంది. అక్కడ ఫైర్ స్టేషన్‌ను త్వరగా మంజూరు చేయాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఇ. సీతారామమ్మ :- అధ్యక్షా, క్లబ్బులు మరియు కేబరే డాన్సుల విషయం అడుగుదామని అనుకొన్నాను. అంతలోనే చిరంజీవి రత్నకుమారి అడగటం జరిగింది. మరలా నేను అడగను. కాని, ఎన్నికేసులు ఈ విషయమై పెట్టారు? ఎంతమంది మీద చర్య తీసుకున్నారు? చాలా ముఖ్యమైన విషయం ఏమంటే జోనల్ వారీగా మహిళలకు జైళ్లు ఏర్పాటు చేస్తారా? 60 సంవత్సరములు దాటిన మహిళలు జైళ్లలో ఉండటానిక వీలులేదు. కావాలంటే అబ్జర్వేషన్‌లో పెట్టి విచారించండి. ఈ విషయమై ఏమైనా అమెండ్‌మెంట్ తీసుకువచ్చి చట్టాన్ని చేస్తారా? అశ్లీకరమైన ఫోటోలు గోడలమీదవేయడం జరుగుతుంది. వీటిని బ్యాన్ చేయాలి. ఈ మూడు విషయాలపై మంత్రిగారిని సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ కె. రామచంద్రరావు :- అధ్యక్షా, ఫైర్ స్టేషన్లకు సంబంధించి కొత్త ఫైర్ స్టేషన్‌లు పెట్టడం ఒక భాగమైతే, ఉన్నవాటిని సమర్థవంతంగా పనిచేయించడం రెండవ భాగం. ఉన్న ఫైర్ స్టేషన్లలో లేటెస్ట్ ఎక్విప్‌మెంట్‌గాని, వెహికల్స్‌గాని పాడైతే రిపెయిర్ చేయించటంకాని, నీటివసతి కాని లేవు. ఉదాహరణకు మెదక్ ఫైర్‌స్టేషన్‌ను తీసుకుంటే వెహికల్స్ చెడిపోయి 8

నెలలు కావస్తుంది. అది మైనర్ రిపెయిర్సే. అయితే రిపెయిర్ చేయించడం లేదు. సిబ్బంది కొరత ఉంది, ఫైర్ స్టేషన్ వద్ద బోర్‌బేదు. ఏదైనా ఇన్ఫర్‌మేషన్ వస్తే దూరంగా ఉన్న టాంక్‌లో నీరు నింపుకుని పోయే అవసరం వస్తుంది. వెహికల్ చెడిపోయి ఉంది. ఇటువంటి అస్తవ్యస్తంగా ఉన్న పరిస్థితులను చక్కదిద్దుతారా?

శ్రీ ఎమ్. మల్లేశం :- ఉత్తర తెలంగాణాలో తీవ్రమైన, బయంకరమైన సంఘటనలు జరుగుతున్న విషయం చర్చనీయమైన అంశంగా ఉంది. దానిని పరిష్కరించుకునేందుకు సుహృద్భావ వాతావరణంలో వక్షలైట్‌లను ప్రభుత్వం చర్చలకు ఆహ్వానిస్తుందా? దళితులనే పేరుతో అదిలాబాద్ జిల్లా భీమిని మండలంలో ఒక దలితుని కులం పేరుతో దూషించి, అవమానించి, కొట్టడం మరియు తిట్టడం చేయటం వలన అక్కడ ఆందోళన జరుగుతోంది. అట్లా చేసిన సబ్-ఇన్‌స్పెక్టర్ మీద ఎటువంటచర్యలు తీసుకుంటారు?

శ్రీ ఎమ్. ఆంజనేయులు :- పోలీసులు వారు చేయవలసిన పనికన్నా ఇతర డిపార్ట్‌మెంట్‌లలో జోక్యం కలుగజేసుకోవటం అనవాయితీ అయినది. సివిల్ సూట్స్‌లో కూడా జోక్యం చేసుకుంటూన్నారు. ఇంపర్టియల్‌లో స్పెషల్ ఎనాక్ట్‌మెంట్‌లు ఉన్నాయి. పారిశ్రామిక వివాద చట్టాలు ఉన్నాయి. పోలీసులు జోక్యం చేసుకోవలసిన అవసరం లేదు. శాంతిభద్రతల పేరుతో పోలీసులు ఎ.సి.ఎల్.ఎస్., డి.సి.ఎల్.ఎస్.లు చేయవలసిన పనులు సర్వసాధారణంగా చేయటం జరుగుతుంది. గతంలో కొన్ని సార్లు డైరెక్షన్స్ పోయినప్పటికి పారిశ్రామిక వివాదాలను పరిష్కారం చేసే బాధ్యత అనవసరమైన బాధ్యతను వీరు నెత్తిన వేసుకుంటున్నారు. పోలీసులు కార్మికులకు వ్యతిరేకంగా, యాజమాన్యంకు అనుకూలంగా ఉంటారన్న అభిప్రాయం కూడా ఉన్నది. స్పెషల్ ఎనాక్ట్‌మెంట్స్‌లో పోలీస్‌లు జోక్యం కలుగచేసుకోకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందా? పోలీసు వ్యవస్తలో బానిస మనస్తత్వం ఉంది. హైరార్కీలో పైనుండి క్రింది వరకు భాష కానీయండి. క్రింది ఆఫీసర్‌ను పై ఆఫీసర్ మందలించడం కానీయండి ఈరోజుకు కూడా చాలా అపభ్రంశంగా ఉంది. ఈరోజు అనగా 1997-98 లలో వాడుతున్న వాడుక భాష, నాగరిక భాష ఉండేట్లుగా యంత్రాంగంలో, కనీసం ఆఫీసర్లలో, బానిస మనస్తత్వం లేకుండా చేయడానికి మీరు తీసుకురాబోయే మార్పులు ఏమిటి? సంస్కరణలు ఏమిటి?

శ్రీ ఎ. మాధవరెడ్డి :- గౌరవసభ్యులు. పెద్దలు, రాజేశ్వరరావుగారు రెండు విషయాలు అడిగారు. రాష్ట్రంలో ఉన్న మూడు ప్రాంతాలలో, హైదరాబాద్, తెలంగాణా, ఆంధ్రలలో మూడు చట్టాలు ఉన్నాయన్నారు. వేషనల్ పోలీస్ కమీషన్ రికమండేషన్స్ ప్రకారం ఒక చట్టం తీసుకువస్తే బాగుంటుందని అన్నారు. వేషనల్ పోలీస్ కమిషనర్ రిపోర్ట్ వచ్చి 20 సంవత్సరములు అయినది. ఇంతవరకు అమలు చేయలేదు. ఇప్పుడు కేబినెట్ సబ్ కమిటీ వేసి, రిపోర్ట్ అందజేయడం జరిగింది. ఈసారి ఆ సమగ్రమైన చట్టం తేవాలని అనుకున్నాము. అనుకోని కారణాల వలన ఆలే అయింది. తప్పకుండా తీసుకువస్తామని మనవి చేస్తున్నాను. జిల్లా స్థాయిలో, మండల స్థాయిలో పనిచేసే పోలీసు అధికారులు ప్రజలతో మంచి సంబంధాలు పెట్టుకోవటం, లా అండ్ ఆర్డర్ కాదు సర్వీస్ ఓరియంటెడ్‌గా పనిచేయవలసిన అవసరం

ఉన్నదని చెప్పడం జరిగింది. మేము ట్రైనింగ్‌లో ఇలాంటి కోర్సులను ప్రవేశపెట్టడం జరిగింది. జిల్లాలవారి, మండలాలవారి మీటింగ్‌లు పెట్టి వాటిలో పాల్గొనేట్లు చేస్తే బాగుంటుందని చెప్పారు. వారి అమూల్యమైన సలహాలు తీసుకుని ఆలోచించడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. గవర్నర్‌గారు హోంగార్డ్‌కు సంబంధించిన విషయాలు చెప్పారు. ఇప్పుడు 12,000 మంది హోంగార్డ్ పనిచేస్తున్నారు. గతంలో రూ.22/- బేజెస్‌గా ఉండేవి. దానిని రూ.31/-కి పెంచడం జరిగింది. బుజ్జిగారు కూడా ఈ విషయమై అడగడం జరిగింది. వాస్తవానికి హోంగార్డ్ హోంగార్డ్‌గానే మిగిలిపోతున్నారు. కాబట్టి వారిని కానిస్టేబుల్స్‌గా రిక్రూట్ చేయవలసిన అవసరం ఉంది. కానిస్టేబుల్స్ రిక్రూట్‌మెంట్‌లో హోంగార్డ్‌కు ప్రాతినిధ్యం కల్పించటం జరిగింది. అవసరమైతే ఇన్‌క్రేజ్ చేయటానికి కూడా ప్రభుత్వమునకు అభ్యంతరం లేదు. చాలామంది 5,10 సంవత్సరములుగా హోంగార్డ్‌గా పనిచేస్తున్నారు. వారికి కూడా ఉద్యోగాలు వస్తాయనే ఈ విధంగా చేయటం జరుగుతుంది. ఏదేమైనా ఇది కూడా ఆలోచించడం జరుగుతుంది. అదేవిధంగా గౌరవసభ్యులు చంద్రశేఖర్‌గారు చెప్పినట్లు పోలీసులకు 9.00 ప్రభుత్వపరంగా జనరల్ ఇన్యూరెన్స్ చేయిస్తున్నాము. యాక్సిడెంట్స్ జరిగినప్పుడు రూ॥ గాని, తీవ్రవాదులవల్ల మరణించినప్పుడుగాని ఆ ఇన్యూరెన్స్ కవరేజ వస్తుంది. ఆరువేల రూపాయలు కడితే జీవితాంతం వరకు 5 లక్షల రూపాయలు వస్తుందని చెప్పారు. దీనిని ఆలోచించడం జరుగుతుంది. యాక్సిడెంట్ల విషయంలో 304 సెక్షన్ క్రింద బెయిలబుల్ సెక్షన్స్ పెడుతున్నారు. దానిని నాన్-బెయిలబుల్ సెక్షన్‌గా మార్చమని అడిగారు.

గౌరవ సభ్యులు బద్దం బాల్‌రెడ్డిగారు పోలీస్ ఫోర్స్‌ను ఇంకా పెంచాలని అడిగారు. ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా మనకు మంజూరైన పోలీసుల సంఖ్య 80,414 కాగా, 75, 861 మంది పనిచేస్తున్నారు. జాతీయ పోలీస్ కమీషన్ సిఫార్సుల మేరకు 1:500 ప్రకారం ఉండాలి. కాని మన రాష్ట్రంలో ప్రస్తుతం 1: 1000 నిష్పత్తిలో ఉంది. ఇంకా పోలీసుల సంఖ్యను పెంచవలసిన అవసరముంది. పోలీసులకు కొన్ని సంక్షేమ కార్యక్రమాలను తీసుకోవాలని చెప్పారు.

జైళ్ల విషయానికి వచ్చినప్పుడు ముల్లా కమిటీ సిఫార్సులను అమలు చేయాలన్నారు. దాదాపు 500 పైగా సిఫార్సులను ముల్లా కమిటి చేసింది. అందులో కొన్ని అమలుచేయడం జరుగుతున్నది. ప్రధానంగా ఖైదీల వసతి సదుపాయం, వైద్య సౌకర్యం, శానిటేషన్ ఒకేషనల్ ట్రైనింగ్ ఇలాంటివన్నీ అమలు చేయడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. అదే విధంగా ఖైదీలను విడుదల చేయడం గురించి చెప్పారు. స్వాతంత్ర్యం వచ్చి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఇంకా 7 సంవత్సరముల లోపు జైలు శిక్ష ఉన్న ఖైదీలను ఈ సంవత్సరం ఆగస్టు 15వ తేదీన విడుదల చేయడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

పోలీసులు సివిల్‌కేసులలోను, మిగతా ఇతరకేసులలోను జోక్యం చేసుకుంటున్నారని శ్రీమతి రత్నకుమారిగారు చెప్పారు. ఆ విధంగా జోక్యం చేసుకోవద్దని వారికి ఆదేశాలు ఇచ్చాము. అటువంటి సందర్భాలను నా దృష్టికి తీసుకువచ్చే నేను తగిన చర్య తీసుకుంటాను.

హైదరాబాదు మరియు చుట్టుపక్కల ప్రాంతాలలో డ్యాన్సింగ్ క్లబ్‌లు, జూదపు క్లబ్‌లు నడుస్తున్నాయని గౌరవ సభ్యులు కేశవ్ గారు చెప్పడం జరిగింది. అంతకుముందే ఆ

క్లబ్‌ల మీద రైడ్ చేసి అరెస్ట్‌చేయడం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడయినా ఈ జూదపు క్లబ్‌లు, డ్యాన్సింగ్ క్లబ్‌లు ఉన్న హోటళ్లపై రైడ్‌చేసి, కేసులను నమోదు చేయడం జరుగుతున్నది. అలాగే శ్రీ కేశవ్‌గారు కల్లోలిత ప్రాంతాలను గుర్తించే అవకాశాలున్నాయి అని అడిగారు. మండల, తాలూకా, జిల్లా వారీగా గుర్తించే ఆలోచన ఉన్నది. ఆ విషయాన్ని చర్చించి అవసరాన్ని బట్టి తగు చర్య తీసుకోవడం జరుగుతుంది. పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో అసంతృప్తి ఉందని, దానిని తొలగించి, వారి కనీస అవసరాలు కూడా తీర్చవలసిన అవసరముందని కొందరు గౌరవసభ్యులు చెప్పారు. ఈ విషయంలో పోలీస్ సంఘాలు కూడా కొన్ని విజ్ఞాపనలు చేశాయి. వాటిని పరిశీలించి, వారికి కొన్ని సంక్షేమ కార్యక్రమాలను తీసుకోవడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. పోలీస్ స్టేషన్లు మార్చడం గురించి కొందరు గౌరవ సభ్యులు అడిగారు. కొన్ని ప్రాంతాలలో ఎక్కడ కేసులు తక్కువగా ఉన్నాయో ఆయా ప్రాంత పోలీసు స్టేషన్లను తాత్కాలికంగా ఇతర చోట్లకు మారుస్తున్నాము. అది తాత్కాలికం మాత్రమే. ఈ మధ్య తీవ్రవాదులు పోలీస్ స్టేషన్ల మీద దాడి చేసి ఆయుధాలను తీసుకుపోయిన సంఘటనలున్నాయి. అటువంటప్పుడు కొన్ని పోలీస్ స్టేషన్లును తాత్కాలికంగా మార్చడం జరిగింది.

గౌరవ సభ్యులు బి.వి.మోహన్‌రెడ్డిగారు ఫైర్ సర్వీస్‌బిల్లు గురించి అడిగారు. వాస్తవానికి దానిని మొన్ననే ప్రవేశపెట్టడం జరిగింద. దానిని సెలెక్ట్ కమిటీకి పంపాలని, బాగా చర్చించాలని, తరువాత బిల్లు తీసుకురావాలని అన్నారు. అది చాల రోజుల నుండి పెండింగ్‌లో ఉంది. దానిని వచ్చే సమావేశాల్లో తీసుకురావడం జరుగుతుంది.

హడ్కో ద్వారా 30 వేల పోలీస్ క్వార్టర్లను కేటాయించడం జరిగింది. ఇంకా కేటాయించవలసిన అవసరముంది. హడ్కోవారు సిద్ధంగా ఉన్నారు. పోలీస్ స్టేషన్స్ భవన నిర్మాణానికి 10 ఆర్థిక సంఘం నుండి వచ్చే నిధులను, రాష్ట్రప్రభుత్వ నిధులను కూడా కేటాయించడం జరుగుతుంది.

గౌరవ సభ్యులు బుచ్చి మహేశ్వరరావుగారు, కరణం రామచంద్రరావుగారు, శ్రీమతి ప్రతిభాభారతి గారు ఇంకా చాలమంది అడిగారు మేం ఫైర్ స్టేషన్లు కావాలని, ఫైరింజన్‌లు పాతబడ్డాయి కాబట్టి కొత్తవి తెప్పించాలని అన్నారు. ఈ రోజు దేశం మొత్తం మీద మన రాష్ట్రంలోనే ఫైర్ స్టేషన్లు ఎక్కువగా ఉన్నాయి. అయినా ఇంకా డిమాండ్ ఉంది. ఎందుకంటే ఫైర్ ఆక్సిడెంట్లు ఎక్కువగా జరుగుతున్నాయి. వాటిని అరికట్టడానికి అదనంగా 50 ఫైర్ స్టేషన్లను మంజూరు చేసే ప్రతిపాదన ఉంది. ఆర్థిక మంత్రిగారు సభ్యుల ఆవేదనను అర్థం చేసుకొని దయతలచాలని కోరుతున్నాను.

శ్రీ ఎ.జె.వి. బుచ్చి మహేశ్వరరావు :- ఒ.ఎన్.జి.సి. వారి సహకారం తీసుకోండి.

శ్రీ ఎ. మాధవరెడ్డి :- మీ ప్రాంతంలో ఒ.ఎన్.జి.సి.వారి సహకారం తీసుకుంటాము. మిగిలిన ప్రాంతాలలో ఆర్థిక మంత్రిగారి సహకారం తీసుకుంటాము.

మియోజక వర్గ అభివృద్ధి నిధి క్రింద పోలీస్‌స్టేషన్ల భవనాలకు నేను అడిగిన వెంటనే వా మీద ప్రేమతో, అభిమానంతో చాలామంది ముందుకొచ్చారు. స్థలాలున్న చోట్ల డబ్బును

రిలీజ్ చేయడం జరిగి వాటి నిర్మాణాన్ని కూడా ప్రారంభించడంజరిగింది. కొన్నిచోట్ల ఇంకా ప్రారంభించలేదు. గౌరవ పార్లమెంట్ సభ్యులు కూడా కొంతమంది నిధులిచ్చారు. కాని వాటిని పోలీస్ స్టేషన్ భవనాల కొరకు వినియోగించవచ్చునా లేదా అనే విషయాన్ని నిర్ధారణ చేసుకునేందుకు కలెక్టర్లు కేంద్ర ప్రభుత్వానికి రాయడం జరిగింది.

గౌరవసభ్యులు ఆంజనేయులుగారు ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్‌లో పోలీస్ బీట్‌పోస్ట్ కావాలన్నారు. అక్కడ పోలీస్ స్టేషనే ఉంది. కొత్తగా గాంధారిలో పోలీస్‌స్టేషన్ కావాలన్నారు.

శ్రీమతి సీతారావమ్మగారు 60 సంవత్సరములు పైబడిన మహిళా ఖైదీలను విడుదల చేయాలన్నారు. చట్టం అందరికీ ఒకటే. మహిళలకు ఒకటి, పురుషులకు ఒకటి ఉండదు. మహిళలకోసం హైదరాబాద్, రాజమండ్రిలో రెండు జైళ్లు ఉన్నాయి. ఇంకా పెంచమని అడిగారు. ఆ రెండింటికి కూడా పని కలగకూడదని నేను అనుకుంటున్నాను. ఎందుకంటే నేరాలు తగ్గి ఆ రెండు జైల్లకు కూడా పని కల్పించకూడదు. నేరాలు పెరిగినప్పుడు వాటిని పెంచే అవకాశముంటుంది. ఆ రెండింటిలోనూ అన్ని వసతులు ఏర్పాటు చేయడం జరిగిందని మనవి చేస్తున్నాను.

శ్రీ మల్లేష్‌గారు మాట్లాడుతూ ఉత్తర తెలంగాణా ప్రాంతం అల్లకల్లోంగా ఉందని, నక్సలైట్లను చర్చలకు ఆహ్వానించే అవకాశముందా అని అడిగారు. ఈరోజు ప్రజాస్వామ్య పద్ధతుల్లో రాజకీయ పార్టీలు కాని, ఎవరైనా కాని ఉద్యమాలు చేసి, ఎన్నో సాధించుకుంటున్నారు. కాని చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని, ప్రజాస్వామ్యం పైన నమ్మకం లేకుండా రాజకీయ పార్టీల నాయకులను, కార్యకర్తలను చంపుతున్న నక్సలైట్లను ఆయుధాలు విడిచిపెట్టి ప్రజాస్వామ్య పద్ధతిలో సాధారణ జనజీవన స్రవంతిలోకి రావాలని కోరడం జరిగింది. వారితోచర్చించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది.

గౌరవ సభ్యులు శ్రీ ఆంజనేయులుగారు చెప్పారు. పోలీస్ డిపార్ట్‌మెంట్‌వారు ఇతర డిపార్ట్‌మెంట్‌లలో జోక్యం చేసుకుంటున్నారని చెప్పారు. గతంలో కూడా వారు నాతో చెప్పడం జరిగింది. ఎక్కడ శాంతిభద్రతల పరిస్థితి తలయెత్తితే అక్కడ జోక్యం చేసుకోవాలి తప్ప అనవసరమైన చోట్ల జోక్యం చేసుకోకూడదని ఆదేశాలివ్వడం జరిగింది. దీనికి అవసరమైన చట్టాన్ని కూడా తీసుకురావడం జరుగుతుంది. అలాగే పోలీసులు ఉపయోగించే భాష గురించి, ప్రజలతో వారి సంబంధాల గురించి చెప్పారు. ఈనాడు ప్రజలు చైతన్యవంతులయ్యారు. పోలీసులు ప్రజలతో అసభ్యకరంగా మాట్లాడకుండా, ప్రవర్తించకుండా వారితో సత్సంబంధాలను పెట్టుకొని అన్ని అభివృద్ధి కార్యక్రమాలలో భాగస్వాములు కావాలని వారికి ఆదేశాలివ్వడం జరిగింది. ఈ మధ్య ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలలో వాళ్లను భాగస్వాములను చేసి,

9.10 శ్రమదానం గాని, జన్మభూమి కార్యక్రమం గాని ఏదయినప్పటికీ అన్ని కార్యక్రమాలను రా॥ మా డిపార్టుమెంట్ విజయవంతంగా పూర్తి చేయడం జరిగింది. మీ అమూల్యమైన సలహాలను తీసుకొని, ట్రైనింగ్‌లో, సిలబస్‌లో కూడా మార్పులు తీసుకురావడానికి కృ

చేస్తున్నాం. గౌరవ సభ్యులు ఎన్ని కట్ మోషన్స్ యిచ్చారు. అవన్నీ కూడా విత్‌డ్రా చేసుకొని ఈ మూడు పద్దులను ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

గౌరవ సభ్యులు వంకా సత్యనారాయణగారు కొన్ని విషయాలు చెప్పారు. ప్రజాప్రతినిధుల నుండి వచ్చిన రిప్రజెంటేషన్స్, మరియు యితరులు నుంచి వచ్చిన రిప్రజెంటేషన్స్ మొదలైన వాటిని కంప్యూటరైజ్ చేస్తున్నారా అని అడిగారు. నేను హోం మినిష్టర్ అయిన తర్వాత, ఎం.ఎల్.ఏ ల నుంచి వచ్చిన రిప్రజెంటేషన్స్ అన్నీ కూడా కంప్యూటరైజ్ చేసాము ఎన్ని రిప్రజెంటేషన్స్ ఉన్నాయో, ఎన్ని డిస్పోజ్ చేశామో అన్నీ కూడా క్లియర్‌గా వున్నాయి. కాని వాటన్నింటినీ సభలో పెట్టడం మంచిదా, కాదా అని గౌరవ సభ్యులు ఆలోచించాలి. వాదగ్గరకు వచ్చిన ఫైళ్ళనుగాని, ఫైళ్ళ డిస్పోజల్‌గాని గౌరవసభ్యులిచ్చిన అప్లికేషన్స్‌గాని, రిప్రజెంటేషన్స్ అన్నీ కూడా కంప్యూటర్‌లో ఫీడ్‌చేసి పెట్టాను. ఎవరయినా, ఏ శాసనసభ్యుడయినా వచ్చి చూసుకోవచ్చు. ఏమయినా పనులు జరిగాయో, లేదో కూడా తెలుసుకోవచ్చు. కాని హౌస్‌లో టేబుల్ మీద ప్లేస్ చేయడం అనేది ఆలోచించుకుందాం.

శ్రీ పి. అశోక్ గజపతి రాజు :- ఆధ్యక్షా, రాజేశ్వరరావుగారు ఈ కోర్సు దగ్గర నుంచి మన డెప్యూటీ సెక్రటరీ లెవల్‌లో వారిపైన ఏదయినా తీసుకుంటే To solve Problems at a proper level. మినిష్టర్ లెవెల్‌లో తీసుకోమని ఆయన సలహా యిచ్చారు. అలాగే జడ్జెస్‌కు సంబంధించి సాలరీస్ అండ్ అలవెన్స్ గురించి, వారు కూడా మానవులు గనుక. ఈ విషయాన్ని గవర్నమెంట్ నుంచి చూడాలని ఆయన సూచించారు. We will look into this. all periodicals which are not being given now and the maintenance of Proasters in Narayanapet Sub-Court will be looked into.

రత్నకుమారిగారు లేబర్ కోర్టు జడ్జిమెంట్స్ యింప్లిమెంట్ కాకుండా పోతూన్నయని ఒక సంవత్సరం పేచి వుండవలసి వస్తోందని అన్నారు. I am not very sure whether this comes under Labour Department or not. Wherever it comes, it will be looked into.

బి.వి. మోహన్‌రెడ్డిగారు కూడా హౌస్ సైట్స్ గురించి అడిగారు. Court stays on weaker section benefits like housing. We cannog by pass the courts. we will try to figure out a method because we are concerned about it. రామయ్యగారు కట్ మోషన్ నెంబర్ కూడా చదివేశారు. కట్ మోషన్ నెం.370 అని చదివి నాకు శ్రమ తగ్గించినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. చెర్లపల్లిలో అక్కడ భవనం వుంది. భారతీయ రిజర్వ్‌బ్యాంక్ పర్మిషన్‌కోసం ఎదురుచూస్తున్నాం. యాంటిసిపేటెడ్ ట్రాన్సాక్షన్స్‌లో సంవత్సరానికి చాలాన్స్ 6756, వోచర్స్ 8160 వున్నాయి. We are awaiting Reserve Bank of India permission after which we can act. ఈ నాలుగు పద్దులు Administration of Justice, Treasury, Accounts and other Fiscal Services, Loans to Government Servants and other Miscellaneous Loans and Pensions. కట్‌మోషన్స్‌ను ఉపసంహరించుకొని, ఈ డిమాండ్స్‌ను పాస్ చేయవసలింది తమరి ద్వారా గౌరవ సభ్యులను కోరుతున్నాను.

శ్రీ ఎన్. కిష్టప్ప :- గౌరవ సభ్యులు రాజేశ్వరరావుగారు ప్రభుత్వంనకు సంబంధించిన పని ప్రైవేట్ ప్రెస్‌లకు యివ్వడం జరుగుతుందని చెప్పారు. ప్రభుత్వ శాఖలకు సంబంధించిన ముద్రణా పనులను ప్రభుత్వ ప్రింటింగ్ ప్రెస్‌ల ద్వారా మాత్రమే ముద్రణ చేయడం జరుగుతోంది. ప్రైవేట్ ప్రెస్‌లకు ఇవ్వడంలేదు. గౌరవసభ్యుల సూచనలను దృష్టిలో పెట్టుకొని, ముద్రణాలయాల పనితీరును అభివృద్ధి చేయడానికి తగిన చర్యలు తీసుకుంటామని తెలియజేస్తున్నాను. గౌరవ సభ్యులు బుచ్చి మహేశ్వరరావుగారు గెజిట్ నోటిఫికేషన్ యింకా పూర్తి కాలేదని చెప్పారు. త్వరలో పూర్తి చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి అధ్యక్షా. ఈ నెలాఖరుకల్లా ఏవీ కూడా పెండింగ్ లేకుండా పూర్తి చేస్తాం. కోత తీర్మానాన్ని ఉపసంహరించుకొని డిమాండ్-14ను ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

DEMAND NO. III - ADMINISTRATION OF JUSTICE Rs. 85,61,20,000/-

Mr. Deputy Speaker :- The question is :

To reduce the allotment of Rs.85.61,20,000/- for Administration of Justice by Rs.100/-

పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు మునిసిఫ్, మెజిస్ట్రేట్ కోర్టులో అసిస్టెంటు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ను నియమించమని కోరినను యింతవరకు ఏ చర్య తీసికోనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.85.61,20,000/- for Administration of Justice by Rs.100/-

పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపురంలో ఆచనపు జిల్లా కోర్టు మంజూరు చేయాలని వివిధ పర్యాయములు కోరినను యింతవరకు ఏ చర్య తీసికోనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.85,61,20,000/- for Administration of Justice by Rs.100/-

పశ్చిమ గోదావరి జిల్లా ఆకివీడులో కొత్తగా మునిసిఫ్ మెజిస్ట్రేట్ కోర్టు మంజూరు చేయాలని కోరినను యింతవరకు ఏ చర్య తీసికొనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.85.61,20,000/- for Administration of Justice by Rs.100/-

రాష్ట్రంలోని అన్ని మున్సిఫ్ మెజిస్ట్రేటు కార్యాలయాల్లో అపరిష్కృతంగా వున్న పెండింగ్ కేసుల పరిష్కారానికి రెండేసి మండల కేంద్రాలకు ఒక న్యాయస్థానాన్ని ఏర్పాటు చేయుటకు గాను,

To reduce the allotment of Rs.85.61,20,000/- for Administration of Justice by Rs.100/-

పాత తాలూకా కేంద్రాలన్నింట మున్సిఫ్ కోర్టులు ఏర్పరచని దానికి మరియు కోర్టులలో పేరుకు పోయిన కేసులు సంవత్సరాల తరబడి కాకుండా సత్వర పరిష్కారానికి వీలుగా చర్యలు తీసుకోనందుకు

To reduce the allotment of Rs.85,61,20,000/- for Administration of Justice by Rs.100/-

నల్లగొండ జిల్లా వినియోగ దారుల ఫోరమ్‌నకు మహిళా అభ్యర్థిని నేటికి నామినేటు చేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.85,61,20,000/- for Administration of Justice by Rs.100/-

నల్లగొండ మున్సిఫ్ కోర్టులో చాల పెండింగ్ కేసులు పరిష్కరించనందుకు నిరసనగా,

To reduce the allotment of Rs.85,61,20,000/- for Administration of Justice by Rs.100/-

నల్లగొండ జిల్లా మునుగోడు ఆసెంబ్లీ నియోజక వర్గంలో చందూరు మండల కేంద్రంలో మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టు ఏర్పాటు చేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.85,61,20,000/- for Administration of Justice by Rs.100/-

విజయవాడలో అన్ని సౌకర్యాలతో కూడిన న్యాయస్థానముల నిర్మాణం చేపట్టనందులకు

To reduce the allotment of Rs.85,61.20,000/- for Administration of Justice by Rs.100/-

గౌరవ ముఖ్యమంత్రిగారు హన్మకొండలో మునిసిఫ్ కోర్టు మంజూరు గురించి మరియు శవాల పోస్టుమార్టంను హన్మకొండలో ఏర్పాటు చేయమని లేనిచో శవాలను, తీసుకొని హుజూరాబాద్, కరీంనగర్‌లకు తిరగడం వలన రెండు రోజులు బాధలను అనుభవించుతున్న కుటుంబాలగోరు పట్టించుకోవడం లేనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.85,61,20,000/- for Administration of Justice by Rs.100/-

రాష్ట్రంలో అనేక న్యాయస్థానాలలో పెండింగుగా ఉన్న లక్షల కొలది కేసులను త్వరితగతిన పరిష్కరించుటకు కావలసిన అదనపు కోర్టులను ఇతర అవసరమైన సదుపాయాలను కల్పించనందుకు నిరసనగా

DEMAND NO.X - TREASURY ACCOUNTS AND OTHER FISCAL SERVICES Rs.85,25,63,000/-

To reduce the allotment of Rs.85,25,63,000/- for Treasury, Accounts and other Fiscal Services by Rs.100/-

చిత్తూరు జిల్లా, చిత్తూరు సబ్‌ట్రెజరీలో దాదాపు పది లక్షల రూపాయల వరకు దుర్వినియోగమైన మిలిటరీ పెన్షన్‌పై దర్యాప్తు జరిపి. దోషులపై చర్య జరిపి చాబట్టనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.85,25,63,000/- for Treasury, Accounts and other Fiscal Services by Rs.100/-

కరీంనగర్‌జిల్లా పెద్దపల్లిలో అసిస్టెంట్ ప్రావిడెంట్ ఫండ్ కమీషన్ ఆఫీసు ప్రారంభించమని ప్రభుత్వానికి తెలియ చేసినను తగిన చర్యలు తీసుకొనందున నిరసన తెలుపుతున్నాము

To reduce the allotment of Rs.85,25,63,000/- for Treasury, Accounts and other Fiscal Services by Rs.100/-

రాష్ట్రంలో అనేక చోట్ల మండల ఆఫీసులు నిర్మించిన చోట సబ్ ట్రెజరీలు నిర్మించనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.85,25,63,000/- for Treasury, Accounts and other Fiscal Services by Rs.100/-

ట్రెజరీ సిబ్బంది పెన్షను కొరకు వచ్చిన వారి నుండి నిర్భందంగా డబ్బులు వసూలు చేస్తున్నందుకు నిరసనగా

To reduce the allotment of Rs.85,25,63,000/- for Treasury, Accounts and other Fiscal Services by Rs.100/-

The practise of disbrusment of pensions to pensioners not effective one, disappointment facing by pensioners became regular practice

To reduce the allotment of Rs.85,25,63,000/- for Treasury, Accounts and other Fiscal Services by Rs.100/-

మండల ఆఫీసులు నిర్మించిన చోట్లలో కూడా సబ్ ట్రెజరీ ఆఫీసులు ఏర్పరచని దానికి

To reduce the allotment of Rs.85,25,63,000/- for Treasury, Accounts and other Fiscal Services by Rs.100/-

50/- రూపాయలలోపు యున్న మొత్తంను చలాను ద్వారా తీసుకోకుండా ప్రజలకు ఇబ్బందులు కల చేస్తున్న దానికి నిరసన—

To reduce the allotment of Rs.85,25,63,000/- for Treasury, Accounts and other Fiscal Services by Rs 100/-

నల్లగొండ అసెంబ్లి నియోజకవర్గంలోని నార్కట్‌పల్లి మండలంలోని చౌడపల్లి, నార్కట్‌పల్లి, చెంద్లయి, నక్కలపల్లి అక్కెపల్లి గ్రామ పంచాయితీ అకౌంట్లు నల్లగొండ సబ్ ట్రెజరీ కార్యాలయమునకు మార్చమని ఎన్నిసార్లు చెప్పినా నేటికి చేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.85 25,63,000/- for Treasury, Accounts and other Fiscal Services by Rs.100/-

నల్లగొండ ట్రెజరి కార్యాలయంలో డబ్బు దుర్వినియోగం జరిగిన దానిపై నేటికి చర్య తీసుకోనందుకు నిరసనగా

To reduce the allotment of Rs 85,25,63,000/- for Treasury, Accounts and other Fiscal Services by Rs.100/-

పశ్చిమ గోదావరి జల్లా పాడూరు గ్రామములో ట్రెజరీ ఆఫీసు నిమిత్తము కొత్త భవనకు నిర్మించి యున్నప్పటికి ట్రెజరీ ఆఫీసు యింతవరకు ప్రారంభించనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.85,25,63,000/- for Treasury, Accounts and other Fiscal Services by Rs.100/-

రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలకు ఉప ఖజానా కార్యలయాలను తెరచి ప్రభుత్వమునకు రావలసిన అన్ని రకాలైన పన్నులను ఆ కార్యాలయాల ద్వారా జమచేయించే అవకాశం కల్గించి తద్వారా గ్రామసేవకులకు అదనపు ప్రయాణభత్యం ఖర్చును నిరోధించుటకు మరియు ప్రభుత్వ నిధులు సకాలంలో జమ అగుటకు వీలు కలిగించనందుకు గాను

To reduce the allotment of Rs.85,25.63,000/- for Treasury, Accounts and other Fiscal Services by Rs.100/-

కృష్ణాజిల్లా నిడుమోలు నియోజక వర్గంలోని చల్లపల్లి మండల కేంద్రంలో భవనం నిర్మించి సిద్ధంగా వున్నప్పటికి సబ్ ట్రెజరిని ప్రారంభించినందుకు నిరసనగా

To reduce the allotment of Rs 85,25,63,000/- for Treasury, Accounts and other Fiscal Services by Rs.100/-

సబ్‌ట్రెజరీలను ప్రజలకు అనుకూలంగా నిర్ణయించ బడనందుకు నిరసనగా

To reduce the allotment of Rs 85,25,63,000/- for Treasury, Accounts and other Fiscal Services by Rs.100/-

విజయవాడ నగరంలో పెన్షనర్ల సౌకర్యార్థం అనువైన భవన నిర్మాణమువకు నిధులు కేటాయించని కారణంగా

DEMAND NO. XII - POLICE ADMINISTRATION Rs. 592,91,77,000 /-

To reduce the allotment of Rs.592,91,77,000/- for Police Administration by Rs.100/-

ప్రకాశం జిల్లా కందుకూరులోని బ్రుంచావన గ్రామ దళిత విద్యార్థి కట్టా వెంకట కృష్ణమూర్తిని (ఎం.బి.ఏ) స్నేహపూర్వకంగా చీమకుర్తి మండలం - పిడకలపూడి వద్ద తగులబెట్టిన వుదంతంపై నిందితులపై చర్య నైకొననందుకు నిరసనగా

To reduce the allotment of Rs.592,91,77,000/- for Police Administration by Rs.100/-

అనంతపురం జిల్లా గుంతకల్లు వాసి నిర్మలమ్మ వరకట్న కేసు నిందితులపై యింతవరకు చర్యలు గైకొనని వైఖరిని నిరసించుటకు

To reduce the allotment of Rs.592,91,77,000/- for Police Administration by Rs.100/-

గుంటూరుజిల్లా తెనాలి పట్టణంలోని ఎల్.ఆర్.ఎమ్ క్లబ్బులో విచ్చలవిడిగా జరుగుతున్న జూద గృహాలపై చర్యలు గైకొని ప్రభుత్వం యంత్రాంగం వైఖరికి నిరసనగా

To reduce the allotment of Rs.592,91,77,000/- for Police Administration by Rs.100/-

అనంతపురం జిల్లా, గుంతకల్లు 1-టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్మల వరకట్న మరణంపై (క్రైమ్ నెం.81/92) 1995 వ సం॥లోనే విచారణ పూర్తి చేసినప్పటికీ దోషులపై ఇప్పటి వరకు చర్య తీసుకోనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.592,91,77,000/- for Police Administration by Rs.100/-

50 సంవత్సరముల స్వాతంత్ర్య దిన స్వర్ణోత్సవ వేడుకల సందర్భమును పురస్కరించుకొని కర్నాటక, మహారాష్ట్ర, జమ్ము కాశ్మీర్, మధ్య ప్రదేశ్, కేరళ, రాష్ట్రాలన్ని ఖైదీలను విడుదల చేశాయి. మన రాష్ట్ర ప్రభుత్వం అలాంటి సౌకర్యం కల్పించనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.592,91,77,000/- for Police Administration by Rs.100/-

ఆచంట పోలీసు స్టేషను హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వరరావు అమాయకులుపై తప్పుడు కేసులు పెట్టి యిబ్బందులు పెడుతున్నాడని వెంటనే బదిలీ చేయమని అనేకసార్లు కోరినను యింతవరకు చేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.592,91,77,000/- for Police Administration by Rs.100/-

వరంగల్ జిల్లా, జనగామ నియోజక వర్గములో కుందారము గ్రామములో భూస్వాముల మిగులు భూములు సాగుచేస్తున్న హరిజన పేదలు మహిళలపై అక్రమ కేసులు పెట్టిన వాటిని మాఫీ చెయ్యనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.592,91,77,000/- for Police Administration by Rs.100/-

వరంగల్ జిల్లా సుమారు 700 మంది నిరుపేద ప్రజలు ఎస్.సి, బి.సి, ఎస్.టిలు మహిళలపై భూస్వాముల మిగులు భూములు ఆక్రమించిన వారిపై ప్రభుత్వ భూములు సాగుచేస్తున్న వారిపై పెట్టిన కేసు ఉపసంహరిస్తానని హామీ ఇచ్చి చెయ్యనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.592,91,77,000/- for Police Administration by Rs.100/-

నల్లగొండ జిల్లా మిర్యాలగూడ టౌన్‌లో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను ఏర్పాటు చేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.592,91,77,000/- for Police Administration by Rs.100/-

నల్లగొండజిల్లా మిర్యాలగూడ టౌన్‌లో టూ టౌన్ పోలీసు స్టేషన్‌ను ఏర్పాటు చేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.592,91,77,000/- for Police Administration by Rs.100/-

నల్లగొండజిల్లా మిర్యాలగూడ రూరల్, నేరేడుచర్ల పోలీసు స్టేషన్‌లు ప్రవేటు అద్దె భవనాలలోవున్నందున అసౌకర్యము జరుగుతుంది. ప్రభుత్వ భవనాలు ఏర్పాటు చేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.592,91,77,000/- for Police Administration by Rs.100/-

నల్లగొండజిల్లా హోలియా సర్కిల్ క్రింద ఉన్న త్రిపురారం పోలీస్ స్టేషన్ వుండటము వలన ప్రజలకు అందుబాటులో లేకుండా ఉన్నందున మిర్యాలగూడ సర్కిల్‌కు కలుపనందులకు నిరసనగా

To reduce the allotment of Rs.592,91,77,000/- for Police Administration by Rs.100/-

నల్లగొండ 1వ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో మునుగొరు రోడ్డులో శాశ్వత పోలీస్ స్టేషన్ అవుట్ పోస్టు చేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.592,91,77,000/- for Police Administration by Rs.100/-

నల్లగొండజిల్లా తిప్పర్తి ఎస్.ఐ.గారు అవినీతికి పాల్పడుచున్న దానిపై దరఖాస్తులు పెట్టినా నేటికి చర్య తీసుకోనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.592,91,77,000/- for Police Administration by Rs.100/-

నల్లగొండజిల్లా చిట్యాల పోలీస్ ఎస్.ఐ.గారు పక్షపాతంగా వ్యవహరించుచు అధికార దుర్వినియోగమును పాల్పడుచున్న దానికి నిరసనగా

To reduce the allotment of Rs.592,91,77,000/- for Police Administration by Rs.100/-

నల్లగొండజిల్లా తిప్పర్తి మండల పోలీస్ ఎస్.ఐ.గారు ప్రజల యెడల, ప్రజాప్రతినిధులు యెడల అసభ్యంగా అవమాన పరుచుచు, స్టేషన్‌లోని కుర్చీలను తీసకొని ప్రజాప్రతినిదులను అవమాన పరుచుచున్నందుకు నిరసనగా

To reduce the allotment of Rs.592,91,77,000/- for Police Administration by Rs.100/-

నల్లగొండ టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో ఇష్టయ్య అనే కానిస్టేబుల్ అవినీతికి పాల్పడగా అతనిపై దరఖాస్తు పెట్టినా నేటికి చర్య తీసుకోనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.592,91,77,000/- for Police Administration by Rs.100/-

నల్లగొండజిల్లా నారాయణపురం మండలం పుట్టపాక గ్రామంలో సి.పి.ఐ. (యం) వారిపై దాడి చేసిన వారిని అనేకసార్లు పోలీస్ స్టేషన్‌లో దరఖాస్తు పెట్టిన చర్య తీసుకోనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.592,91,77,000/- for Police Administration by Rs.100/-

నల్లగొండజిల్లా మునుగోడు మండల చెల్మకన్నె గ్రామంలో చాపలమారయ్య అనే అతని కాష్టం తగలబెట్టిన నేరస్తులను నేటికి అరెస్టు చేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.592,91,77,000/- for Police Administration by Rs.100/-

నల్లగొండజిల్లా నారాయణపురం మండలం గుజ్జ గ్రామ పంచాయతి పరిధిలోని బోడమర్ల గడ్డ గ్రామంలో ఇండ్లదోపిడి కేసులో నేటికి నేరస్తులను అరెస్టు చేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.592,91,77,000/- for Police Administration by Rs.100/-

నల్లగొండ నియోజక వర్గంలోని కనగట్ల మండలం పోలీస్ స్టేషన్ మండల కేంద్రం కనగల్లులో కాకుండా నల్లగొండలో వుంచి ప్రజలకు ఇబ్బందులు కల్గచేస్తున్న దానికి నిరసనగా

To reduce the allotment of Rs.592,91,77,000/- for Police Administration by Rs.100/-

నల్లగొండ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ప్రతిపాదనలు జిల్లా అధికారుల నుండి వచ్చినా నేటికి ఏర్పాటు చేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.592,91,77,000/- for Police Administration by Rs.100/-

నల్లగొండజిల్లా కారాగారము ప్రక్కన యున్న మజీదు భూమిని ఆర్.డి.ఒ. నల్లగొండ గారు పరిష్కరించినా ప్రభుత్వము నేటికి దానిపై ఏలాంటి చర్య తీసుకోనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.592,91,77,000/- for Police Administration by Rs.100/-

నల్లగొండజిల్లా గుడిపల్లి పోలీస్‌స్టేషన్‌లో మెదారం వివాహిత మహిళ కన్పించడం లేదని దరఖాస్తు పెట్టి మూడు మాసములు అయినా నేటికి పోలీసులు ఏమిచర్య తీసుకోనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.592,91,77,000/- for Police Administration by Rs.100/-

రాష్ట్రంలోని పోలీస్‌శాఖలో హోంగార్డులో దినసరి వేతనంపై పనిచేయువారిని రెగ్యులర్ వుద్యోగులుగా నియమించకుండుటను నిరసిస్తూ

To reduce the allotment of Rs.592,91,77,000/- for Police Administration by Rs.100/-

రాష్ట్రంలో పోలీసు సిబ్బందికి క్వార్టర్లు నిర్మించి యివ్వలేని ప్రభుత్వ విధానాన్ని నిరసించుటకు గాను - అలాగే అన్ని ప్రాంతాల్లో ఉన్న పోలీసు కార్యాలయాల కనుబంధంగా క్వార్టర్ల నిర్మాణంగావించమని కోరుటకు

To reduce the allotment of Rs.592,91,77,000/- for Police Administration by Rs.100/-

రాష్ట్రంలోని అన్ని పురపాలక సంఘ కేంద్రాల్లో మహిళా పోలీసు కార్యాలయాలను నెలకొలుపమని కోరుటకుగాను - మరియు మహిళా పోలీసు సిబ్బందిని పెంచమని కోరుటకు

To reduce the allotment of Rs.592,91,77,000/- for Police Administration by Rs.100/-

విజయవాడ నగరంలో భవానీపురం, గుణదల ఏరియాలలో నూతన పోలీస్‌స్టేషన్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయని కోణంలో

To reduce the allotment of Rs.592,91,77,000/- for Police Administration by Rs.100/-

విజయవాడలో పోలీస్ గృహనిర్మాణం కొఱకు నిధులు కేటాయించనందులకు

To reduce the allotment of Rs.592,91,77,000/- for Police Administration by Rs.100/-

రాష్ట్రములో హోమ్ గార్డులను పోలీస్ శాఖలో ఇప్పటివరకు పర్మినెంటు చేయకుండుటను నిరసిస్తూ

To reduce the allotment of Rs.592,91,77,000/- for Police Administration by Rs.100/-

గుంటూరుజిల్లా, నర్సారావుపేట మండలము, పాలపాడ గ్రామము లోని కాంగ్రెస్‌వ్యక్తిని బస్సులో ప్రయాణించుచుండగా తెలుగుదేశము వారు కత్తులతో దాడి చేసిన విషయములో ప్రభుత్వము సరియైన చర్య తీసుకోనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.592,91,77,000/- for Police Administration by Rs.100/-

వివిధ పోలీసు కార్యాలయాలలో విచ్చలవిడిగా జరుగుచున్న అవినీతిని అరికట్టనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.592,91,77,000/- for Police Administration by Rs.100/-

విధాన కర్తవ్యాన్ని నెరవేరుస్తున్న పోలీసులకు తక్కువగా డి.ఏ.చెల్లిస్తున్న దానికి నిరసనగా

To reduce the allotment of Rs.592,91,77,000/- for Police Administration by Rs.100/-

పనిచేస్తోన్న పోలీసులకు నెలలకొలది డి.ఏ., టి.ఏ చెల్లించకుండా ఉంటున్న దానికి నిరసనగా

To reduce the allotment of Rs.592,91,77,000/- for Police Administration by Rs.100/-

వేర విచారణలో వేటికి భర్త గ్రేడ్ వర్ధతులనవలంభిస్తున్న దానికి నిరసనగా

To reduce the allotment of Rs.592,91,77,000/- for Police Administration by Rs.100/

నల్లగొండజిల్లా వేములపల్లి ఎస్.ఐ బాహాటంగా డబ్బులు తింటున్నట్లు పై అధికార్ల దృష్టికి తెచ్చినా చర్య తీసుకొని దానికి నిరసనగా

To reduce the allotment of Rs.592,91,77,000/- for Police Administration by Rs.100/-

నల్లగొండజిల్లా కట్టలగూరు పోలీస్ స్టేషన్‌లో రివర్టుచేసిన ఎస్.ఐ.నే చేసి కొత్తగా చేసిన అతనిని సెల్ లోపల మార్చిన దానికి నిరసనగా

To reduce the allotment of Rs.592,91,77,000/- for Police Administration by Rs.100/-

పై అధికార్లు సామర్థ్యతనుబట్టి నియమించకుండా క్రింది పోలీస్ అధికార్లను నాయకుల ఇష్టఇష్టాలపై నియమిస్తున్న దానిని నిరసనగా

To reduce the allotment of Rs.592,91,77,000/- for Police Administration by Rs.100/-

రాష్ట్రంలోని అన్ని పురపాలక సంఘ కేంద్రాల్లో మహిళా పోలీసు స్టేషన్లను నెలకొలుపమని కోరుటను మరియు మహిళా పోలీసు సిబ్బందిని పెంచమని కోరుటకు

To reduce the allotment of Rs.592,91,77,000/- for Police Administration by Rs.100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రహింపట్టన్ నియోజక వర్గములోని యాచారము మండలములో పోలీస్ స్టేషను భవన నిర్మాణము చేపట్టనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.592,91,77,000/- for Police Administration by Rs.100/-

రంగారెడ్డి ఇబ్రాహీం పట్టన్ నియోజక వర్గములోని, కందుకూరు మండలములో పోలీస్‌స్టేషను భవన నిర్మాణము చేపట్టనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.592,91,77,000/- for Police Administration by Rs.100/-

గుంటూరుజిల్లా వినుకొండ నియోజకవర్గం ఈపూరు మండలం గురప్పనాయుడిపాలెం దళిత మహిళ భవనాసి నేరమ్మను అగ్రకులస్తుడు కొట్టిన సంఘటనపై చర్య తీసుకోనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.592,91,77,000/- for Police Administration by Rs.100/-

రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయములో విచ్చలవిడిగా పెరిగిపోతున్న అవినీతిని అరికట్టనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.592,91,77,000/- for Police Administration by Rs.100/-

యువతను తెచ్చగొడుతూ అనేక దురాచారాలకు కారణ భూతమౌతున్న అశ్లీల సినిమాలను అశ్లీల వాల్ పోస్టర్‌లను ప్రదర్శించుటను అరికట్టనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.592,91,77,000/- for Police Administration by Rs.100/-

గుంటూరు జిల్లా సత్తెనపల్లి పట్టణ పరిధిలో ప్రయివేట్ వాహనాల నుండి అక్రమంగా లంచాలు వసూలు చేస్తూ వారిని నానా ఇబ్బందులకు గురిచేస్తున్న పోలీస్ యంత్రాంగంపై ఏ విధమైన చర్య తీసుకోనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.592,91,77,000/- for Police Administration by Rs.100/-

రాష్ట్రంలోని సెన్సార్‌బోర్డు నందు మహిళా కార్యకర్తలను తీసుకోనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.592,91,77,000/- for Police Administration by Rs.100/-

హుస్నాబాద్ పాత తాలుకాలో యింతవరకు స్టేషన్స్ క్వార్టర్స్ లేకపోవటం గత మూడు మాసాల క్రితం హోమ్ మంత్రిగారు శంఖుస్థాపన చేసిన పిదప కొమురవెల్లి పోలీసు స్టేషన్ కార్వర్టర్స్ చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మించబడనందుకు నిరసనగా

DEMAND NO. XIII - JAILS ADMINISTRATION Rs. 34,81.84.000/-

To reduce the allotment of Rs.34,81,84,000/- for Jails Administration by Rs.100/-

రాష్ట్రంలోని అన్ని సెంట్రల్ జైళ్లలోని దాదాపు 300 మందికి పైబడిన పది సంవత్సరాల శిక్షాకాలం పూర్తిచేసిన ఖైదీలను క్షమాభిక్ష ప్రసాదించి. ముఖ్యమంత్రి. మరియు హోంమంత్రి 10-9-96న శాసనసభలో ప్రకటించి యింతవరకు అమలు చేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.34,81,84,000/- for Jails Administration by Rs.100/-

భారత స్వాతంత్ర్య స్వర్ణోత్సవాల సందర్భంగా 7 సంవత్సరములు శిక్ష పూర్తి చేసిన జీవిత ఖైదీలను 2-10-1996న క్షమాభిక్షను ప్రసాదించుటకు యిచ్చిన హామీని అమలు పరచని ప్రభుత్వ వైఖరిని విమర్శించుటకు

To reduce the allotment of Rs.34,81,84,000/- for Jails Administration by Rs.100/-

ఖైదీలతోపాటు వారి మల, మూత్రాలు జైలు గదులలోనే వుంచుతున్నందుకు నిరసనగా

To reduce the allotment of Rs.34,81,84,000/- for Jails Administration by Rs.100/-

రాష్ట్రంలోని జైళ్లలో సరియైన సౌకర్యాలు లేక అనేకమంది ఖైదీలు మృతి చెందుచున్నందుకు నిరసనగా

To reduce the allotment of Rs.34,81.84,000/- for Jails Administration by Rs.100/-

కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లమధ్య ముషీరాబాద్. చంచల్‌గుడా జైళ్లనుంచి ఖైదీలు పారిపోతున్నందుకు నిరసనగా

To reduce the allotment of Rs.34,81,84,000/- for Jails Administration by Rs.100/-

రాజమండ్రి సెంట్రల్ జైలు సూపరింటెండెంట్ నిబంధనలకు విరుద్ధంగా జైలులో వున్న నేరస్తుడు శ్రీ తోట త్రిమూర్తులు బయటకు పంపి ఉపన్యాసము యిప్పించినందుకు జైలు సూపరింటెండెంట్‌పై కరిన చర్య తీసుకొమని కోరినను ఏ చర్య తీసికోనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.34,81.84,000/- for Jails Administration by Rs.100/-

విజయవాడ జిల్లా జైలును ఊరుబయటకు తరలించి ప్రభుత్వ జైలునిర్మాణమునకు నిధులు కేటాయించనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.34,81.84,000/- for Jails Administration by Rs.100/-

ఖైదీలకు సరఫరా చేయబడుతున్నటువంటి ఆహార ధాన్యాలు, కూరగాయలు, పప్పుదినుసులు తగ్గించి, నాశిరకం సరుకులు ఇస్తున్నందుకు నిరసనగా

To reduce the allotment of Rs.34,81.84,000/- for Jails Administration by Rs.100/-

రాష్ట్రంలో కరీంనగర్, వరంగల్ మొదలగు జైల్లలో తక్కువ స్థలంలో ఎక్కువ సంఖ్యలో ఖైదీలను వుంచడంవల్ల అనారోగ్యంతో చనిపోతున్నందుకు నిరసనగా

To reduce the allotment of Rs.34,81,84,000/- for Jails Administration by Rs.100/-

జీవిత ఖైదు అనుభవిస్తున్న వారికి వారి విజ్ఞప్తిని మన్నించి శిక్ష తగ్గించి విడుదల చేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.34,81,84,000/- for Jails Administration by Rs.100/-

ఖైదీలకు సరియైన సౌకర్యాలు కల్గించని దానికి నిరసనగా

To reduce the allotment of Rs.34,81,84,000/-for Jails Administration by Rs.100/-

ఖైదీలకు రెమిషన్ ఇస్తామని వాగ్దానం చేసి ఇవ్వనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.34,81,84,000/-for Jails Administration by Rs.100/-

నల్లగొండ జిల్లా జైలు కాంపౌండ్ గోడ కూలిపోయిన దానిపై నేటికి నిర్మించని దానపై తగు చర్య తీసుకొనని దానికి నిరసనగా

To reduce the allotment of Rs.34,81,84,000/-for Jails Administration by Rs.100/-

ఖైదీలకు ఇచ్చుచున్న రోజువారి ఆహార చార్జీలు పెరిగిన నిత్యావసర వస్తువులు ధరలకనుగుణంగా పెంచనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.34,81,84,000/-for Jails Administration by Rs.100/-

కరీంనగర్, జగిత్యాల, వరంగల్ అనేక జైళ్లలో తక్కువ స్థలం రూమ్‌లలో ఎక్కువ మందిని ఉంచడం వలన వసతులు తగ్గి అనారోగ్యాలు పెరుగుతున్నందుకు నిరసనగా

To reduce the allotment of Rs.34,81,84,000/-for Jails Administration by Rs.100/-

జైళ్లలో ప్రస్తుతున్న జీవిత ఖైదీల జీవిత విధాన మార్పుల కనుగుణంగా శిక్షలు తగ్గించబడుటలేనందుకు అదేవిధంగా ఖైదీలకు సరఫరా చేయబడే కూరగాయలు, పప్పులు, నూనెలు, ఆహార ధాన్యాదులు దోపిడీ చేయబడుచున్న సరియైన చకప్‌లు చేసి నేరస్తులపై చర్య తీసుకోబడుట లేనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.34,81,84,000/-for Jails Administration by Rs.100/-

నాగరికత సమాజంలో ఖైదీలతోపాటు వారి మల మూత్రాలు జైలు గదులలోనే ఉంచుతున్న అమానుష చర్యకు నిరసనగా

To reduce the allotment of Rs.34,81,84,000/-for Jails Administration by Rs.100/-

రాష్ట్రంలోని వివిధ కారాగారాలలో జీవిత ఖైదు అనుభవిస్తున్న అనేకమంది ఖైదీల విజ్ఞప్తిని మన్నించి వారికి ఖైదు కాలాన్ని తగ్గించి విడుదల చేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.34,81,84,000/-for Jails Administration by Rs.100/-

గౌరవ నీయులైన హోం మినిష్టరుగారు యిచ్చిన హామీని, అనగా యావజ్జీవ ఖైదీలకోసం రద్దు కాబడిన జి.ఒ.ఎమ్.ఎస్.నెం.90 పునరుద్ధరించనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.34,81,84,000/- for Jails Administration by Rs.100/-

7 సం॥ జైలు శిక్ష అనుభవించి ఖైదీలను క్రమాబిక్షను ప్రసాదించనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.34,81,84,000/- for Jails Administration by Rs.100/-

అక్టోబర్ 2, 1996 శాసనసభలో గౌరవనీయులైన హోం మంత్రిగారు యిచ్చిన మా హామీని (అనగా 320 మంది ఖైదీల విడుదల అవుతారని) అమలు పరచనందుకు నిరసనగా

DEMAND NO.XIV - STATIONERY AND PRINTING DEPARTMENT Rs.31,84.31,000/-

To reduce the allotment of Rs.31,84,31,000/- for Stationery and Printing Department by Rs.100/-

ప్రభుత్వ ముద్రణాలయాలలో పాఠ్యపుస్తకాలు ముద్రించి తగిన సమయంలో విద్యార్థులకు సరఫరా చేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.31,84,31,000/- for Stationery and Printing Department by Rs.100/-

ప్రభుత్వ అవసరాలకు కావలసిన స్టేషనరీని ప్రభుత్వ ముద్రణాలయములోనే ముద్రించి సకాలంలో సరఫరా చేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.31,84,31,000/- for Stationery and Printing Department by Rs.100/-

ప్రభుత్వ కార్యాలయములలో అవసరమైన గ్రామ పరిపాలనా రిజిస్టర్లు నమూనా ఫారంలు ముద్రించి అందుబాటులో వుంచనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.31,84,31,000/- for Stationery and Printing Department by Rs.100/-

ప్రభుత్వ సంస్థలకు నాణ్యతలేని స్టేషనరీ సామానులు సరఫరా చేస్తున్నందుకు నిరసనగా

To reduce the allotment of Rs.31,84,31,000/- for Stationery and Printing Department by Rs.100/-

విజయవాడ ప్రభుత్వముద్రణాలయానికి తగిన కేటాయింపులు చేయని కారణంగా ఉద్యోగులు కార్మికులకు తగిన పనికి అవసరమయ్యే చర్యలు చేపట్టకుండా నిర్లక్ష్యం చేస్తున్నందులకు నిరసనగా

To reduce the allotment of Rs.31,84,31,000/- for Stationery and Printing Department by Rs.100/-

రాష్ట్రంలోని అన్ని విద్యాసంస్థలోని విద్యార్థులకవసరమైన పాఠ్యపుస్తకాలను ప్రభుత్వ ముద్రణాలయాల్లో ముద్రించి సరఫరా చేయని ప్రభుత్వ వైఖరిని విమర్శించుటకు

To reduce the allotment of Rs.31,84,31,000/- for Stationery and Printing Department by Rs.100/-

రాష్ట్రంలోని అన్ని ప్రాంతీయ ముద్రణాలయాల్లో వున్న ప్రభుత్వ ప్రింటింగు కార్యాలయాల్లోనే ప్రభుత్వావసరాలకు కావలసిన స్టేషనరీని ముద్రించి సరఫరా సకాలంలో చేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.31,84,31,000/- for Stationery and Printing Department by Rs.100/-

రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాల వినియోగానికి అవసరమైన గ్రామ పరిపాలనా రిజిష్టర్ల నమూనా ఫారములు, ముద్రించి అందుబాటులో వుంచనందుకు నిరసనగా:

To reduce the allotment of Rs.31,84,31,000/- for Stationery and Printing Department by Rs.100/-

ప్రభుత్వం ప్రింటింగ్. పనిని ప్రభుత్వ ముద్రణాలయాల్లో కాకుండా ప్రయివేట్ రంగానికి ఇచ్చి ప్రభుత్వ ఖజానాకు నష్టం కల్గచేస్తున్న దానికి నిరసనగా

To reduce the allotment of Rs.31,84,31,000/- for Stationery and Printing Department by Rs.100/-

గెజిట్ ప్రింటింగ్‌లో నెలలతరబడి ఆలస్యం జరిగి ప్రజలకు ఇబ్బంది జరుగుచున్న దానికి నిరసనగా

To reduce the allotment of Rs.31,84,31,000/- for Stationery and Printing Department by Rs.100/-

నల్లగొండజిల్లా తుంగతుర్తి, మార్కెటు బైలా సవరణకు ప్రచురణకు వచ్చి నెలరోజులకు పైగా అయినా నేటికి గజిట్‌లో ముద్రించినందుకు నిరసనగా

To reduce the allotment of Rs.31,84,31,000/- for Stationery and Printing Department by Rs.100/-

పఠనా పుస్తకాలు సకాలంలో ప్రింటు చేయించక ఆలస్యం చేసిన దానికి నిరసనగా

To reduce the allotment of Rs.31,84,31,000/- for Stationery and Printing Department by Rs.100/-

రాష్ట్రంలోని వివిధ డిపార్టుమెంట్‌ల కార్యాలయాలకు నిరుపయోగమైన స్టేషనరీని సరఫరా చేస్తున్నందుకు నిరసనగా

To reduce the allotment of Rs.31,84,31,000/- for Stationery and Printing Department by Rs.100/-

రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలకు ముఖ్యంగా కోర్టులు వగైరాలకు వాణ్యతలేని కార్బన్‌పేపర్లు, టైపురిబ్బన్‌లు వగైరా స్టేషనరి సామానులు సరఫరా చేస్తున్నందుకు నిరసనగా

To reduce the allotment of Rs.31,84,31,000/- for Stationery and Printing Department by Rs.100/-

గవర్నమెంటు ప్రింటింగ్ ప్రెస్‌లలో ప్రింట్ చేయవలసిన అనేక పుస్తకాలను బయట ప్రెస్‌ల కివ్వటము ప్రెస్ కార్మికులలో యాజమాన్యం అనైక్యత సృష్టించడం అశాంతిని పెంచడం మూలాన తగు సమయంలో తగు చర్యలు తీసుకోబడనందున అనేక నష్టాలు కలిగి అట్టి ప్రభావం వలన కార్మికులు నష్టపోవుటకు నిరసనగా

DEMAND NO. XVI - FIRE SEVICES Rs. 27,63,91,000/-

To reduce the allotment of Rs.27,63,91,000/- for Fire Services by Rs.100/-

ఆచంట గ్రామములో ఫైరు స్టేషను మంజూరు చేయమని కోరినను యింతవరకు ఎటువంటి చర్య తీసికోనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.27,63,91,000/- for Fire Services by Rs.100/-

రాష్ట్రంలోని ప్రతిరెండు మండలాలలకు ఒక అగ్ని మాపక యంత్రాన్ని, సిబ్బందిని, కార్యాలయాన్ని నిర్మించనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.27,63,91,000/- for Fire Services by Rs.100/-

అన్ని మండల కేంద్రాలలో అగ్నిమాపక సిబ్బందిని. యంత్రాలకు నియమించినందుకు నిరసనగా

To reduce the allotment of Rs.27,63,91,000/- for Fire Services by Rs.100/-

ముమ్మిడివరం మండలంలో ఫైర్ స్టేషన్‌కు పక్కా బిల్డింగ్ లేనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.27,63,91,000/- for Fire Services by Rs.100/-

విజయవాడ గట్టువెనుక విద్యాధరపురం ప్రాంతాలలో నూతన ఫైర్‌స్టేషన్ నిర్మాణానికి నిధులు కేటాయించనందులకు నిరసనగా

To reduce the allotment of Rs.27,63,91.000/- for Fire Services by Rs.100/-

హుస్సాబాద్ సెంటర్‌లో బెజ్జంకి సెంటర్‌లో ఫైర్ సబ్ స్టేషన్‌లు వెలకొల్పబడలేనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.27,63,91,000/- for Fire Services by Rs.100/-

నల్లగొండజిల్లా నకిరేకల్ నియోజక వర్గకేంద్రం పూర్వతాలూకా కేంద్రంగా ఉండి నాలుగు మండలాలకు కేంద్రంగా ఉన్న అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయని దానికి

DEMAND NO. XVII - PENSIONS Rs.1126.25,69,000/-

To reduce the allotment of Rs.1126,25.69,000/- for Pensions by Rs. 100/-

రాష్ట్ర మున్సిపల్ పెన్షనర్సు అసోసియేషన్ వారు సమర్పించుకొన్న 19-8-96 విజ్ఞప్తిపై యింతవరకు చర్యలు గైకొనని ప్రభుత్వ వైఖరిని నిరసించుటకు

To reduce the allotment of Rs.1126,25.69,000/- for Pensions by Rs. 100/-

పశ్చిమగోదావరి జిల్లా పంచాయితీ రాజ్ వ్యవస్థలో రిటైర్ అయిన ఉద్యోగులకు గ్రాట్యుటీ, పి.యఫ్ తదితర పింఛనులు మంజూరు చేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.1126,25.69,000/- for Pensions by Rs. 100/-

పశ్చిమగోదావరి జిల్లా పాడూరు మండలము పండిత విల్లూరు గ్రామానికి చెందిన శ్రీమతి గూటం కాంతమ్మ జోనఫ్‌కు వృద్ధాప్య పింఛను మంజూరు చేయమని అనేకసార్లు కోరినను యింతవరకు మంజూరు చేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.1126,25.69,000/- for Pensions by Rs. 100/-

రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వమంజూరు చేయుచున్న, వితంతు మహిళా, వృద్ధాప్య, వ్యవసాయ కార్మిక, పెన్షన్లను, వికలాంగుల పెన్షన్లను పెంచి సక్రమంగా చెల్లించినందుకు నిరసనగా

To reduce the allotment of Rs.1126,25,69,000/- for Pensions by Rs. 100/-

రాష్ట్రంలోని ప్రభుత్వ శాఖలు మరియు ప్రభుత్వ సాయంపొందే విద్యాలయాల సిబ్బంది, బోధనా సిబ్బందితోబాటు పదవీ విరమణగావించిన వెంటనే పెన్షను, గ్రాట్యూటీ,

కమ్యుటేషన్ చెల్లింపులు జరపకుండా, సాక్రకంగా రెండు మూడు దఫాలు చెల్లింపులు జరుపుతూ తీవ్ర యిబ్బందులకు. వ్యయానికి గురౌతున్న పదవీ విరమణ గావించిన వుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్న ప్రభుత్వ యత్రాంగ వైఖరిని నిరసిస్తూ

To reduce the allotment of Rs.1126,25,69,000/- for Pensions by Rs. 100/-

రాష్ట్రంలో ప్రభుత్వం ప్రభుత్వ సాయం పొందే. విద్యాసంస్థల్లో పనిచేయు, కడపటిశ్రేణి వుద్యోగి నుండి అగ్రశ్రేణికి చెందిన, రీడర్లు, ప్రొఫెసర్ల స్థాయివరకు పెన్షన్, గ్రాట్యుటీ, కమ్యుటేషన్ విషయాల నిర్ధారనలో ఉన్నత విద్యావాఖా నిర్వహిస్తున్న తీవ్ర జాప్యాన్ని నిరసించుటకు

To reduce the allotment of Rs.1126,25,69,000/- for Pensions by Rs. 100/-

అనేకమంది అర్హులైన వితంతుమ్మలు, వృద్ధులకు పెన్షన్లు చెల్లించనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.1126,25,69,000/- for Pensions by Rs. 100/-

రిటైర్డ్ అయిన సిబ్బందికి రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ సకాలములో చెల్లించనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.1126,25,69,000/- for Pensions by Rs. 100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రాహింపట్నన్ నియోజకవర్గములో వృద్ధాప్యం పించన్లు పెంచనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.1126.25,69,000/- for Pensions by Rs. 100/-

రంగారెడ్డిజిల్లా ఇబ్రాహిం పట్టన్ నియోజక వర్గములో వ్యవసాయకుల పెన్షన్లు పెంచనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.1126,25,69,000/- for Pensions by Rs. 100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రహింపట్టన్ నియోజక వర్గములో విధవరాండ్ర పెన్షన్‌లు పెంచనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.1126,25,69,000/- for Pensions by Rs. 100/-

రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం మంజూరు చేయుచున్న వితంతు మహిళా, వృద్ధాప్య, వ్యవసాయ కార్మిక, వితంతు పెన్షన్లను పెంచి సక్రమంగా చెల్లించనందుకు నిరసనగా మరియు వికలాంగుల పెన్షన్లను చెల్లించనందుకు

To reduce the allotment of Rs.1126,25,69,000/- for Pensions by Rs. 100/-

రాష్ట్రంలో అనేకమంది అర్హులైన వారికి వృద్ధాప్యం, మరియు వితంతు పెన్షన్‌లు చెల్లించనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.1126,25.69,000/- for Pensions by Rs. 100/-

రిటైర్ ఉద్యోగస్తులకు పెన్షన్ అందివ్వటంలో, అదేవిధంగా వ్యవసాయ కార్మికుల దినకూలీల, విధవరాండ్ర పెన్షన్ ఇవ్వటంలో క్రమంగా జాప్యం కాకుండా అందించడంలోని వైఫల్యాలకు నిరసనగా

DEMAND NO. LOANS TO GOVERNMENT SERVANTS AND OTHER MISCELLANEAUS LOANS RS. 111,59,25,000/-

To reduce the allotment of Rs.111,59.25,000/- for Loans to Government Servants and other Miscellaneous Loans by Rs.100/-

For not releasing funds to meet the employees requirement.

To reduce the allotment of Rs.111,59.25,000/- for Loans to Government Servants and other Miscellaneous Loans by Rs.100/-

నల్గొండజిల్లా, పెద్దపడిసల(ఏ.ఎస్) గుణపల లోని రిటైర్డ్ ఉపాధ్యాయుడు తన ఉద్యోగ విషయమై పంపుకున్న అడ్వాన్స్ దరఖాస్తుపై వెంటనే పరిష్కరించమని కోరుటకుగాను

To reduce the allotment of Rs.111,59,25,000/- for Loans to Government Servants and other Miscellaneous Loans by Rs.100/-

రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగానికి మంజూరు చేయు దీర్ఘకాలిక రుణాలైన గృహనిర్మాణము పిల్లలచదువులు లాంటి వాటికి జరుగు మంజూరీ విధానంలో జరుగుతున్న జాప్యాన్ని నివారించి దరఖాస్తులు అందిన 2,3 మాసాల్లోనే మంజూరు చేయమని కోరుట గురించి ప్రభుత్వ దృష్టికి తెచ్చుటకు

(Pause)

The cut-motions were negatived

Mr. Deputy Speaker :- The question is :

"That the Government be granted a sum not exceeding Rs.85,61,20,000/- under Demand No.III - Adminsitration of Justice

"That the Government be granted a sum not exceeding Rs.85,25,63,000/- under Demand No.X - Treasury , Accounts and ohter Fiscal Services."

"That the Government be granted a sum not exceeding Rs.592,91,77,000/- under demand No.XII - Police Administration."

"That the Government be granted a sum not exceeding Rs.34,81,84,000/- under Demand No.XIII - Jails Adminsitration"

"That the Government be granted a sum not exceeding Rs.31,84,31,000/- under Demand No.XIV - Stationery and Printing Department"

"That the Government be granted a sum not exceeding Rs.27,63,91,000/- under Demand No.XVI - Fire

"That the Government be granted a sum not exceeding Rs.1126,25,69.000/- under Demand No.XVII - Pensions."

"That the Government be granted a sum not exceeding Rs.111,59,25,000/- under Demand No.L -Loans to Government servants and other Miscellaneous Loans."

(Pause)

The motion was adopted and the demands were granted.

The House is adjourned to meet again at 9.00 A.M. tomorrow.

(The House then adjourned at 9.18 P.M to meet again at 9.00 A.M on Wednesday, the 19th March, 1997.)

-★—★—★—

8. ప్రభుత్వ తీర్మానము: 207

ఒ.ఎన్.జి.సి ప్రాంతీయ కార్యాలయాన్ని రాజమండ్రిలో ఏర్పాటు చేయుట గురించి. (ఆమోదించబడినది)

9. ప్రభుత్వ బిల్లులు : 208

1. 1997, ఆంధ్రప్రదేశ్ రెవిన్యూ వసూలు (సవరణ) బిల్లు

2. 1997, ఆంధ్రప్రదేశ్ పంచాయితీ రాజ్ (సవరణ) బిల్లు

3. 1997, ఆంధ్రప్రదేశ్ ర్యాగింగ్‌నిరోధం బిల్లు. (ప్రతిపాదించబడినది)

10. సభా కార్యక్రమం 209

11. జీరో అవర్ 212

12. అర్జీల సమర్పణ 222

13. సభా కార్యక్రమం 224

14. లఘు చర్చ : 238

లకడావాలా కమిషన్ నివేదికై

15. ప్రభుత్వ తీర్మానము : 255

"పుల్ సబ్సిడీ ప్రోగ్రామ్ ననుసరించి లకడావాలా కమిషన్ సిద్ధాంతమును మర్పు చేయాలని ప్రతిపాదిస్తూ" (ఆమోదించబడినది)

16. ప్రభుత్వ బిల్లు : 257

1996. ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ బిల్లు (ఆమోదించబడినది)

17. 1997-98 సంవత్సరమునకు బడ్జెట్ (ఆదాయ. వ్యయపట్టిక) 285
గ్రాంట్ల కొరకు అభ్యర్థన. (పదమూడవ రోజు)

1. అభ్యర్థన నెం. III - న్యాయపరిపాలన
2. అభ్యర్థన నెం. X - ట్రెజరీ. అకౌంట్లు మరియు ఇతర ఆర్థిక సర్వీసులు
3. అభ్యర్థన నెం. XII - పోలీసు పరిపాలన
4. అభ్యర్థన నెం. XIII - జైళ్ల నిర్వహణ
5. అభ్యర్థన నెం. XIV - స్టేషనరీ. ముద్రణశాఖ
6. అభ్యర్థన నెం. XVI - అగ్నిమాపక సర్వీసులు
7. అభ్యర్థన నెం. XVII - పింఛనులు
8. అభ్యర్థన నెం. L - ప్రభుత్వ ఉద్యోగులకు రుణాలు మరియు ఇతర వివిధ రుణాలు (ఆమోదించబడినవి)

"Published under Rule 310 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly and printed at the Assembly Press, Public Gardens, Hyderabad."